UNIVERSAL
LIBRARY
OU_204564
UNIVERSAL
LIBRARY

ఓమ్.

శ్రీమదాంధ్ర

కిరాతార్జునీయము

భారవి - తృతీయభాగము.

గ్రంథకర్త

శ్రీ గణేశ్వరీయాద్యనేక గ్రంథకర్తయగు

భువనగిరి విజయరామయ్య, బి. ఏ.

లోకలాడిటాఫీసు

గుంటూరు

VENKATRAMA & CO., PUBLISHERS, BOOK-SELLERS & STATIONERS, 3933, MARKET STREET, SECUNDERABAD, (Dn.)

మొదటి కూర్పు - 1000 ప్రతులు.

1934

81·6
67A

• పరైటు] [వెల రు 1-8-0

తొలిపలుకు.

ఉ. ఎచ్చటనుండిరాకయొకో? యెచ్చటికేఁగఁగ నింతవేగమో?
యిచ్చలనంబున న్జడల నేమిటికో యిటులిన్ని చుక్కలి
మ్మచ్చునఁబుట్టి సాగి బహుమానముల న్గమనించుచుంట లీ
యచ్చెరువైన కాలగతి కౌర! కతం బెఱుఁగంగ శక్యమే?. 1

శా. రేల న్నింగిని మిణ్కుమిణ్కుమనుచు నిక్క ల్ప్రకాశింపఁగా
నాలోకించిన రంగువెన్నెలలు కాయన్సాగు నిర్మేఘమా
నీలాకాశమునందు, పెక్కులగు చిన్నె ల్లావి కెట్లబ్బెనో!
వ్యాలోలస్థితు లేలకల్గెనొకో! తద్వ్యాపార మేభంగియో ! 2

మ నవరత్నాభలు మింటఁ బ్రస్తరితవిన్యాసంబుల న్లెక్క క
క్కువలై యొంటిగఁ గల్పగా నిగిడి నిగ్గు ల్చట్టువర్షించు చెం
దొవలై పద్మములై జపాసుమములై తోమాలలై నింగియు
న్నవపెన్కొప్పు నలంకరించునటు లెందు న్జుక్కలిట్లేలకో? 3

చ. టకటకనేగు ధూమశకటంబున గొట్టమునుండి మిణ్గురు
ల్కకవికలేచు బాగోలయుఁ గాలునిచండగతిన్ స్ఫులింగమా
లిక లిటు లుప్పరంబునకు లేచి చెలంగుచునున్నవోకొ? ప
లికములచుక్కలై బహుళలాస్యముల న్నిజదీప్తులొప్పఁగన్. 4

మ. అది సప్తర్షిపదంబఁ టాపయిది బ్రహ్మస్థానమం టందును
న్నదియేసూ! ధ్రువమండలంబఁటఁ బ్రసిద్ధాత్ముల్చిరంజీవులా
చు దివి నిక్కలరూపులన్ నిలిచి సంశుద్ధాంతరంగంబు సం
పద సొంపారఁగ జీవులన్ సుఖమునింప న్జాతురం బెప్పుడున్. 5

మ. అదిగో! తొమ్మిదిరంగులున్ దశదిశావ్యాప్తంబులై వెల్గ న
మ్మదముంగొల్పెడిచుక్క యొం డమృతసంపద్భాసియై పొల్చు వ
య్యదియే సర్వరసాఢ్యకావ్యసుధ నిండా సత్కవిత్వప్రవా
హాదర్శన్ భూస్థలిఁగొల్పు భారవిసుమీ! యన్నన్ బొసంగుంగదా!

శా. ఈనక్షత్రము పుట్టుబెప్పుడో? ధరన్ హేరాళధారాళతన్
దా నెన్నాళ్లు చరించి దివ్యకవితాధారాసుధారాశి కి

ట్లీనాఁడెంబు ఘటించెనో? మరలనిట్లే జ్యోత్స్నల న్నింపి కా
వ్యానూనప్రథ వ్యక్తుల న్నినిచి చేయంజాలునో సత్కృతుల్ ? 7

మ. అలప్రాచేతస కాళిదాసముఖు "లౌరా"! యంచు నాశ్చర్యవా
క్కల మెచ్చంగ రసార్ద్రసంభృతమహాకూపారసాహిత్యనౌ
కల ధారాబహుళోగ్రతు ల్వెలయఁ జెంగల్వాఁకి మిన్నంటు వా
గ్గలనాచిత్రవిలాసపాలనకళాలంకారుఁడౌ భారవిన్. 8

మ. కనుఁడీ! ము న్జనినట్టి సత్కవులకు న్గావ్యంబుల న్నూత్నశో
భనము ల్సాధ్యముగాటఁ దెల్పి పిదపన్ వర్తిల్లువా ర్స్వప్రసా
ధనము ల్గైకొని మేలుపొంద దివి నందన్నేరి యగ్గింప సొం
పున నిష్కంపసుఖప్రవృత్తిఁ గవుల న్మూర్ధన్యుఁడై నిల్చెఁబో ! 9

మ. కలిగె న్పంచశతాబ్దము ల్చనినవెన్క న్వింధ్యభూప్రాంతసీ
మల నిమ్మాన్యకవిప్రకాండుని రసోన్మాదప్రపంచంబుఁటుం
చలఘుల్ప్రాసిరి తారకాణ గన మూహ న్నమ్మఁగాఁ నెట్లు? ని
ష్ఫలయత్నంబులఁ గాలయాపనము శంసాయోగ్య మెట్లయ్యెడిన్?

శా. శ్రీమద్భారతవేదమందు వనరాజి న్వ్యాసముంగాంచి శ్రీ
సోమాఖండకృప న్ధనంజయుఁడు శ్రీయోదానశీలం బనో
ఘామేయాస్త్రమునొంది మించెనని వ్రాయన్ దానిఁ గైకొంచు నీ
ధీమంతుం డొకకావ్యమే యొసఁగె నెంతే నేర్పు దీపింపఁగన్. 11

ఉ. ఆదలఁదోలు భారతము నాభగవానుఁడు వ్యాసమౌని య
ష్టాదశపర్వభూర్వహత సల్పెఁగదా యనియేమొ ? అంటుగా
నాదటఁ దాగ్రహించిన కథాంశముఁ బెల్లుగ విస్తరించి య
ష్టాదశసర్గము ల్సలిపె డంబున భారవి యింబు దేఱఁగన్. 12

మ. తొలి రెండింటను రాజనీతి తెరువు ల్తోల్కాడ మూఁడింట వ్యా
సులమంత్రిం బొకబీజమై వెలయ మెచ్చున్ బంధ పై రెంట సం
ధిల నాల్గింటఁ దపస్సుఁ జేరఁ బయినైదింటన్ బ్రిలోభాదు ల
వ్వలి యేడింటను సంధి పోరు వరము న్వర్తిల్లఁగాఁ గూర్చెబోన్.

క. అదివనమా ! కవనమ్మా !
అదినగమా ! నగయ ! క్రీడయా ! క్రీడయ ! య

16	90	3	దాటించి	దాటించుచు
18	97	3	యిష్టా	నిష్టా
		4	వినుతుత	వినుతుఁడ
	100	5	కర్ణిష్ఠియు	కర్ణసుండ
19	107	2	బ్రాప్తిం	బ్రాపిం
20	108	3	నేఁచి	నేచి
	111	7	పుత్రినిక	పుత్రినిఁగ
22	120	2	విశాసిలు	ఁబ్రశాశిలు
			వెన్గు	వెల్గు
		3	ేకువ	దేఁకువ
	121	2	నాఁక	నాక
		4	మొగదా	మొకదా
	125	1	తార్క్షణ	ఁదార్క్షణ
23	128	1	దలఁచిత	దలఁతున
24	135	4	జేరు	ఁజేరు
గర్భితకందము		2	పూనికము	మూనికము

కిరాతార్జునీయము.

10	10	4	దెఱుఁగని	మొందని
14	34	2	బఱగు	బరఁగు
15	39	2	జెడఁదూఁకు	జెడదూఁకు
20	16	1	లయవిభాతి	లయహారి
26	51	4	ననుహగ	ననుబగ
31	19	2	గర్జాని	గర్గాని
33	24	1	కనుపింప	కనిపింప
38	27	2	నాగపుపాగ	నాగపుఁబాగ
50	8	3	రపి	రవి
55	1	4	వాంఘలై	వాంఛలై
57	15	2	బెన్దమ	బెన్తమ
60	34	4	బూనె	పూనె
61	44	2	బెంచు	పెంచు

64	8/2	1	రూపు	రూప
65	15	2	వైచెప	వైచెఁబ
77	14	1	ఉ.	సీ.
81	41	1	ధృఢాస్థ	దృఢాస్థ
84	60	8	చెదిరించు	చెదరించు
85	8	1	ల్గురుతు	ల్గుఱుతు
86	9	3	ద్దాదట	ధ్దాదట
87	22	1	సమర్ధనకు	సమర్ధునకుఁ
92	51	1,2	ద్రావృత్తఘాయా	ద్రావృత్తవృత్తాదిచ్ఛాయల
			దుర్గ్రాహకభూజమఁ	వైఖరిఁ
94	70	4	తో పాట	తోఁబాట
95	74	3	నంచుఁగాన	నంచునుంట
100	25	4	గదులుల్వాలి	గదులున్వాలి
	26	3	మెటింగిం	మెటేఁగిం
102	39	1	బోమె	బోయ
110	40	1	శాత్రి	శాత్రిఁ
111	42	3	దన్నాశ్రయ్యు	దన్నాశ్రయు
	46	3	మస్సువ్వల	మనస్సువ్వల
115	2	3	గుప్తము	గ్రుప్తము
119	30	4	రేగిన	రేఁగిన
122	51	1	నిగిడ్చు	నిగుడ్చు
	53	2	పగుపింప	పెటఁగాన
133	1	1	వాడి	వాఁడి
145	13	1	డిగ్గజ	దిగ్గజ
154	16	2	లుండ	లుండు
	15	4	మస్క	నమస్క
	11	3	నన్గిరి	నగ్గిరి
155	19	4	పిలసిల్లె	విలసిల్లె
156	25	2	మోతునిత్య	నిత్యమోతు

తక్కుంగల ద్విచతుర్ధవర్ణాదికములు రేఫఱాలు, నరసున్నలు నితరప్రమాదములు చదువరులే దిద్దుకొనఁ బ్రార్థితులు.

శ్రీమదాంధ్ర
కిరాతార్జునీయము

అవతారిక

శ్రీవిజయాద్రిధాము, గుణశేఖరసోముఁ, గళాభిరాము, నా
ర్యావహదర్ధదేహు, నభయప్రదదక్షిణబాహుఁ, గృష్ణవే
ణీవిశదాంబుధౌతపదనీరజుఁ, బాశుపతారజున్, జగ
న్నాయకు సంస్తుతింతు భువనక్రమణద్రివిణంబు పెంపుగన్.

మ. పలుకో? మాటయొ? యెప్పుడున్ దపమె లేవన్ భిక్షుకున్ లాగుఁగా
భులు మీ, కద్దిర! నేఁడు క్రొత్తకథ భిల్లుం డౌటయున్ దెచ్చెకో
లలుకన్ భక్తునితోడఁ బోరుటయు మేలంబూను టన్గారిగే
లులచిర్నవ్వన వాలుఁ గ్రీడి కిడుసుశ్లోకుండు మమ్మేలుతన్. 2

ఉ. అంజలిఁబట్టి యానతవరాంగుఁడనై భజియింతు నిత్యమృ
త్యుంజయసర్గ, శ్రీకనకదుర్గఁ, గృపామృతదృష్టిపుష్పసృ
గ్రంజితభక్తవర్గ, నపరాజితమార్గఁ, బ్రహృష్టభర్గహృ
త్పంజరదుర్గ, శ్రీవిజయపట్టణచిత్కళ, సర్వమంగళన్. 3

ఉ. అన్నిటనుండి జన్మ మెదియైనను రోయక పొంది యెందు నా
పన్నులఁ గంటిరెప్పవలెఁ బ్రోఁచి భరించు పరాత్పరుండు, సం
పన్నగృహస్థు, మావలపుఁబంట, రథాంగధరుండు, శార్ఙ్గి మా
తెన్నుల గెల్పుఁ గొల్పి వినుతిన్ బ్రణతిన్ గొని సాఁకుఁ గావుతన్.

చ. జతనముపంట ప్రాపు సరసంబులుగా విలసిల్లు నేదయా
వతిదరహాసచంద్రిక లవంబయినన్ బ్రసరింప నట్టిమా
త, తెలివి కూఁత, లోకవిహితంపుముదంబుల నేఁత, లక్ష్మి సం
తతకరుణాసమృద్ధి నిడుతన్ భువనాన్వయశాలికిన్ సిరుల్. 5

ఉ. నాలుగుమోముల న్వెడలు నాయకిసుస్వరధార సోనలై
కాలువలై మహానదులు కందులునై సకలప్రపంచవా
గ్జాలములన్ గృతిక్రమవికస్వరరూపములన్ నటింప నా
లీలకుఁ జొక్కు ధాత విరళించుత మాకు మహాయురున్నతుల్. 6

ఉ. చంపకముఖ్యవృత్తగణజాతుల నూహలఁ గొల్పి యందము
ల్పెంపునలంకృతు ల్నిలిచి నిగ్గయి సేయఁగ మూఁగువారి ని
ద్దంపుసుధాకటాక్షములఁ దద్దయు నాదృతిఁ జూచి ప్రోచి పే
ర్వింపుమతల్లి ! వాణి !! యిడవే రసవేష్టితవాక్చమత్కృతుల్. 7

శా. శ్రేయంబు ల్మనుకూర్చుయత్నము లిలన్ స్వేచ్ఛానుకూలస్థితు
ల్దాయ న్జాలని యంతరాయముల పాల్గాఁబోవ నిర్వ్యాజతో
కాయస్త్రాణకళావిహారముల నాయడ్డంకులన్ దీర్చు జే
జే యిచ్చున్ గణరాజు లోకములకున్ శ్రేయంబు లెల్లప్పుడున్.

మ. సురభాష న్బరవాణుల న్నుడులసంచు ల్మేటికమ్మచ్చులై
తగుచుంతన్ జనియించువారి కృతిసంతానంబు మేల్పొందిక
న్దిరమాన ట్లొనరించు గౌరవమున న్దీపించుగ్రంథాళి బం
ధురతన్ నిల్పిన సద్గురూత్తములకు న్గూర్తు న్నమోవాకముల్. 9

క. తొట్టుకొను ప్రేమ నాపయి
నట్టిపడన్ బ్రథమవిద్య నొసఁగినజనకున్
బట్టాభిరామసోమపు
నెట్టుకొనెడిభక్తి నాత్మ నిత్యముఁ గొలుతున్. 10

క. హూణాంధ్రభాషలన్ నెఱ
జాణ ల్తరగతులవరుసఁ జదివించిరి నన్
గాణేయగురుకలాపధు
రీణులు దేశికులు వారికృపఁ గీర్తింతున్. 11

క. మొదలుతొలిఫార మొప్పే
తుదగా సంస్కృతగురుండు దొడ్డబుధుఁడు మే
ల్చదువరి శిష్టాన్వయకో
విదు సీతారామశాస్త్రి వినుతింతు నెదన్. 12

సీ. ఆయుశ్శాస్త్రములందు నందెవేసినచేయి
లౌక్యనిర్వాహకులఁ దురాయి
వేదవేదాంతార్థవిజ్ఞాతులఁ మేటి
వాదరంగస్థలవాక్కిరీటి
శిష్యులపైఁ బ్రేమఁ జిలుకు సాత్వికమూర్తి
సాధువైదికకులాచారవర్తి
హాస్యరసాంచితవ్యాహారచతురుండు
రమ్యసాహిత్యధురంధరుండు
గీ. కళలఁ దనతోడఁ దుల్యుఁడై కాళిదాస
మేఘదూతఁ దెన్గించిన మేలియొజ్జ
శ్రీనృసింహునిజనకుండు శిష్టకులుఁడు
నాగురుండు సీతారామనామబుధుఁడు. 13

శా. నాకున్ నాల్గవఫారమందు గురుఁడైనాఁ డొక్కయోఁ డాకవి
శ్రీకళ్యాణుఁడు కాశి కృష్ణబుధుఁ డాశ్రోత్రత్వమున్ దెల్ప నా
కేకా దేరికి డెక్స్పరంబుసుమి తత్కీర్తిప్రభల్ ప్రాగ్ధరన్
మోకల్వారి తలిర్చి సాగి విరిసెన్ బో జర్మనీభూములన్. 14

ఉ. ముప్పదియైదువర్షములమున్న వికారిని క్రొత్తక్రొత్తయై
యుప్పటికప్పు డేర్పడిన హైందవనూతనపాఠశాలలో
విప్పురుషుండు సంస్కృతపుటొజ్జ్యుఁడుఁగా విలసిల్లునాఁటికీ
చొప్పవ సర్వతోముఖత చొప్పడ దంతనిగూఢమయ్యెనున్. 15

చ. పిదప స్వయంకృషి న్గడఁకఁ బేర్చుట నేర్చి నితంపు గానమం
దొదుగు ఘటాదుల న్మ్రగులనొప్పను బిల్లనఁగ్రోవిపాటమే
యుక్కుదురు వధానకౌశలము గొప్పదనంబును వాఙ్ముఖాఢ్యతం
బిరుదులమి పాండితీగరిమ విజ్ఞులు సత్సభలందు మెచ్చఁగన్. 16

సీ. కంఠంబు సారింపఁగా సభాస్తారుల
“ ʎ ” మ్మను విద్యుత్తు క్రుమ్మినట్లు
లీలగా మేలంబుపాలింపు సభ్యులు
కిలికించితులలీల కేరలవలయు

చ. భువనగిరిక్షమాసురులు మున్ దమకున్ దొలి యాంధ్రభూపతుల్
యవనచళుక్యపల్లవధరాధిపముఖ్యు లొసంగియున్న మే
లివసతులెల్ల రాజ్యము చలించుటతోడ నశించుచుండఁగాఁ
జివరకుఁ గోవలై చనిరి చింతపలీధరచుట్టుపట్లకున్. 26

ఉ. వారలనొక్కశాఖ తమబాంధవు లాప్తులుఁ దోడరాఁగ గుం
టూరున రామచంద్రుఁ డనుయోగ్యుఁ డొసంగుట వానికేరఁ జె
న్నారు మహాగ్రహారమున నాఁగి కుదుళ్ళు, కుదుళ్ళుగాఁగ సం
స్కారులలోఁ బ్రధానులయి క్రాలిరి వైదికలౌక్యవృత్తులన్. 27

ఉ. శంకరభట్టు మూలపురుషప్రథ మాకొక బ్రహ్మపుత్త్రుఁడై
పంకజసూతి సృష్టి కగు వైఖరిఁ దాను వంశకర్తయై
బింకముఁ బొంకమున్ వెలయు పేరుప్రతిష్ఠలఁగాంచి మించె నే
ణాంకకళాఢ్యుఁడై కువలయాధిపసూరిసభాగ్రదీప్తియై. 28

ఉ. భట్టను ఉత్తరాహ్వుఁడని వైదికలౌకికజాతిభేదముల్
ముట్టనివాఁడటంచుఁ దెలుపున్ వరభారవిభట్టముఖ్యులై
నట్టులు దక్షిణాపథమునందు నివాసము కల్గువెన్క నె
ప్పట్టున వానివంశములు వైదికరూఢినిఁగాంచి మించెనో. 29

మ. తెలుఁగాణె ల్వెలినాఁటివారు ననఁగా దేశాఖ్యలన్ వైదికు
ల్పలునామంబుల వేఱువేఱు తెగలై వర్తిల్లిరో లేదొ? నాఁ
డులవేర్లుండిన నిచ్చిపుచ్చుకొనఁ జాటున్మాటునన్ నేఁటియ
ట్టులు ప్రత్యేకత నూత్నజాతమయియుండున్ సంఘదార్ఢ్యంబునన్.

శా. ఈభేదంబులమాట యెట్లయినఁగానిం డగ్రహారంబునన్
శోభన్ నాఁడు వసించు వైదికులయందున్ మాత్రమేకాక నిం
డౌభూతిన్ విమలైకమత్యమును సౌఖ్యం బుండె నియ్యోగులన్
శ్రీభవ్యు ల్వరవైష్ణవాగ్రణులలో శ్రీమాధ్వవంశంబులన్. 31

శా. అన్యోన్యంబిటులై మతత్రయవిపర్యాసంబు లే కెందు సౌ
జన్యంబొప్పఁగ బ్రాహ్మణోత్తముల సంసారంబు లుర్వీశసం
మాన్యప్రౌఢిమ నగ్రహారమున సంపద్వృద్ధి వర్తింపఁగా
నన్యు ల్వారిని దేఱిపాఱఁ గన ధైర్యం బూన రెప్పట్టునన్. 32

సీ. మాకుటుంబంబుతో మచ్చిక నక్కాల
ముండిరి తెలుఁగాణెయుర్వీసురులు
గుండు రాయిప్రోలు కూరెళ్ల పన్నాల
వెల్లంకి దేవరపల్లి సూరి
భారతు లావ్వారి వారణాశి ప్రయాగ
వ్యాకరణము చల్ల వంగల కోల
చలము మున్నగువారు వెలినాఁడులోఁ దాడె
పలి చల్ల యడవల్లివారు మంత్రి
గీ. లంకఁ బోలూరు దినవహి యక్కరాజు
కేత లక్క కోటంరాజు పోతరాజు
మంచికంటి పొత్తూ ర్వంకమామిడి వెల
గపుడి తోలేరు వెన్నెలకంటివారు. 33

ఆ. వైష్ణవులఁ గిడాంబి వంగిపురం కోమాం
డూరు తిరువళూరువారు మాధ్వు
లందుఁ బత్రి కాశి యద్దనూ ర్బాడిద
బోడి ఘనగ చిలకపురపువారు. 34

క. ఈమొదలు మతత్రయు లగు
భూమీసురశేఖరులను బొలుపు చెలిమి పెం
పామువెలయంగ సంతతి
తామరతంపరగ మాపితాళ్లు మనునెడన్. 35

ఉ. శంకరభట్టువంశమున జన్మమునొంది సిరిన్ బురిన్ ధరన్
శంకరసోమయాజులు యశంబున సోమకళాఢ్యుఁడై నిరా
తంకసమగ్రపండితవిధానములన్ దనయంతవార లే
వంకల నేరు లేరను ప్రభావమునన్ మని రగ్రయాయులై. 36

గీ. అత్రిమూర్తులవరుస నాయనకు సుతులు
మువ్వు రుద్భవమొందిరి పురుషవరులు
వారిలో రాయపాధ్వరి వంశకీర్తిఁ
బ్రబలమొనరించెఁ బాండితీపటిమ దెసల. 37

మ. వరుస న్వారికిఁ గల్గి రిద్దరుసుతుల్ పట్టాభిరామాఖ్యుఁడున్
బగదేశిప్రథితుండు వహ్నిపతిజిహ్వాద్వంద్వమో నాఁగ ని
ర్భర వేదప్రభ సోమయాజులయి వార ల్లౌక్యయోగంబులన్
జిరకీర్తిం గడియించి మించిరి బుధశ్రీవారిధిన్ జంద్రులై. 38

క. అం దగ్రిముండు పారద
ముం దెగడెడు బుద్ధియోగము ల్వెలయఁగ నిం
టం దెసల మ్రోఁగు పేరువ
సం దందడి వర్ణ్యుఁడయ్యె సమ్రాట్టులకున్. 39

ఉ. ఆయమరావతిన్ మిగులు నాయమరావతి ముఖ్యపట్టణం
బై యెసఁగన్ నిజామునకు నండగఁ గృష్ణయుఁ దుంగభద్రయున్
బోయెడిసీమలన్ బ్రభుతఁ బొందిన శ్రీయుతవేంకటాద్రిరా
ణ్ణాయకుకోర్కి నోలగమునన్ గనె నీతఁడు లోకమాన్యతన్. 40

ఆ. కర్మకాండఁ గాని జ్ఞానకాండను గాని
దాయభాగనయపథములఁ గాని
బహుపురాణకథనపటిమలోఁ వలఁ గాని
చెప్పవలయు వీనిఁ జెప్పి యొరుల. 41

ఉ. నాటకరంగ మేర్పడని నాఁడు పురాణకథల్ వచించు నీ
మేటి నుడిన్ రసంబుల కమేయవిశృంఖలతన్ ఘటించి యా
నాఁటిక్రియల్ జనంబులమనంబుల నాటి స్వకీయగాథగాఁ
జాటిరి పాల్గొనన్ బఱచువైఖరిఁ గూర్చనటుండ్రు నేర్పునన్. 42

మ. తలిరున్నెవళమున్ బసిండికళ సౌందర్యంబు పొంకంబు పూ
ములుకుల్గా రమణీహృదంతరములన్ మోహంబుఁ గల్పింప నో
ప్పులకుప్పల్గద దండికం డెలని భూపు ల్నిల్చిచూడన్ జవుల్
చిలుకు న్వాక్కని యెల్లరు న్గదియ వాసిన్ మించు టెన్నంబడున్.

ఉ. పాళెపుగుత్తగాండ్రకడఁ బన్నుఁ గొనంగ హళాహళిన్ వారిన్
వాళి దువాళిమై నరుగునప్పుడు చిల్కహుమాయిపైన వా
హ్యాళిఁ జరించు మన్మథుని యట్లగుపించు నటుండ్రు, వెన్ దొరల్
గూళలుఁ గూడఁ దత్ప్రతిభ లొంగి కరం బిడునండ్రు వారికిన్. 44

క. పువు పద్మం బయినప్పుడు
మివులు సుగంధంబు లోటె? మేలిగడన కా
నవుపాండితితో నీవియుఁ
దివుర దాతృతఁ బ్రసిద్ధి దీక్షితుఁ డమరెన్. 45

క. ఆవేంకటాద్రి రవియై
యీవితరణశీలి పద్మమే యయియుండన్
ధీవరులకు నిగమాఢ్యుల
కేవలన్ లోప ముండునే యెసకమునన్. 46

ఉ. వాణియనుగ్రహంబును లవంబయినన్ గలవారు, వేదపా
రీణులు నాశ్రయించుచుఁ జరింపఁగ నాతనియిల్లు నిత్యక
ళ్యాణముఁ బచ్చతోరణమునై భువిఁ బండితగేహముల్ దరి
ద్రాణములన్న సామెతకుఁ దార్చె దరిద్రిత భూరిలక్ష్మిచేన్. 47

ఉ. కేసరభాసురంబయి ప్రకృష్టరుచిన్ దగు తమ్మిదిమ్మకై
సేసిన రేకు లందముల చిన్నెలవన్నెలఁ జుట్టునిల్చి సం
తోసముఁ గూర్చులా గతనితోడుస జీవనము లభింప నెం
తో సుఖులై భజించిరఁట దొడ్డకవుల్ వరపాండితీఘనుల్. 48

శా. పొత్తూర్యన్వయకాళిదాసుఁడు కవుల్ బూజ్యుండు గుంటూరువాఁ
డుత్తుం డన్నిఁట వేంకటాద్రిసభలో నుండెన్ మహామంత్రియై
క్రొత్తల్ సేయుచు నాదధీచిముఖకీర్తు ల్వారికిన్ వీరికిన్
బా త్తంతంతకుఁ బ్రేమమై ప్రబలె నాప్తుల్మెచ్చి యగ్గింపఁగన్.

క. ఈతని లేఁతవయస్సున
భూతలనేతలనుఁ జూచుమున్న ప్రశయుజం
ఝూతీవ్రమైనయాపద
పాతగలన్ దగిలెనంద్రు భవహరణశివా! 50

శా. తాతల్ తండ్రులు మున్ గడించినస్థితుల్ ద్రవ్యంబులున్ బ్రాపుగా
నీతం డబ్బ గతింపఁ బెద్దయయి తానే సోదరుల్ సంస్కృతిన్
జేతోమోదముగా భరించు నెడ నాచెన్నొంచి చూపోవన
ట్లాతొల్లింటికృతిప్రపంచఫల ముఁ బ్రాపత్తుఁ జేకూరిచెన్. 51

శా. నూత్నాయాతవధూవరప్రణయసంతోషంబులన్ దేలుచున్
బ్రత్నాపద్విషయంబులన్ మఱచుచోఁ బైవచ్చుచున్నారు దు
ర్యత్నుల్ ఘోరకిరాతకృత్యముల సంరంభంబు లొప్పంగ నే
పత్నుల్ భాగ్యము లుండనీర నెడి దుర్వార్తల్ దెసల్ బ్రాఁకినన్. 52

క. ఊరంతయు గగ్గోలై
యారాటము దిగులు మిగుల నట్టుడికినటుల్
తారాడిరి జను లట్టిటుఁ
బో రాఁ బోరాడ శక్తి పొసఁగనికతనన్. 53

చ. ధనముల మూటువారు వెలిదారుల నైళమ దాఁటువారు గొ
ల్లున విలపించువారు ధృతి లోఁబడఁ గూలి కృశించువారు తెం
పున గుమిగూడువారు ధనము ల్గొని బీకులడాగువారు నై
జనములు నాఁటిరేయి భయసంభ్రమకర్షితులై చలింపఁగన్. 54

శా. మ్రోఁగెన్ సూరెలఁ బెట్టుదిమ్మలు రవమ్ముల్ దద్దర్ బెల్లుగా
రేఁగెన్ దప్పెటలున్ గ్రముంబుగను బర్వెన్ సింహనాదధ్వనుల్
సాగెన్ సందుల నేప్పు లంతకకళ ల్సాధించు పిండారిదం
డీ గుంటూరునఁ జేరునప్పుడు తదీయేరాళధారాళతన్. 55

మ. నిడిగుప్పిడ్లన్ మిణుగుర్లు లేచి కొలిమిన్ మిట్టాడు నట్లాగతు
ల్గడియింపన్ గడిదోపరు ల్గరములన్ గత్తుల్ కశ ల్కాగడా
ల్దోడి దా డ్లిండ్లు గుడుల్ పొలా ల్గుడిసెలున్ దోఁపివల్ నగళ్లంచు లె
క్కడ కెందున్ దమమారకక్రియలతో స్వేచ్ఛన్ విజృంభింపఁగన్.

ఉ. వారక కోటదిబ్బపయి వారలు బార్లడరింపఁ బాతగుం
టూరును జుట్టుపట్లు విడి రొక్కముగిన్ దెగి బందిపోటుగుం
పారభటిన్ బురంబు వెలియంచులపేటలు నగ్రహారముల్
ఘోరత దోఁచి రప్పు డనఁగూడనిచర్యల మారితీరునన్. 57

క. అడిగినవెంటనె దిగదో
పిడిగా సకలంబు నిడక వెనుకాడుప్రజల్
పడిన పలుపాట్లు తలఁపునఁ
బడ దడదడ నొడలు వడఁకఁ బాఱి చెమర్చున్. 58

సీ. అనుకంప విడి కంపలను గొంపలను దించి
యగ్గి కుటుంబంబు లార్పువారు
సలసలయనునూనె పలపల మెయిఁబోసి
నిలువెల్ల సున్నంబుఁ గొలుపువారు
నూనె గుడ్డలు మేనఁ బూని చుట్టినకొన
మంటఁగొల్పి బిరాన మాడ్చువారు
ముడికుచ్చుచబుకు దండడి విచ్చుపాల చింద
గుదిగ్రుచ్చి పాఁపుచ్చి వదలువారు
గీ. కత్తికండలు బంతులుగాఁగ నెగురఁ
గాలువలుగాఁగ నెత్తురు గాఱఁ గొట్టి
తిక్కడిగఁ బీన్గుతిప్పలఁ దేర్చువారు
నైరి, గోరాలమాఁరిపిండారివారు. 59

సీ. అటుకలు చిటికలోఁ బుటుకునఁ దుర్టియించి
మాడువుల్గోడలుఁ బాడుచేసి
కొట్లు గోలెంబులు మట్లు మల్లడిగ్రొచ్చి
కూటము ల్దాస్గను గుద్దలించి
పాతఱ ల్పెకలించి నూతులెల్లఁ గలంచి
తుక్కుతిప్పలు చించి తూరుపెత్తి
వాములు వెదచల్లి తూములగల గుల్ల
గూన పెల్లగిలంగఁ గుళ్ళగించి
గీ వెండిబంగారునాణెముల్ విలువసొమ్ము
లున్నగింజలు పాత్రలు వన్నెచీర
లది యిదియు నాఁక చేతుల కందునన్ని
కొల్లగొనె నప్పు పిండారిగుంపు లెగచి. 60

శా. పిండారుల్ చెలరేగి యిట్లు లోకచో వీడెల్లఁ గొల్లంగొనన్
గండం బెట్టులదాఁటువార మనుజిజ్ఞాసన్ నరుల్ వేఁడుచో
గుండెల్ నిబ్బరమూని, త్రోవఁగని, తుక్కున్ దూసరుల్ వీధులన్
నిండన్ దోఁపిడి యాదెసన్ నడిచెన స్ద్రిర్సేయ ముష్పున్ జనన్. 61

గీ. తాఁడిఁ దన్ను వారి తలదన్ను వారలుం
గలరటంట నిజముగాఁగ నిట్టి
యుపమ నూరిలోని యొకకొన్ని చోటులు
వొద్దవోక నిలిచెఁ దొంటిపోక. 62

ఉ. చొచ్చిరి యగ్రహారమునఁ జూరులపై కెగఁబ్రాఁకి యిండ్లలోఁ
గ్రుచ్చిరి శూలముల్ గృహులఁ గ్రూరత దాఁకటికంబుఁదెల్పఁ గో
ల్పుచ్చిరి యాండ్రసిగ్గుఁ బొరిపుచ్చిరి బింకముఁ జూపువారలన్
గ్రొచ్చిరి చాట్లుమాట్లు నతిఘోరకృతాంతభటప్రచండతన్. 63

క. అదె వచ్చిరి యిదె చొచ్చిరి
గుదిగ్రుచ్చిరి పెనఁగునరులఁ గుదురులకొల్లన్
మదమత్సరములు హెచ్చఁగఁ
గదలిరి మావీధి దోచఁగా నని తెలియన్. 64

చ. గుడికడ బావినీరు గయికోఁ జనియుండిన భార్య నూతిలోఁ
బడుటయుఁ దమ్ముఁ డింటఁ గనుపట్టమి గుమ్మము నడ్డగించి దో
పిడికజ పైఁబడన్ బఱుగువెట్టుట గొబ్బునఁ దాళపుంజెవుల్
పుడికి గృహస్థు తాఁ బెరటిపుంత బహిర్గతుఁడౌచుఁ బర్విడెన్. 65

ఉ. దైవవశంబుచే నెదిరితాఁకెడువారలు కానరామి నా
ధీవరుఁ డట్టియాపదకు దీనత పైకొనుచుంట ధైర్యముం
జేవ విదిర్చి యిందఱకుఁ జెట్టలిటుల్ పొనరించుమూఁకలన్
దైవము సైఁచునే యెదియొదారిఁ గనంబడఁజేయకుండునే ?" 66

మ. అనుమన్ దారులు దొంకలున్ విడిచి తోడైవచ్చువార్లేక యొం
టిని జేల్పెట్టులు గుట్టలున్ మఱుగు సంధింపంగ శ్రీనర్సరా
ఘనదుర్గంబుదెసన్ వెసన్ జనియె భక్తత్రాణపారీణదై
వనుతుల్ చిత్తమునం దొనర్చుకొను చాపట్టాభిరామునం; డటన్.

శా. బావిన్ దూఁకినభార్య ధారుణిపయిన్ బత్తెంబు పాలుంటనే
మో, వారిన్ బడి చాక, దైవకృపపెంపున్ జేసి మెట్టందుఁబ
ట్టై వారంబులు పుచ్చుచుండె జలమాత్రాహారయై, యంతలో
నాపీ డ్లల్లను దోఁచి దొంగగుమి వాయవ్యాశఁ బ్రస్థానమై. 68

సీ. కుళ్ళాయి లెగఁవుచుఁ గ్రేళ్ళువాఱుచు వెట్టి
లొల్లాయిపదముల నల్లువారు
ముల్లుగట్టల మేనినల్ల గాఱఁగ బంధిఁ
గుర్ళ్ళువారలఁ దోలి తుర్ళ్ళువారు
వల్లదప్పి ధరిత్రి డొల్లినవట్టులన్
గల్లగాడిదెలంచు గిల్లువారు
కల్లుకైపునఁ బాదు పెల్లగిల్లినతెంపు
కొల్లగాఁగ యథేచ్ఛఁ దెర్ళ్ళువారు
గీ. సుళ్ళుగా ధూళి దెసల గుంపిల్లువాఱ
జాళ్ళుగా మావులన్ బంట్లు వెళ్ళుఁడొంక
నల్లిబిల్లిగఁ బయ్యెరపిల్లఁ డాడ
నల్లనల్లనఁ బిండారు లరిగి రపుడు. 69

క. పట్టాభిరాముఁ డచ్చట
బట్టబయలు దాటఁ దొలఁగి పఱచి నరసరా
ట్పట్టణమున కుత్తరమునఁ
దొట్టిన కాఱడవి దారి దొరకకయుండన్. 70

మ. "గ్రహచారం బదిరా! సహోదరుని, భార్యన్ నాకుఁ బాపెన్ ననున్
గృహనిర్యాతు నొనర్చెఁ, గంటకమయోర్విన్ ద్రిప్పి మేన్ బుట్టము
స్పృహలుధాచీల్చె, దగన్ వగన్ గొలిపె, నబ్బా! డప్పి వెల్లుబ్బ ని
స్స్పృహ సంధించె, దయామయా! వరద! రావే! దీనసంరక్షకా! 71

మ. తొలిబామేవిధిఁ బుచ్చియుంటినొ! మహార్తున్ జూచి పొమ్మంటినో!
కొల యిప్పట్టున ఘోరమై పెరిగి నాకున్ దాయమై డాసె, నా
కులపాటింతయు లేని నిన్నటి తెఱంగున్ నేఁటిభంగిం గనం
గలగుండున్ గొను మానసంబు, నిగమాంతా! దారిఁ జూపింపవే!

శా. దిక్కున్ మాలినకష్టినై యిటఁ గడున్ దీనంబుగా స్రుక్కి న
ల్దిక్కుల్ నాకుయిఁ దాము నందుకొని చింతింపంగ సాగెన్ వృథా
పెక్కాటలాటమటంచుఁ దెల్పుగతి, నీపేర్సొక్ప నందేని నే
యిక్కట్లని దొలంగిపోవలదె? తండ్రీ! శాంతి సంధిల్లఁగన్. 73

మ. అనినన్ "సత్యము సత్య"మంచు గగనవ్యాహారముల్ మ్రోగు బో
ల్కి నటన్ దాపునఁ దద్ఘనార్తనినదాళిక్షుబ్ధమై పైకి లే
చిన నీర్కొక్కెరగుంపుకూఁతలు చెవిన్ జేరన్ ముదాయత్తుఁడై
చని కాంచెన్ బలిపోతటాకము నతిస్వచ్ఛాంబుసుశ్రీకమున్. 74

ఉ. చల్లనినీరుఁ ద్రావి సరసన్ గలవృక్షము నెక్కి నర్సరా
ట్పల్లజు దుర్గ మచ్చటికి దక్షిణమం దొకక్రోసుదవ్వునం
దుల్లసిలంగఁ జూచి పురుషోత్తము నాత్మఁ దలంచి మ్రొక్కి సం
ధిల్లినయుబ్బునన్, జనఁగఁ దేకువఁ జెట్టు దిగన్ దలంచుచోన్. 75

శా. ఆగ్నేయంబునఁ గూఁత వేటుడము రథ్యన్, మించుకొందళ్కు సం
లగ్నంబై నిగుడన్ ధరన్ గురియు వెల్లంబారు మబ్బొయనన్,
నగ్నాస్త్రప్రభలన్ దుమార మెగయంగాఁ బోల్చి "పిండారులా!
భగ్నం బౌనొకో! నాప్రయత్న"మని యుప్పొంగుచు సంరంభియై.

చ. ఉడుకుమనంబు నిబ్బరమె యూఁతగ దండడివాయ "సూర్యుఁ డి
ప్పుడు చరమాద్రిఁ గ్రుంకెను రిపుల్ చెలువానుగ రేయియెల్ల ని
క్కడఁ గడపన్ గలారు కడఁకన్ జని నర్సపురీశుసేనతో
దుడు కడరంగఁ బైఁబడక దొంగలపైకసి నాకుఁ దీఱునే?" 77

మ. అనునిర్ధారణ మూని చెట్టు దిగి యందం దాగుచున్ బెన్బొద
ల్డనకున్ మాటుగఁ దామసించుకొనుచున్ దండెల్ల నీట్రొంకిదా
పునకున్ జేరి గుడారముల్ బలిమటన్ "బోరింక వీ"రంచు ను
న్మనుఁడై పేటనుఁ జేరెఁ బయ్యనడకన్ మైఁ జెమ్మటల్ గాఱఁగన్.

మ. ఎఱుకన్ గోటఁబ్రవేశమొంది నరసాధీశుండు కొల్వీయఁ దె
ప్పితి, పిండారులయాగడంబులుఁ జెఱల్ బీభత్సకృత్యంబులున్
గొఱ లేకుండ వచించి, క్రోసెడమునన్ గొల్లంతయున్ గూడరా
వెఱపేమాత్రము నొంద కాఁగియట సుప్తిన్ జెందుటల్ దెల్పుచున్.

మ. "కనులారన్ గనినాఁడ తేఁడ! దయచిక్కన్ రేఁగి పిండార్లొన
ర్చినఘోరంబుల గర్తఘట్టణమునన్ జెప్పంగ నుంకింపఁ గ
న్గొనుఁ డిమే నెటులన్ వడంకెడినొ! మీకున్ మీప్రజాసంస్థకున్
బెనుముప్పున్ దొలఁగింతురేని యిపుడిద్దే లెండు దండింపఁగన్. 80

సీ. మసలుమానియలోన మాటాడనేరని
వారి ముంచిరి పేల్పుఁ బాఱఁగనుచు
సెలసి యిలాయిచుట్టలు మేన ముట్టించి
తోలి ప్రేలిరి "మేలుమే"లటంచుఁ
గొంపలఁ జిమ్ము దాఁకొల్పి యాల్మగల బి
డ్డల నందుఁ దోసి రవ్వలఁ బొగడుచు
నొకనల్లపూస చిక్కకయుండ నూఁచము
ట్టుగ దోఁచి రెల్లమాటులుఁ గడంక
గీ. మారిమసఁగనో యుప్పెనవాతెనొక్క
నాఁగఁ బురి పాడుబీడయ్యె నోగుణాఢ్య!
సంశ్రితావనవీర్యవిశాలహృదయ!
భూపచంద్రమ! పిండార్ల మాప లెమ్మ! 81

శా. నాతమ్ముం డెచటన్ గనంబడఁడు ప్రాణంబూని యున్నాఁడో లేఁ
డో! తీఱన్ వలయున్ మదీయసతి! యిల్లో! కొల్ల గాసిల్లనా
జ్ఞాతు ల్బంధులు మిత్రులున్ జెడక యుండన్ గల్గునే? యింక నా
కే తోలున్నది? యీకిరాతులను మాయింపంగఁదక్కన్ నృపా! 82

సీ. ఇల్లుగుల్లనొనర్చి యింగలం బిడిన యీ
కష్టులవసతులు కాలవలదె
కడుసౌమ్యు లగువ్రజల్ గాల్చి పేల్చిన యీ కి
రాతశరీరము ల్వ్రాలవలదె
పచ్చనికాపురా ల్పాడొనర్చిన యమ
దూతలు ధూళిగాఁ దూలవలదె
కళకళలాడు ప్రోల్లసిమసిచేసిన
వీరి గుడారముల్ ప్రేలవలదె
గీ. తోఁకఁజిమ్మునురిక్కనాఁ దుడిచిపెట్టి
రెన్నియోగ్రామముల వీరి నిప్పుడైనఁ
గాలకర్షితుల నొనర్పఁజాలకున్నఁ
గలదె కలయూరులకు నిరాకులత భూప! 83

శా. ధౌర్త్యంబున్ దొలఁగింప ధౌర్త్యమె కదున్ దక్షంబు, సిద్ధాసురా
మర్త్యుల్నైతము పోరులన్ విజయసంపద్భాజులై రీకిరియున్
కీర్త్యావేశము రాజలక్షణము, లక్ష్మీప్రాప్తి సిద్ధంబు, మీ
మూర్త్యాబద్ధమనంబునన్ సిరి యటన్ బొంచున్ ధరానాయకా!

మ. మనకున్ మార్మసలంగ లేరను నహంభావంబునున్ రాత్రిఁ గా
ననసీమన్ జెనకంగ నెవ్వ రిటులనాఁబోవ రన్నమ్మకం
బును నిండార సుషుప్తినొందెద రుపాంశుస్థానబుద్ధిన్ బరా
కునఁ బిండారులు గెల్వ తేలికగఁ జిక్కున్ రాజచూడామణీ!" 85

భు. అన న్నేలతేఁ డప్పు డొఁగా కటంచున్
జనత్రాణదాక్షిణ్యసంజాతరోషం
బునన్ క్షీరవార్ధిప్రభూతాగ్నిపూరం
బునా రేఁగి సేనాని మోమున్ గనంగన్. 86

ఉ. అంతకు మున్న బ్రాహ్మణునివ్యాసమునన్ గదనంపుటుబ్బు చే
నంతకతుల్యమూర్తియగు నాపృతనాపతి "చిత్ర"మంచు నా
క్కింతన సర్వసాధనసమృద్ధముగాఁ బెనుదండుఁ జేర్చి "ది
ష్టాంతముఁ గూర్తుఁ జోరుల" కటంచు నిగూఢతరప్రయత్నుఁడై.

శా. పాఱుందున్ దనతోడ రాఁగ ధ్వజినీపాలుండు పెన్సేనతో
గాఱున్ గంచెలు బీళ్ళుమిట్టలును బోకన్ జాటుసంధింపఁ గాం
తారంబందుఁ బులు ల్సివంగులో యనంగన్ బొంచి నిశ్శబ్దసం
చారంబొప్పఁగఁ జేరె నేర్పుకడిమిన్ సంకేతితస్థానమున్. 88

క. ఆవాహిని తస్కరలం
కావాసముఁ దగిలి పాయులై ముట్టి యెటుల్
పోవంగనీనిపొంగై
వావిరి ముంచెన్ బ్రవాహవైభవమొప్పన్. 89

మం. కల్లుంగైపొప్పఁగ వికలతన్ గ్రాలు పిండార్లగుంపుల్
తెల్లంబోవన్ రథసముడలన్ దేజులన్ సాధనాళిన్
గొల్లన్ దాఁటించి నరసరాడ్ఘోరసేనాసమూహం
బల్లంతన్ దొంగలను వడి వెంటాడి చక్కాడెఁ బ్రౌఢిన్. 90

శిఖ. తెగటాఱే తుల్కాళుల్ తికమకగఁ బెన్నిప్పు లగుచున్
బుగుల్వాఱన్ నెత్రుల్ స్ఫుటితగళనిర్ముక్తి దొనలై
మొగుర్లన్ జెంట్లోనా నిటునటుఁ దలల్ స్వేచ్ఛదొరలెన్
పగుల్వాసెన్ డొక్కల్ కటుతరరణవ్యాప్తిసచటన్. 91

శా. వాలున్ వ్రేట్ల శిరంబు లుర్వి బడఁ బైఁబైఁ జిందులన్దూఁకు పెన్
గీలాలంబులు యోధగాత్రముల సంకీర్ణంబుగా వ్రాలి ర
త్నాళిస్థాపితవర్మమట్టులయి యుద్యత్సూర్యరశ్మిచ్ఛటన్
గీలల్గాఁ దులకించె ఖడ్గరుచితోఁ గేల్గల్గు వియ్యంబులన్. 92

మ. జయముం బొందు చమూపతిన్ గలిసి నర్సారాయునాస్థానికిన్
రయమొప్పన్జని చోరనష్టసకలద్రవ్యంబులేకాక యె
న్నియొ సత్కారములొంది యందలమునన్జేరెన్ సహోదరుల్
భయముల్వాసి కనంగ గర్తపురి నప్పట్టాభిరాముం డటన్. 93

ఉ. ఆయమరావతిన్ దెగడు నాయమరావతి వెంకటాద్రిరా
ణ్ణాయకుఁ డీయుదంతము వినంగనె వీనిఁ బిల్వనంపి త
ద్ధీయుతు మేధకున్ ముదము దెప్పరమై విలసిల్లఁ గొల్వునం
దాయనఘున్ మహాపదమునం దుపవిష్టునొనర్చె శిష్టుగన్. 94

చ. పరమశివాలయంబుదరి బావికి నీరముగోరివచ్చు వా
రరయుటకల్గి సాయమిడఁ బ్రాణమునిల్చినభార్యతోడఁ గా
పుర మొనరించుచున్ సవనము ల్పొనరించి జగత్ప్రసిద్ధుఁడై
పరఁగెనతండు మంగయను బట్టిగఁ గాంచి సుఖంబుబ్బఁగన్. 95

సీ. తనపుట్టుకకుమున్నె దత్తుగా జనకుండు
కైకొన్న శివరామఘనయశునకుఁ
దనదుపుత్రత్రయంబునఁ బెద్దవానిఁ బ
ట్టాభిరామునొసంగి యాగవర్త్మ
రుసహాసనంబునఁ బసకెక్కు శాసన
దీక్షితుండౌ పరదేశిసోమ
యాజి సీతారాము లనువారెపుడుఁ గొల్చి
ప్రోదిఁగూర్పఁగ వాసిఁబొందె జగతిఁ

గీ. దండిపాండిత్యగరిమ యింతయును లోటు
పడనిప్రౌఢిమ కెల్లరు 'బా'గనంగ
దాత మంగయ్యశాస్త్రి విద్యాగురుండు
గృహము నిత్యాన్నసత్రమై రహిఁ జెలంగ. 96

గీ. క్రమత శివరాముపట్టాభిరామునకును
వారిపినతాతకుదుటిలోవాఁడనైన
నేను దత్తుండనైతి యిష్టానుపూర్తి
వినుతు తద్వంశకథ విను విశ్వనాథ. 97

క. ఇట్టలపుసూరినభలం
దుట్టంకితగురుయశోమహుండు, ప్రథముఁడా
పట్టాభిరాముతమ్ముఁడు
దిట్టరి పరదేశియజ్వ దేశికకళలన్. 98

క. మృత్యుంజయుఁ డాతనిసుతుఁ
డత్యంతాగమపటిష్ఠుఁ డధ్వరి భక్తి
ప్రత్యయపూర్ణుఁడు మహితా
పత్యంబుల నిరుపురన్ శుభంబులఁ బడసెన్. 99

సీ. వారిలో రాయపాధ్వరి మంత్రిశాస్త్రవి
జ్ఞాతయై నిగమనిష్ణాతుఁడగుచుఁ
గాంచిన సుతులలోఁ గడవాఁడు వేంకట
సూర్యనారాయణుం డార్యనుతుఁడు
కర్మిష్ఠియయ్యు నాంగ్లప్రాభవమునఁ ద
హశ్శీలుదారుఁడై యశము నొందె
సీతని పినతండ్రియే నాదు జనకుండు
శ్రీరామభక్తివిశేషయుతుఁడు
మిగుల సాధుచరిత్రుండు మేటియొజ్జ
భూమిఁ గొలుచుపనిన్ దొల్తఁ బూని పిదప
బాలికాపాఠశాలాధిపప్రశస్తి
శాంతజీవనమున సౌఖ్యవంతుఁ డయ్యె. 100

చ. అనుదినదేవతార్చనములందును బర్వములందు భక్తివా
హిని పరవల్లువాలి వెలయించు లయల్సొరయించి రామనా
మనిరుపమానగానబహుమానితకావ్యకళాతరంగము
ల్మనుకలబంటిఁగూర్చి జగముల్ మఱచుల్ మహితాంతరంగుఁడై.

ఉ. పోరులజాడఁబోఁడు నయపూతచరిత్రము వీడఁబోఁ డసం
స్కారులఁ గూడఁబోఁడు బయకారిపడంతులఁ జూడఁబోఁడు సం
సారమహారిషట్క-విరసంబులకుఁ ధృతి వాడనీఁడు నీ
డేరును లేరు లేరు ఋజువృత్తిని వీరికి లోకమం దనన్. 102

ఉ. ప్రేమకుఁ బ్రాపు, శిష్యులకుఁ బెట్టినభిక్ష, ప్రసంగమందు ను
ద్దాముఁడు, సత్కథాకథనదక్షుఁడు, తీర్పరి, రాజభూతవై
ద్యామలకీర్తిశాలి, బహుళార్థవిదుండును, సంఘకర్త, నే
నేమనియెంతు నీవెఱుఁగవే? పరమేశ్వర! తద్విశేషముల్. 103

క. ఈబ్రాహ్మణునకు సతియగు
టబ్రమె? పరసాధుచరిత, యఖిలాండాద్వై
తబ్రహ్మేశ్వరి, యోగక
శాబ్రహ్మసనవిధావిలాస, మహేశా!. 104

గీ. భర్తపట్టాభిరాముండు వైష్ణవాభుఁ
డాలి బ్రహ్మేశ్వరి సతీమహార్హచరిత
యఘటనాఘటనాదక్షుఁ డౌర! బ్రహ్మ
చిత్రచిత్రంబులన్ సృష్టిఁజేసి చూచు. 105

క. నాడీపరీక్షలోపల
నీడవరుల్ లేనికీర్తి నియ్యమ భర్త
న్గూడుకొని వైద్యయోగక
ళాడంబరమున మహార్తులన్ రక్షించెన్. 106

మ. "సతి రుద్రాంశలఁ బ్రీతిఁగాంచు" ననువిశ్వాసంబుచేనేమొ భ
ర్తతుపానున్వలెఁ గోపమూనఁ "బతి సత్వశ్రీకి ముగ్ధుండ" ట
న్మతిఁగాఁబోలును సాధ్వి మాఱనక సంసారంబు సౌఖ్యానుసం
గతి సాగంగఁ జరించు నోర్చి బహుసంతానంబుఁ బ్రాప్తించియున్.

చ. హరిహరగీతము ల్బహురసాంచితము ల్పతిసల్పఁ దత్త్వవి
స్ఫురణలగేయము ల్బహుళము ల్రచియించెఁ దదీయపత్ని యి
ట్లిరువురు భక్తియోగముల నేఁచి విచారమొనర్ప శిష్యులై
పురుషులు స్త్రీలు నెందఱో విముక్తిగడించి రనంగ వింతయే? 108

చ గురుతరరాజవైద్యమున గొప్పతనంబునుబొందె భర్త, భా
ర్య రమణులొందు గాన్పువివరంబులలోని చికిత్సలందు నే
ర్పరితనమొందె "ఘుగ్గరు"ను "బాగుసెబా"సన, హరిసేవచేఁ
బురుషులు స్త్రీలు నెందఱో విముక్తిగడించి రనంగ వింతయే?

మ. ఎవ రేకష్టములన్ వహించినను సుంతేన్యార్తచేరన్ మహో
త్సవముం బూర్వుఁగ సిద్ధమయ్యెదరు విసంబైన మార్గోర కీ
ర్తివదాన్యోత్తములందు నెల్లరకు పోటిన్ భక్తితాత్పర్యము
ల్శ్రిపుతాటబ్రిమి? నాఁడునాఁటికిని కల్మిన్ లోటదెల్లుండినన్.

సీ. వీరికిన్ బ్రథమకుమారుండు మృత్యుంజ
        యాభిధుం డతులహాస్యమున దక్షుఁ
డనవద్యకవితావిహారియై త్రిపురసం
        హారకృతి న్గాంచె భూరియశము
పితృభక్తి సుంత తబ్బిబ్బులేకయ పోస్టు
        మేస్టరై తనలోని మేలిగుణము
లమరు పుత్రుని కవిన్ హాస్యవిదున్ బుచ్చి
        పరదేశిసోమపుం బడసిమించె
    రెండవకుమారుఁడైన కోదండపాణి
    సబ్రిజస్ట్రారు బహుకావ్యచణుఁడు పుత్రి
    కాద్వయంబును సుతుఁడును గ్రాలవెలయు
    చున్నవాఁడు యశోభూతు లొప్పమీఱ. 111

చ. వరుస ముకుందరాముఁడనువాఁడు తృతీయుఁడు రామభక్తిబం
ధురుఁడు ఘనాంగ్లవేతనముతో విలసిల్లెడు పుత్రిపుత్రికా
గురుసుఖవంతుఁడై యతిథికోవిదనిత్యసమర్చకుండునై
సురుచిరగానశక్తి కొకసాటిసు చక్కనికంఠ మొప్పఁగన్. 112

గీ. వావిలాలాన్వయమున శివావధాని
మున్నబున్గాంచెఁ బెద్దన్న పుణ్యచరిత
రాజ్యలక్ష్మి మహాభాగ్యరాజ్యలక్ష్మి
తల్లిమాఱుగ మాకెల్లఁ దల్లియగుచు. 113

గీ. ఈపె చెలియలు కామేశ్వరీపురంధ్రి
యాపురాణవేంకటాద్రియయ్య వరించి
వారిదాత్మ్యత కింకొక్క వన్నెఁ దెచ్చె
పుత్త్రికయుఁ బుత్త్రులిర్వురుఁ బ్రోదిఁగూర్చ. 114

క. వీరి కనుంగుందమ్ముఁడ
సారాద్వైతమునఁ దమినెసంగెడి వాఁడ
న్జేరి సమర్పింతు నమ
స్కారము శ్రీవిజయవాటికావిజయేశా !. 115

ఉ. ఓగురుమూర్తి! సర్వభువనోద్యమసత్ఫలరూప! సేవకో
ద్యోగములోనఁ జాఁబ్రతుకుత్రోవలఁ గుక్షికి నంతయింతరాఁ
గా గడనల్ దొడింబడి చికాకులఁ దాటితిలునాకు నీకథా
భాగము సుంతఁ బల్కుకొను భాగ్య మొసంగితి గా కృపానిధీ! 116

చ. ఒకకవియాట పైఁబయిననున్నదె? భావముఁదెల్పుకోలు శై
లికి రసపుష్టి కెట్లొముదలించిన నేనియు రేఫఱాలగో
లకు నఱసున్నలీలకు నలంకృతిమాలకు వృత్తహేలకున్
దికమక లేక పారదగన్ దగి వాక్కు వశంబు కావలెన్. 117

క. తృణమాదాయముఁ దీఱిక
క్షణమే యగుచున్నజీవికన్ భాషాసై
పుణి గడనకెట్లు? కావ్యా
క్షణములు మాదృశుల కందుబాటగునవియే? 118

ఉ. రిక్తుఁడు రాజుఁగాంచి విపరీతకుతూహలమూనురీతి నే
శక్తియులేని నేను కవిశౌండులఁజూచి కృతిన్ గడంగితిన్
భుక్తియొ ముక్తియో యశమొ భూతియొ చూచెదఁగాక నేఁటి కా
సక్తి నెటెట్లొ పూన్కికొనసాగి ఫలించుటె మోదమీనెడిన్. 119

చ. తగుదునటంచు భారవికృతంబయి యెందును నారికేళపా
కగరిమ సంస్కృతంబున వికాసిలు నీకథఁ దెన్గుసేతకున్
దిగి కృతకృత్యతాస్మయపుఁ దేరువ నీకవ్వగింటి కీకృతిన్
సుగుణ నొసంగినాఁడ నెటు జొబ్బిలు ప్రేమల నేలుకొందువో. 120

మ. ప్రతిబింబంబొకొ? ఛాయయేనొ? అదియునా లేదొ? మిశ్రంబొ? జా
ను తెనుంగో? సరసంబొ? కాదొ? గుణమానో? నాఁక, సర్వజ్ఞ! భూ
పతి గోపాలుని కానఁగ న్గైకొను దయాభాగ్యంబు నొక్కింతచూ
పి తలిర్పంగదె, చిత్తశుద్ధియెగదా ప్రేమానుబంధాఢ్యమా! 121

ఉ. భారవిభట్టుజీవితముపైఁ గలగౌరవమూఁతగాఁగఁ ద
త్సారకథన్ గవిత్వపదసంగతముం బొనరించునాకుఁ జే
కూరదె వారికావ్యమునుఁగూడఁ దెనుంగొనరింపనంచు దై
ర్యారభటిన్ దొడంగితి నయజ్ఞులప్రేరణ మేలిప్రాపుగన్. 122

మ. పస లేకున్నను ధీయుతార్యకరుణాప్రావృట్సుధాధారలన్
బస ప్రత్యక్షరసానుభూతి వెలయన్ బ్రహ్మప్రసాదంబుగా
సుసమర్థత్వము సంక్రమింపఁ బరమాశుప్రాప్తి శ్రీభారవి
శ్వసనం బాంధ్రకళన్వహించె మురువెచ్చన్ మూఁడుమాసంబులన్.

ఉ. పాండితి సుంతలేదు మఱి పల్కుల కొండొకవింతరాదు పే
ర్దండికి చింతకాదు కవితాకళపైఁగల రంతుపోదు నీ
కొండను వంతుపాదెసఁగ దోయి! యొసంగెడి మంతునాది యే
కొండలచెంత చేదుఁ గయికొన్న సుఖంబె? దినంతువాదెకా!. 124

శా. నీవు న్నాకృతిఁగోరియుంటివనఁగా నిద్దంపుతార్కాణ లె
న్నో వర్తిల్లె నెఱుంగవే? సకలమందు న్నిల్చునీ వోగుణా
ఢ్యా! విన్నంతనె "బాగుబా"గను కవీశాస్యంబులన్ నీదువా
క్కే వాసించెననంగ సత్యమున కొక్కింతేని దూరంబొకో?. 125

శా. తా నాదెళ్ళకులాబ్ధిచంద్రుఁడగు మేధాదక్షిణామూర్తి యిం
దేనాడెంబు గ్రహించెనో వినినవాఁడే భ్రాతృభావంబునన్
దా నందందుఁగలట్టి దోసములపుంత ల్జూపి దిద్దింపఁగాఁ
బూనెన్ వ్యాజవిహీనుఁడై; సుజను లెప్డున్ మేలె సంధింత్రుగా.

మ. వినినంతన్ గడుమెచ్చి ప్రేమతొలుకన్ వేమూరి శ్రీరామశా
స్త్రి నితాంతప్రతిభుం డనేకబిరుదశ్రీశాలి నావాణి మ
న్ననుఁడై పొంగు చుదారవాక్యముల నానందంబుఁ జూపించి యి
ట్లనియెన్ "నీకృతి యేరి కీఁదలఁచి తయ్యా! తెల్ప వీలున్నదే?

గీ. దాని కే "నీశ్వరున కీయఁ దలఁచి" తనుచుఁ
జెప్ప ముఖసీమ మోదంబు చెంగలింప
"సాత్త్వికులబుద్ధి దైవసాత్కృతియె యాప
రంబు కావుటె యెట సహజంబుసుమ్మి. 128

చ "విజయపదంబు నీయభిధ వీడక యుండిన దానికర్థము
ల్విజయప్రతిష్ఠితేశ్వరుఁడు వేలుగఁ దానిడకున్న నేరిదున్?
విజయకవీశ! సంస్కృతిని వేత్కృతచే జయకాములందఱున్
భజనలు చేసి మావిజయవాడకుఁ జేరి తరించుచుండుటల్." 129

చ. అనివిజయేశుపైఁ దనకు హత్తినభక్తిని బ్రోత్సహింప నా
కు నది సమంజసంబగుచు కొండొకసంతసముస్ఫుటింప హె
చ్చినకుతుకంబు మేఱ నినుఁ జేరి యొసంగెద ప్రేమపెంపునన్
గొనఁగదవయ్య శ్రీవిజయకోవిద! శ్రీవిజయేశ! యీకృతిన్.

ఉ. ఇంపున కిచ్చమెచ్చుకొని యీకృతికవ్యవరించి తెంపునన్
బంపితి రాయబారమును బ్రౌఢతరుండగు రామశాస్త్రిచే
జంపానరింపనేల కయిసాచి గ్రహింపుము మంగళోక్తిమ
న్నింపుము హావభావపరిణీతకృతీద్యవధూవిలాసమున్. 131

ఉ. వర్ణము వృత్తమంచు బహుభంగుల నెన్నియొ పెండ్లికొంతు రొ
క్కర్ణవమంతశాస్త్ర మదియంతయు నేఁ డొకతంతెయయ్యె, న
భ్యర్ణమయీవివాహ మిఁక నన్యములెంచఁగనేల కన్య సం
పూర్ణకళావిలాసిని, యపోహలె నీదెన వర్ణవృత్తముల్? 132

మ. అదిగో! సూరెల సూరికోకిలము లయ్యారే! పురే! పెండ్లి యం
చుదితానందముతోడఁ గూడుకొని నీవూరేగ దీవింతుర్, సం
పదనిండార నవోఢతో సుఖకళావ్యాసంగముల్మీఱ భూ
మి దివిన్ గీరితిపిక్కటిల్లఁ దమిఁ గొమ్మీమోద మాతారమున్.

—* చంపకపుష్పమాల *—

హిమసుమదామముల్ రహివహిన్నిహితామరవార మారజిం
బమర మణీమరీచిలత లగ్గలముల్గ దిశన్ దిశన్ డిమిం
దిమలు మహిన్ మనన్ స్తుతిఁ గృతి న్నతి నీకొసఁగన్ నరానరిన్
విమలమహామనోజ్ఞవిధి విక్కు వివేకముగోము నోముమీ! 184

—* కందద్వయగర్భితచంపకబద్ధనాగబంధము *—

కనికరమున్ నిదాన మెసఁగన్ సరిభిల్లుఁడవై రణంపుసా
కున నరుదారుమానికము గోము రసమ్మునిగార మాభిము
ఖ్యనికరమున్ గనన్ నడిచి కాంచి రతిన్మరులూరఁగా నసిన్
మన వెరవుండ గానిడవె మావెరపుద్దెగ జేరు శాంతి వే. 135

—* గర్భితకందములు *—

కరమున్ నిదానమెసఁగన్ సరిభిల్లుఁడవై రణంపుసాకున నరుదా
నరుదౌరుమానికము గోము రసమ్మునిగార మాభిము ఖ్యనికరమున్
కరమున్ గనన్ నడిచి కాంచి రతిన్మరులూరఁగా నసిన్ మన వెరవున్
వెరవుండ గానిడవె మావెరపుద్దెఁగఁజేరు శాంతి వే కనికరమున్.

సీ. హయ్యంగవీనసామ్యాంత రంగుఁడ! నీకు
శాద్రిముద్రామహోన్నిద్రి! నీకు
పరమయోగాభ్యాసపారంగతుఁడ! నీకు
దారుకావనరసాధార! నీకు
కామహారీ! నీకు కంజధారీ! నీకు
గౌరీసురాపగాకలిత! నీకు
విజయనగావాస! విజయావనా! నీకు
సత్సుధాకలితదృగ్జాల! నీకు
భవ్యకృతి దీనినర్పింతుఁ బరమభక్తి
నవధరింపఁగదయ్య! నీదైనలీల
నాఁటిభారవిసంస్కృతపాటవంబు
తెనుఁగునన్ విన్నవించెదఁ దెలిసినంత. 186

శ్రీమదాంధ్ర

కిరాతార్జునీయము

(భారవి)

తృతీయభాగము

మొదటి సర్గము

శా. శ్రీదైవారెడిరాజరాజధర లక్ష్మిన్ దత్ప్రజావృత్తిఁ గ
న్గో దీక్షన్ వటుభూమికన్ మెలఁగుచున్ గూఢార్థము న్గాంచి యా
యాదృష్టంబు శ్రుతంబుఁ దెల్ప నలద్వైతారణ్యమధ్యంబునన్
దా దర్శించె యుధిష్ఠిరున్ వనచరోత్తంసుండు బద్ధాంజలిన్. 1

ఉ. ఆసమయంబునన్ బ్రణిధియాస్యమునందు వితర్కనిశ్చయో
ద్భాసకభావవీచికలు పర్వ యుధిష్ఠిరు డాయుచో నరుల్
మోసముఁ జేసి కొన్నసిరిపొందిక వాస్తవమున్ వచింప; సం
తోస మొసంగునంచు విహితుండు ముఖస్తుతి రజ్జులాడునే. 2

చ. “అరిఁ బరిమార్పఁగల్గు టెపుడా”యని, “యే మొనరింతు”నంచుఁ దాం
దరపడుభూపతిన్ మఱుఁగుతావునఁ జేరి యనుజ్ఞ నొంది యు
క్తిరచనఁ బొందు నర్థబలదీప్తి హ[illegible]రంగుఁ బ్రమాణశాస్త్రబం
ధురతకు విందుగాఁ బ్రణిధి దొడ్డనుడిన్ వచియించె నిట్టులన్. 3

మ. మనుజేంద్రా! భృతిపెంపు క్షేమమును నాత్మన్ గోరువాఁడాటచేఁ
బనులన్ వేగరి చారచక్షు నృపతిన్ వంచింపఁగాఁ బూనఁ డిం
పునె సంధించుసువార్తయే కలుగ దెప్డున్ జింత్యమైయున్నఁ గా
వున మంచిన్ జెడు గన్ని నానుడి నసంపుష్టంబు మన్నింపుమా.

మ. యజమానున్ దగురీతి దిద్దనియమాత్యత్వం బదేపాటి? స్నే
హజమంత్రంబున మేలుఁగాంచనినృపుం డాతండు నేపాటి? రా
జ్యజయోత్పాదకభూరిసంపదలు తామై చేరుఁగాదే కదున్
నిజమౌ పొందిక కూరిమిన్ వెలయుమంత్రిన్ మానవాధీశ్వరున్. 5

గీ. సహజదుర్గమ మగురాజచరిత మేడ?
జ్ఞానవిరహితమాదృశజన మదేడ?
కలని గూఢారిషాడ్గుణ్యకలన మెఱుఁగఁ?
గాంచుకొంచెము మీకృపన్ గలుగుఫలము. 6

గీ. అడవిపాలైతి రీరు రాజయ్యెఁ దాను
గాని మీవల్లఁ గీడు శంకఁగొని యునికి
కతన దుర్ద్యూతవిజితజగంబు ధర్మ
పరతచే నిల్పుకొన మేలుపాటుఁ బడెడి. 7

చ. చెడుగులఁ గూడి నిన్ను గెలిచెన్ గొన రాజ్యముఁ గౌరవేంద్రుఁడి
ప్పు డనువు మేలిపాలనముఁ బూని నయోన్నతిఁ గూడ గెల్వఁగాఁ
గడకఁ జరించు; లబ్ధరమఁ గావఁగ దుష్టులచెల్మికంటె న
క్కుడుగద స్పర్ధ సత్పురుషకోటులతోఁ బురుషార్థసిద్ధికిన్. 8

మ. మనుధర్మంబుల శ్రద్ధతో నడపు సమ్మాన్యావనీనాథులం
దనఘుం డీఘనుఁ డన్నకీర్తిఁ గనఁగా నాసించి షడ్వైరిశా
సనుఁడై రచ్చకు రేఁబవళ్ళనుపులై సంధిల్ల భాగించి పా
ల్పు నయం బొప్పఁగఁ బౌరుషక్రియల నాభూజాని సాధించెడిన్. 9

గీ. సేవకుల మిత్రులట్ల రంజించుఁ బ్రీతి
మిత్రులను బంధులట్ల కామించి తేర్చు
బాంధవుని దుల్యరాజన్యభాతిఁ జూచు
గర్వకపటంబులకు లోనుగా కతండు. 10

గీ. కడఁగి యొనరించుధర్మార్థకామగతుల
గుడుసువడ దాతనిమనంబు కొంచెమైనఁ
బక్షపాతంబు విడి సమవర్తి యగుట
చేఁ ద్రివర్గంబు లొండొంటిఁ జెంది వెలయు. 11

గీ. ఈవిఁ జూపని సాంత్వన మెనయఁ డెపుడు
నాదరణలేని యేదానమైన నీయఁ
డధికసత్కృతి గుణహీనునందుఁ జూపఁ
డతఁ డుపాయజ్ఞుఁడై రాజ్యహితముపొంచె. 12
గీ. ధర్మము నతిక్రమించినఁ దనయుఁగాని
పగతుఁగాని గురుప్రోక్తభవ్యశిక్షఁ
బఱపు లోభకోపంబులఁ బట్టువడక
నిర్జితేంద్రియుఁడై రాజనీతి వలచి. 13
చ. వికలులు గాక శాత్రవుల స్వీయులఁగా నొనరింపఁజాలు వా
రి కలిమి మెంచు, నమ్మఁ డెవరిన్ మనసిచ్చినయట్లు దోఁచు, నొం
డ్లకుఁ గలతల్ ఘటించి స్వబలంబును బెంచు, సమర్థులైన సే
వకులకుఁ బ్రసిద్ధి సిరిఁ బాలిడి ప్రేమ విభూతిఁ బేర్చెడిన్. 14
గీ. వారివారికిఁ దగినసత్కార మొసఁగి
యుచితగతిఁ బనిఁ గొనునేరు పొనరియుంట
నతనిసంపద స్థిరమై మహార్ఘ్యఫలవి
శేషదాయకమగుచుఁ బ్రసిద్ధి నొందు. 15
ఉ. రాజులు వాజులున్ రథపరంపరలున్ గడు మూఁగియుండు త
ద్రాజసభాగృహాంగణపదంబులఁ గానుకగా ధరావతుల్
భ్రాజితభక్తి నిచ్చుగజవారమహోత్కటదానధారలన్
రాజిలు సప్తపర్ణమధురచ్ఛదభవ్యసుగంధవాసనల్. 16
లయగ్రాహి. కేవలము వర్షములపై వెలయఁబోని పెను
జీవనము లుండుటఁ గృషీవలులఁ గష్టం
బేవలన లేక దునకే విరిసి పండునటు
లై వెలయుఁ బైరు లెపుడే విరివిగాఁగన్
గావునఁ గురుప్రజలకైవసములై సిరులు
లావొసఁగ నానృపునిచేవ యనదానే
భూవర! చిరప్రతిభతో వరలువృద్ధి నిఖి
లావసరముల్ కళలతో విడిసియుండున్. 17

చ. ధనదసమానసంపద నుదారయశోనిధి జాలిగుండెవాఁ
డునుగ నటన్ సుయోధనుఁడు టొంపులు పోఁకనిజాగరూకతన్
బనిఁగొని కావ నీతికటుబాధలు లేమికి నార్ద్రమై ధరా
జనని సమస్తసంపదలు జల్లునఁ జేపి తనంత నీనెడిన్. 18

సీ. అతిబలశ్రేష్ఠులు నభిమానధనులుఁ బు
ష్కలధనంబులఁ దుష్టిఁగనినవారు,
శస్త్రోపజీవులు సమరంపుఁగాకల
నారితేరినమహాయశులు ఘనులు,
స్వార్థపరులు గానిశౌర్యసంపన్నులు
స్వామికి ద్రోహ మెంచనిమహాత్ము,
లాసుయోధనునకై యసువుల నైన న
ర్పించి మే లొనఁగూర్ప నెంచువారు,
గీ. నేను నే ననుమేల్స్పర్ధఁ బూని యధిపు
మన్ననకు నెప్డు ముందంజ మలయువారు
వానిరాష్ట్రంబుదశదిగ్వితానములను
బలువు రున్నారు బహుళసంపదలు పొదల. 19

గీ. రాష్ట్రమును దిద్దుకొని యన్యరాజకృతుల
నమ్మఁదగువేగు తెలుప నంతయు నెఱుంగు
బ్రహ్మవ్రాలట్టు లతనితంత్రములగుట్టు
ఫలసమావాప్తిదాఁకఁ దోఁపనిదిసుమ్ము. 20

శా. చాపం బెత్తఁ డొకప్పుడైన నెపుడున్ జ్యావల్లి సంధింపఁ డే
కోపం బాస్యముపైనఁ దేఁడు, గుణసంగుల్ గౌరవం బుంచుచున్
భూపశ్రేష్ఠులె వానిశాసనము నెప్డున్ మౌళిపైఁ దాల్తు రిం
పౌ పూదండను శీర్షమం దునుచునట్లు రాజకార్యంబులన్. 21

శా. ఆదుశ్శాసను నాత్మయౌవనమదవ్యగ్రున్ గఠోరాజ్ఞునిన్
సోదర్యున్ వరయౌవరాజ్యపదవీశోభన్ బ్రతిష్ఠించి య
జ్ఞాదిన్ బ్రౌఢపురోహితాజ్ఞఁ గొని సమ్యగ్రీతి నుత్సాహియై
మోదంబొప్ప యజించు నాహుతులఁ బెంపున్ గూర్చి వైశ్వానరున్.

గీ. చతురుదధివేష్టితావనీశత్వ మొంది
యెదురులేని రాజాధిరాజితఁ దనఁగ
స్థిరత నొందియు మీరాశ చింత వనరుఁ
దెగనిబలియురపగ గుండెదిగులు కాదె. 23

గీ. నీప్రసంగంబు జనులలో నిగిడినంతఁ
బ్రబల మగుక్రీడి పృథుపరాక్రమము గుండె
లవియఁజేయంగఁ దలవాల్చు నధికభీతి
గారుడము విన్న ఫణి ఫణాగ్రంబుభాతి. 24

ఉ. కావుట నద్దియే న్గపటకల్పన మి మ్మలయింపఁజూచెడున్
గావున శత్రువర్తనముఁ గార్యములున్ విని యెంచిచూచి యా
లా వఱఁగాఁ బ్రతిక్రియ విలంబన మూనక సేయుమయ్య! వా
ర్తావహనంబె సూదృశవిధానము పైకృతి మీ యధీనమే. 25

గీ. వనచరాగ్రేసరుం డిట్లు పలికి మేలు
పసదనం బంది వెడలినఁ బాండు నృప
తనయుఁడును ద్రౌపదీగృహాంతరముఁ జొచ్చి
సకల మెఱిఁగించెఁ దమ్ములనికటమందు. 26

—* ధర్మజునకు ద్రౌపది హితోపదేశము *—

ఉ. ద్రౌపది వైరిపెంపు విని తాఁ బలికెన్ మును ధార్తరాష్ట్రరా
జాపశదుం డొనర్చినమహాపదలున్ గురురాణ్మహాసభా
వ్యాపృతి రాజసూయసవనావభృథస్నపనాతిపూతకే
శాపహృతిన్ ఘటించినయనర్థము ధర్మజురోష ముబ్బఁగన్. 27

చ. వనిత స్వతంత్రమై తెగి భవాదృశపండితసన్నిధిన్ వచిం
చిన డెదయేన్ దిరస్కృతిగఁ జెల్లు టెఱుంగుదు శాసనంబు నై
నను నరిదుష్కృతుల్ మనమునన్ బడి ప్రియ్యడ నాఁగలేక యి
ట్లనియెద, సాధ్వి కిట్టి దసదైన క్షమింత నమస్కరించుచున్. 28

శా. నీ వంశంబున నింద్రతుల్యు లగుభూమీనాయకుల్ దీర్ఘకా
లావిచ్ఛిన్నవిభూతి నేలిరొను రాజ్యం బిట్లు చేసేతులన్

వైతాళికోద్గీతవంశకథాస్తుతి
మంగళాదుల నిద్ర మాని లేచు
గీ. మీర లందఱు శిలలపైఁ గారుకఱకు
దర్భపైన శయించి యిత్తఱి శివారు
తంబులనె మేలుకొనుట కెంతయును వగపుఁ
గినుక మది రేఁగు నెట్టులు మనెడిదాన? 38

చ. పలుచవు లుప్పతిల్లు రసబంధుర మన్నము బ్రాహ్మణప్రసా
దలలితమై యొసంగి ప్రమదంబు లొసంగఁగ నారగించు మీ
ర లిటులు వన్యమూలఫలరంజితులై పడియుంట మీయశో
విలసన మట్లు దేహములుఁ బెంపఱ నోర్చెద నెట్లు భూవరా! 39

చ. మణిమయపీఠికాళి నృపమండలమౌళికిరీటచారుతో
రణజచిరత్నరత్నరుచిరంజితతావకపాదపద్మముల్
వణకుచు వన్యసత్త్వమునివల్లభసంతతఖండితాగ్రముల్
తృణములు దర్భ లుండు వనదేశముఁ ద్రొక్కుట కెట్లు సైఁచెదర్?

ఆ. వైరికృతము గాక భగవద్విధానమౌ
పాటు మీరుఁ డుత్సవముగఁ గాంచు
నీవిపత్తు శత్రుకృత మాట రోసంబు
పెల్లు నామనంబుఁ బెల్లగించె. 41

ఆ. శాంతి వదలి మరల శౌర్యంబుఁ బాటించి
యరులఁ జంపఁ గరుణ నాజ్ఞ నిండు
పగఱ శమముతోడఁ దెగి సిద్ధిఁ గొన భూమి
పతుల నా నిరీహ యతులఁ గాక? 42

గీ. తేజమున మిన్నలై కీర్తిదీప్తులైన
వారు మీబోంట్లె యిట్లు దుర్భరపరాభ
వాగ్నిశిఖ శాంతి వరియింప నయ్యో! నిలువ
నీడ లే కభిమానంబు నీల్గ దెట్లు? 43

ఉ. రాజకులోచితం బగు పరాక్రమము న్గొను తెంపు లేనిచో
నీజయలక్ష్మిచిహ్నితము లిందఱఁ గార్ముకముల్ త్యజించి వి

భ్రాజితపావకాహుతుల భక్తి యజింపుఁడు మానివృత్తి; నే
లా ? జడతన్ బ్రిభుత్వమున కవ్వల ముక్తికి రెంటికిన్ జెడన్. 44

శా. ఆహా యెక్కడ లేదు ? గెల్పుఁగాన రాజ్యప్రక్రియన్ సంధిత
వ్యాహారంబుల రంధ్రము ల్నెమకి స్వార్థావాప్తిఁ బెంపొందుటల్?
బాహాటంబునఁ జాట గండముల నుత్పాదించు శౌర్యంబు నెం
దేహంపీరుఁడు సైఁచు ? మాముఖములందే ప్రొద్దు వొడ్వత్తెనే. 45

ఉ. ఎండయు వెల్గు మాయ సమయేరితసద్విధి నబ్ధిఁ గ్రుంకియున్
పొండి తమంబుఁ జెందురవిఁ బ్రేముడితో దినలక్ష్మి చేరున
ట్లుండఁ దొఱంగి పెన్నపథ మారయ నుగ్రవిపత్తులందు ని
ట్లుండిన మిమ్ము రాజ్యరమయున్ మరలన్ వరియించుఁ గావుతన్. 46

రెండవ సర్గము.

పంచ. హితోపదేశమై మహార్థహేతుయుక్తమై మనో
హితానుసారమైనప్రియేరితంబు యోగ్యమున్
మతిన్ వృకోదరుండు రాజమాళితోడఁ బల్కె యు
క్తితర్పితం బుదారసారదీపితంబు వాక్యమున్. 1

ఉ. క్షత్రకులాభిమానవతి చాన సమస్తముఁ జక్కనెంచి స
న్మైత్రి చెలంగ దేవగురుమానము మించిన మేలివాక్కు స
ర్వత్రి మహాద్భుతంబుగ నవారితమాగతి నొప్పఁబల్కెనే !
పాత్రము శాస్త్రబద్ధము శుభప్రతిపాదకమై యెసంగఁగన్. 2

స్ర. గంభీరావర్తనక్రగ్రహణభయసమాక్రాంతకల్లోలదుష్ప్రా
రంభం బంభోధి దాఁటన్ బ్రబలుఁడును ఘనత్రాసమున్ జెందునట్లే
సంభావ్యానేకసంధిశ్రమయుతకటురాజ్యవ్యవస్థార్థనీతిన్
శుంభత్పాండిత్యశౌండుల్నెఱ వెఱతురనంజోద్యమీయర్థవాక్కుల్.

చ. ఘుటిక యొకింతయే యయినఁ గోటిగుణంబు గుణంబు పథ్యసం
కటమున కేమి? యట్లు సతి కర్జముగాఁగ వచించుసూక్తి మి
క్కుటముగ రాజ్యసంపదలఁ గోల్పడఁ జాలినదాట దాన నొ
క్కట నొకయింతయుద్ధమును గల్గిన నేమగు గ్రాహ్యమోఁ జుఁడీ!

ఉ. త్వాదృశపండితు ల్గుణహితప్రవణు ల్గద; లోకమందు "బా
లాదపి" యన్నసూక్తి ప్రబలంబ సుసంగత మైనన్యాయని
ష్పాదన మూను స్త్రీజనవచస్స్తుతులన్ గ్రహణాతియోగ్యముల్
పైదలివాక్య మర్థరసబంధురమౌటఁ బ్రపంచనీయమౌ. 5

ఉ. కొట్టినపిండు వీరు నృపగుహ్యచతుష్కళ; లెందు నెట్టి సం
ఘట్టనలన్ వివేకమునఁ గ్రాలు భవన్మతి నిండువాఁడిఁ జే
పట్టినమేల్మి; నోనృపతిభాస్కర! నేఁ డిట రొంపిఁ జిక్కి య
ట్టిట్టనలేని హాస్యగతి నిల్లు కలంగి నశింప నేటికో? 6

గీ. దేవతలుఁగూడఁ బొగడెడు నీతివిజ్ఞ
వృత్తి నిటఁ గొద్దిపగలఁ నిస్స్పృష్టచర్యఁ
బురుషకారంబు నశియించిపోవునేని
నింతకంటెను గష్ట మిం కెద్ది కలదు? 7

గీ. అరులసంపద తుదిఁ జెడునట్టిదైన
సైఁచు విజ్ఞుం డొకస్థని సైఁపఁబోఁడు
కడకుఁ బెంపిడుతాత్కాలికక్షయంబు
నదనుఁ గని సైఁచుఁ బ్రతిక్రియ నాచరించు. 8

చ. కుశలుఁ డుపేక్షసేయుఁ దనకొంచెపుదుర్గతి శత్రుఘోరదు
ర్దశ కవలన్ గదున్ దడవుగల్గ జనించు నటంగెనేని; నా
కృశత శరీర ఘటిల్లుఁ దనకేనని లోఁచినఁ దత్క్షణంబె త
త్ప్రశమనకృత్యమున్ సలుపు; పార్థివ! యీమనపాటు సహ్యమే?

వృత్తము. సకలవిధముల శాత్రవుఁడు బలశాలియై పెనుపొందఁగా
వికలు లగుచు నుపేక్షఁ గొను పృథివీపతు లెడ కుందురే?
ప్రకటశుభగుణరక్ష వెలసెడు రాజ్యలక్ష్మి త్యజింపదే?
వికలమతులయి పిలుకడఁక వివేక మెఱుఁగనిమూఢులన్. 10

ఉ. ఏవిధిచేతనో యొకట హీనత నొందిననైనఁ దెంపు స్వా
భావిక మైనయుత్సుకతఁ బాయనినిష్ఠురకార్యదక్షుఁడే
నావిభునిం బ్రజల్ గడు సహాయ మొనర్చి సముద్ధరింతు రే
త్రోవనొ పూని శుక్లశశిశ్రీఁ దగు భూత్యభివృద్ధి యొప్పఁగన్ 11

గీ. చారుసప్తాంగవృద్ధికిఁ గారణంబు
భవ్యపంచాంగనిర్ణయపటిమ సూవె
దైవనియతిని జనులట్లు తద్బలంబె
పనుల సమకూర్ప దక్షత ననుసరించు. 12

ఉ. ఉన్నతముం బ్రియంబునయి యొప్పుమహాపద మొందఁగోరు శా
త్ర్యోన్నమితాభిమాని పతనోగ్రతఁ బాపఁగ నాత్మశక్తిసం
పన్నతయుం స్వయంకృషియె పట్టని నమ్మును; తాఁడి నెక్కువా
రి న్నగయింతు రెందునక? భృత్యభృతుండును శౌర్యవంతుఁడే?

ఉ. విక్రమహీను నాపదలు పెల్లుగఁ బోఁకు; విపన్నభావికా
లక్రమమెల్ల వక్రమగు; లగ్గెఱువాని కగౌరవంబు ని
త్యాక్రమణంబునన్ ముసురు; నట్టినికృష్టుని రాజ్యలక్ష్మి యొం
డేక్రియ మెచ్చి కోరు నొకయింత హసించి తొలంగకుండఁగన్ 14

గీ. ఉన్నతికిఁ జేటుఁ గూర్చునుద్యోగశూన్య
జడత చాలును జాలును జాలునయ్య
పటుపరాక్రమలభ్యసంపత్సమృద్ధి
చెడి నిరుత్సాహు లగువారిఁ జేరునయ్య? 15

క. సమయావధి చనునంతకు
శమ మూనుద మన నరేంద్రసంపదఁ జిరకా
లము రుచిఁ జూచి సుయోధనుఁ
డమరించునె మనకు? వానియనయ మెఱుఁగమే? 16

గీ. కాదు, తనయంత నే వైరి నీదురాజ్య
మంతయు నొసంగు ననుకొంద మపుడు జగము
లెఱుఁగు మాభుజపుష్టికహీనపౌరు
షంబునకు నింతయుఁ బ్రయోజనంబు కలదె? 17

చ. స్వయముగ మన్నికొన్నగజసారమదాంచితభూరికుంభసం
చయములఁ గాదె వర్తనము సల్పు మృగేంద్రము? శూరలోకమం
తయుఁ దనదీప్తికిన్ లఘుతఁ దాల్చు మహాపురుషుండు కీర్తిసం
క్షయముగ నుండబత్తెము మెసంగుచు నన్యభృతిన్ జరించునే ?

త. జని క్షణాత్మక మానుషంగికసంపదల్ ఘనతుల్యముల్
మనుఁ జిరంబుగఁ గీర్తియొక్కటె ; మానియౌ పృథివీశ్వరుం
డనయ మన్యనృపాలశౌర్యభయావహం బగు నిత్యకీ
ర్తినె వరించును గాని యుద్ధగతిన్ ద్యజించునె జంకునన్. 19

గీ. బూడిదను గాలుసేతులఁ బోఁగుఁజేయు
జనుఁడు మండెడువహ్నిని జెనకఁజనఁడు
మాని సుఖముగ దేహంబునైన వదలు
శౌర్యసంపచ్ఛరీరంబు జార్చుకొనఁడు. 20

చ. ఉదుటున మిన్నుముట్టెడుపయోధరపంక్తులఁ జూచి మించుటు
న్మదమున మాఱుగర్జనల మార్కొన రేఁగు మృగేంద్ర మేటికో ?
యెదుటియశోవిశేషము సహింపమి యెందుఁ బ్రతాపదీప్తి కా
స్పదు లగువారినైజ మనవద్యమహోత్కటకీర్తిఁ గోరుటన్. 21

గీ. మీ నిరుత్సాహమునఁ బూన్కి మిడుకకున్న
నింత కరులు విపత్ప్రాప్తి వంతఁ గనరె ?
మాంద్యముఁ ద్యజించి గురువిక్రమప్రకర్ష
కుత్సహింపుఁడు విహితజనోత్సవముగ. 22

స్ర. ఆశామత్తేభముల్ 'ఛీ' యనుచు నిజకరన్యాసతన్ దాఁకుపోల్కి
న్నాకంబున్ గూర్చుతీవ్రోన్నతగతి వెలయ న్వచ్చునాల్గబ్ధులో నాఁ
గా శక్రోరుప్రతాపుల్ ఘనులు నలువు రుగ్రంబుగా నీదుతమ్ముల్
పాశాదుల్ దాల్చి చెండన్ బరులు గణమునన్ బార కేరుండువారల్

గీ. అరికృతావజ్ఞ మీహృదయంబునందుఁ
బ్రజ్వలించినక్రోధాగ్ని పరవధూరు
నేత్రనిర్యదమంగళనీరపాత
ములఁ బ్రశాంతిని బడయంగవలదె చెపుమ. 24

—* ధర్మజుఁడు భీమునకుఁ గ్రోధోపశమనంబుఁ జేయుట. *—

ఉ. మత్తగజేంద్రముం గ్రమత మావటివాఁడు శమింపఁ జేయు న
ట్లత్తఱిఁ గోపఘూర్ణితు మహాత్తరమన్యుపరీత ఘోరవా
గ్వృత్తుని వాయుపుత్త్రుఁ బృథివీపతి సాదృతి శాంతమానసా
యత్తు నొనర్పఁ బల్కె బహుళార్థరసాయనభవ్యమాధురిన్. 25

చ. మసకలు లేక పైమకిల మాపినయద్దమునందు బింబము
ట్లు సకలసత్ప్రమాణకము లోపము లేనిసమగ్రసౌష్ఠవ
ప్రసరకమై మనోజ్ఞరసబంధురమంగళసూచకంబునై
యెసఁగుత్వదీరితోక్తి భవదీప్సితముం వెలిపుచ్చె నిమ్ముగన్. 26

గీ. విశదపదమై మహార్థసంవేష్టితమయి
మహితసందర్భశుద్ధిఁ బొమలసి, యెందు
నేని బునరుక్తి వ్యర్థోక్తి లేనియట్లు
పల్కితి సమర్థహితవాక్యపటిమ మెఱయ. 27

గీ. యుక్తి నిగమావిరోధంబు నొప్ప నిట్లు
శాస్త్రవిహితప్రసంగంబు సలుప నున్న
యున్కి నెవ్వని కగు? నీదుయోజనలకుఁ
దమ్ముఁడా! మెచ్చుకొంటి స్వాంతంబునందు. 28

ఉ. ఐనను సంశయంబు విడదయ్యెడుఁ గార్యము నిర్ణయింప; నిం
డైనవిభూతి నున్న యభియాతినృపాలకుఁ డంతసుల్వుగాఁ
బూనునె భేదకారణముఁ బోలిచి సంధి నొనర్ప? రూక్షమా
మానసవృత్తి రెంట నఱుమన్ దగునిశ్చయ మేమి చిక్కెడిన్?

గీ. మంచి సెడు నెంచకయ సాహసించువాని
కగు ననర్థోదయములు ప్రత్యంతరమున
బాగు నో గెంచి పనిఁబూనువాని సంప
దలు వరించు గుణాకాంక్షఁ దమకుఁ దామె. 30

గీ. కావ్యబీజాళిని వివేకకంకణముల
నించి పాలించువానికే నిండుఫలము

లంబుదమువలె వాఁడె లోకాగ్రపీఠ
వర్తియై సంతతసుఖంబుఁ బడయుచుండు. 31

గీ. సాంప్రదాయికశ్రుతమె భూష యగు నరున
కాశ్రితునకు శాంతియే యాభరణము
ఉచితవిక్రమమే నగ యోర్పునకును
న్యాయసిద్ధమె తొడవు శౌర్యానుగతికి. 32

ఉ. ఎక్కువగాలి సోఁకఁ జలియింపనిదీపముచేతఁ జీఁకటిం
జిక్కినవస్తువుల్ తెలియఁ జెందిక నంబునట్లు కార్యపుం
ద్రొక్కటఁ జిక్కుబుద్ధికి నిరూఢిగ నర్థాకృతిన్ వచించుఁ జెం
పెక్కువివేకబద్ధగతు లెందు బహుశ్రుతశాస్త్రవాక్యముల్. 33

మణిగణనికరము. అనుభవపరు లగునధికగుణులతో్ర
వనె నడచుకొనినఁ బఱగును శుభముల్
కను గలిగినపడకను విధిహతిచేఁ
గను నసుఖములు సుఖము లనవలయున్ 34

చ. గెలుచుతలంపె యున్నఁ బరకీలితదుష్కృతినైన కోపముల్
మలచి, భవిష్యదర్థఫలమానముఁ జక్కఁగ నెంచి యోగ్యవే
ళల ననుకూలపౌరుషబలంబుల మేలియుపాయముల్ బ్రవ
ర్తిలఁ జరియించి పూర్ణజయదీప్తిని నేర్పరి సిద్ధి నొందెడున్. 35

మందా. భానుండైనన్ జగ మఖిలమున్ బ్రాము సాంద్రాతమంబున్
బోనూకున్ దా నుదయశిఖరిన్ బుట్టు మున్నే; యటుల్ మే
ధానైశిత్యం బసుర మొదలన్ దాల్మ్రిమైఁ గ్రోధజాతా
జ్ఞానంబున్ బో నడఁపఁదగు నిష్టపరివృద్ధిన్ గనంగన్. 36

గీ. సహజకోపంబు గలబలశాలి మోహ
జనితకోపప్రకోపంబు జార్ప లేఁడు
కృష్ణపక్షేందుకళఁ బోలి కృశత నతని
సకలశక్తులు సంపదల్ సమయుఁ జూవె. 37

మ. ఋతుకాలంబుల యోగ్యదీప్తిఁ గాని యర్చిష్మంతుఁ డెట్లీజగ
త్స్థితి నౌన్నత్యమునన్ జరించు నటు ధాత్రీజానియున్ రాజ్యవ

ద్ధతులన్ మిక్కిలికోప మెక్కువమృదుత్వం బూన కాయాపరి
స్థితులన్ మేలగున్యాయవృత్తిఁ గొనినన్ శ్రేష్ఠత్వమున్ జెందెడిన్.

చ. సిరి శరదభ్రచంచల, వశీకృతి కందక యింద్రియంబు లు
ద్ధురమదవాజిరీతిఁ జెడఁద్రొక్కుస్వభావమునన్ జెలంగు, సు
స్థిరత సిరుల్ గనం గలవె ? తెంపు, వివేకము, మంచి, నిండుని
బ్బరము, వహించి రెంటిఁ దగుపాటునఁ బాలనఁ బూనకుండినన్.

గీ. తత్తఱించుమనంబునన్ దఱి నెఱుఁగక
పొలుచుసంక్షోభ ముడుపంగవలయు మేటి
ధీరతన్ దాల్చి ; యబ్ధి గంభీరవృత్తి
శ్రేష్ఠుఁ డనుకీర్తి నెట్లు లార్జించెఁ గనుము. 40

గీ. శ్రితముఁ గల్గియు దేహశత్రుల నడఁప
లేనివాని సిరుల్ పట్టులేక పేరు
మాలి నశియింపవే క్షణమాత్రి? పవన
తనయ ! కసి కింత స్వేచ్ఛ నిచ్చినను మేలె ? 41

చ. అరికృత మైనపాటున మహాత్తరకూపమునందుఁ జిక్కి ని
బ్బరము వహించి కల్గినయుపాయము దాఁటునుపాయ మెన్న కా
తురమునఁ దీవ్రశోకమునఁ దుందుడుకుల్ రచియింప మేలె? మా
యురె ? యధరోష్ఠపీడనకు నున్నదె లాభ మశక్తకోపికిన్ ? 42

చ. ప్రకృతిజనుండు వోలె ధృతిఁబాయకు మన్న ! భవిష్యదర్థదీ
పటిత పురాకృతోరుకృతిబద్ధముగాఁ గను మన్న ! ముప్పలోం
దక పరిపంథినాశన మొనర్పఁగ నోర్పును మించుమేలిసా
ధకము లభింప దన్న ! విహితం బిది యెన్నఁగ దన్న ! పావనీ! 43

మ. మనకాప్తుల్ సహజానురాగకరుణా మానోగ్రు లాయాదవుల్
మనలన్ వీడి సతంబుఁ గౌరవులసమ్మానంబె యాసింప రే
పునఁ గాలానుగతిన్ దదుజ్జ్వలబలమ్ముల్ మీఱ విజృంభింప నీ
ఘనశౌర్యంబును దోహదం బిడ నశక్యం బుండునే సోదరా! 44

ఉ. కాలవిరోధతన్ మనకుఁ గల్గినదైన్యము నాత్మసిద్ధి కాఁ
బోలుటయున్ సుయోధనునిఁ బొందినయట్లు నటించుచుండ్రి గా

కోలములందుఁ బ్రాణతతు లుండుననుచు మ్రుచ్చిట యాదవాళిచు
ట్టాలకు మిత్రకోటి కచటన్ గలతక్కినవారివారికిన్. 45

ఆ. మనము వైరి కొవ్వుకొనినకాలావధి
గడపఁదగునె? తీఱఁ గడపినంత
నినుఁడు పొడిచి పద్మినిని దేర్చుగతి వీరుఁ
గలనఁ బొడిచి తేర్పఁగలరు మనల. 46

మ. ఎవరిన్ సుల్వున గెంటి కొంటి ధర వాఁ డేపూని నిర్జింప సం
పదఁ గోల్పోయినరాజు లంద ఱిపు డస్మత్పక్షమై రన్నదు
ర్మదుఁ డీయాదవులన్ దదీయహితసమ్మానంబునన్ జూచునే ?
యది వా రైనతురె? మానవంతు! లోకమర్త్యవ్యక్తి నైఁపం డనన్.

ఉ. భూరిరమన్ వరించి కడుఁబూనికఁ దాల్చినస్వల్పసామ్యతన్
జేరినకొద్దిసంపదలచే వినయప్రతిబద్ధపూర్వవి
స్తారమదంబుపొంగుల సంగు నిసర్గదురాత్ములందుఁ జే
కూరునలంతియున్ మరలఁ గొంచెపుకాలమునన్ నశింపఁగన్. 48

క. తప్పక మూఢుం డగును గ
కుప్పతి మదమానకలితకోపనుఁ డగునే
నొప్పదు నయ మతిమూఢున
కెప్పుడుఁ ద్యజియింత్రు ధర్మహీను జనంబుల్. 49

క. ప్రతికూలఘోరపవనా
హతి సడలి కలంగువేరు లమగుతరువున
ట్లతిబలుని వైరి నపరా
గతిరస్కృతప్రకృతివర్గుఁ క్షమగలఁ డార్చున్. 50

గీ. అంతరంగికమంత్రిజనాళిలోన
నుంతయుప్రీతి వఱలిన నుడుచు నధిపు;
కొమ్మ లొఱయుటఁ గల్గినకోలఁదివహ్ని
యద్రివన మెల్ల దహియించునట్లు గాఁగ. 51

చ అనయము దుర్వినీతిపరుఁడై పయిఁబూనిన శాంతమేని వీ
డినతనశత్రుభూపతి గడించిననశ్వరసంపదున్నతిన్

మనమున నైచ్యముఁ బ్రాజ్ఞుఁడు,ప్రమాద మొకింత దురాత్మువృత్తిసోఁ
కినఁ గడుసుల్వునన్ దనకు గెల్పు లభించు మెఱింగియుండుటన్.

క. సారకోఁత నొరగుతీరము
నురువేగనదీప్రవాహ మొగి ముంచునటుల్
పరిభావితబహిరంతర
నరు భువి విజిగీషు వల్లనన్ గ్రాంతిఁగొనున్. 53

—♦ ధర్మజునొద్దకు సాత్యవతేయు లరుదెంచుట ♦—

చ. సిరిఁ గొని సిగ్గులన్ బఱపు చెన్నఁటిఁ జంపుట యొప్ప డెప్పుడున్
త్వర క్షుభితాత్ముఁడై ననుజుఁ బావని సౌమ్యు నొనర్పఁ గష్టబా
హిరము నయానుకూలముగ నెంచి మృదూక్తుల దిద్దుధర్మభూ
వరుదరి కేగుదెంచె భగవానుఁడు వ్యాసుఁ డభీష్టసిద్ధినాన్. 54

గీ. పాపములఁ గాల్పఁగా దావవహ్నిశిఖలు
క్రూరతిర్యక్కులకు శాంతిఁగొలుపు చలువ
లరయ నానంద మిడునమృతాంశుకరము
లామునీంద్రునిచూడ్కు లత్యద్భుతములు. 55

గీ. తలఁపనితలంపుగా హఠాద్దర్శనమున
మ్రోలఁ బొడసూపునాపుణ్యమూర్తి నఘుగ
నాపవారకు మునివృషభాగ్రగణ్యు
నబ్బురంబున ధర్మజుం డట్టె చూచె. 56

ఉ. బంగరుకొండకొమ్ముపయిఁ బచ్చన యెత్తిన చుట్టుఁగాయ తీ
విం గనుపించుప్రొద్దువలెఁ బింగళదేహరుచుల్ నవారుణా
భం గొనువల్కలప్రభలపై నొలయన్ ఘటముల్ చలింప ను
త్తుంగవరార్ఘ్యపీఠమునఁ దొందర నుద్ధతుఁడై నిలంబడెన్. 57

ఉ. భక్తియు శ్రద్ధయున్ వెలయఁ బార్థివుఁ డాపిదపన్ మహాగురు
ప్రోక్తవిధంబునన్ నియమిపుంగవు నర్హసమర్చఁ జేసి యా
సక్తిఁ దదాజ్ఞఁ గైకొని వెసన్ దనపీఠ మలంకరించె ధీ
యుక్తులయందు విద్య వినయోద్గతిభాతిగఁ గీర్తికాముఁడై. 58

చ. నగవునఁ దోఁచుదంతరుచి నాణెములై పెదవు ల్వెలుంగ, దం
డిగఁ దనతేజ మెల్లెడ నటింపఁగ మౌనికి నాభిముఖ్యమూ
ర్తిగ నట నున్నధర్మజుఁడు దీప్తబృహస్పతి కున్ముఖుండుగా
నగపడుపూర్ణచంద్రరుచిరాధికలక్ష్ములఁ గూర్చెఁ బెల్లుగన్. 59

మూడవసర్గము.

వ్యాసులు మంత్ర ముపదేశించుట

సీ. శరదిందుచంద్రికాసమమనోజ్ఞప్రభా
పటలి యుబ్బునఁ బ్రాంశుభాతిఁ దోఁచి
నీలాంబుదచ్ఛాయ నెగడుమేనున జాళు
వావన్నెజడ తటిద్భ్రాంతి నీన
భూతిరేఖలతోడఁ బొందినమైచాయ
మింటియాగడపమేల్మిని రహింప
మందహాసము సుధాస్యందికటాక్షంబు
సురభిళానిలముమచ్చునఁ జరింపఁ
గీ. దనువుఁ దాల్చినశుద్ధసత్త్వం బనంగ
మహిని బ్రత్యక్ష మగుచంద్రమౌళి నాఁగఁ
బరమసౌఖ్యానుసంధానవరపవిత్ర
మహితసుజ్ఞానశోభతో మలయువాని. 1

గీ. నిండుసాధుత మోమునఁ దాండవింప
రూపవిస్ఫూర్తి యతిలోకరూఢి నింప
ము న్నెఱుంగనివారుఁ గన్గొన్నతోనె
స్నేహసంపూర్ణచిత్తులై చేరువాని. 2

మ. తనయంతఃకరణప్రవృత్తియును శాంతంబౌట సౌమ్యాకృతిన్
ఘనతన్ వెల్లడిగాఁగ నేర్పునఁ గటాక్షశ్రీలనే రూఢిఁ జెం

దినవిశ్వాసము నైజసౌమ్యతయు సందీప్తంబులై భావలన్
వినుపం జాలుమహాత్ము(డై వెలయువానిన్ భద్రసంధాయకున్.

గీ. ధర్మనిర్ణాయకము లఘుదళనపదము
లైనవేదంబులను దక్షు(డైనవాని
నట సుఖాసీను వ్యాసమహర్షి(జూచి
రాకకును హేతు వెఱు(గ ధర్మజు(డు పూని. 4

కవి. కలుగ(గ(బోయెడుకర్మఫలంబు లఖండజయం బిడ(గా(దగు మీ
విలసితదర్శనభాగ్యము మాకు లభించుట మేఘము లేనిజడుల్
గలసవనక్రియ లెల్ల మహత్తరకామదముల్, ద్విజులున్ బుజువా
క్కులు, పలుకా(పురముల్బహుమానితకూటములయ్యె మునిప్రవరా!

మ. అరవిందాసనుభాతి లోకగురువిఖ్యాతాభులై మీమహా
త్త్రసంవర్శన మెం దమోఘముగు నర్థాతిన్ సిరుల్ పొర్లు, దు
స్తరదుఃఖంబులు తగ్గు, సర్వపురుషార్థంబుల్ శుభాంతంబులై
గురుకీర్తుల్ విలసిల్లు(గా(దగనికోర్కుల్ గల్గ వెందేనియున్. 6

ఉ. చల్లనిచందమామ వెదచల్లెడివెన్నెల నామనేత్రముల్
చల్ల(బడంగ లే దిపుడు శాంతత(గైకొనె, నైన నుల్లమున్
బెల్లలయించు బంధుజనవిప్రతిపత్తివియోగమున్ మునీ
ట్తల్లజ! తావకాంతికపదస్థితియున్ దయకల్మి నొందియున్. 7

ఉ. తాము నిరీహులైనజడదారులు కావుట నెద్ది కోరి మీ
రీమెయి రాక నా(బొస(గదే మదధీనము(గోరు దీరు మీ
ధీమహిమాంచితంబులును దీపితమంగళవృత్తికంబులై
శ్రీమహితోక్తులన్ విన(గ(జెందు(గుతూహల మాత్మలోపలన్.

మ. సహజౌదార్యమహామనస్వి యగురాజన్యుండు మేల్మాటపొం
దు హితం బూని వచింప(దజ్జయమునందున్ దృష్టి సారించి నిం
డుహృదిన్ యోజన మూని యర్థగరిమన్ దొల్కాడువాక్యంబులన్
మహనీయుం డగువ్యాసు(డిట్లు పలికెన్ మాధుర్యధుర్యంబుగన్.

గీ. ఇహపరశ్రేయమును సంగ్రహించుజనులె
బాంధవులలోన వ్యవహరింపంగవలసె

నేఁడు కల్యాణవృత్తి వహింపవలయు
నట్టిచోఁ జెప్పనేటికి యతులమాట. 10

ఉ. ఐనను దావకీనసుగుణాదుల ముగ్ధత నంక్రమించునా
మానస మిందు నీదెస భ్రమఁ గొని వ్రాలెదు; వీతరాగులై
పూనుముముక్షువుల్ పురుషపుంగవులుఁ గుణపక్షపాతు లా
లే నిజ మంతమాత్రి వికటింపరు సూ తమతుల్యవృత్తిలోఁ. 11

శా. కారే మీరును బుత్రు? లర్హగుణులై కౌరవ్యులఁ మించరే?
సారం బాధృతరాష్ట్రచిత్తమునకుఁ స్పష్టంబు గాదే? మిముఁ
గ్రూరత్వంబున వీడువానిజని మాకుం జూడ వ్యర్థంబ, దు
ష్ప్రారంభంబున భోగతృష్ణఁ గొన మోహం బంధుఁ గావింపదే!

మత్త. ఇట్టివీనికి నర్థసిద్ధి రహించునే త్యజియింపదే?
గట్టిసంశయ మీఁగ దుష్టులు కర్ణముఖ్యులె యోజకుల్?
దొట్టుదుర్జనయోగముల్ జయదోషకారణభూతముల్
పుట్టుఁ బూర్వము మాపి యెప్పుడు భూరికష్టముఁ గొల్పెడున్. 13

చ. విన మిడి చీరె లూడ్చుకొని పీటికిఁ జిచ్చిడి కానఁ దోసి వ
క్రసముగ ధర్మహీనులయి క్రౌర్యముఁ బూని యరుల్ శపింప నె
ట్టిసమయమందుఁ గష్టము ఘటిల్లనియట్లు మఱింతపూన్కితోఁ
నెసఁగెదు ధర్మమందు భవదీయము నిద్దపుఁ బ్రేమ ధర్మజా! 14

మ. శమమే పూనిన నిన్ను మోసమున రాజ్యభ్రష్టుఁ గావించి వై
రి మహాధర్మపరిచ్యుతిన్ బ్రజలు గర్హింపన్ గనెన్ బైన ను
త్తమసాహాయ్య మొనర్చె నీకు భవదుద్యద్ధర్మమార్గానుగ
క్రమశీలాతిబలంబు దాన నతిలోకశ్రీల రాజిల్లుటన్. 15

లయవిభాతి. అరు లోడిచికొనినటులు మరలఁ గొన నగునె ధరఁ
బురుషశరబలములను బరఁగకయ నీకున్
బరు లిపుడు సకలబలధరు లగుచుఁ గనుఁగొనఁగ
నురుతరము వెలుఁగునను బరువమున నుండన్,
బరికరము లఖిలములు త్వరితముగ నిపుడె బహు
తరములుగఁ గలఁతలకు నరిపడి చెలంగన్

వరమయిన జతనమున కరయుము, సిరుల గెలువఁ
బరమగురుబలమె గడుసరియగుచుఁ దేల్చుర్. 16

గీ. క్షత్త్రియుల రోసి ముయ్యేడుసార్లు చంపె
నస్త్రగురుఁడయ్యు గాంగేయునంతవాని
కట్టె భార్గవుఁడును శిష్యుఁ డఱుమ నోడి
యాశ్రయబలానుగము విద్య యని యెఱుఁగఁడె? 17

శా. ఏగాంగేయునిఁ జేర నాత్మబలముర్ హీనంబుగా జంకి యె
ప్డో గర్వంబఱ నోడినట్లు శమనుండుర్ దవ్వనం దేగునో
యాగంగాసుతుఁ డల్కఁబూని రణరంగాగ్రంబునర్ ధన్వియై
వీఁగర్ గుండెలు జాఱి పార కెవఁ డుర్విర్ సుస్థిరుం డయ్యెడుర్ ?

మహాస్ర. ఘరితఃప్రస్ఫారితోద్యత్ప్రబలతరశరజిహ్వాప్రసారంబుగా నా
తురత్ లోకాళి మ్రింగర్ దొడరుప్రళయసంధుక్షితోగ్రాగ్నిపోల్కిర్
గురుకోపజ్వాల రేఁగర్ గొదకొని విశిఖాకోటిమంటల్ మహాజిర్
గురుఁ డాకల్పింప మీలోఁ గుదురయి నిలువర్ గూడునే యేరికేనిర్?

శా. ఆటోపాక్షినిపాతనంబునని ధైర్యధ్వంసముర్ గూర్చువా
చాటుర్ "భార్గవశిష్యుఁడే" యనుచు నిస్సారత్వముర్ జెందు మో
మోటంబుర్ గనుఁ బక్షపాతి యగు నెప్డుర్ మృత్యు వాకర్ణనిర్
మీటర్ జాలుదు రేయుపాయగరిమర్ మీ రుగ్రయుద్ధంబులర్ ?

గీ. తపము కడుఁగష్టమైనను దత్ఫలమునఁ
బొందుసాధనసంపద్విభూతివలన
నొరుల కందనివీర్యంబు నొంది విజయుఁ
డల్లగాంగేయముఖ్యుల నడఁచుఁగాత. 21

ఉ. ధీరుల వారి గెల్వ, జగతీస్థలి దివ్యయశస్సు నొంద, దు
ర్వారమహత్త్వభాసిత మభంగురకీర్తికరప్రభావముర్
సారతరైంద్రమంత్రవిలసద్గురుసిద్ధిద మైనవిద్య నిం
పారఁగ మీరు యోగ్యు లనునాదృతిమైఁ దెలుపంగ వచ్చితిర్. 22

ఆ. అన నజాతశత్రుఁ డర్జునుఁ గొలుపుము
గెలువు మనఁగ శిష్యచెలువుఁ బూని

యతఁ డతిప్రసన్నుఁ డయినసాత్యవతేయు
నంతికంబుఁ జేర నరిగినంత. 23

గీ. అప్పుడప్పుడె నిగుడుసూర్యాతపంబు
చెలఁగి వికసించునాసరసీరుహంబు
పోల్కి వ్యాసముఖోద్గతభూరివిద్య
తేజునఁ జేరె నర్జునోద్దీప్తముఖము. 24

చ. చిరమున నేర్వఁగాఁ దగి ప్రసిద్ధి నెసంగినయోగవిద్య త
త్పరమునీంద్రు శక్తి ననపాయత నప్పుడె సంక్రమింప గో
చర మగుదివ్యతత్త్వశుభసంగతి, నంధుఁడు దృష్టిఁ గన్నటుల్
నరునయనద్వయం బుదుటునన్ జిర మద్భుతదీప్తిఁ గైకొనెన్. 25

ఉ. సూచితభాగ్యలాభమున జొబ్బిలుకోర్కులమేర మేనునం
దేచినయుబ్బురేఁగఁగ రణైకసముత్సుకుఁ డైనపార్థు నా
ర్యోచితసత్తపోనియమ మూనఁగఁ జేసి "జయీ భవా" దివా
చాచతురత్వ మేర్పడఁగ సాత్యవతేయుఁడు పల్కె నిట్టులన్. 26

చ. "విజయుఁడ! యుక్తయోగమున వృద్ధి నెసంగుప్రతాప మూఁతగా
నిజఘనపౌరుషం బరి కనిష్టకరం బగునట్టు లాయుధ
వ్రజము ధరించి మౌనిజనవైఖరి కర్హములౌ జపోపవా
సజయకరంబు లౌవిధుల నల్పము శ్రద్ధ చలింపకుండఁగన్. 27

గీ. ఇంద్రు మెప్పింపఁ జాలునహీనతపము
విఘ్నరహితంబుగ నొనర్ప వీలెసంగు
నింద్రకీలాఖ్యగిరిపైన, నిదుగొ ! వీఁడె
యక్షుఁ ! డటఁ జేర్చు నిన్ను నాయత్తమగుమ". 28

క. అని యంతర్హితుఁ డయ్యెను
ముని యంతట గుహ్యకుండు మొనసి నిలిచె న
ర్జును మోడ్పుల బాదరాయణు
ఘనవచనమె తనకు నాజ్ఞగాఁ గైకొనుచున్. 29

గీ. నరునకును జోతవెట్టి సాంత్వనము లాడి
సానురాగత యక్షుఁడు సఖుఁడపోలె

సులఁగె; విశ్వాస మింతలో వెలయుఁగాదె
సాధుసజ్జనసాన్నిధ్యసంగతముల. 30

గీ. మరల నుదయింపఁగ నినుండు మలయువేళ
ముసుఁగు వడుమేరుకుంజదీప్తులఁ దమంబు
పగిది, నభ్యుదయార్థమా పార్థుపోఁక
జతురు లగుపాండవుల సోఁకె వెత క్రమమున. 31

ఉ. కార్యఫలం బసంశయము కావుటఁ గల్గినకౌతుకంబుచేఁ
దిర్యగపాస్తమై సడలఁదేఁటువియోగజ మైనచింత సౌ
దర్యమహానురాగమునఁ దా నతిభారము నొందియుఁ గళా
ధుర్యులు నల్వురుఁ సమతఁ దోఁకొనఁ దేలికమై కనంబడెన్. 32

చ. స్వయముగ ధీరశేఖరులు, వ్యాసమునీంద్రునివాక్యమందుఁ బ్రి
త్యయమును మెందు, వైరినిచయప్రిబలీకృతకోపవర్ధితం
బయి జయశీలమై వెలయునర్జునువీర్యము జ్ఞాతపూర్ణని
శ్చయ మగుటన్ వియోగజవిచారము వారల నిల్వకే చనెన్. 33

ఉ. వారల నిల్వలే కడలి పారువియోగజదుఃఖ మేకమై
చేరెను "బిళ్ళపిట్టుగ" నుసింగొని కృష్ణను, వాసరంబునన్
దోరపువెల్గుతో నడుచుతొల్లిఁటినాలుగుజాములన్ గడున్
దూరత పిడి కృష్ణనిశ దూఱెడుచీఁకటిరాశియో యనన్. 34

—♦ ద్రౌపది పార్థు నుత్సాహపఱచుట ♦—

ఉ. అంగన పార్థుఁ జూడఁ గడునక్కసమందియు మంచునీటితోఁ
బ్రింగినవారిజంబులను బోలి నవాశ్రునిరుద్ధ మైనక
న్నుంగవ మూయు దాజలమునున్ గెడపంగ నమంగళంబు శం
కం గొని ప్రేమ, కాంతుజయగౌరవ మిట్టటు నూఁప ధీరమై. 35

మ. సరసాన్నం బటులేనిప్రేమ నిడ నంజల్యగ్రితన్ బాంధుఁడౌ
నరుఁ డాసంబళమున్ గ్రిహించుగతి నందంబై పొరల్లేక ప్రే
మరసాపూరితమై మనోజ్ఞ మగుభామాదృగ్వితానంబు నా
నరుఁ డంతఃకరణప్రిసన్నతఁ గొనెన్ బాథేయబుద్ధిన్ దమిన్. 36

ఉ. వేసఁగి వేఁడిఁ జిక్కినది భీకరవన్యమదేభఘట్టనన్
గాసిలుపోల్కి ధైర్యము కళావికలైనఁ జలించి దీనయై
యాసతి, రాజపుత్రిక, ప్రయత్నముతో వగ డంచి యశ్రువు
ల్లో సమయించి యారెలుఁగులో నుడి తొట్రిలఁ బల్కె నిట్టులన్.

గీ. శాత్రవులమాయచే వడిచనినభూతి
కట్లు మాకు నుద్ధారకుఁ డగుదు వీవ
కష్ట మాతప, మాసిద్ధి కనకు చిత్త
వికృతి మాయెడఁ జాటున వీరవర్య ! 38

ఉ. కాంతుఁడ ! నాయెడన్ మిగులఁ గల్గినప్రేమకు నిట్లు దూరమై
యెంతకు నోర్తునంచు నొకయింత చలింపకు, యోగవృత్తి సం
భ్రాంతి యసడ్డ లేని ధృతిమంతులకున్ గురుకీర్తి మేల్సుఖం
బాంతికమౌ నమానుషమహత్త్వము సిద్ధియుఁ గల్గు రూఢిగన్. 39

ఉ. భూమికి రక్షగా నలువ పుట్టినరాజులకున్ ధనంబు లు
ద్దామబలంబు శాత్రవవిదారణచర్యయ సూవె, వైరి క
ష్మాభూమి హరింప నోర్చుకొనురాజును రాజె తరాజు కాక, తే
జోమహితుల్ జయాఢ్యు లగుశూరులమానమె హెచ్చు మేనికిన్.

చ. అఱగొఱ రచ్చనైనతఱి నచ్చటిరాజులలో నసహ్యమై
వఱలదె కోప మొక్కమొగి వంశవిభేదములం దుపేక్షయే
తెఱఁగని యాదలల్ మలపి ధీరత నొందిరి కాదె దిక్కులన్
బఱ పగుదిగ్వితానగతిఁ బాసి యశం బుఱలన్ సహించెదే ! 41

చ. ఎదిరిబలంబు హెచ్చు సహియింపనిమీామగపగ్గ వీడి యే
యదనున మున్ను తేజఁ గననట్టు లనామకతన్ గృశించి యి
ట్లొదిగి భవిష్యముల్ గుదియ నొప్పితి రెట్టు లినుండు దీప్తిసం
పద కొదవో దినాంతమున ప్రాలి పరితాపము డిందునట్టులన్. 42

చ. కబరి గ్రహించి చేసిన నికారము లెల్ల స్మరింపరాని వ
య్యుఁ బరులొనర్పఁజెల్లె, నయయో! మిము వీడుటఁ గ్రొత్తలై కలం
చు బహుళతన్ బ్రతిక్షణము చుట్టున నాఁటిపరాభవంబు లే
యాబుసుల మీరు నేగ నిట నుండెదనొక్క తదుగ్రవేదనన్. 43

ఉ. దంతము లూడ రూపఱినదంతివిధంబున స్వాభిమానని
ష్క్రాంతిని దేఁబె నావలయుఁగాదొకొ క్షత్త్రియునైన, వైరిచే
నంతరితప్రతాపులు ధరాధిపతుల్ శరదభ్రసంచయా
క్రాంతదినాదులట్లు వయికవ్వలతో గుఱితింప నర్హులే? 44

ఉ. సిగ్గిలుమందుపోలికఁ ద్యజించినయస్త్రకలాపులైనమీ
పగ్గె కృశించునీరనిధిభంగిని రూపము మాఱి పోలె; నా
వగ్గుదుస్ససేనుకృతిఁ బాడయి చిందినవేణి కీశుఁడే
దగ్గఱి యయ్యె, వీతబలదర్పుఁడ వెట్లు ధనంజయుండవో! 45

ఉ. సాములఁ గావలేనియెడ క్షత్త్రియుఁ డెట్లగు క్షత్త్రబంధువున్
గాఁదగఁ, డాజి శక్తికొఱగానిది కార్ముక మానె కట్టియున్
గా దనవచ్చు, మావలెనె కాఁగల మీవిజయంబుఁ గోరియున్
సాదనమాలి లెక్కకె యెసంగుభవద్గుణముల్ సమార్తితోన్. 46

ఉ. ఏమఱి నిద్రనుండినమృగేశ్వరునిన్ బెదిరించి పెన్నటల్
సామజ మూడఁగాఁ బెఱుకుచందమునన్ నయమార్గమంచు లోఁ
బ్రామినముంపునన్ దెగువఁ బౌరుష మాననిమిమ్ము శాత్రవ
స్తోమము దూఱఁజెల్లె నహితుల్ క్షణకాలము సంతసింపఁగన్. 47

చ. అది యటు లుండ మీయెడ సమర్థత నిర్వహణోరుశక్తిసం
పద గమనించి పైఁబడియె వ్యాసమునీరితకార్యభార మీ
యదనునఁ గోరి పై నొలయునట్టిదినప్రభ నర్కుఁడట్లు స
మ్మదఫలదంబుగా భవదమందధృతిన్ వెలయింపఁబూనుఁడీ. 48

కవి. ఒరుల నెవందును బొందఁగఁజాలనియోగ్యత దుష్కరకార్యసమా
చరణఫలాంచితుఁ బౌరుషవంతుని సత్సభలన్ బ్రతిభాసహితుల్
నరవరులెల్ల రనర్ఘపదాగ్రఘనత్వ మొసంగి నుతింతురు శ్రీ
కర మయి సాటి యెసంగనికీర్తి జగంబుల మ్రోఁగు నిరంతరమున్.

ఉ. "వారలనందఱన్ విడిచి వచ్చితి యెట్టివిపత్తు సోఁకి యే
మైరో" యటంచు నీదుహృదయంబునఁ జెంద కకారణవ్యథన్
వారని మాప్రతంబులను వాసవుఁడున్ దయ నీతపస్సమా
చారమునం దొకప్పుడు విచారము గల్గినఁ దీర్చుఁగావుతన్. 50

చ. వనములలోన నొంటరిగ వర్తిలునీ కొకచోట సంకటం
బును మఱియొంట సౌఖ్యమును మోఁపగుచుండుఁ; బ్రమాద
[మొంది మెం
దును భవదీయమేధ చెడుత్రోవఁ జలింపఁగనీకు; సాధులై
నను పగ మైత్రి చిత్తమున నాటిన దుర్విషయాప్తిఁ గూలరే? 51

ఉ. కావున మాని తెల్పినప్రకారము పోయి తపంబొనర్చి మా
లావుమనోరథంబులఫలంబులఁ గూర్పఁగఁజూడు, మాత్తకృ
త్యావసరుల్ నిరుల్ జనులయంకిలితీఱఁ గవుంగిలింప నా
భావము దూఁకుచుండు నెడఁబాటున నీమెదురుల్ గుణించుచున్.

ఉ. వ్యాసునిరాకయున్ దన కయాచితలబ్ధిగ నైంద్రమంత్రవి
ద్యాసమవాప్తి, తత్ఫలమునందఁ గుతూహల మొందుచిత్తవి
న్యాసబలంబుచే మఱపు నందినశత్రుకృతావమాన మీ
వ్యాసమునన్ నవం బగుట నాతఁ డుదీచిదినేంద్రదీప్తియై. 58

సీ. అభిచారహోమంబునందుఁ బురోహితుఁ
డగుధౌమ్యుఁ డొనరించునాహుతులను
హుతవహునుదుశిఖాభ్యుదయదీప్తుల దుర్ని
రీక్ష్యయా పెనుశక్తిరీతి ద్రుపద
తనయాకృతారివర్తనసముద్ఘాటనఁ
గూరినమనమున ఘోరశత్రు
సంచయంబులు మ్రోల సంచరించినయట్టు
లై క్రోధ మగ్గలం బగుట హేతి

గీ. ముఖరితాయుధములు మెయిన్ మొనసినంత
సహజసౌమ్యస్వరూపుఁడౌ శక్రసుతుఁడు
ప్రళయకాలభయంకరార్భటి వెలింగె
నంగ ముప్పొంగ నక్షుల నగ్గి గురియ. 54/1

సీ. దానికిఁ దోడుగా ద్రౌపది మండెడి
మంటలో సమిధలమాడ్కిఁ గాఁగ

దయితుఁడా! యీమొలదట్టి రాఁబోవ్రుసం
　　　　గరమున నరిగళాకాన్త్రింత మగుత
మీమేటిగాండీవ మెనయఁబోయెడిసమి
　　　　దగ్న్రింగంబునఁ వహ్నిఁ గాక్రుక్కఁగాత
మీతళ త్తళలతో నెసఁగుకౌక్షేయకం
　　　　బెడలనిపిడుగుల నడరుఁగాత

గీ. మించుకవదోనలందు శయించు విశిఖ
సమితి వజ్రంబులై గాఢశత్రుగ్రైరి
కోరుపక్షవిధ్వంసకమై రహించుఁ
గాతమని వాని దిద్దుచోఁ గాక లరుదె.　　　54/2

గీ. చెడనిగుతికోడ నరిసేనఁ జెవులఁ జిల్లు
లడర సుడినొందువింటితో నధికనిశిత
ధారలఁ శత్రునేత్రాంధతమస మొసఁగు
మేటితూపులతోడ నమ్మేటిపఁగఁడు.　　　55

ఉ. ఖాండవదాహవేళ నధికంబుగఁ జల్లినపోరులోన నా
ఖండలవజ్రఘాతములఁ గల్గినమేనివ్రణాంకపాళి యు
ద్దండతదీయకీర్తియును దారకభాసినభోంతరం బనఁ
మండెడురత్నముల్ వెలయుమైముటుపై లలిఁ గప్పుచుండఁగఁ.

గీ. ద్వైతమున మునిమనము లార్ద్రత వహింప
యక్షసందర్శితం బగునట్టి క్షేమ
మయినతోవ హిమాద్రివై పరిగ విజయుఁ
డంచితోత్సాహమునకు నీడైననడక.　　　57

ఉ. దిక్కుల దివ్యదుందుభులు దిగ్గన మోగెఁగె, సురాగపుష్పముల్
గ్రిక్కన సోనలై చదల లక్ష్ములు నించె, స్ఫురద్ధరాసతిఁ
"మిక్కట మైనభారము శమించును లెమ్మిఁక" నంచు వార్ధిగై
పెక్కఁ గవుంగిలించెఁ జలియించుతటోత్పతదూర్మిహస్తుఁడై.　　　58

నాలుగవ సర్గము.

———:o:———

—♦ ఇంద్రకీలమార్గవర్ణనము ♦—

సీ. హంసాకృతులు రాజహంసలకలరుతుల్
నించునోష్ఠాగ్రంబు మించుదాని
నీడుజోడై తటి నెనయుజవ్వనమున
విరహార్తి వెల్లనై వెలయుదాని
సఖులెల్ల గుమిగూడి శైత్యోపచారముల్
సలుప నొయ్యారంబుఁ గోలుపుదాని
ననుబద్ధరక్తితో నలరుకాంతను జేరు
నట్లు పార్థుఁడు సేరె నంత నెలమిఁ
గీ. కూయురాయంచతుడుములఁ బాయఁబండి
యొరగుపైరులఁ, దత్తన్నియుక్తజనులఁ
బరఁగుగమ్యస్థలంబు సంబరము వింత
చూపరులలోనఁ దనలోన నేపుఁజూప. 1
చ. అమలినపంకజాకరజలాతిసుహార్దత, నమ్రశాఖికా
గ్రిమఫలపత్రపుష్పపరికీలితభవ్యబహూకృతిన్ శర
త్సమయవిలాసలక్ష్మిస్త్ర సహజం బగుమానసహారిసంపదన్
విమలముదం బిడన్ వనుల వీడులఁ జొక్కె నతండు పాంథుఁడై. 2
ఉ. వింతఁ గడంగి చూచుక్రియ విచ్చినపద్మవిలోచనంబు లు
ద్భ్రాంతవిలోలమీనములపాటును గల్గుసరోవరంబు ల
త్యంతముదంబుఁ గూర్చె నపుడప్పుడ తోఁచినయందగానికిన్
గాంతలు చూపుబిత్తరినిగారపుచూడ్కులఁ బోలి వానికిన్. 3
మ. అటఁ బోవన్ గనుపించె నర్జునున కత్యానంద ముప్పొంగ నం
తట నీరంబుల నిండి, గంధములు చిందన్ విచ్చుపద్మంబు లె
చ్చటఁ జూడన్ దళుచై రహింప నురువైశాల్యంబు కేదార ము
త్కటసౌఖ్యాగమసన్నిమిత్తములు మోదం బీయవే యేరికిన్. 4

చ. మును వికసించుపద్మములు పోసినపుప్పొడిసేస లాపుగా
గొనబగుమెట్టతామరను గోయుదునా యని పూని వచ్చిన
జ్జునునకు మీనచంకృతిని ద్రోపడి విచ్చువరాగయుక్తఫే
ననటఘఁ దోఁచె శంకలు చనన్ నలినాకరశుభ్రనీరమల్. 5

చ. తనహృదయేశుఁ డబ్ధిశరదంబుల నన్యకృతాభిలాషఁ జి
క్కనజవమున్ బలం బుడుగఁ గిడ్పడి చేష్టలు స్రుక్కవాహినీ
వనిత యలంతియూర్పుసహవాసమునన్ వెలవెల్లనై తన
ర్చినసికతాదుకూలమును జెందు నెఱుల్ నరుమొప్పఁ గైకొనన్. 6

ఉ. అచ్చటిశాలిపాలికలయం దొకకొందఱు కేసరాప్తిచే
ముచ్చట లూరుమం కెనలపూత్తమమేలిత్రికూటరాజిపై
నచ్చినవేడ్క దిద్దుకొనిరన్ రుచిరాధరపల్లవంబులన్
మచ్చికలై సమారుణకనత్ప్రభ నించె మనోహరంబుగన్. 7

గీ. క్రిక్కిఱియుగబ్బిగుబ్బలనిక్క నిండ
బాలసూర్యాతపారుణపద్మరజము
వ్రాలి యట స్వేదపున్గతి రాణఁ గూడి
తన్ని సర్గవిలాసంబు వన్నె వెట్టె. 8

చ. కవిసి కపోలలక్ష్ములను గాఁగిటఁ దోకొని సొంపుఁబెంపు వె
ల్లివిరియఁ జేయుచున్ జెవులలీల నటించుఘనోత్పలప్రభన్
దివిరెడు శాలిపాలికల నిద్దపుక్రీఁగనుతళ్కుఁ జూచి పొం
దవుఁ డెటఁగెన్ గృతార్థతఁ గడంగినశారదమూర్తిమాన్యతన్. 9

చ. తొలి తెలివేగువేళ నటఁ దోఁచినపచ్చికమేఁతపట్టులన్
వెలలినమేలియాలు తమబిడ్డలపై మరులెక్క నిండుచేఁ
పులఁ బొదుగుల్ చనుల్ పులకఁబొందుచు బాలను జిందునుత్సుకం
బుల కగువేగమున్ దొరయఁబోవనిబొజ్జలతో ముదం బిడన్. 10

ఉ. డీకొనుసచ్చుగిత్తలఁ గడిందిమగంటిమిఁ గ్రుమ్మి, గెల్పటు
త్సేకముచేఁ జెవుల్ దెసలఁజిల్లులువోఁ బెనుఱంకె వేయుచున్
గోకులనేత కూలములఁగొమ్ముల గ్రొచ్చుచు దర్పమెల్ల ది
వ్యాకృతిఁ గొన్నరీతి బలుపై యొగుపై శరదుత్సవం బిడన్. 11

గీ. హిమధవళగోసహస్రంబు తెల్ల మెల్లఁ
జనఁగఁ దోఁచుశరన్నదీఘనపులినము
కౌతుకముఁ బెంచెఁ గ్రీడి కక్కడ దుకూల
మెడలుజవ్వనిజఘనంబు నెదకుఁ దెచ్చి. 12

చ. అటఁ జనునాలమందలకు నన్నలొ తమ్ములొ నాఁగ బీళ్ళ ని
ష్కుటములుగా వసించుటఁ బశుక్రియ మేదకు లైనగోపు ల
చ్చటఁ జనుచుండి, త న్నడవిజంతువు పెన్బద రూనిచూచుతోఁ గ్రి
క్కుటమున మిట్ట్రిమిట్ట్రి కనఁగా దరహాసము సోఁకె నర్జునున్. 13

సీ. ముడిచినతలకట్లు పుష్పంధయములుగా
నుడులభావంబు వెంబడిఁ జలింప
నర్మవాక్యంబుల నగవులరదనము
ల్కింజల్కములుగ నంకించి మెఱయ
లేయెండఁ బద్మాళిలీలఁ గుండలకాంతి
ముఖముల విన్నాణములు సెలంగ
నేకపల్లవలతజోక మోవులు నూర్పు
జాడల నిట్టట్టు లాడుచుండ

గీ. వీచికాముహురభిహతపృథుపులినము
భాతిఁ గవ్వంబుఁ ద్రిప్పఁ బోఁబడి నటించు
కరవిభూషాళి జఘనంబుఁ గదిసి యులియు
గొల్లెతలచల్లసేఁత వర్తిల్లె నచట. 14

గీ. పసులసావిళ్ళముంగిళ్ళ మసలు కేకి
మైదువుల కుఱుమై మదం బడరఁ జేసె
నచట దధిభాండములఁ జిల్కునవసరముల
ఘనమృదంగధ్వనిఁ బోలు కవ్వపుసడి. 15

ఉ. కవ్వపుఁద్రాడు లాఁగునొడికంబుల దూఁకుచు గెంటి యాడు మే
ల్మవ్వపుముబ్బుగుబ్బల, శ్రమన్ వసివాడినకల్వకన్నులన్
నవ్వసుధన్ వ్రజప్రియలు నర్తకకాంతలసొంపు నింపఁగాఁ
జివ్వనఁ గ్రీడిచూ పచటఁ జిక్కి చెలంగి మలంగ దెంతయున్. 16

గీ. వానబురద శరత్తున వట్రిపడఁగఁ
గలుగువడివంపులేనిచక్రముల గాడి
పైరుమోడులఁ బాపటభాతి వెలసెఁ
బిదపఁగలఁగియుఁ దోలిచెన్ను పెంపు తోఁప. 17

మ. తమవర్ణాశ్రమవృత్తులై వెలయుసేద్యంబుల్ శిలోంఛంబులున్
దమి నేకాగ్రతఁ బూనుమానవులచేతన్ సొంపు వాటించుగ్రా
మములన్ వింతగఁ దోఁచె నర్జునునకున్ మానీంద్రసన్మంటప
క్రమతన్ ముంగిటిపూవుటీరములు వల్గత్సౌరభం బీనుచున్. 18

ఉ. శారదలక్ష్మిఁ జూచి కెలసం బొలయన్ దమిఁజూపుచూపుశృం
గారము నింపునర్జునునిఁ గన్గొని పల్కెఁ దనంత యక్షుఁ డా
సారము మేలివాక్కులఁ బ్రశంస నొనర్చుచు; నింగితజ్ఞులా
వారు తర్జిన్ గ్రహించి తగువర్తన మానక యూరకుందురే? 19

గీ. మంచిదైవంబు శుభముల నించువేళ
వలె సమస్తజగత్కృషిఫల మొసంగి
వెలయుశారదశుభ్రాంబుపులు మొయిళ్ళు
నీవిజయలక్ష్మిఁ బెంపు నందించుఁగాత. 20

ఉ. పైరులు పండఁబాఱి కనుపండువుఁగూరిచె, దూఁకు డంతయున్
దీఱి నదుల్ సుగమ్యగతిఁ దేఱినవై కనుపట్టె, రొంపి వి
ప్పాఱుట దారి చక్కఁబడి యుద్ధమురీతిఁ జెలంగెఁ బ్రావృడా
సారకృతాకృతు ల్మలఁగఁ జక్కనినూత్నశరత్కళాప్తిచేన్. 21

చ. లలితబలాకపాళి చదలన్ బెనుబారులు గట్టిరావు, రం
గులవిలుఁ బలాహకము క్రొత్తనిగన్నిగ నింప; దైన మి
న్నులతివిలక్షణాభల మనోజ్ఞత నిండొనగూర్చెఁ, గృత్రిమా
కలనము, గోరునే సహజకమ్రతఁ గల్గినవస్తురూపముల్. 22

మ. జలదధ్వానము లేమిఁ గేకులు నిరుత్సాహంబుచే డిందు కే
కల షడ్జధ్వని నింపఁగోరవు, శ్రుతిం గాంక్షించి యున్మత్తహం
సలనాదంబుల నాశ్రయించుఁ గను, ప్రేమ ల్ముగ్ధలా సూ గుణం
బుల కచ్చో నెఱుకల్ ప్రధానములు కాఁబో వంట నిక్కంబకా.

గీ. పండువెన్నులబరువున వ్రాలుచున్న
కపిలవర్ణంపువరిపైరు లపుడ విచ్చి
వాసనల నీను కేదారవారిలోని
నల్లకలువల మూఁచూఁచు నవశ మదిర! 24

గీ. తమ్మితూండ్లహరిద్వర్ణమ్ము పద్మ
పత్త్రరక్తిమ, శాలిదీప్యత్పిశంగ
రుచియు మడినీటఁ గడిసినరూఢిఁ దోఁచె
శక్రువిలుతున్క పడియె నచ్చట ననంగ. 25

తరల. వలిపెమేలిముసుంగు జవ్వనిపైపటంబును గాముకుం
డెలమిఁ దీసినఁ దోఁచు దానిశుభేక్షణాదులపోలికన్
బొలిచె సప్తపలాశజం బగుపూరజం బనిలాహతిన్
దూలఁగ గోరఁటపూగనుల్ సుమతోష మవ్వనలక్ష్ములన్. 26

గీ. కనులఁ జెదరించుకెంఱపులు గ్రాల విచటఁ
దెలిమొయిల్ పందిరుల రాదు తిగ్మరశ్మి
చలువనీటికణంబుల మలయజుండు
సుఖ మిడున్ జూడుమీ నింగిశోభ విజయ! 27

చ. తెర లగుమేఘము ల్దొలఁగఁ దేఱినదిగ్వనితల్ ఘటిల్లుసం
బరముల నొండొరు ల్కుశలభాషల నాడెడురీతి నీటికై
యొఱకయి యుందునం దెగిరి యేగుమరాళసతీకలస్వనో
త్కరము కరమ్ము నించె నధికమ్ముగఁ గమ్రకలాపనైపుణిన్. 28

ఉ. పచ్చికబీటియాఁగదుపు పాకల కేగెడివేళ దూడలం
దెచ్చుతమిన్ జను ల్పులకలెక్క స్రవించెడిపాలసోనలన్
జెచ్చెఱ మంద వీడి యిలు సేరెడి యాలు ప్రవాసమేగి వే
వచ్చెడితల్లి బిడ్డలకు పాయసమున్ గొనివచ్చునట్టులన్. 29

గీ. వేదమంత్రాంచితం బగువ్రేలిమివలె
గొల్లపల్లె వత్సంబులఁ గూడుకొనిన
లోకకారణములు జగదేకపావ
నములు గోబృందములు మహానంద మొసఁగు. 30

చ. * ప్రియుఁ డగుశ్రావణుండు కనుపింపమిఁ బెన్విరహార్తి దిగ్వధూ
చయములు పాండురత్వము నసారత నొంది మెఱుంగుపైఁడియుం
తయును బయోధరాద్యృతిఁ గనంబడకుండఁగ జాఱిపోవ స్రు
క్కియు నిటు లింతయొప్పు నొలికించు నె! నించు నె యబ్రిమాత్మలన్.

మ. మనకేక ల్మఱపించెనంచు నెమిళు ల్మౌళు ల్ప్రసారింప మో
హనమాధుర్యముఁ జిల్కనొద్దికలతో హాయిన్ గళం బెత్తి తెం
పున గోపీతతు లాలపింప నవె గోవు ల్మేఁతల న్మాని మ
ల్పినరాబొమ్మలు నా మలంగుతలలన్ శ్రీలొల్క వినొగ్గెడిన్. 33

చ. నుదు రవనిన్ స్పృశింపఁగ మనోభవరాగము పేర్మిఁ గోర్కులుం
బొదువ ననేకరీతుల "నమో" యని వ్రాలియుఁ, బద్మరాగమున్
గదియ కనాదరంబున నికార మొనర్ప, గతాశ నార్తమా
నద వెలవెల్ల నయ్యెడి నదే కను శాలిభుజంగుఁ డయ్యెడన్. 34

ఉ. రాజభయంబుచే నడక మాన్పడ మిన్కుడుదొంగలట్లు నీ
రేజరజోంచితంబు హిమరేణుసుశీతల మౌట సౌరభ
భ్రాజితమై సమస్తమున వ్యాప్తిఁ జరించుసుగంధవాయుసం
యోజన నెందుఁ బోవుటకు నోప కళుల్ గతిఁదక్కఁ జూడుమా!

గీ. కొనలు తెలుపైనవరి వెన్నుఁ గొని చరించు
చిలుకబార్లు శిరీషాభఁ జెలఁగుతనువు
లడర నెగురుట బహువర్ణ మైనయింద్ర
ధనువు మి న్నాక్రమించుచందమగుఁ గనుమ!" 36

మ. అని యక్షుండు శరత్కళల్ మధురవాక్యశ్రీల వర్ణింప న
ర్జునుఁ డానందముతో విన న్గనఁగ నచ్చో ముందటన్ దోఁచె నె
త్తున మిన్నంటుచుఁ గ్రొంకఁగాఁ జనుది నేందున్ బశ్చిమం బంపి తె
ల్పు నెసంగన్ గళితాంబుమేఘములపొల్పున్ దాల్చు పెన్ గొండయున్.

ఉ. నత్తమునన్ హిమంబులు, వనంబులు మధ్యతలంబు చుట్టునున్
గుత్తముగా నెసంగు పెనుగొండను జూడఁ గిరీటిచిత్తమున్
హత్తెను గైపువోవ నసితాంబరమున్ ధరియించి యచ్చటన్
బెత్తన మూనుసీరి యనిపించెడి లక్ష్మి మనోజ్ఞమై ఖరిన్. 38

---

* దీనిని 24 గాఁ జదువుకొనవలెను. మఱియు 14 వ సీసమునకు 14-15 రెండు సంఖ్య లిచ్చి తరువాతిపద్యసంఖ్యలు 80 వఱకుఁ గ్రమముగా మార్చుకొనవలెను.

ఐదవసర్గము

హిమవద్వర్ణనము

ఉ. మంచుమలన్ జయించుటకొ మంగళదిగ్రమణీయతన్ విలో
కించుకుతూహలంబునన్ గెంతి నభంబును దాఁటుప్రాన్కి నుం
కించుటఁ గోరియో, పొడవు కేవలముం గనుపింపనంతయై
మించుగిరీంద్రసన్నిధి కమేయముదంబునఁ బార్థుఁ డేగుచున్. 1

గీ. వేవెలుంగువెలుం గొక్క-క్రేవఁ గాయ
నెయిది ప్రాచీకటిన్ జీఁకటియును గప్ప
వెనుక గజచేలమును ముసు విమలహాస
మొనరుశివశివ మగునద్రిహాయలు గాంచె. 2

చ. ప్రతినిధియై త్రిలోకపరిపాలనమం దధికార మొంది యు
ద్ధతగతి శంకరున్ మఱపునందఁగఁ జేయుకళన్ వహించి ప
ర్వతపతి యొప్పె మర్త్యులు భువర్గతులున్ ద్రిదివౌకసుల్ బహు
స్థితులఁ బరస్పరం బెఱుఁగఁ దీఱనిసౌఖ్యము-నాశ్రయింపఁగన్. 3

మ. మెఱపే లేనిశరద్ఘనప్రచయముం మే లెంత ? మైకప్పులన్
బురుడింపన్ గలమేటిమంచుపెఱ దోబూచుల్ మిటారించున
బ్బురపున్ గాంచనసానుదీధితులయుబ్బున్ జూపునీయద్రియొ
త్తరముం రూపము ముందటున్నగతి పింత ల్గొల్పుతద్వైఖరుల్. 4

శా. శ్రేణు ల్గట్టుమణిప్రభాళులు స్ఫురచ్చేలంబులై లంబులై
రాణన్ దేవసతుల్ చరించుపువుటీరంబుల్ కుటీరంబులై
కోణా ల్మోటినకాసారంగపుబెడంగుల్ ద్వారవారంబులై
గాణేయాటవు లాటతోఁటలుగ నాగట్టొప్పుఁ బట్నంబుగన్. 5

గీ. ఓడిగిల్లిన నీరంబు వీడి చనిన
మెఱపు, సడిలేక యడఁగినయుఱుములై వి
శాలకటకంబులన్ దాని యేలుచున్న
తెలిమొయిళ్ళద్రి కపుడు రెక్కలయి తోఁచె. 6

గీ. మేటికరిఘట్టనంబుల వాట మమరు
సాటిలేనితటంబుల నీటుపద్మ
ఝాంటములఁ గోర్కు లొనగూర్చు తేటనీట
దాఁటునదు లొప్ప గిరి సొంపుమీటు జగతి. 7

గీ. అపుడ విచ్చుజపాసుమమ్ములు కెంపు
గుంపు లొలయించురక్తిమల్ కుందనంపుఁ
గొండగోడల కెగఁబ్రాఁకి కూర్చు నపుడు
సంజకెంజాయ లలము పెన్సొరు లచట. 8

వృ. కడిమికడిమిఁ దమాలమాలాక్రమారమణీయంబునై
వడలువడలుహిమాంబురేణుప్రకరసుకరానందమై
తోడుగుత్తోడు గగుదాన దానద్యుతుల నతులాకారులై
యడరి యడ రిడుదంతు లెంతే నమరగిరిగంభీరమా. 9

గీ. లేవుసు మ్మద్రి రత్నము ల్లేనికొనలు
పూఁబొద ల్లేనిగుహాముందుభూమి లేదు
గళితపులినాబ్జ యగుసరిత్ప్రాంత లేదు
పూయకుండెడిచెట్టేనిఁ బొసఁగ దచట. 10

గీ. బిరుదుపిఱుఁదుల రశనంబు లొప్పు నెఱవ
నచ్చెరువుపుటచ్చరల కేళి సదరుసదుల
పొగడఁ బొగడలపూఁదీవె మొగుల మొగియు
భుజగభుజగులఁ బతఁగులఁ బొలుచు నగము. 11

చ. హిమములె మబ్బులై శిఖరమెల్ల ముసుంగిడ, వానిఁ జీల్చుచుం
దములయి రత్నపున్గనులదండడితళ్కులు శక్రువింటియం
దము లొనఁగూర్ప, దాఁటుజలధారలహారులె గర్జలన్ మనో
భ్రమ మెనయింప శారదను వర్షకళల్ విలసిల్లు నాగిరిన్. 12

చ. కలకళలన్ బ్రఫుల్లగతిగా సతమున్ దగుపద్మరాజియు
క్కులఁ గలహంసముల్ దిరుగఁ గమ్రతరం బగుమానసంబుతో
గలగలలాడుశైవభటకాండముతోఁ బ్రణయంపుటీసుఘా
కలఁ గలహించుగౌరికి సుఖం బిడుశంకరుతోడ పెండియున్. 13

చ. ప్రమథులు "బాపురే త్రిపురభస్మకృతిన్ దలపించె" నాఁగ వ్యో
మమున గ్రహంబులున్ ఘనవిమానములున్ స్ఫుటదీప్తిదోఁప ని
త్యము నిశ దిక్కులన్ వెలుఁగులాడఁగ మండెడుకాననాగ్నిసం
ఘములశిఖాళితోడఁ గడుఁ గమ్రత నగ్గిరిరాజు రాజిలున్. 14

చ. అదరుప్రవాహవేగమున కడ్డములౌ పెనుబండగుంపులన్
బాడవగ లేచువారికణపుంజములే సితచామరాళిగాఁ
గడుకొని ప్రేమపెంపు లాడికంబులుగా నిజనాథుసేవఁ గూ
ర్చెడినన గంగ యుద్ధతులఁజెందు మహోన్నతసానువీథులన్. 15

గీ. కొండసొబగులకును వింత సొంపుకొనఁగ
నాకుబేరునిబంటుతో నర్జునుండు
ముదము చిప్పిల వర్ణనల్ మొదలుపెట్టె
కౌతుకము రేఁగ వాక్పుష్టి గ్రాలకున్న? 16

చ. "అచలబలుండు రాజు చతురంగవిజృంభణ వైరిఁ గూల్చి లో
కచయమునందు హాయి నిడుకందువ నీగిరిరాజు మంచు మూఁ
గి చెలఁగుశృంగముల్ నభము గిట్టి సహస్రతఁ జీల్పఁ గాంచువా
రి చెడుగు వెంటనే యడఁచుశ్రీ వెలయున్ గను మోయి గుహ్యకా!

ఉ. అద్దిర! యం తెఱుంగఁదగ కన్నిట నుండుపరాత్మునిందు నే
కొద్దిగనో వెలార్చు శ్రుతికోటులకొంచెపుగానలీలగా
హద్దుల మించునున్కిఁ గన నందక మెట్టఁగరానిగట్టులన్
గద్దరి కానలన్ గిరివికాసము నా గణనంబు మీఱెడిన్. 18/1

ఉ. లోకము లాక్రమించి దిశలున్ జదలున్ దనయున్కి నిండఁ బో
రాక సమగ్రతన్ దెలియరాక గభీరత నుండుకొండ, యే
వాకులఁ దెల్పరానిభగవంతు జగత్యభిరాముదండి న
స్తోకముగాఁగఁ జాటెడిని జూడు మహా! పసమెం డఖండమా.

ఉ. మేలిచిగుళ్ళఁ బల్రుచుల మించుసుగంధసుమాళి నీరముల్
గ్రాలి మరుందు పన్నినచో కాటపుటంబులగూండ్లుగాఁగ, సొం
పేలుకొలంకుఁదామరలయేపును దాపున రేఁపఁ, బెన్రతిన్
సోలియు నిచ్చవోక తరుణుల్ ధృతివో రతిఁ గోరకుందురే? 19

గీ. తగవరి సదృష్టవంతు వింతగ వరింప
నవనిధీశ్వరుఁ గొనఁజాలునవనిధులను
వెలసి గురుగిరిరాజు పెన్వెల సిగుర్పఁ
జేయు మహీ లోకములలో నజేయ మయ్యె. 20

క. శ్రీగిరిజాజనకుని సరి
దూఁగు న త్రిజగంబులైన ?, దుర్గమమహిమ
శ్రీగురుఁ డగు గౌరీపతి
యోగమహానందుఁ డందె యుండెడుకతనన్. 21

చ. ముదిమియుఁ జావు లేక కడుఁబుణ్యము నుత్తమ మైనమోక్ష మొం
దఁ దలఁచువారికిన్ నిగమతంత్రములట్టు లవిద్య మాపి, త
త్త్వదమయి ఘోరసంసరణబాధ నపాస్త మొనర్చు సత్సుఖా
స్పదములు పర్వతోపరివిశాలపవిత్రతరాశ్రమస్థలుల్. 22

చ. ♦ కళ కరఁగన్ సుఖంబుతమిఁ గాంచినకోర్కులు తీఱ నచ్చరల్
పలుసురతంబులన్ గనినపట్టు లివే కనుఁగొమ్ము గుర్తు లీ
గళితలతాంతపాళి, కసుగందినయాసుమమాలికాళి, యా
దళపుటలక్తపాదకలితస్థలు లౌర ! విరాళి గుహ్యకా ! 23

గీ. నీతిసంపన్నుఁ డగురాజునిండుభూతి
యటుల నోషధు లియ్యద్రియందు గుణవి
శేషమునఁ దోఁచుమహిమ నర్చించు నెపుడు
తద్యశము దిక్కు లెనసి యెంతయుఁ జెలంగ. 24

గీ. అఱచులకుముకిగరితల నలరుతరులు
తరళనలినజకళలను దగుసరసులు
రసులుకొను నులిమిరివెలుఁగుసనసి, కరుల
కరులకలఁతల సుఖ మిడఁ గలనదు లవె. 25

ఉ. తుమ్మెదమూఁక మూఁగఁ బొరిఁదోఁచుసురేభకపోలసన్మదం
బిమ్మయిఁ జూతగంధ మొనయింప వసంతకృతభ్రమన్ గుజా

గీ. ♦ వలపుపురి నిట వేల్పుమూఁకలు రమించె, మించె గుర్తు లివే వల్లి మిడుకువిరుల
విరిలి ధర జాఱిపడియున్న వింతసరుల, సరులఁ బారాణియడుగు లెసంగుగురుల.

గ్రుమ్ముల నియ్యకాలమున గండ్రతనంబు వహించి మించి కో
కొమ్మని కోయిలల్ దఱచుఁ గూసెడి గుహ్యక! విందువే కదా!

చ. ♦ కపురపుమోవి సన్ననగుకొను రణద్రశనంబుఁ దాల్చువే
లుపుజవరాండ్ర సానువులలోఁ గని తన్మయుఁ డైన వారిరూ
పుపస గిరీంద్రు నొందెననఁ బొల్చుసుధన్ గటకాళి మ్రోఁగువాఁ
గుపటిమ నన్నిటన్ మిగిలి కొండ సుఖాపరరూప మయ్యెడిన్. 27

చ. మఱచిరి స్వర్గ మీఁదివిజమానిను లద్దిర! మర్వకుందురే!
యిరువుల నిట్టిపూఁబొదరుటిండ్ల, జ్వలత్తృణవహ్నిదీపపున్
దెరువులఁ గల్పవృక్షనవనిర్గతపల్లవశయ్యలన్ బరం
పరితరతిశ్రమం బడఁచుపద్మరజాక్తసుఖానిలంబులన్. 28

ఉ దూఁకుఝుషంబు లట్లు కనుదోయి పవిత్రవిశేషభక్తిని
ష్ఠాకృతసత్తపోఽనుగతి స్పందము నొందఁగ నీట గౌరి య
స్తోకత నిల్చి కొల్వఁ దమిఁ బొందర శంకరుఁ డామెపాణి నిం
దేకద స్వేదబిందుపరిణీతకరంబునఁ బట్టె గుహ్యకా! 29

ఉ నీ రెగయన్ భుజంగధర నిగ్గొలయన్ సుధ తోఁప వార్ధినే
సారగిరిన్ మథించిరి నిశాచరులున్ ద్రిదశుల్ తదద్రిశృం
గారభటిన్ దివిన్ బొడుచు నల్లదె మున్ దరిత్రాటితాపునన్
దేరినగీఱలన్ భుజగదేవుకథన్ దలపించు లీలతోన్. 30

చ. ఖరకరుకాంతి నీలమణికాండముపై స్ఫటికోపలాళిపై
వరరజతోరుభిత్తికలపైఁ బడి తత్ప్రభ లుబ్బఁ జేయఁగా
విరిసి క్రమించుచంచతెలివ ల్గభిజిత్సమయంబునందునన్
నెఱపెడిపండువెన్నెలలనిండును గన్నులపండువౌనటుల్. 31

గీ. అందకత్తియ లగుజవరాండ్ర బొమల
హావచలనంబుఁ బోలి మందానిలములఁ
గదలుతరఁగల నట్టువగరితలట్లు
గునిసి యాడెడు నలినము లొక్కలనినీట. 32

గీ. ♦ వాఁగువాఁగులు నచ్చరలాఁగులాగ । లోగు లోఁగుదయల్, పుధ బాగుబాగు
వాఁగ వాగపుపొగడిక, పొగపొగ । భోగభాగము గిరిమేరు వీగి వీఁగు. 27

చ. వనితకు సాత్త్వికోదయమొ? పాముకు నాకయిఁ జూడ భీతియో?
తనుకువడంకుచేఁ గనులు తండ్రితఁ జంచలతన్ వహించె, నా
మనమును గౌతుకంబుఁ గొనె మంత్రిమహామహిఁ దాల్తునంచుఁ గై
కొన నహో జాఱ శూలి సతిఁ గొన్నది యీశుభభూమి నేకదా! 33

మ. రవికిన్ వేకిరణంబు లందురి ఘనమా? ప్రత్యేకతన్ వజ్రసం
భవశుభ్రోరుమణిస్ఫురద్రుచుల నస్మత్సానువుల్ కోటిభా
రవులన్ గొల్పెడితన్మరీచితతి కాల్ద్రివ్వన్ నభోవీథి కు
ద్దవిడిన్ జూడు మటన్నయట్లు గిరి సాంద్రజ్యోతులన్ వెల్గెడిన్. 34

చ. అలుకఁ బురాళిఁ గాల్చి కొనిసట్టిహరున్ దనియింప వేడ్కతో
నలక సృజించె వెండిమల కవ్వల నున్నతగోపురాళితో
నలకకుబేరుఁడౌ ధనదుఁ, డర్యముఁ డద్రికి దాపుదాపుచా
యల కరుదేరఁగా నసమయాస్తమయం బటఁ దోఁచుఁ జూడుమా!

ఉ. సానువులం దెసంగు నవసన్మణికాంతులు కల్పుకోలుగాఁ
బైని శిఖాళిపై నోలయుబాటఁ దళుక్కులగోడ లేచిన
ట్లై నెఱసంతసం బొసఁగు నంతటిలోననె యద్దులేనిమం
దానిలుపోక తోఁచి భ్రమ నాఁగెడి నావెనువింతఁ గాంచుమా!

ఉ. పచ్చికబీటిగడ్డి వసివాడెదున ట్లగుపింప దెవ్వ డ
మ్మచ్చున నే సరోజదళమార్దవ మించుక బీఱువో దహా!
గుచ్ఛసమేతభూమిరుహకోటులలేఁతచిగుళ్లు పండఁబో
విచ్చుటఁ బార్వతీరమణి యీశ్వరుఁడున్ విహరింప నేమొకో! 37

గీ. తృణనవాంకూరము లటంచు మృగచయంబు
వలచి మూచూచి చన నందుఁ బచ్చమణుల
చిలుకమదవతుల హాసించుతళుకు పసలు
రవికరంబులమెలి వింతరంగు లెగచు. 38

ఆ. మెట్టతమ్మిపాదలమేలి రజము బిట్టు
సుడియుగాడ్పుదెబ్బ సురిగి లేచి
మింట విరియుఁ గనుమ మేలిమిగొడుగట్లు
చూడ సొగసుకడిమి సీదు లేక. 39

మ. కుడికా ల్పొప్పెడి, దాని వెంబడిగఁ గన్గో వామపాదాంక మే
ర్పడఁ బారాణి మఱింత చిన్నదిగ, సంభావింపఁ బ్రాక్సంధ్య ని
క్కడ గంగార్చనలన్ బ్రదక్షిణగతిన్ గౌరీశు లర్థాంగల
క్ష్మిన్ డిగంబోలుఁ, బవిత్ర మీస్థలము రమ్మీ! జోత సేవింపుమీ!

చ. కదలెడుచెట్లకొమ్మలఁ గకావిక నూఁగెడియాకుసందులన్
జెదరుచు నెండదూరి యిటఁ జెన్నగువెండిని దూఁక నద్దపున్
జదరున మిట్టి బింబములు సల్పు దివి న్నటనంబు వెండి యా
కుదు రఖిలంబునన్ రజతకుడ్యములన్ బ్రతిబింబ మీనఁగన్. 41

ఉ. అచ్చపుఁదెల్పుశోభ లెగయన్ గిరిఁగొమ్మలఁ గోరువేళలన్
ముచ్చటగాఁగ వర్తులతఁ బొందు శరీరగతిన్ "శశాంకుఁడే!
యిచ్చటఁ జూడుఁ!" డంచుఁ దరవీక్షణ లందు భ్రమన్ వచింపఁగా
నిచ్చఁ జరించు నంది ప్రమథేశ్వరువాహన మట్లు చూడుమా! 42

చ. శరములు పోవుటన్ జెదిరి చాళ్ళువడన్ దివి నున్నమబ్బులన్
భరమునఁ దప్పుదారి ప్రభవం బగుశక్రనిరంగువి ల్సరా
సరి నిలకుండఁ దుండ్లుగ నెసంగఁ బురే! శిఖరాగ్రరత్నభా
సురవివిధాభ లాయెడముఁ జొచ్చి యెసంగెడి నిండుఁ జూచితే? 43

మ. శివచూడామణియా సుధాకరుఁ డదే! చెట్లన్ లతల్ దాల్పు ప
ల్పువురుల్ మెండగునార్ద్రతన్ జలకణశ్రీలన్ గగుర్పాటువిం
తవుసారామృతమీయఁ జేయు స్వకరాశ్యాలింగనప్రక్రియన్
దవులెక్కన్ విహరించుఁ గృష్ణనిశనైనన్ గొండపెం పద్దిరా!" 44

మ. అని యాశ్చర్యము నొందుశక్రుజున కయ్యక్షుం డనున్ "జూడు! కాం
చనకాంతుల్ వెదచల్లుతద్గిరిని! బంగారంబు నీ ర్పోఁతపో
సినయట్లై దిశ లొప్పమీఱ వెలుఁగున్ శ్రీమంతమై; మేల్గుహల్
దనరున్ దాన; సఖుండు నీగురున కీధాత్రీధరుం డర్జునా! 45

చ. కలిసి యెసంగుతీవియలు గాలి నిటట్టు వడిన్ జలింప నం
దుల రవిరశ్మి "ది"గ్గనఁగ దూఁకి తదీయహిరణ్మయాభ గ
ట్టుల జళిపించె, మబ్బులఁ గడున్ వెలిగించుతటిద్విలాసరీ
తుల నెకసక్కెమాడుగతిఁ దోఁపఁగఁ, జూడుమ యింద్రకీలమున్.

ఉ. పాములు లేక, మత్తగజవారము లెయ్యెడఁ జూడరాక, మైఁ
బ్రామిన చిక్కనౌమదపువాసన లెల్లెడఁ బ్రాఁకఁ, దోఁచునీ
శ్రీమహితాచ్ఛగంధతరుచిహ్నములన్ గన నిప్పు డిప్పు డు
ద్దామసురేభవప్రకృతిఁ దన్కనపోక లెఱుంగనయ్యెడిన్. 47

గీ. మేఘములు మూఁగఁ బచ్చలమిసిమి తూఁగ
గుహలలో దారి రవిదీప్తి కుందువారి
చీఁకటులముంపు పోఁకినపోక నింపెఁ
గంటివే! యింద్రకీలవిఖ్యాతలీల. 48

ఉ. వ్యాసమహర్షి యాజ్ఞ మనమందుఁ దలంపుము, శాంత మూనియున్
నీ సహజంపుక్షాత్రమును నిల్పఁ జరింపుము, పూనుమీ తపో
న్యాసము నిందు, లోకహితమౌ కృతి కడ్డమె యెందు నంచు వి
శ్వాసివి గాకు శ్రేయములపట్టున నెన్నియొ పోఁకు విఘ్నముల్.

వృ. నీమనోరథమునకు నింద్రియనిచయమే తురగంబులౌ
నామహాశ్వము లిటుఁ దపోగతి నపథహారిణు లయ్యెడున్
నీమమం దగునడరులన్ ధృతి నిలుపుఁగాపుత శ్రీశివుం
డోముతన్ దపమునబలం బిడి హుతవహాదులు దిక్పతుల్. 50

ఉ. పూనినసాధువృత్తి నిఁక ముందు కృతుల్ శుభదంబు లౌత మం
చానయశాలి యక్షుఁ డలకాభిముఖుం డయిపో నరుండు చిం
తానతుఁడై తలంపులను దక్కి నిలంబడె నట్టె చూచుచున్,
మానున యేరికిన్ వ్యథ శ్రమం బిడ కార్యవియోగసంహతుల్.

మ. బలయోగంబున, సాటిలేమి ఝడితిప్రాప్యార్థసిద్ధిన్ నిరా
కులతన్ జొబ్బిలుపూర్ణలక్ష్ములు కళల్ గ్రోల్పన్ దృఢాశంసితా
చలరాజంబును జేరెఁ బార్థుఁడు యశస్సంపన్నమౌ పౌరుషం
బాలయన్ జేరుఫలానుభూతివలె, భావ్యుత్కర్ష సూచించుచున్.

ఆఱవ సర్గము

—♦ ఇంద్రకీలాచలాభివర్ణనము ♦—

ఉ. చక్కనిరూపువాఁడు ఘనసద్గతివాఁ డతిసౌమ్యుఁ డర్జునుం
డక్కఁ గడానిమేనిజిగి నెంతయు వెల్గుగిరీంద్రు బల్ రుచుల్
గ్రక్కుచుఁ బారు నాత్రిపథగామిని గంగకు నున్ముఖుండుగాఁ
బక్కదొరల్ బరాత్పరుఁడు స్వారిఁ జరింపఁగ నెక్కెవడిన్. 1

చ. సుమరస మానుతుమ్మెదలు "జు"మ్మని వెంబడి మ్రోఁగ, గాలి బు
ష్పములిల వ్రాల నూఁగుతరుశాఖలు, వందిజయాంకగీతముల్
రమణులయోరచూడ్కులపరంపరల్ విసరన్ దదీయవృ
త్తము నృపురాక స్వాగతముదారిని గ్రీడికి సంతసం బిడెన్. 2

చ. నలినరజఃప్రసారముల నవ్యసుగంధము నూని జాహ్నవీ
సలిలసముద్గతాంబుకణజాలముల్ జలువ ల్వహించి మి
త్రులలిని మందమారుతము తో నెదురై చనుదెంచి ప్రేమ జొ
బ్బిలఁగఁ గవుంగిలించుకొనె పీజనపాద్యము నిచ్చి యర్జునున్. 3

చ. నరుఁ డటు లేగుచుండఁ గెలనన్ జలపాతము లద్దుఱాలపై
నుఱుకుప్రవాహవేగముల నుద్ధతి మాటికిఁ దోఁచి యాఁగుచున్
గురునినదాళి, యంచయెలుఁగుల్, వరసారసనాదముల్, శ్రుతిన్
నెఱపఁ గిరీటిరాక నట నించె సుమంగళతూర్యవైఖరుల్. 4

చ. తటముల కాని నిండువస దాఁటుసురాపగముందు ప్రబ్బలుల్
దటుకున వ్రాలి వాహినిబలంబుఁ బవిత్రతఁ దెల్పుపోల్కి న
చ్చటఁ బడుపాలె మ్రొక్కఁగ నెసంగఁగ నెత్తగుదేవదారు వృ
త్కటముగఁ బార్థశ్రేయములఁ గాఁగలపెంపు నెఱుంగఁ జాటెడున్

ఉ. కుంకుమ సోఁకి తామ్రరుచిఁ గొల్పుసరిత్పటమట్టు లూఁపుమే
ల్పొంకము లొప్పఁ బద్మరజము ల్వడి కెంపగుమేనులన్ నిరా
తంకముగాఁ జలజ్జలపదంబులఁ దోఁగు మరాళమన్మథీ
యాంకమనోజ్ఞకేళి కెగయుంబడి క్రిమ్మఱి వత్తు లద్దిరా! 6

గీ. ఏన్గుక్రీడల గిరిగంట్ల కేమి? చిందు
మదమునన్ హాయినొందు తుమ్మెదపడఁతుల
చాలుఁ గనఁ గ్రీడికందోయి చాలకుండె
శ్రేష్ఠు లిడుపీడయును బెంపుఁజేర్పఁ గాదె. 7

ఉ. చెంగటిహేమసానువులు చిమ్మకడానిహారంగురంగు లు
త్తుంగతరంగపాళికిఁ బ్రదోషకళ ల్గలిగింపఁ జక్రవా
కాంగన పుంజుపుల్గుపొడ నందుల గుర్తిడలేక దీనమై
క్రుంగుచు నంగలార్పఁగ నరుండు వినోదము పొంగఁ గన్గొనున్. 8

చ. కళ లుదయింపఁగా వలచుకామిని కాంతుని రాగపూర్ణదృ
ష్టులఁ గనుమేల్మిచిత్త మురుశోభఁ జెలంగె మునింగి నీటిలో
మలఁ గలసన్మణుల్ తమప్రభన్ జలదూర్ములపైనఁ జిత్రరా
గలలితచంకృతుల్ నెఱపఁగన్ దరిముట్టనికోర్కు లూరఁగన్. 9

గీ. శిలలపైఁబడి యుద్ధతి నలలు లేవ
నోరుగాలియు వాని నం దూఁపి విసర
విరియుకాశాగ్రసమముతో నురుఁగు లం దె
సంగె గంగాకృతాట్టహాసంబు లనఁగ. 10

గీ. నెమిలిపురికన్నులట్టులు నీటిపైన
మదకణంబులు విరియ నున్మత్తగజము
కేళి సలుపంగ నది మించుబాళి వేయి
కనుల దానిని గనుచుండె సనఁగఁ దోఁచు. 11

గీ. నిద్ర లేచుప్రమద నిండావులింతతోఁ
బ్రమదబాష్పములను వదలుపగిది
దరిని వ్రేలు శుక్తి తరలించెఁ దెలిముత్తి
యముల నరుఁడు వింత లడరి చూడ. 12

క. పగడపుఁదీవెచిగుళ్ళన్
దగిలినతెలినురుగుచినుకుతండము తమినె
చ్చఁగఁ జేయుమోవికాటుల
కెగసినప్రియుపంటివరుసయే యనిపించెన్. 13

చ. కరికలభంబు లేటిజలకంబుల నం దరుదెంచుచుండ మున్
దరఁగలపోకఁ బోయినమదంబులవాసన రోస మెక్క న
త్వరమున నుద్ధతిన్ మలయవచ్చెడినో యివి యిట్టులంచు ని
వ్వెఱపడి చూచెఁ బాండునృపవీరుఁడు నిక్కనకౌతుకంబునన్. 14

క. మిన్నంట నెగయుకుతుకము
న న్నాగేంద్రములు బుస్సునన్ శ్వాస లిడం
గ స్నీ రెగసి శరద్ఘన
సన్నిభమై వింత సవ్యసాచికిఁ బెంచెన్. 15

క. పులినములే పిఱుఁదులు మీ
నులె కన్నులు నైన గంగనున్ దుల్యకళా
విలసనములఁ గొలుచునుపన
దులఁ గాంచి నరుండు వానితో్రవన్ దాఁకెన్. 16

ఉ. పల్లవపత్త్రపుష్పఫలభారవినమ్రశిఖాళి వృక్షముల్
కొల్లగఁ జుట్టు నొప్ప గిరికొట్టకొనన్ సుమనోమనోజ్ఞమా
చల్లనియాశ్రమస్థలికి శక్రసుతుం డతిభక్తి నెక్కె సం
ధిల్లినహాయి భావిశుభదీప్తిని బెల్లుగఁ జాటుచుండఁగన్. 17

గీ. పూవుఁదీవలు ప్రతిసానువునను బండ్లఁ
దనరుతరువులు ప్రతివనమునను వెలయ
నిర్జనంబైన యచ్చోటు నించె నరున
కంచితోత్సాహ మటఁ దపం బాచరింప. 18

—॥ అర్జునతపోభివర్ణనము ॥—

గీ. యోగవిధిఁ జిత్తవృత్తుల నాఁగునరున
కలఁత యనిపింప దట ఘోరమైనతపము
తెగువ స్వాయత్తవృత్తులౌ తగవరులకు
శ్రమ నిడన్ జాలునది త్రిలోకములఁ గలదె? 19

ఉ. కన్నులపండు వౌ వెలుఁగు గ్రోలఁ దమంబు శమించురీతి నా
త్మోన్నతిఁ గూర్చుమైత్రిముఖరోరుగుణంబులకల్మిఁ బాపసం

ఛన్నత వాసి జ్ఞానకళ చక్కని శోభలఁగూర్ప నెంతయే
నన్నరుసత్త్రపంబు పెనుపందె సితార్ధసుధాకరాఢ్యతన్. 20

గీ. కలిగినవివేక మగుణసంకల్ప మడఁపఁ
జిరసుఖప్రీతిఘాతియౌ చిత్తవృత్తి
విషయసంగతభోగంబు విడిచె; జనులు
భానుఁ డుదయింప దివ్వెల వదలుపగిది. 21

గీ. తపము జప మర్చన మహింస దనర శ్రద్ధ
వజ్రిఁ గొల్చెడినియతిచేఁ బ్రాప్తనైజ
శాంతవీరరసంబులఁ జాటునరుని
మహిమ సకలాద్భుతం బయి మహిఁ దనర్చె. 22

గీ. ఇంద్రనీలసమానాభ నెసఁగుక్రీడి
యనుదినస్నానజనితజటాళిరుచుల
వఱలె నరుణోదయారుణప్రభలు శిఖల
మెఱయఁ దోఁచుతమాలభూమిరుహాళీల. 23

గీ. యోధవేషం బారులభీతి కొదవియున్న
నరుశీలాత్మశుచిన్ మించె నతఁడు మునులఁ
గానిచో నిట్టితుష్టిమృగములఁ గలదె?
పరమదయ యెవ్వరిని దృష్టిపఱప లేదు? 24

చ. విసురుడు మాని గాలి కడుపీ లగుపోకడ నిల్చి నిల్చి యం
దెసఁగఁగఁ జేయుచల్వలకు నీనెడుతావికిఁ బ్రొద్దు వేడి పె
చ్చుసెగలు చల్లఁబారి నరు సోఁకి పవ ల్నడిజామునందునే
నొసఁగెడి నిండుహాయి నతఁ డూనినపూనిక పెంపుఁ జెందఁగన్.

చ. అతనితపంబువింత మెయికబ్బినగగ్గురు లేఁజిగుళ్ళు కీ
లితవిపులాంజలిప్రభ లలిన్ సుమవర్షముఁ గూర్ప రెమ్మలా
నతములు గాఁగఁ జూచి కెలనన్ దలలూచి నిశన్ నిశన్ ద్రుణ
ప్రతతులమెత్త వానికయి వ్రాల్చు నటన్ గలభూరుహోత్తముల్.

ఉ. అద్దిర ! మబ్బులేనిజడి నాకసమున్ రజమున్ హరించునా
రొద్దిక భూతముల్ నరునియుగ్రతపంబునఁ జిక్కువానిదీ

వ్యద్దయఁదాల్చి చేరి సమయార్హసపర్య లొనర్చి నిత్య మా
పద్దశ మాన్ప నాతనితపంబును వర్ధిలె నాఁడునాఁటికిన్. 27

గీ. గొప్పఫలమును సూచించువిప్పు నొందు
కడఁకపువుఁగని గర్వంబు పడఁ డతండు;
నిబ్బరము గల్గువారికి నిండుమంచి
వెలసియును వారిధీరతఁ గలఁపఁగలదె ? 28

గీ. కొలఁదిదినములనే యొండ్ల కలవిగాని
హెచ్చు గడియించెఁ దపమున నీతఁ డనుచు
వింత జడుపు విషాదంబు వెలయ గోత్ర
పాలు రపుడు శతక్రతుప్రోలి కరిగి. 29

—♦ గోత్రపాలురు పార్థుతపమునుగుఱించి శక్రునితోఁ దెల్పుట ♦—

ఆ. ఆజ్ఞఁ గొలువుకూటమందుఁ బ్రవేశించి
పుడమి సోఁక మ్రొక్కి తడయ కచట
గోత్రభిదునితోడ గోత్రపాలురు వీను
విందొనర్చునుడుల వినిచి రిటులు. 30

గీ. "అయ్య ! మీయింద్రకీలపర్యంక మొంది
వల్కలి యొకండు రవిశశివహ్నులకుఁ దు
రీయుఁడై గెల్పుకోర్కి నమేయతపముఁ
బూని లోకంబు లక్కక బూరటిల్ల. 31

చ. కరములు గావు పీనభుజగద్వయ మాతని కేలుదోయి, త
ద్గురుతరచాపమో పగఱ గుండెదిగు ల్గలిగించు, రాజస
స్ఫురణము లిట్లు ; మానిజనమోహనమై మహనీయ మైనస
చ్చరితముత్రోవ సాత్త్వికవిధానము నిత్యపథంబు వానికిన్. 32

ఉ. గాలి సుగంధసంపద సుఖంబిడు, నూత్నతృణాంకురాఢ్యమై
మే లగుశయ్యఁ గూర్చు నిల, మిన్ను కడున్ విమలంబు, నీరమో
ధూళి నడంపఁగాఁ గురియుఁ దోయదసంతతి లేకె, తద్గుణ
శ్రీలకు ముగ్ధలై సలుపు సేవలు వానికిఁ బంచభూతముల్. 33

గీ. సహజవైరంబు లేమిటి జంతువితతి
వాని దరిఁ జేరు, గురు శిష్యవర్గ మటులు;
పూ లొసఁగఁ జెట్లు కొమ్మలు వ్రాలి వంగు,
నౌర! మిముఁబోలి గిరి వాని నరయు వశత. 34

చ. అలసట లేమి యాతనిమహోత్తరసత్త్వ మెఱుంగఁ జేయు; ద
ర్పలసిత ముత్తమంబు నగు వానిశరీరము గెల్పుఁ దెల్పు; ని
స్తులశమశీలి యయ్యు నినుమల్ దొలిమాపునరుల్ గభీరతా
కలితవిభుత్వసంపదలు కన్గొనువా రెద జంకు నొందఁగన్. 35

గీ. నీదు కేళీవనంబున నిలిచి తపము
సేయునాతఁడు మాని వంశీయుఁ డొక్కొ?
దైత్యకులజుండొ? పృథురాజతనయుఁ డేమొ?
యెవఁడొ? "యిదమిత్థ" మని నిర్ణయింపలేము. 36

ఉ. ఏబహువాంఛ లూని తపియించునొకో? కలరూ పెఱుంగుఁడీ!
మాబడుగుల్ వచస్సులు ప్రమాదసమేతము లేమొ చూడుఁడీ!
మాబలుఁగుంబుతప్పులు క్షమల్ గని దేవర! సైఁపుఁడీ! వశం
బా! బుధపాళిఁ గా కడవిమానిసులక్ సువివేకముల్ గనన్" 37

క. అనుగుపల్కువిన్నపమును
విని చిత్తానందకరము ప్రియసుతునితపం
బని హర్షకళికలన్ బొం
దెను మఘవుఁడు; రాజబుద్ధి నీతితెరు వికా! 38

ఆ. అఖిలకృతుల నప్పు డాఁపి యింద్రుఁడు దివ్య
దృష్టి నరసి భక్తిదీప్తి నెఱిఁగి
తెలియనటులు వాని స్థిరచిత్తపరిశోధ
నమున కిట్టు లనియె నమరసతుల. 39

—♦ అర్జునప్రలోభమునకు శక్రుఁ డచ్చరల నంపుట ♦—

చ. "ధృతిఁ గరఁగించి మించువసతిన్ గలదే మిముఁబోలి యేకమై
యతిసుకుమారమై యణువునై కడుదూరగమై యమోఘమై
ప్రతిఁబొనరింపరానిగుడుబాణ మికొక్కటి చిత్తజాతున
ద్ధతికిని దోహదం బొసఁగుదర్పకమార్గణపంచకంబునన్. 40

ఉ. సంసృతిఁ బాయు మోహముపసర్గ మసి చేసినయోగులఁ రజ
స్స్రింసనమా పరార్థ మగుజ్ఞానవయస్సున ; నాజలల్ వడిఁ
ధ్వంసము లొట వింత యగునా? యరమోడ్పులఁ గన్నుదోయిఁ ట
శంసల మీరు గోలుటకు సాగిన సన్మునులార ! తెల్పుఁడీ ! 41

శా. లావణ్యంబు జగంబులఁ జెదిరి నిల్వఁ సృష్టివైచిత్ర్యపుఁ
జేవఁ బూర్వము బ్రహ్మ యంతయును రాశింగూర్చి మీయాకృతు
ల్నావిర్భావము నొందఁ జేసె, జనము ల్స్వర్గంబు రాఁ దీవ్రవాం
ఛావిద్ధాత్మకులై కుతూహలముఁ జెందఁ సుందరీబృందమా ! 42

మ. కృతులఁ బాటల నారితేరి హితశక్తిఁ మించు గంధర్వసం
తతితో నాతనిఁ జేరి విఘ్నమిడుఁ డింకఁ బొందు, నిష్కాములై
జితసర్వేంద్రియులైనయోగులనె నిర్జింపంగ మీ కీసుఖా
యతనుఁ నొంచుట యెంత ? యొక్కత్రుటిఁ గాదా గెల్పు
మీ కచ్చటఁ. 43

శా. ఇస్సీ ! యాతఁడు వీతరాగుఁడఁటె? కాఁడే కాఁ డరిం జంప నా
లెస్సా సంపద నొంద దృష్టి నిడె, నట్లే కానిచోఁ జూడుఁడా
నిస్సంగత్వము మోక్ష మేడ? రణచిహ్నభూతమై వెల్గునా
నిస్సీమాశుగచాపధారణము మౌనిత్వంబు నేలా తగుఁ. 44

మ. “ అతితేజస్వి యతండు కోపనమునీంద్రాధికము ట్లాగ్రహో
ద్ధతి మమ్ముం గలఁగించు ”నంచు భయ మందం బోకుఁడీ! యాత్మసా
ధితకీర్తిఁ విరళించువిక్రమధనుల్ స్త్రీహింస కింతేనియుఁ
మతిఁ జొత్తియరు నమ్ముఁడీ ! కృతిఁ బ్రశంసాస్ఫూర్తి సాధింపుఁడీ!

ఉ. ఇంతగఁ బెద్దఁజేసి వచియించినస్వామిబహూకృతోక్తులఁ
స్వాంతము లింతలై యెగయ సంతస మాస్యములందు వింతసొం
పెంతయుఁ బొంప నవ్వురస లేపునఁ బొంగి రటొలగంబునఁ,
గాంతి నొసంగకున్న యధికారులమన్నన సేవకావళిఁ ? 46

ఉ. చన్నులవ్రేఁగు నెన్నడుముసన్ననఁ కుర జఘుకు ల్ఘటింప వే
ల్పున్నెలజవ్వనుల్ తరలిపోవఁ దదీయవిలాసవార్ధిపొం
గు న్నతియించుచుఁ స్థిరతఁ గూరి యచంచలపద్మలక్ష్మిఁ గా
ల్గొన్నసురేంద్రవేయికనులుఁ గనఁ జాలకపోయె ముంపునఁ. 47

ఏడవ సర్గము

—:o:—

—* అప్సరసలప్రస్థానము *—

చ. అదిగో? మృదంగనాదము! వియానగుహాబహుళీకృతధ్వనిన్
జదలఁ బ్రయాణభేరియయి చాఁటె, నవే! ఘట, లాపయిన్ వడిన్
గదలుచుతాకలన్ నడుచుకమ్రరథంబులు నల్లవే! సిరుల్
పొదలఁగ వారె! యచ్చరలు! పోయెదు గుహ్యకసంవృతస్థితిన్. 1

మ. అని పౌరుల్ పెనురథ్యలం దెడము లేన ట్లాఁగి సోత్కంఠులై
కనుచుండంగ సురీకదంబకము స్వర్గద్వారనిష్క్రాంతమై
చనుమార్గంబు దినేంద్రుబాట కుపరిస్థం బౌటచే నాతప
త్రనికాయం బట వ్యర్థమయ్యెఁ గడుసౌందర్యంబె నించెన్ దివిన్.

చ. గొడుగులచేత పైఁజనుటకున్ వెర వేదినయెండవేడిచే
గడుసుతనంబుతో నెదురుగా వడి వీఁచుసమీరుతాఁకుచేఁ
దొడరుశ్రమన్ ముడుంగుకనుదోయియు నెఱ్ఱనఁ దేరుబుగ్గల
ప్పుడ విడుకల్వలన్ దలిరుమూఁగుసిరి న్గళవోల్చె వారలన్. 3

ఉ. కాళులమార్పు తోఁపని చకాచకఁ బేరెము వారువాల్
గాలుల మేఘపాళిగతిఁ గాఁగ బడిన్ వడిఁ దేరు తేరులున్
గ్రాలఁగ నేమినిస్వనము కల్గదు మింట విమానయానకే
ళీలలితోద్గతిన్ గెలుచులీలలఁ దద్గమనంబు వర్తిలెన్. 4

చ. అవనికి డిగ్గుదేవసతులందుఁ దదంశలు సంక్రమింప ను
ద్భవమయి పూసవారు శ్రమవారి గగుర్గొను, చంటిపూఁతలన్
దివు తిలకంబు నెన్నుదురు తెన్నుల గుత్తపుముత్తియంబులై
సవురె యొసంగె; సాజముగుచక్కనరున్ వికృతుల్ నగల్ సుమీ!

చ. ఉరవడి నేగుతేర్లపయి నొప్పుల నొప్పుధ్వజాంశుకంబు లు
ప్పరముఁ గ్రమించుపెన్ గొఱవి పర్వులుగా నొరగల్లుమీఁదిబం
గరు నెఱిగీఁటుగా రుచులు గ్రాలఁగఁ దెంపులు లేనిబారు లు
ద్ధురగతిఁ బెంపులై సిరులఁ దోపఁగఁ జేయఁ జలించు నద్దిరా! 6

చ. దిరిసెనపూవుకోమలత దీటునఁ బుచ్చు సురీతనూలతల్
పరుసని యెండ వేఁడి సయిపన్ సయిపన్ గని బాట నెంతో య
బ్బురపడు గుహ్యకప్రతతి ముచ్చటమైఁ దమలోన "నద్దిరా!
పరమపవిత్ర మానలువపం పతిసాధు వ" టందు రొక్కటన్. 7

గీ. చెందిరపుఁజర్చ లపరంజి సిరులబెళుకు
నినుప సప్తమదంబుల నించుమత్త
సురగజంబులు రపిదీప్తు లొరయ మెఱసి
కురియు సప్తాంబుదంబుల మురువు లొసఁగె. 8

ఉ. తాళఁగ రానియుష్ణకరుతాపము పెల్లు భరింపలేక త
ద్గోళము దప్పుదవ్వయినతోవఁ బ్రయాణము చేసిచేసి యా
పాళెము చేర దిక్కులను బట్టనిపొర్లున నేకవేణియై
క్రాలి మహోర్మికావళులకమ్రతఁ గొల్పువియత్తరంగిణిన్. 9

ఆ. గడుసుషట్పదములదుడుకుపోక కలంగి
రేఁగి కలియుపద్మరేణుతతులఁ
బుణికి గంగయలలఁ బొంది చల్లనఁ బొల్చు
మలయ మమరసతులయలతఁ దేర్చె. 10

గీ. శ్రేణులై గాలిరథములు చెంతలం ద
పూర్వతటసంపదన్ గూర్పభూరిగజతు
రంగహతనాకగంగాతరంగసమితి
తాఁకి క్రమ్మఱుఁ గ్రొత్తవింతన్ ఘటించి. 11

ఆ. ఇరుసుకొనలు సురలయిండ్ల వేదికల రా
చికొన గ్రహపథంబుఁ జేరి గాలి
తేర్లు నేమినిహతిఁ దిరుగుడువడు నీట
సుడియఁ జేయుమొయిలుతుడుము నెగచి. 12

ఉ. మత్తసురేభదంతపదమర్దితవారిదపాళి తామసా
యత్తముగాక శీతలపయస్సులఁ గూర్చుచుఁ దేర్చు నేనుఁగుల్
మొత్తములన్; మహాత్ము లభిభూతిని గూర్చుఖలాత్ము నేని స
చ్చిత్తమునన్ మహోపకృతిఁ జేసి తెమల్చుట నైజమే కదా. 13

ఉ. హాటకసన్మణిప్రభల నాయతమేఖల లాడుబందులై
చీటికిమాటికిన్ మలయశీతలవాయుభుజంగుఁ డప్సరః
కూటనితంబవస్త్రముల కుచ్చెళులం దెగురు ల్ఘటింప నా
బోటులలోని చెడ్డికలుముల్ తెరమాటులఁ దొంగిచూచెడిన్. 14

ఆ. కరఁచె బొట్లు మంచుఁ గల్పించి యని దూఱ
కంబుదంబు నెన్ని రమరసతులు
శ్రమ హరించె నంచుఁ జక్కనిగొప్పమేల్
సెడునె కొద్ది తప్పుచేత నెందు ? 15

ఉ. చుట్టు నలల్ చలింప నడిచో సికతాస్థలులల్లు నీరముల్
వట్టినమేఘముల్ జలదపాళులలోన నెసంగుచుండఁ గ
న్పట్టుసురేంద్రచాపమునఁ బర్వె నెడంబులు దేవసుందరీ
పట్టమణిప్రభాభిగతిఁ బాల్గొని యిందున నిల్చు మింటిపై. 16

ఉ. శూరవరుండఁటే! దృఢవిశుద్ధతపస్వియఁటే! యెటు ల్దరిన్
జేరుటొ? యేక్రియన్ నియమిశీల మగల్చుటొ? యంచు నెన్ను బృం
దారకసుందరీమణులు తా రుడువీధిని దాఁటి స్వాదుయా
జ్ఞారతిఁ జేరి రంబుదవిసర్పితకూలము నింద్రకీలమున్. 17

— అచ్చర లింద్రకీలముపై విడియుట —

ఉ. దేవవిలాసినీనిచయదివ్యముఖాబ్జములన్ బరిస్ఫుర
చ్ఛీవరనేత్రమీనముల, శ్వేతకళామహితాతపత్రఫే
నావిరళాభ, దుందుభిరవాహతదూర్మిగభీరవైఖరిన్
భూవహుపై వియచ్చరచమూదివిజాపగపొంగు రాజిలెన్. 18

ఉ. నింగికి శృంగికిన్ జనఁగ నిల్పినవంతెనయా పయోదపా
ళిం గడు వేగమూని రవళిన్ రథముల్ దిగుచోఁ దురంగరా
జిం గనఁ జిత్రమా బిగువుఁ జెందెడివాగెల నిక్కమోర తె
ల్లం గుదియంగ వంగుచు నిలన్ బెనుకష్టముతోడఁ జేరెడిన్. 19

చ. తమ కిరువంకలన్ ఘనవితానము లంటి చెలంగ నింద్రకీ
లముదెస దిగ్గమత్తకరులన్, గురుమేఘవృతాద్రిరాజనె

త్తముకయి నాఁగువారణవిధంబున డంబెసఁగన్ బ్రిడీనతా
గమనముచేత నబ్ధి డిగి క్రాలుసపక్షగిరీంద్రవైఖరిన్. 20

ఉ. ఆగిరిమిట్టపల్లములయందును, మింటఁ జరించునంతవె
న్వేగముతో హారు ల్సనెడువేళఁ దదీయఖురాంకపాళి త
ద్భాగమహోపవాహినుల వర్తిలుసైకతవేదులన్ సమ
శ్రీగుణితప్రభన్ వెలయఁజేసి గిరిన్ గయిసేసెఁ బూర్తిగన్. 21

పంచ. నగోపరిస్థలంబులన్ ధ్వనజ్జలాతిపాతనా
దగారవంబుతో మిళద్రథస్వనంబు లద్రిసా
నుగండఘట్టనన్ బ్రతిధ్వనుల్ ఘటింప వర్షమే
ఘగర్జలన్ భ్రమ న్నెమి ళ్లిగంబడున్ గనన్ గడున్. 22

చ. చెలి! కనుఁగొంటె? మేఖలలఁ జిక్కనిచక్కనినిగ్గు లొగ్గుప
చ్చలయెడలేనికాంతులకు సానువులన్ బడునీటిధార లొ
ప్పు లొలుక నేకనీలమణిపొందిక మింట హారం గొసంగు నం
చలరి యొకళ్ళొకళ్ళఁ బుసులాడుదు రాదిగుబాట నచ్చరల్. 23

శా. ఆలానంబులుగాఁగ నేగుకరిణీవ్యాజంబు లాకర్షణన్
బాళిన్ గొల్పఁగఁ వీడఁజాలక ప్రయాణం బెట్లొ సాగించు స్వ
ర్వ్యాళంబుల్ పవమాననీతధరణీభద్రేభగంధోత్థక
ల్లోలక్రోధము మావటీండ్రతెలువుల్ ద్రోయంగఁ బ్రేరేచినన్.

చ. గరువులఁ గ్రొత్తనీటిమొసకంబున, గాలుల రేఁగుదువ్వచే
నరుణిత మైనసీన యపుడప్పుడ తీఱిన వానకారునన్
వఱదల ఘూర్ణమానమయి వచ్చుసురాపగపొంగుఁబోలి త
ద్ధర వనసీమలున్ గహనధాత్రులు నిండెఁ జలద్రవార్భటిన్. 25

ఉ. ఆగతి వచ్చివచ్చి దివిజాపగచెంత నివాసయోగ్యభూ
భాగములన్ మణిప్రచయభాసితసైకతవేదులన్ సుమా
ళీగుణితాయతప్రభల లెస్ససుఖం బిడుశాద్వలంబులం
దాఁగి మహాకుటీరనిలయంబులఁ బన్నిరి సైనికాగ్రణుల్. 26

ఉ. కుందనపున్ జిగుల్ దెసలఁ గొల్పుమహేంద్రగిరీంద్రశోభ పెం
పొందె సితాంబరప్రచయయోజితదేవకుటీరరాజిచే;

నందనిమేలు నుందునె మహాత్ముల భక్తిసమేతసంగతిం
జెందవె యోగముల్ గుణవిశేషతఁ గోర్కులకెల్లఁ జెల్లుగన్.

గీ. అడవిఁ గాచినవెన్నెల లగు సుగంధ
పుష్పతరులుఁ జిగుర్చు నపూర్వలతలు
సఫలతన్ జెందె నప్సరస్సానుభూతి
పరుల నలరించునదె కాదె భవ్యలక్ష్మి. 28

చ. నిల రలచందనాగములనీడల సేదఁ జలించునచ్చరల్
చిలువలబుస్సలన్ గదలు లేఁజిగురు ల్గని, దుర్విసీతులా
తులువలు మూఁగియున్న దొరదొడ్డతనం బెటు లున్న, నెంతకా
వలసినకార్య మున్న నటువైపు చనన్ వెఱఁబొందరే జనుల్. 29

శా. అంభోమార్గము నంటుచప్పరము లాద్యంతంబుగా విప్పి త
త్కుంభీంద్రంబుల మావటీండ్రు నయమున్ గుర్తించి క్లేశంబు వో
వం భూమిన్ నిలువన్ యుగాంతపవనవ్యాధూతవృక్షంబులా
గంభీరాయతకుంభినీధరసమగ్రశ్రీ లటన్ వర్తిలెన్. 30

చ. బడలిక వాయఁగా దివిజభద్రగజంబులు నిద్రవోవున
య్యెడ నెడలేనిధారల రహించుమదంబు గ్రహింప బారులై
విడిసినతుమ్మెదల్, నిదురవీడి చివాలున దంతులెల్ల లే
చెడివడిఁ, బాటిపోఁ ద్రుటితశృంఖలలన్ దలపించెఁ జిత్రమై. 31

మ. అవనీమత్తమతంగవాసనలరోషావేశముం గాంచి యు
ద్ధవిధిన్ డీకొనుపూన్కి కడ్డగువియద్గంగాప్రవాహంబు దాఁ
టువెసన్ దూఁకుసుపర్వనాగములు గండున్ మావటీండ్రంకుశా
ళి విధింపన్ బడిపో విదల్చి చనెడున్ లెక్కింప కారోహులన్. 32

ఉ. నిండుగ నీరు తొండముల నింపి శ్రమం బఱఁ ద్రావి శేషమై
యుండినవారి హస్తిపకుఁ డొప్పుటఁ బై కెగయింప నోడుచున్
గండములందె చిమ్ముకొనఁగా జలశీకరపాళి తన్మదా
ఖండసవర్ణతన్ గురిసె గౌరులశౌర్యముఁ దెల్పుకై వడిన్. 33

మ. మును డప్పిన్ జదలేటి చల్లనిజలంబుల్ సుంత మూచూచి భూ
వనగంధేభమదంబువాసనలతోవ్రల్ దాన గుర్తించి ఘ్మొ

త్తినరోషంబునఁ దీవ్రదృష్టి నెదురాతీరంబు నీక్షించుఁ గా
ని నిలింపోత్తమకుంజరంబు కౌన దా నీ రొక్క చుక్కెనియెన్.

ఉ. వారి నవారణన్ సమదవారణరాజి నవారుణప్రభన్
వారు స్వకీయదానపరివర్తితసౌరభమున్ ఘటించి య
వ్వారిగ వారిజోద్గమితబంధురకేసరగుప్తదానరే
ఖారమఁ బద్మగంధముల గట్టిన కెక్క సుకేసరిప్రభన్. 35

ఆ. దండకమపుధూళిదట్టంపుపెట్టిన
రదివిముక్తపద్మరజపుఁబసపు
గంగ తెల్పుకలయికన్ దేలియాడంగ
రంగురంగుకోకరాణ చెలఁగె. 36

శా. శ్రీగంధాటవిలోఁ బిటిందిపదముల్ గ్రీవంబులన్ శృంఖలా
శ్రీ గుప్పింప నితస్తతశ్చలనముల్ చెన్నారఁగాఁ జిందు దా
నాగారంబుల బిందుపాతములతో నాహస్తులొప్పన్ స్రవ
చ్ఛ్రీగండోపలలోలనంబుసొబగుల్ చిప్పిల్లునొప్పల్లుచున్. 37

ఉ. శ్రోత్రములందు దానములసోనలు వెల్వడి ముంపు నింప న
త్యాతతరేణునిష్కృతి సమస్తలతాంతసుగంధవిచ్యుతుల్
నూతనఫుల్లపృథ్వికల నున్ననిపూవులతావి జొబ్బిలన్
శీతలవాయు వావరుసఁ జిందిడువాసన లందుఁ జిమ్ముచున్. 38

శా. సుప్తిన్ జెందుహరుల్ హారాద్ధ్వనికి సంక్షోభించి మేల్కాంచి యా
గుప్తధ్యానముఁ బోల్పలేక దివిఁ గన్గో, ఘోరజీమూతసం
ప్రాప్తిన్ వర్తిలు గర్జ యంచును మయూరాదుల్ భ్రమన్ జెంద ది
గ్వ్యాప్తిన్ దివ్యమహేభబృంహితరవవ్యాపారముల్ మ్రోఁగెడిన్.

ఉ. ఆవనవృక్షరాజిఁ గొనలందుఁ బటంబులు సొమ్ములుంచి యా
దేవవిలాసినీమణులు తీఱిక నీడల విశ్రమింపఁ గే
ళీవనులన్ లతాగృహావలీకములన్ నగ లుంచి మారచ
ర్యావిలదేహులై రమణు లందు శ్రమన్ విశులక్ష్మి సంధిలెన్.

ఎనిమిదవసర్గము

—(o)—

—♦ అచ్చరల వనవిహారము ♦—

ఉ. కోరికతోడఁ దోడన నిగుడ్చిన గళ్ళనగళ్ళకాంతి చె
ల్వారున వారుణాదిమణిహారసుహారిక వాటవాటికన్
బేరులబారు లింద్రువిలుపేరుల మీఱఁగ గోపురాళితో
సొరిదునూరు నిత్యకళఁ జానలు మాని విహారవాంఛులై. 1

ఉ. ఇచ్చమెయిన్ బ్రఫుల్లజలజేక్షణ లాత్మతనుప్రభల్ గిరిన్
హెచ్చగునీరపాళి వెలయింపఁగ గుహ్యకయుక్తలై కనన్
వచ్చుచు మాటుమారుచుఁ జనన్ జలదంబులఁ దళ్కుతళ్కనన్
ముచ్చట లీనుమెర్పులను మోహముఁగూర్చు మనోహరంబుగన్. 2

మ. శ్రమచేతన్ బిగువేదుచున్నకుచముల్ జౌకాడ, వేంచేయువే
గముచే భూషలు కాంతులీను చులియంగా నాట్యమాడన్ వన
భ్రమణం బిచ్చ నితంబినీమణులకున్ బ్రత్యగ్రసౌఖ్యంబు స్వ
ర్గమనోత్కర్షకు వేమడుంగులుగ నుత్కంఠన్ విజృంభింపఁగన్. 3

చ. గుబురులుగా ధరన్ దగులు కోరకితమ్ములఁ గొమ్మలన్ బధిన్
బ్రిబలిన చెట్లమధ్యమునఁ బాటలఁ బాటలగంధు లెల్ల ర
డ్డుబయులు సేఁత కోడరు; కడుంగడువింతలచోట్ల ముందుముం
దుబమలఁ గాముకుల్ గనఁ గుతూహలితాత్మఁ జరించు టబ్రమే?

ఉ. లత్తుకయొత్తినా కరములన్ గిసలమ్ములుగా, సితప్రభల్
జొత్తిలుగోళ్ళఁ బూగుదులచొప్పుగఁ జేతులఁ దీవెలట్లుగా,
హత్తినగంధచర్చఁ గుసుమాళిపరీమళమట్టు లెంచి యా
బిత్తరులన్ బికంబులును భృంగములున్ వెనువెంటఁ గొల్చెడిన్.

చ. దరవికసద్గుళుచ్ఛసుధ దాఁటుల మాటికిఁ జంచరీకముల్
మురియుచుఁ గ్రోలరాఁ గిసలము ల్గలశాఖలచే నశోకముల్
చెరలఁగఁ జేయ దివ్యసుదతీమణు లాత్మరహఃప్రయుక్తమా
స్మరచరితంబు జ్ఞప్తిఁబడ "జ"ల్లన నొండొరు కన్నుగీఁటెడున్. 6

ఉ. పల్లవసౌకుమార్యములఁ బాణులకున్ శ్రమఁగూర్చె దేటికో
హల్లకగంధి! కల్పలత యున్ భ్రమఁ బైకొను భృంగరాజు భీ
తిల్లుట కల్గునే? తెఱపిఁ ద్రిక్కఁగనీయక యెంతలైనఁ బా
టిల్లిన నోర్చి కోర్కిని గడింపక డింపఁడు గాదె గాదిలిన్. 7

శా. "ఔనే జాణవు! లేసకోపమున నాస్యం బేలకుంచింతువే?
నీనాథున్ దమితేవఁ గోర్కివిడ మన్నింపన్ జనన్ రాదె? లే
దా! నీమానస మెన్నియోవగల బాధల్ చెందు భద్రం బటం
చానారీమణులం దొకర్తు సఖి సయ్యాటంబునన్ దేర్చెడిన్. 8

చ. విరిసిన తెల్లువెన్ను తెలివి స్తృతి కట్టుదుకూల, మార్చుబె
గ్గురువరుసల్ రణద్రశన, కూలమె నెన్నడు, మాగిరీద్వనాం
తరవిచరన్నదీసతికిఁ దగ్గను వేడుక వచ్చునావియ
చ్చరనయనానుమోద మిడఁ జక్క నలంకృతయట్లు రాజిలెన్. 9

క. డగ్గఱ నది మ్రొగ్గనఁబడి
భుగ్గనుతుంపురులు విరిసి ముత్తెపుసరులో?
యుగ్గహనశ్రీహాసమొ?
యొగ్గినసతి శీతలూరువో? యనిపించెన్. 10

ఉ. ఫుల్లసుమంబు లక్షు లట మూఁగినతుమ్మెద లంజనంబులై
చెల్ల వినమ్రశీర్షములఁ జెంగట వర్తిలుతీవఁబోండ్లు రం
జిల్లిన ప్రేమచేఁ బెనుపుఁ జెందినమన్నన దేవకన్యలన్
బెల్లుగ స్వాగతం బొసఁగువేడ్కఁ గనుంగొనురీతి భాసిలెన్. 11

గీ. భద్రగజమదసిక్తకుంభస్థలముల
ఘనకపోలంబులన్ ఱాపుఁగాంచి నల్పు
మచ్చ లూనినగందంపుమ్రాకు లందు
నీలగళభాతిమై స్త్రీల నించె వింత. 12

క. కొమ్మలు తమ కందునటుల్
కొమ్మలు నమ్రత సుమాళిఁ గొల్వఁ బతులచి
త్తమ్ములు తేరఁగ దద్ద
త్తమ్ములె కొని రతనుచేష్టితమ్ములు వెలయన్. 13

క. ధవుఁడు విరులొసఁగ బిగ్గర
సవతిన్ బేర్కొనఁగ మాటఁజాలించి దివుల్
దవిలి భువి రాయుఁ బద మొక
యువిద మిపులఁ గంట నీర మూరక యూరన్. 14

చ. దయితుఁ డొసంగుపూలఁ గొని తన్ముఖదత్తనిరీక్షణంబులన్
బ్రియునకు నర్మవాక్యముల పెంపున బెన్నమకంబు నింపు నొ
క్కయువిద -పీడుపోకముడిఁ గానదు వేఱొకచీరెఁ గట్ట దా
యయమునఁ బాణిపల్లవసుమాళి నెటన్ విడు లెన్న దింతయున్.

చ. చివురులలోనఁ బుష్పములఁ జేర్చి ఘటించినగుత్తిఁ బ్రేమతో
ధవుఁ డిడఁగా నొయారమున దానిఁ దలన్ ధరియించుఁ జాన చ
న్గవతరితీపునిక్కులకుఁ గమ్రనిరాపిడిఁ గూర్చి బాధఁ దీ
ర్చె వలుదలాపిఱుందులఁ జరించి యటన్ మఱియొక్కకాంతకున్.

ఉ. నిక్కి సుమాళిఁ గోయుతరుణీమణికిన్ జను వెక్క, నీవియున్
బొక్కిలినుండి జారి బటువుంబిఱుఁదుంగవ వ్రేలఁగా, వళుల్
చిక్కఁగ, నక్కళింత గమిఁ జెందినయారు మనోజబంధమై
గ్రక్కున దానికాంతుధృతిఁ గైకొనె; నెమ్మొల నమ్మవచ్చునే? 17

చ. నెఱికురులెల్లఁ జిక్కఁగొని నిల్వున వ్రేలఁగ బాహుమూలముల్
సురుచిరతన్ బయల్పడఁ బ్రసూనశిఖల్ విడఁదీయు సాకునన్
దరుణి విలాసము ల్మెఱపి తన్మయమూరమనోజ్ఞదృష్టులన్
వరు నికటంబుఁ జేర్చుకొనె; భామల కమ్ములు నీటులేకదా! 18

చ. ఎగుబిగు పుబ్బుగుబ్బలకు నేర్తెఱి నిచ్చుఁ దమిన్ స్వనాథుఁ జెం
దఁగఁ దగులెక్కి "గాలి కనుదమ్ములఁ జిందినపూరజంబు నూఁ
దఁగఁదగదే"యటంచురముదాఁటునఁ జన్నులదూఁటి మోముమో
ముఁ గదియఁ జేర్చెఁ బ్రోడ యగుముద్దియ ముద్దున కెంతజంతయో!

ఉ. "ఈపువు మంచి" దన్న "నది యేపస యీననఁ జూడు" మంచు న
ల్లాపము లాడుచున్ దరుపులన్ లతలన్ గలమంచిమంచి వ
ట్లాపదుచుల్ గ్రహించుకొన నయ్యెడ రి కకుజాళి మాని త
ద్దీపితలక్ష్మి దివ్యసుదతీపదమున్ వరియించె నంతయున్. 20

చ. చివురుల గిల్లుచో రసము చిందుటఁ జెందిర మెచ్చు పాణులన్
బువులరజంబు రాలి తెలుపుంబస మించిన యుబ్బుగుబ్బలన్
దవిలినపువ్వువాసనలదండి గడించుతనూసుగంధతన్
మివులగు నైజదేహరుచి మెచ్చిరి చెట్లు సతుల్ కృతజ్ఞలై. 21

గీ. కరికరస్థూలసచివోరుఘర్షణముల
దీర్ఘతన్ గుంది ననమెత్తదేటి సమము
లయ్యె మాటికి సురకైపు నంటిన ట్ల
శక్తతన్ దూలి తొట్రిలు చరణములను. 22

గీ. మణులయొడ్డాణముల దీప్తిములయు ద్విగుణి
తాభ నవసైకతస్థలీశోభ గెలిచి
ఘనపరిశ్రమ గురువులై కడుమనోజ్ఞ
శబలతన్ దాల్చి కుదురులా జఘనములను. 23

ఆ. అదరుతమ్మిమొగ్గ లనఁదగుబొడ్డుల
కళల నీవిదాఁపుగా స్ఫురించి
చనులవ్రేఁగు లొలయుటను నమ్రతఁ గాంచు
వళులనడిమికడుపుకలిమితోడ. 24

గీ. చిట్టుమంచునఁ బైఁ గనిపింపకుండు
తమ్మిరేకులవళుల విధమ్ముగాఁగఁ
జెమటచిఱుబొట్టు లెల్లెడ గుముగుదేఱ
విమలములు కానికనుల ముఖములతోడ. 25

గీ. సానువులసానువుల గురుశ్రమల నల్ల
నల్లనన్ దారు తమతమవల్లభలను
వారి యంగాంగశుభసౌష్ఠవం బపూర్వ
కౌతుకం బెడ వీక్షింతురి గగనచరులు. 26

—♦ అచ్చరలజలక్రీడ ♦—

గీ. చేఁపకన్నులమీటుల, నూఁపుఁజెందు
తమ్మిమొగముల, శుభ్రతటమ్ముఁబ్రాఁకు

నలలచేతుల, నంచకూఁతలపిలుపులఁ
బిలిచె జలకేళికొఱకు వారలను గంగ. 27/1

మ. అదె! మందాకిని! స్వాగతం బొసఁగు మీనాక్షిప్రసారంబులన్
గదలన్ బాఱెడు తమ్మిమోములనపంకస్వచ్ఛతీరంబునా
నుదలన్ సాఁగు తరంగహస్తముల నందుం గూయుహంసీగణో
న్నదనాదంబులకేకలన్ దిరుగుఁ డన్నా! వే జలక్రీడకున్!! 27/2

ఆ. ఉసుకుపాటు వీడి, వడిమాని, తమ్మిపు
ప్పొదులఁ బుడికి యలలనడుమఁ జేరి
పడఁతు లీఁదుచోటఁ బయ్యర చేయూఁత
లిడఁగ నిలిచినిలిచి నడుచు నచట. 28

చ. ఎదఁ దొలుకాడుబాళి వెలయించుఁ జడంతులయూఁత తూఁడుదిం
డ్లదారలపెంపుమించె, పులినంబుల మీఱె నితంబభారసం
పద జఘనంబు, లబ్జములపర్వు హరించెను సోగకన్నుమే
లుక్కుదురులమోము; లత్తటిని గుంతితసామ్యము లేదువచ్చునే? 29

గీ. ఒడ్డుదాపునఁ జెదరుగా నున్న చేప
వరుసలం గని తొలిడిగ్గువరుస నడలి
యందు జక్కులు తెఱపిసేయంగ డిగిరి
బిత్తరులు నెట్లొ లేనితెం పెత్తినట్లు. 30

ఉ. పూనికఁ బెందొడల్ గదపు పుత్తడిబొమ్మలు నీట దూఁకుతో
డ్తోనె తమంతఁ జీలి వడిఁ దోఁచినదొడ్డయలల్ గదున్ దడన్
మానక యూఁపఁగా దరుల మందటతప్పి కిలార్చి పిట్టలున్
జానగుమేటియుంచగుమి చయ్యన నిట్టటు తారె జంకునన్. 31

ఆ. ఇనుము మించుజక్కుటెకిమీండ్రబొమ్మలుఁ
గొండఁ దెగడునువిదపిండుచనులు
నెగచిమొగచి తోఁియ నింతలై తరఁగలు
తొలఁగి పారి దరులఁ గలఁగి మ్రోల్గు. 32

గీ. వీడు తలకట్లు, తనువీఁగి యొడుగంద
మురిసివిరిసెడిపుప్పొడియునుగ నచ్చ

రల రమించి కలాపముల్ రాల్చునాగ
డమున కేమహానో యని తరంగములు వడఁకు. 33

మ. సవతుల్ సూచిన దుఃఖరోషములచే సాధింతురో యంచు మా
నవతుల్ కాంతులపేరిమ పెంపులకుఁ జిహ్వాగ్రాలరాజిల్లు గో
టివిలాసంబుల మాటి రగ్నిశిఖలన్ డీకొల్పి యాకుంకుమం
బు వనతూళనఁబోవ లేశశులపాల్పుల్ బూనె నయ్యంకముల్. 34

క. అవి యళిగతపద్మములా?
సవురూరు సురీమనోజ్ఞచక్షువులా? య
ల్లవి వారిశిరోజములా?
రవళియుఁ గదలికయు లేని భ్రమరీతతులా?. 35

క. నలినీవనమధ్యంబున
నెలఁత మొగము విచ్చినవ్వ నిగుడురదము లా
నలినముల కేసరంబులఁ
గలియఁగ నదియెఱిఁగికొనుట కష్టంబయ్యెన్. 36

చ. తనగునపత్నులీసుకలఁతన్ దిగుమోములు నోరచూపులన్
గనఁగ, స్వయంబుగా వలచికట్టి ప్రియుం డిడియున్న పూలమా
ల నలిగి నీటబ్రుంగిన నెలంత విడన్ సహాయింప కుంచెఁ; బ్రే
మ నెసుమి వస్తుతత్వగరిమంబునఁగాదు గుణంబుఁ గాంచుటల్. 37

మ. కనుతెల్పుల్ మఱపింపఁగాదు నిజరాగశ్రీల మాటంగసూ
వనితల్ కాటుక కన్నులం దిడుట; తద్భవ్యాంజనంబెల్ల గం
గను గ్రీడింపఁగ తూళితంబగుడుఁ జక్కన్ దోఁచు పెన్రిక్తిమల్
వినుచున్ నూతనసంపదల్ తెలుపువన్నెల్ వెన్కవై డిందఁగన్.

మ. ఘనతేజస్వులు మూఢమానవబలాత్కారంబులన్ మంత్రివ
ర్తనముల్ సర్వముఁ గోలుపోయి పెనుకారన్ జాలిఁబుట్టించుపో
క నటన్ మిన్నుపడంతులుంచుకొను పూగమ్మల్ వడిన్ దళ్కుతో
ననయంబూని జలంబుముంచు కొన దీనావస్థఁ దూలంబడున్. 39

గీ. కనుల నుదురులఁ బెదవులఁ గలిమికొనఁగు
కాటుకలు బొట్లు రంగులు కరిఁగిపోయె

న్నైనఁ జె న్నింతతఱుఁగమి నరసి జక్కు-
లెఱిఁగి రారామలరు మేనులే నగలని. 40

చ. తమదెస దృష్టిమూని తమిదండడి మున్ను ప్రియుండు భూమణో
త్తమముల దానిదిద్దుతఱిఁ దాఁకిన కాకలు గాఁపు కాక లా
యమ జలమూడఁ గ్రొత్తగ బయల్పడు నాథునఖక్షతమ్ము లా
ర్ద్రములయి నన్ సపత్నులయెడల్ పెనుకొల్పులఁ జేసె నీసునన్.

చ. "సిగలిడు మోము లం చెగయఁ జేసెద రేటికి? నీడు లేని వా
సరులని యూఁపనేల? మెయిచాయలు కెంపులమీదుఁ? జాలులే!
గరువతనంబు మీ మోడనికా" దని, చూపు కడంక గాఁగ యం
బుగుహాములన్, నురుంగు తెరపోడిమిఁ, గుంకుమసిక్తసీరమున్. 42

ఉ. చేతులు మార్చిమార్చి సరసీజముఖుల్ నదినీట నీఁద నం
దాతఱిఁ దోఁచు నాదము లయల్ వెలయింపఁగఁ గూర్చుసూటులౌ
రీతులఁ జంటితాకుడుల రేఁగురుతుల్ కెరటాలసందడుల్
ఖ్యాతిగ నీనెఁ దాళగమకంబులు నాట్యవినోదవైఖరుల్. 43

మ. సొగసుల్ సంపద దమ్మిపూగరితలన్ సూడెత్తఁగా నవ్వమో
ముగముల్ తేరిననీటఁ దోఁచి తనపెంపుల్ బెంచు కైసేఁతలై
నిగుడన్ జాహ్నవి తేట సార్థకతఁ జెందెన్ దేవయోషిజ్జనా
నుగతిన్ వీరాఱి, ప్రసాదభాసితులు సంతోషైకపారాయణుల్. 44

గీ. మలయు చేఁపలు తొడలపై కెలయు నులికి
బెళుకుఁజూపుల పణఁకునఁ గలఁగు పాణి
పల్లవంబుల బిత్తరుల్ పజ్జ నున్న
పడఁతులని ముంచి రతిమోహపరవశమున. 45

గీ. చేఁప చెరలాట భయమును జెందినట్లు
కాంతులన్ స్త్రీలు మనసారఁ గౌఁగిలించు
కొనిరి; యెఱలేని ప్రేమ నెక్కొల్పు వట్టి
సాకుచెద్దియు హాయి నొసంగుఁగాదె. 46

క. గంగాజలగతిఁ గలఁగిన
ముంగురు లలకాంతరముల ముసురుకొన దళ

దృఙ్భంగదళాంతరపద్మము
లం గడుఁదలపించె మేటి లావణ్యములన్. 47

ఉ. అందనిలోఁతుచోట భయమంది నవప్రసవాభ మించి చె
న్నొందెడుహస్తముల్ పడఁతు నొక్కతెలోదరి నాథుకౌఁగిలిన్
బొందె వచింపరానినవమోదము, దిట్టతనంబులేమి నా
పొందిక స్వర్గతిన్ మిగిలి పొంగుతమిన్ వెలయించె నాత్మలోన్. 48

చ. ప్రియులు జలంబుదోయిలుల వేడుక మీఁద జనించునూర్పులన్
మెయికొనుచంటియూఁపులును మెండుటొయారమునన్ జెలంగుచే
తిమొగురులున్ ఘటించె జగతిన్ సతు లెందు విలాసయుక్తులన్
నయమె యథార్థమే యనుఘనప్రథ నాఁటికినేఁటికైనన్. 49

శా. "ఏనుండన్ భయమేలనీ"కనుచుఁ జిత్తేశుండు దా సాదృతిన్
బూనన్ ధైర్యమువిప్పు నొంది యుదకంబుల్ గాఱుచుంటన్ దముల్
లోనన్ మీఱుచునుంట సోఁగలకనుల్ మూఁతల్పడన్ గుంచిత
భ్రూనారీముఖశోభ లాసవతిసొంపుల్ సెందెనా రాజిలెన్. 50

ఉ. కాంతుని మూరుమీఁద నుదకంబుల నింపిన హస్తసంపుటిన్
గాంత విదిర్చి తూలి పతికైపురియూఁతగ సోల నక్కునన్
గంతువికారముల్ మిగిలి క్రిన్నన నీవిసడల్చెఁ జీరెయూ
యింతయు జాఱకుండ సఖయొత్తెర, కాంచనకాంచి యూపఁగన్ 51

చ. తమిపగఁ గొన్న కాంతమెయిఁ దద్దయు భామ పెయిమ్యె నాప్తవ
ర్ణముచనియున్ జలించునధరంబు, ముఁడిన్ వళులూను బొట్టులే
నిముఖము, కజ్జలంబఱిన నేత్రములందలి యోరచూపు లా
ర! మగువసొరు; లంగవిసరమ్ములె సొమ్ములమెప్పుగుప్పెడిన్.

గీ. మొదట నిరసించి కాంతుఁ డాపిదప నెంత
యనునయించినఁ దేర దం దతివ యోర్తు
నిండఁ బ్రేమించుమనుజుల న్నిగుడుకోప
మేలకో వేఁడుకొలఁది నింకింత పెరుఁగు. 53

చ. మెలఁతలు ప్రాణనాథులసమీహములన్ జలకేళిమున్గువే
ళల నరమూఁతలై కదపులన్ జలియించుచు నోరచూపులన్

విలసిలు కన్నుఁ; లంగములు వీఁగి వడంకెడు, నూర్పుచేవఁ జ
న్నులుబుకు, హేతు వేమి? యతనుక్రమమో! భయమో! శ్రమంబకో!

గీ. బటువుపాలిండ్ల నరఁటికంబముల తొడలఁ
బడఁతు లటఁ గ్రీడ సాలించి బయలుదేఱి
వీడలే కుత్సుకత పొంగు వెలయ వారి
వారికిన్ ముందు పేరెంబు వారె దరికి. 55

ఆ. తునిసి తేలియాడు వనజదళంబులఁ
జంటిజక్కవల పిసాళిరుచుల
మెఱయు ముత్తెసరుల, సొలఁతలు మురువైన
రేపడంతి హారాయలు సూపి రందు. 56

గీ. వ్రీలుమైగందములు లరంగు, వీడిపడిన
మణివిభూషలవన్నెలు మలయునలలు
గల సురీభుక్తముక్తగంగాస్రవంతి
నించెఁ జిత్రంబుగా శయనీయలక్ష్మి. 57

తొమ్మిదవసర్గము.

—:o:—

సూర్యాస్తమయాభివర్ణనము

మ. జలకేళిన్ ననలెత్తు పుష్పశరవాంఛల్ నెట్టఁగా నచ్చరల్
వలువల్ భూషలు చిత్తమోహకముగా భావించి కైసేయుపో
కల గుర్తించి యినుండు తత్ప్రియము లెక్కన్ గ్రుంక వారాశిదా
పుల వ్రేలంబడుచుండె; నౌచితి కృతిన్ బోధింపదే యేరికిన్. 1

ఉ. వాసరలక్ష్మి తాల్చిన ప్రభామయమాలిక పోతురత్నమై
భాసిలుచున్న సూర్యభగవానుఁడు తత్పతి తూర్పుమాని యు
ల్లాసము పేర్మిఁ బశ్చిమవిలాసముఁ జూడఁ జలింప నద్దిశన్
దాసరవిన్ జరించె బహుధాతువులన్ నభమెల్ల నించుచున్. 2

శా. రేయెల్లన్ విరహంబు, జాగరము, మీఁదెన్ గాక, తృష్ణార్దితుం
డై యాప్రాహ్ణము నీరజాధరసుధల్ హర్షోద్ధతిన్ ద్రావ న
స్వాయత్తావయవంబు లెత్తఁబడఁ బ్రజ్ఞల్ జాఱ, నుస్మత్తుఁడై
యాయంభోధిఁ బడంగఁ బోయెడుఁగదయ్యా! భాస్కరుం డార్తుఁడై

గీ. పగలు పగలూనినట్లు దివాకరుండు
మాట మండించి యిపుడు సౌమ్యత వహింపఁ
దీవ్రతాపాతిశయము పృథ్విని ద్యజించి
చక్రవాకహృదంతరస్థాన మొందె. 4

ఉ. ప్రాపగు వీడి తొల్లి కలవారు త్యజింపఁగ నల్పవృత్తులం
దాపద నొందొ వంత నవయంబడు నాశ్రితులట్లు మూలమా
ద్యోపతి సాముగ్రుంకఁగఁ దదుజ్జ్వలదీప్తులు తూర్పువీడి తా
రేపఱఁగా ముడుంగుచు లయించెడిఁ బశ్చిమదిక్తటంబునన్. 5

చ. ప్రియులను దేర్ప సాయమున బిత్తరు లందము దిద్దుకొందరన్
గయిలువడంకఁ జిందె యొలుకంబడు కుంకుమఁ గెంపు లెచ్చ మే
డ మొగువజాలముల్ దెగువ డగ్గఱి తూఱెడుసాంధ్యదీప్తులన్
బ్రియమునఁ జూతు రన్నువలు ప్రేయసు లంపినదూతలన్ మదిన్.

గీ. క్రుంకుమల నెత్తమున రవి కుజము లూఁత
గాఁగఁ గడు నెఱ్ఱవడు మృదుకరము లూంచి
కానఁబడె మఱి కనరాఁడు కానఁ బడెనొ!
కడలిఁ జొచ్చెనొ! తూఱెనో పుడమిలోన! 7

క. ఖగరవముల నాకులమై
యగపడకుండెడు ప్రదోష మర్కుఁడునై తె
ల్లగఁ దోఁచి దినాంతము నవ
తుగఁ జెల్లెన్ దివసముఖముతోఁ దిలకింపన్. 8/1

ఉ. తూరుపుటన్నుమిన్న సవతున్ గను పశ్చిమకాంత రూపురే
ఖారమ, నైన, భర్తఁగను కౌతుకమక్కడఁ గాంతుఁ డేగఁ జిం
తారసమిందు, గూండ్లదెసఁ దారుచుఁ గూయు ఖగస్వనంబు లం
దారజముల్ విలాపము లి,టాభ లటఁ సిరు లింపుఁ బాండుతల్. 8/2

మ. "మనరేయిన్ హరి మాపి మిట్టిపడుఁ జంపన్ రండురం"డంచు న
త్తినరాత్రించరులన్ ద్విజప్రహితమై దీపించుగా యత్రి కూ
ల్చినఁ గ్రొన్నెత్తురు భూమి రాలనియటుల్ జీమూతము ల్వెల్చి కై
కొని యస్తాశ వెలింగె విద్రుమకళ ల్గూర్కొన్న వార్ధిప్రథన్. 9

గీ. అంజలింబట్టి తలవాల్చి యధికభక్తి
నర్చలిడువారికైన సంధ్యామతల్లి
చపలతఁ ద్యజించి సురిగి నిష్క్రాంతిఁ జెందెఁ
దనదుచిత్తంబు ఖలమైత్రి ననుసరింప. 10

—♦ అంధకారవర్ణనము ♦—

చ. ఉదయపుతేఁతవెల్గులకె యుక్కటి కానలఁ గొండకోనలం
దదరున నక్కి రూఁకటిన యంధతమిస్రము వాసరేంద్రుసం
పదలు చనన్ గ్రమక్రమతఁ బ్రాఁకెడు దిక్కతి నల్లియల్లి పై
కెదిగి నన ల్పువు ల్గొడిగి యేపున నల్లరజంబుఁ జిమ్ముచున్. 11

గీ. అస్తమించుదివస్పతి యవనివెలయు
వస్తుభేదవిజ్ఞానంబు వలచికొనెనొ?
కానిచోఁ దోఁపదే యనఁ గాఁఱుతమము
మన్నుమిన్నేకమొనరించి మాటు నెర! 12

శా. "ఇంతీ! నిన్నెడఁబాయ నే" ననినఁ "జిత్తేశా! నిన్ బాయ" నం
చెంతో ప్రేమ శకుంతముల్ వలుకు నాయీ బాస లాయింతప్రా
ద్ధంతంబై చెడు రేయి చీఁకటులఁ బంతంబూని గుహ్యంగ వి
భ్రాంతిన్ వీడుట తప్పదయ్యెను, వశంబా దుర్విధిన్ ద్రోయఁగన్!

ఆ. పల్కరించుకొనుచు పాటిల్లెఁ జక్రవా
కముల దరిసియుంట కలిగియున్న
వానిపాటుఁ దలఁచి వలవంత నలినీమ
తల్లి తమ్మిమోముఁ దద్ద వంచె. 14

చ. తిమిరమహేంద్రజాలము నుతింపఁ దగున్ - దరుశైలజాతభే
దములను మాపె, రోదసిని దద్దయుఁ గుంచి ముసుంగువైచె, వ

ల్లము లెగుపుల్ సమస్థితి నిల్వన్ ధరణిన్ సరిచేసె, దిక్సమూ
హము మఱుమూయమున్ సలిపె నా! కనుదూఁటినఁగానకుండఁగన్.
స్వాగతము॥ చీఁకటుల్మలయఁ జెన్నుఉపద్మన్। వీక వీడి సిరి వేడుక నింగిన్
బ్రాఁకెఁ దారకలవాసికి లోనై। లోకు లాపదకు లోఁగరు కాదే. 16

—* చంద్రోదయము *—

చ. "మిగులఁబ్రతాపు నాకమలమిత్రునిఁ బొందినపూర్వచాన నా
సొగసును మెచ్చునో? తిరిగిచూడదొ?" యంచు సుగంధచూర్ణముల్
మొగలిరజంబులన్ విరియఁబోసెనొ చంద్రుఁడు నాఁగఁ బ్రాగ్దిశన్
నగయుచునుండె నిండువసనించు క్రమక్రమవృద్ధి వెన్నెలల్. 17

క. ఉడుపతి దరిసెడిచో ముడి
విడి విరహాతమంబు మాయ వెలయుముదంబే
తోడవుగఁ బ్రాచీనాయిక
బుడిబుడినగుమొగముతో విభున్ వెలయించెన్. 18

గీ. నీలజలదచ్ఛవిన్ బొల్చు నింగిపైకి
శశిహిమాంశువు లుదయాద్రిచాటునుండి
పడుట గంగాప్రవాహంబు వారిరాశి
పడుటగాఁ దోఁచి యొప్పు లుప్పతిలఁజేసె. 19

క. తెల్లనివెల్గుల నట జా
బిల్లి దివిసి గప్పి కప్పువెలయు మొయిళులా
గల్లినచీఁకటి దివియుట
మల్లేశుం డేన్గుతోలు మానుట యయ్యెన్. 20

చ. ఉదుటునఁ జుట్టుముట్టుకొని యుక్కిరిబిక్కిరిముంపు నింపు దు
ర్మదసహితాంధకారములు క్రిచ్చఱఁగ్రిచ్చఱఁ జేయువెన్నెలల్
గదుముట నేపుదక్కి మలఁగన్ దశదిగ్వనితామణుల్ చెఱల్
వదలి ముదంబులన్ నిడుపుశ్వాసములన్ గొని రాత్మశాంతులన్.

గీ. పసిఁడియ మ్మనఁదగు కోఱ వసుధ మునుపు
మొదటి కిటి యట్లుగాఁ దనయుదయవేళ

నచ్ఛపగడంబుడంబున నలరుకళనె
చీఁకటులరాశి నెగిచె నాశీతకరుఁడు. 22

మ. కలవై పాతికవై సగం బగుచు ముక్కాల్మేరవై నిండునై
చలిరా జాకసమెల్ల వెల్తురులు హెచ్చం జేసి మిన్నక్కన
వ్వాలుపుల్ జూడఁగఁ గుంకుమారుణకుచంబో? పూర్వవారాశిలో
వల జన్మించినశాతకుంభమయకుంభంబో? యనన్ రాజిలెన్. 23

చ. గవిసిన లాగియున్ వలపుకందళితన్ నునుసిగ్గుపోడుముల్
మివులఁగ హావభావముల మేకొనలేని నవోఢనట్లు పైఁ
దవులుతమంబు పోయియు సుధాకరుఁ డాయుదయాశ నుంటచే
త విమల కానిరేయిఁ గను దర్పకబాధితచిత్తుఁ డయ్యెడన్. 24

శా. రాలే దింకను మింట యోగ్యమగు నైర్మల్యంబు, కార్చీఁకటుల్
పోలే దింకను కాననాద్రితటముల్ పూర్తిన్ విసర్జించి, ది
గ్జాలాంతంబులదాఁక వెల్తురులు పార్కన్ లేద, లేకున్న, ది
వ్యాలంకారసమేతగా రజని రాజాన్వితమై రాజిలెన్. 25

మ. ఉదయించెన్ హిమభానుఁ డేమిఫల? మయ్యో! చూడఁ బెన్భితిపైఁ
గదురన్ సాగనిపోక నల్లన దివిన్ గష్టంబుతో నేగు, నే
హృదయంబుల్ జళుకొందకుండు విరహగ్రీష్మార్తిసంజాతబా
ష్పదళత్తీవ్రకటాక్షపాతములతో భామల్ నిరీక్షించినన్. 26

చ. తరలి హిమాంశుహస్తములఁ దారకపత్నులఁ జేరి కౌఁగిలిం
చి రచనలంట, భీతినగు చెంద్రపువర్ణము లుప్తమయ్యె నా
తెలిపిన నంగరాగరుచి తేరఁగఁ గుంకుమునిగ్గు మేనితోఁ
గరము వెలింగె రాజు తమకంబులఁ బైకయి నేగువేళలన్. 27

గీ. మంథరక్షోభ క్షీరాబ్ధి మలసి సాంద్ర
పృథులతరువనముల నూఁపి విసరినటులు
శీతకరుఁ డంపుజ్యోత్స్నలు చీఁకటులను
దటిమెఁ గా రానిక్రింతల దాఁగి యడఁగ. 28

గీ. తరులమొదలుల వెన్నెలఁదవిలి నీడ
చిత్రవర్ణంబులుగఁ దేలి చిందులాడ

ననిలహతి నల్లిబిల్లిగా నడరువిరుల
మలయు పూజాగృహంబుల మహిమఁగొల్చె. 29

ఉ. వెన్నెలచే రథాంగములు వెంటిపులుంగులఁజేరె, లాభ మే
మున్నది? రేయి, పొందనగునో! విరహార్తిఁ గృశించువాని కా
పన్ననిజ్యోత్స్న కాదు తయిపై నొకవేయియు మోదమిచ్చునే?
ఖిన్నుల కన్నిరయుల్ వెగటె క్షిప్రముగాఁ దమి తీఱకుండినన్. 30

గీ. నీటితుంపరతోపాటు నిండువిప్పు
నొందు కల్వలపుప్పొడియును గ్రహించి
చల్లఁజల్లుచు రేగాలి చక్రవాక
శోభితాగము లూగించె జోలకూయి. 31

గీ. వలపుదొర నభిషేకించువాంఛ రేయి
పడఁతి జాబిల్లి వెండికుంభం బొనర్చి
నిగుడువెన్నెలనీరంబు నించి మచ్చ
కలువయాకిడి నట్టుగాఁ గ్రాలె విధువు. 32

గీ. గడుసుబల్లిదుఁడేని నేకాకియైన
నొల్లఁబోదు జయేందిర పల్లవించి
శశి బలాఢ్యుండె యైన జ్యోత్స్నసఖుండు
మరుఁడు కైకొనె జయశీలపరమధనువు. 33

—♦ అచ్చరల విరహాదివర్ణనము ♦—

ఉ. దిద్దినచోటె దిద్దు మనుతీర్చినభూషల మార్చిమార్చి యా
యొద్దిక నద్దమందుఁగను నువ్విళులూరు నిజేశుఁ డింకనే
సుద్దుల దౌత్యమంపుననుచున్ వెలివాకిటఁ దొంగిచూచు న
య్యుద్ధియలం దొకొక్కరిత పొందిక నెప్పు డికెప్పుడున్ దమిన్. 34

ఉ. పైకొనుపెన్వియోగముల బాధలచే సురతంబునొందఁ గేం
ద్రీకృతచిత్తలౌ మదవతీమణు లావిరిమాలలన్ సురన్
శ్రీకరగంధ మింత కయిసేయరు తావరు పూయ రంగజో
ద్రేక మడంచునాయకులకేవఁగదా విలసిల్లుఁ దద్విధుల్. 35

చ. "చెలియ! తనంతటన్ వలచు చేడియ చుల్కనగాదె? బెట్టు నీ
లలిచెడి నీవె డించుకొన లాఘవ మిం కెటుతప్పు" నన్ వయ
స్యలహిత మాలకింపక నిరస్తధృతిన్ బలమానముల్ సనన్
వలపున నొక్క కామిని స్వనాయకుఁ డున్నెడ కేగుదెంచెడిన్. 36

ఉ. "నీసతిపై మరుం డధికనిష్ఠురుఁడయ్యెఁగదయ్య! పొమ్ము పొ
మ్మాసలు డిందకుండ వడి నం చెవ రక్కడఁ దెల్పువార లె
ట్లోసరిలున్ మనోభవమహోగ్రవికార" మటంచుఁ గామినుల్
గాసిలుటల్ స్వయంగమన కార్యముఁ గూరిచి కూర్చె సాయముల్. 37

క. పతిసంకేతస్థలమున
కతివేగమ పోవు కాంత యలకపులకలన్
ధృతఖండపత్త్రతిలక
ద్యుతి సలరుముఖం బఖండుఁ దొవదొర గెలిచెన్. 38

ఉ. "ధూర్తవు! కల్కఁబోవునది తొందర సాంతముపల్క వేల?" "కా
మార్త నిజేశుపైఁ గుటిలమార్గముఁ జూపుట సాధ్వికృత్యమే?"
"నేర్తురయేని సాంత్వనము నించి ప్రసన్ననొనర్పకోరె?" "దు
ర్వార్తనమూని నిస్సలఁచి పై నెటులోర్వమటందురే? చెలీ!" 39

మ. "అయినన్ వారిటఁ జేరుటెందులకు, మేలౌఁగాదె రాకుండినన్?"
"దయితా! సుందరతాభిమానముననే" "కాంతా! దానికిన్ మానము
న్న" "యెటన్ గాన" నటంచు మేలముల నెంతే కామినీబృందమా
శయము ల్దెల్ప ననేకభావఫలకాంక్షన్ మూఁగనోఁ గాముకుల్. 40

మ. పులకల్ నిక్కిన దేహయష్టి మొలువన్ బుంభావనూత్నాతనూ
జ్వలకేళిన్ జనియించు స్వేదకణముల్ ప్రత్యగ్రముక్తాఫలన్
వెలయన్ రేఁగినవాంఛ నాథునెదపై వేగోద్ధతిన్ వ్రాలు కో
మలికిన్ జాలుప్రసాధనంబు లొసఁగెన్ మాధుర్యసౌందర్యముల్.

క. మదమో! మదనోన్మాదమొ!
మదిరన్ విధురత్వ పెఁసి మానము సిగ్గున్
వదలి తమపతులఁ గలిసిరి
గద! మానినులొక్కొ? వారు కామినులొక్కొ! 42

ఉ. "నీచను దెంచుమార్గములనే యెపుడున్ గనుచుండుఁ గాంత యి
ట్లే చెయి చెంపఁ జేర్చి, యిఁక నేటికిఁ జెక్కులు? దానిజీవముల్
నీచులుకంబునన్ బడియె, లెమ్ము పగల్ విడు" మంచు దూతికల్
వేచదువుల్ వచించుచు నవీనముదంబు ఘటింత్రు కామికిన్. 43

ఉ. నాతి కటాక్షముల్ విసరు "నల్గెద-నాఁగుఁ" డటంచుఁ గౌఁగిటన్
గౌతుకమూను నాథుతమకంబును బెంచుఁ "గనుండు కందె మీ
పోతుటురంబు నొక్కులకుఁ బుత్తడిగుబ్బ" లటంచుఁ గన్బొమల్
ప్రీతిని ముద్దు, సిగ్గువిడుఁ బిమ్మట బిమ్మిటి ముంచుఁ బొందునన్. 44

గీ. అంగన ననంగసంగరభంగఁ జేసి
యపుడ కోపోద్ధితుండట్టు లరుగుయువకుఁ
జానకన్నీటివెల్లువల్ నకియవరుస
నడ్డమై కూర్చి వారి కందదుకుపాయి. 45

గీ. మగని శంకించి తా మాఱుమొగముఁ బెట్టి
యీసునన్ రేఁగుకన్నీట నేడ్చు మాని
నికి మనం బభిముఖమాట నిజముఁ దెలిపి
పొగడు మైపొంగుదేఱిన పులకరములు. 46

చ. సొగసులఁ గుమ్మరించు సతిసోయగముల్ గనుచోఁ జలించుదృ
ష్టిఁ గొలుపు నాథుపై కుతుకి చేడియ ముద్దుఁ గొనంగ వీడ నా
సిగముడితోడ సిగ్గుముడి చీరెముడుల్ స్మరచేష్ట నాందిగా
దిగువ నితంబమున్ తెరలు దీరినరంగములై కనంబడన్. 47

ఉ. "నీవి సడల్ప నడ్డఁదగునే చెడు కాంచి ?" యటంచుఁ బుట్టమున్
బో వదలించు వల్లభునిముంగల సిగ్గు జనింప "దృష్టిపా
ల్గావె" యటంచు గబ్బిచనుగట్టుల వర్తులలక్ష్మి చెన్నరాఁ
గా వరుఁ గౌఁగిలించె సతి గాఢతరంబుగఁ బ్రేమ వొంగఁగన్. 48

ఉ. కౌఁగిలిగిచ్చులా ? వలపుకమ్మనిముద్దులపంటినొక్కులా ?
హా! గడనన్ జగంబుల సుమాస్త్రుఁడు కోమలుఁడండ్రు! క్రూరుఁడౌ
నాఁగద విప్రలంభములయందన కాసురతోత్సవాళి నం
దేగుణ మొక్కొ? బిట్టువరియింతురు వానినె మాటిమాటికిన్. 49

ఉ. చేవిదిలింపులున్ గళముసీత్కృతు లయ్యరమోడ్పుకన్నులుం
గా వనితామణుల్ సుఖము "గ"మ్మన నంతిపురమ్ములందుఁ ద
త్లావితవృత్తి గద్గదికలన్ గొసరన్ గొసరన్ మఱుండు బా
ణావళి కెచ్చటన్ నెమకఁ డమ్మగవారిధృతు ల్కలంపఁగన్. 50

ఉ. అంగజసంగరాంగణవిహారములన్ గడు విక్రమించి డ
ప్పిం గొని ప్రియపున్మగలు, వేడ్కజయంబులవిందురీతి, మై
పొంగ సతీస్మితాననప్రభూతసుధన్ దొగలున్న వారుణిన్
సంగతిఁ ద్రావి త్రావి కనఁజాలరు తుష్టి నిఁకెంతకేనియున్. 51

మ. "మును కంగారువడంగఁ గవ్వతివి తాల్మల్ మాపుచున్ రేఁగి, డిం
దెనె నీయాగడ"? యంచు సంగమసుఖాప్తిన్ వారుణీప్రాప్తిఁ బో
యినతాపంబును శాంతవాక్కలహులై యిరీతు ల్కలారింపఁగా
ననవిల్తుం డపు డెక్కడించుచు నరణ్యానిన్ బడెన్ నాఁటికిన్. 52

మ. "చన వీఁబోకుఁడు కాంతలార! చెనటుల్ స్వాముల్ తటింగాంచి కో
పనలైయుండుఁడు; పుంజులార! యిఁక మీపన్నాగముల్ సాగ వో
య్యన మీభామల వేఁడుకొంచు పరిచర్యల్ సల్పుఁ"డంచున్ హితం
పునుడుల్ క్రైకొనురీతిఁ ద్రావిరెలమిన్ బూఁబోండ్లు మాధ్వీకముల్.

ఉ. "ఇచ్చిరి ప్రేమపొంగ హృదయేశు" లటంచు రుచుల్ గడించుచున్
హెచ్చినమక్కువన్ మగువలెల్లరు వారుణిఁ ద్రావి క్రైపుకో
ల్పుచ్చినసిగ్గునన్ బతులఁ బూర్వముకంటె నెలర్పఁజేసి రే
యిచ్చకమో? సుహృద్గరిమయో మొకొ? పాటవముబ్బుసేఁతనో. 54

ఉ. తా రుచిఁజూచి స్వప్రియునిఁ ద్రావఁగఁజేసి యొసంగఁ ద్రావి చేఁ
జేరికనానఁ దద్రుచివిశేషము లంతకునంత కెక్కుడై
వారుణి యొక్కటయ్యుఁ గృతిప్రాపులఁ బెక్కురసంబులట్లుగా
మీఱి యొసంగె స్వర్గతిని మించినమోదముఁ గాముకాళికిన్. 55

క. లొట్టులలోఁ దొణుకుమదిర
నట్టిటుకదలాడు కలువయాకులుఁ బువ్వుల
ప్పట్టున గరితలబొమముడి
నట్టువఁ గనుకుదుపుఁ బోల్కి నటనముఁ గొలిపెన్. 56

గీ. అధరపల్లవదంశనప్రాప్తరుచుల
విచ్చుకనుదమ్ములన్ మధువిసరణముల
మదవతీముఖఝషకసంపదలు పొదలె
హృద్యతరముల సురతాంతహేల నచట. 57

చ. ఎఱిఁగినదేకదా! గుణము లెక్కువశోభిలు టాశ్రయంబుమేల్
తరబడి; నట్టులే మదిరఁ దారె గ్రహించినదానికంటె, హృ
ద్వరు లటఁ ద్రావఁగా నిడినపట్టులకంటె విశేషమోదమున్
బొలసిరి సుందరుల్ పతులపుక్కిటిశీధురసంబు గ్రోలుటన్. 58

చ. పెదవులలత్తుకన్ సిరులపెంపిడు నాథులకంటిచిహ్నముల్
మదిరను లాక్షజార, సుమముల్ మణిపాత్రలఁ దోఁప, వానిసం
పదలను గాంచి కాంచె మధుపానవధూమణి దేవకన్యకా
హృదయగతార్థమా పతులప్రేమ ప్రకాశమొనర్చు వైఖరిన్. 59

గీ. పరగుణాత్మగుణంబుల వ్యత్యయంబు
వినిమయంబును వారుణి విస్తరించెఁ
గనులఁ గెంపిచ్చి పెదవులకళ గ్రహించి
యాస్యగంధమ్ము స్వకము నన్యోన్యతఁ గన. 60

గీ. కంటిరూపంబు గలనల్లకలువ లపుడు
కర్ణములయందు నిరుపయోగంబు లగుటఁ
గాంచి చెలివలె మధ్యరాగంబు విప్పె
కనుల నట్టిట్టు నృత్యముల్ చొనిపె మిగుల 61

ఉ. ఆమెడఁ ద్రావఁ ద్రావఁ దొలియావకవర్ణము మాసె, మాయ నే
మాయెఁ? గళల్మశించెనె? తదావదఁ బోల్చియె కాదె నేర్పునన్
బ్రేయసు లందు దంతపదరీతులఁ గొల్పిరి, భోగచిహ్నముల్
పాయని స్త్రీల కేల పయివన్నెలు భూషలు సోయగంబిడన్?. 62

ఉ. కైపుసిరుల్ సతీనిచయగాత్రము లంతట నావరించియున్
మోపుగఁ దోఁచె రాగపరిపూరితవిస్ఫురితాత్ములందు, మే
లా పగడంపుడంబు లెగయన్ దళుకెక్కు కపోలపాళిపై,
నాపినవిల్వటద్దమున నారయఁ గాఁదగు బింబమట్టులన్. 63

ఉ. కోపవికారమెత్తియును గోములు లేమయిఁ గ్రొత్తశోభలన్
జూపిరి కాంతులన్ బ్రియము, చొక్కుడుకైపునసైన వశ్యులై
దాపునఁ గేళులన్ సతులఁదన్నిరి యమ్మయిభర్త; లెల్లరున్
బ్రోవగు నాత్మవర్గహితమున్ మదిఁగోరుట నైజమేకదా. 64

ఆ. బొడ్డుకెలనికటము పోవుట కారాని
సీమఁ గోకగిలుట, సిగ్గు విడుట
కూడకున్న మదిర గుణకోటిలోఁ జేర్చి
నింద్యమని వచించు నియతి మాన్పె. 65

చ. చెలులసమక్షమందు మధుసేవలచే సొలపెక్కియెక్కి భ
ర్తలకయి పోలుభామినులు భ్రాంతవివేకులుగాన సిగ్గుచేఁ
గలియకపోరు నిష్ఫలతఁగాంచి తొలంగకపోరు, భర్తలున్
బలుమఱు తద్విలాసపరిపాలితవృత్తులఁ బ్రోదిఁ గూర్పఁగన్. 66

చ. గొణుగుడుమాటలన్ నిలుపుఁగొల్పని భ్రాంతవిలోకనంబులన్
వణఁకునఁ బట్టుపట్టని యనర్థపుఁగౌఁగిళులన్ మదంబుటు
ల్బణమున నందు జవ్వనుల వర్తిలు పోకలు మారసంగరాం
గణమునఁ గ్రొత్తసిగ్గరివిలాసములన్ దలపించె నింపులై. 67

ఉ. మానినియయ్యె నోర్తు కడు మారవికారము రేఁగ సిగ్గునా
మాని భుజంగుపెందొడల మవ్వపుఁదెంపునఁ గూరుచుండె మా
మాని; నిజంబుగాఁ జపలయాఁగద వారుణి మంచిచెడ్డలన్
లోనిరహస్యముల్ చిటికలో బహిరంగమొనర్చు బేలమై. 68

చ. మగువలకైపుసేఁతలకు మద్యము మాధురి నప్పుడద్దె క్రొ
త్తగఁగలిగించెనో? కలుగుదానికి దోహదమిచ్చి పెంచెనో?
తెగఁబడి రిట్టులింతులు రతిక్రియ కుద్ధతి; నూత్నసాధన
ప్రగుణితశక్తి మన్మథుఁడు క్రిమ్మఱుదూఁకె నసంశయంబుగన్. 69

మ. మగనిన్ నమ్మని మానినీమణులు తా ర్మద్యంబు మొండాన నిం
డగుకై పెక్కిన "మూఢలైరనుచు నన్యన్ గూడఁగా భర్త లే
గఁగలా"రంచు సురన్ గదుర్ గొలఁదిగాఁ గైకొందుర్; ప్రేమల్ చలిం
చుఁగదా భీతిలి సేమమేవలయునచ్చోనైన సాజంబుగన్. 70

మ. అదియే కాంతము, చిత్తమోహనసుఖం బచ్చోట, సూనాస్త్రముల్
మదనుం డల్లదెగుప్పు, మేనులపయిన్ మదోన్మాదం, బిందుసం
పద పైఁ బైఁ బ్రవహించు, సంగమములన్ భర్తల్ దమిన్ దీర్తు ర
య్యాద నాముగ్ధలఁ బ్రేమలోకముల నేయానందము ల్నించెనో! 71

చ. విలుసుడిగాఁగ గుప్పు ననవిల్తుని బాణపరంపరల్ వడిన్
దూలుచుఁ గ్రిందుమీఁదయి ముదుంగక మారకళాపరిశ్రమన్
వలపుల పారమొయ్యుగతి భామలొనర్పఁగఁ జూచువారు లే
కలనగ లెల్ల నూడి పొలమంతటఁ జిందె విదుల్చునట్టులన్. 72

ఆ. కల్లుకైపు వెనుకఁ గడువిహ్వలతఁ గూర్ప
భర్తృపరవశమున బడలు సతుల
పతుల రతిరసైకకృతులు లక్ష్యస్థాన
ముడలిపడియు నొసఁగె నిదుపు సుఖము. 73

చ. మనసిజునాన మాళిఁగొని మక్కువ పెక్కు పరస్పరానురం
జనులయి గుహ్యకుల్ దివిజసారసనేత్రలు తన్మయత్వవృ
త్తిని జరియించుచుండ నిశ తీరెడుచో నగుగీతికాధ్వనుల్
వినఁబడె నాఁగ! సౌఖ్యపదవిన్ ఘటికల్ త్రుటు లయ్యెడుం గదా!

మ. రతులన్ బాటిలు మేటిసేద సుఖనిద్రన్ దేర దీర్ఘంబుతో
తతమాంగల్యనినాదగీతికల బోధ ల్గాంచి పీ ల్మం దసం
గతమానన్ వెనుబెంగ నయ్యువకులున్ గాంతామణుల్ పూర్వవ
ర్తితమారక్రియలన్ బొరింబొరిని దృప్తిన్ దేలి రప్పట్టునన్. 75

చ. అలసిరి మారుకేళి నహహా! సుకుమారులు! సొమ్మసోఁకిన
ట్టులు కనుమూసిపోలిరి! యెటోకదె తేర్చు! టటంచు వేగుగా
లి లగువుమాని యంగముల లీలగ నొత్తుచు మాల్యవాసనల్
కలుచవులన్ సుగంధములు గల్గ నటన్ జరియించె నల్లనన్. 76

ఉ. సొమ్ములు పోయె మోములకు సొంపెదికూర్చు నొయార్ల కన్న భా
వమ్ములె సీధువాసనలఁ బంటిచురుక్కులచేఁ జలించునో
ష్ఠమ్ములు, నిద్రఁ బాటవము జారినఁ గెంపగు కన్ను, లేగువ
త్రిమ్ములగుర్తులన్, గొలిపె రత్యవసానమనోహరప్రభల్. 77

ఉ. అంగవిలేఖనంబు చనె నానఖరేఖలఁ దప్ప భర్తల
య్యంగజకేళిఁ దావి విరియంబడు నెత్తుఱుదొండపండ్లకి
విం గాన నోష్ఠముల్, నిశ లభించిన యిట్టిప్రియోపభుక్తల
క్షిన్నాం గని రేములన్ దరియఁ జెల్లక పాఱె వియోగినీవ్యథల్. 78

పదియవ సర్గము.

—♦ అచ్చర లర్జునుకడ కేగుట. ♦—

ఉ. బల్లునఁ దెల్లవార సురపాటలగంధులు మారుకేళి సం
ధిల్లినలత్తుకల్ మెఱుఁగుదేఱిన యంగములందు నూత్నశో
భ ల్లతలెత్తఁగా వివిధభంగుల సొమ్ములు దిద్ది హావముల్
కొల్లగ నింద్రసూనుమది గుంజుకొనన్ విడి రాత్మగేహముల్. 1

మ. అలవాటైన వియత్పథిన్ దురితముగా నయ్యర్జునున్ జేర మి
న్నులయన్నుల్ మదినెన్ని, రెట్లు? వశమా! నూత్నోత్సుకావేశతన్
దలఁపు ల్పర్వులువాఱఁ బాదములునున్ దాఁటన్ వలెన్ గాదె! బ
ర్వుల నాగుబ్బలు నానితంబములు జాపుల్ గొల్పవే వారికిన్. 2

ఉ. ఒత్తగులత్తుకన్ మెఱయుచున్న పదాబ్జముల నచ్చరల్ చనన్
జొత్తిలె బాటపై నరుణశోభల బారులుగట్టి చిహ్నముల్
క్రొత్తకుశాంకురాళిపయిఁ గూర్కొనుచుండిన యింద్రగోపపున్
మొత్తములట్లుగా సకలమోహనరూపము లుల్లసిల్లఁగన్. 3

ఉ. అందెల ఘల్లుఘల్లు రశనాదివిభూషల శింజితంబులన్
బొంది మనోజ్ఞనృత్యరవముల్ వెలయింపఁ దదారవంబు మి
న్నందిన పర్వతాంతరగుహాగతి మించి ప్రతిధ్వనింప నా
సుందరు లాకసంబు దెసఁ జూతురు బెగ్గురు లంచలన్ మదిన్. 4

శా. "బోటీ! కంటివె! కోయఁగాఁబడిరొఁ బూవుల్గాయ లీచెట్ల"! "నా
నే! టాటోటు జిఘాంస వీడి చనవాడొన్ గ్రూరసత్త్వంబు" «ల

యాట్యాటల్ సూడుము వానితో శశముఖాన్యంబుల్!" "బలే! కాంచు మ
చ్ఛోటన్ మాల్యము!" "శివనంబె మునికి న్గోటంచు భావింతునే!"

చ. "చెలి! కతమేమొ! చిత్త మరచేతఁ గలంచినయట్టు లయ్యెఁ" "గో
మలి! చడుగాలి సోఁకిన భ్రమన్ దిగు లయ్యెడి నాకు" నాఁగ భీ
తు లెడరఁజేసి వారిభ్రమఁ దోఁచి నృపాలమునీట్పురిగ్రహో
జ్జ్వలితవిభూతి నవ్వనము; ప్రౌఢతపస్వి కసాధ్య ముండునే? 6

శా. "ఏమే! యిట్లులు కత్తి వింతపడె?", "దోసీ! చూడుమీయందు! నే
నేమంచున్ వచియింతు!", "నాయిసుకపైనే?", "యౌ",
"మనోజ్ఞం బదే!
శ్రీమత్కేతురథాంగచిహ్నములచేఁ జెన్నొందు పాదాంకమే!"
"భామా! యొట్టియమానుషంబిది!", "సఖీ! పార్థుం డిఁకెట్లుండునే?"

ఉ. "ఎట్లననేటికే? తతమహీశమునిప్రభ లొందఁగాదె యి
వ్వట్ల శుభర్తుసంపదల భాసిలు వృక్షలతాకళావ్రజం
బట్లు నికృత్తపుష్పఫలమయ్యె నిసర్గరుచుల్ సమృద్ధిగా
నిట్టిగురున్ గుడుంగముల నేచి మహోత్సవరూపమున్ గొనెన్ !"

చ. "అగములెకావు, చూచుకొనుఁడమ్మ! నవాభఁ జెలంగు మీకళల్!"
"దగు, సఖి! యీయశోకము విధంబుఁ గనంగదె! యార్ద్రపల్లవాలం
బుగతిఁ జెలంగు, మంచుతెర మూఁగిన కొమ్మల వంచి పల్లవా
ళిఁ గడుఁగడల్చు; చెన్నుఁదగు!" "లేమ! సదాశ్రయ మిట్టిలోకృపారే!"

చ. యమనియమాదులన్ గృశతనందియు బింకము వత్తికాని యం
గములఁ, దదంగపాళిపరికల్పితగాండివతూణబాణఖ
డ్గముల నెసంగు రాణ్మునిని గాంచిరి యచ్చర లావసిష్ఠగీ
తము శమదీప్తతాబహుపదమ్మగు నాల్గవవేదమున్ వలెన్. 10

మ. "అతివా! యాతఁడు చంద్రశేఖరుఁడు కాఁడా?", "కాఁడనంజాల, మా
ర! తనూనిర్గతకాంతిపుంజములు నేత్రశ్రీలఁ బర్వంబులై
యుతనిన్ జుట్టి దెసల్ చదల్ వఱచి దివ్యచ్ఛోభ నీయింద్రకీ
లతటంబుల్ వెలిఁగించు నున్నయునికిన్ లావణ్యము ల్పొల్లఁగన్"

శా. "నాకుంజూడ ఫలాభిలాషల నఖండంబౌ తపోయుక్తి మం
దాకిన్యంతికమందు విచ్చిన పిశంగశ్రీజటాజాల మ

ట్లాఁకన్ నిల్చెడి క్రీడి గుండమునఁ దా హోమంబుఁ గాంక్షించి పై
దూఁకు ల్వ్రాలెడి జాతవేదుపసలన్ దోఁపించు నచ్చంబుగన్" 12

ఉ. "నూఱును వేయుఁ బల్కక వినుం డెఱిఁగింతు నిజంబు మైజిగిన్
మారునిసాటి రాఁదలఁచె, మర్త్యసుసాధ్యము కాని మేటివ్యా
పారముఁ బూని దానికిని బట్టుగ ఘోరతపంబొనర్చెఁ ద
త్సారజయంబునన్ విపులతన్ స్మరరూపకళన్ విరాజిలెన్". 13

సీ. "ఎక్కువతపముచేఁ జిక్కెనో? యంగముల్
శైలసారము నేఁడు సాటుఁగదవె!"
"పైశమంబున కెంత పాటవంబో ? స్వభా
వదురాసదత్వంబు ప్రబలుఁ గదవె!"
"నిర్జనారణ్యాని నిలు పెంతకాలమో ?
నిండోలగపుదండి నించుఁ గదవె !"
"మునికలాపమున సాధన మెంతమాత్రమో ?
లోకేశు తేజ మల్లుకొనుఁ గదవె !"

గీ. "లోకసత్వతేజోధికుం డేకహేలఁ
ద్రిభువనము లేలఁదగిన క్షత్రియవరుండె!"
"తుచ్ఛవిజయఫలాసక్తిఁ దొడఁగెఁ దపము"
"సింగ మిట గడ్డి మేసెసి సిగ్గు సిగ్గు". 14 & 15

చ. ఘనులము పట్టుపీడ మెదఁగల్గు వరంబు లభించుదాఁక నన్
మునులను దానవేశ్వరుల ముట్టి లలిన్ ముకుఁద్రొటఁ ద్రిప్పమే
మనమన నెంతయో సదభిమానము శత్రున కందుచేతఁ గా
దె నెనరునన్ బొరింబొరి నదేవునిపై మన కానవెట్టెడిన్. 16

ఉ. "ఎత్తినకీర్తి, దేవపతి యిచ్చిన గౌరవ మెట్లునిల్చు? నో
బిత్తరులార! వీనిఁ గన బిట్టు మనంబు చలించుచుండె, నే
రిత్తకలాపమో కాని చరింతము రం" డనువారిలోన నా
చిత్తభవుండు దూఁకెఁ బువుసింగిణి తుమ్మెదనారి మీటుచున్.

మ. మురువెక్కన్ మఘవాజ్ఞ మాటమటుపై, మారోన్మదం బెక్క నా
నరుఁ దీవ్రింపుఁదపంబు లెక్కఁగొన, కానారీమణుల్ కోరికల్

త్వరవెట్టఁ గనుఁగీటు, గుహ్యకులు నంతఁ మేటివీణెల్ మృదం
గరవంబుల్ దగ నింపి రేచి ఋతుమత్కశ్రీకగీతావళుల్. 18

—♦ అర్జునప్రలోభమున కచ్చరలకృత్యములు. ♦—

గీ. మింటిసాగ నంబుదంబుల మించె; మెఱపు
వెల్గు తళ్కులఁ బొరి విజృంభించెఁ బ్రణయ
కలహములు జాఱె గర్జలు కడల మీఱె
నీటినిండున గంభీరనినద మొలయు. 19

క. నరు నాశ్రమంబుచుట్టుఁ
వఱలెడి మాలతుల బార్లువాఱు ముకుళముల్
విరళింపఁజేయు చినుకులఁ
గురిసెఁ వర్షంబు దువ్వ కుఱింగి చనంగఁ. 20

ఆ. ఏఱుమద్దిపూల హితగంధముల నంది
దిక్కులందుఁ జిందుఁద్రొక్కు గాలి
సోఁకి క్రొత్తమురులు కాఁకఁ బ్రేరేపంగఁ
జేవఁదక్క యడలె జీవపితతి. 21

చ. "ఎడపడి బిట్టుశోకమున నేడ్చెడు కోయిలచానకూఁత మే
ల్గడబిడఁ గూర్చె నాత్మలకుఁ గారణమేమొ"? "యెఱుఁగవే? వగఁ
విడివడు దాని పంచమమువి స్మృతిఁ దారపథంబు ముట్టి యి
మ్మడికళఁ గూర్చు మున్గొనిన మాఁగిననేరెడుపండ్లచేవలఁ." 22

మ. "చెలియా! షడ్జమసుస్వనంబులఁ బురుల్ చిందాడ నర్తించు కే
కులునుఁ మేలికదంబవాయువులుఁ జొక్కుల్గొల్పి గాత్రంబులఁ
బులకల్పించెఁగదే!", "యదేమిటన? భూపుఁ జిష్ణు నింతేనియుఁ
గలఁగఁ జేసినారో?", "మహాత్ములకడంకల్ సుఖ్వగా డిందునే?

చ. పెనిమిటిఁ ఘనాఘనుఁ దరిసి ప్రేమ శరద్వనితామతల్లి పా
ల్పున విమలస్థలస్థమయిపొల్చు సరోజకరంబునఁ దెమ
ల్చె నదిర! కౌముదీవనమె చీర, శరంబులె యస్త్రముల్ బిసా
ళి నవనవస్ఫురద్వలయలీలలుగాఁ గళ లార్ద్రితల్ గనఁ. 24

చ. "తముఁదముఁ బెంచువా రిటు లెదల్చిగిరింపఁగఁ గూడినన్ బ్రమో
దములు వెలార్చులీల నవె తద్దయుఁగూయు మయూరముల్ మరా
ళములును, గుప్పెడిన్ సురభిళంబులఁ గల్వలు నక్కదంబముల్ ;
సుమహితసద్గుణాఢ్యు లొకచోఁ గలియన్ గుణశోభ హెచ్చదే ?

గీ. " కెలని మంకెన పుష్పాడి కలియు రజము
వెలయు గేఁదగిపూవుల వీడి మట్టి
దావళులు మంచిమధువునకై వరించి
ప్రియకసుమములు నలుపెక్కఁ బీఁటవెట్టు. " 26

ఉ. " మంకెనమోదువులన్ దెగడి మాచిపలాశసుమప్రభాళితో
లంకెలువాఱు కాంతుల విలక్షణతల్ విలసిల్లఁ గంకణా
లింకని శాద్వలస్థలుల నెంతయు సంపదలీనుఁ జూడు మా
వంకల నింద్రగోపములు పచ్చలపై రవకెంపుజంపులై. " 27

గీ. " అవిరళము లింకఁ బువులు ప్రియంగువులను
మొల్లవిరివాసనల వెదచల్లు గాలి
విరళవిరళము లగుమంచు తెరల ననఘ
యాభలఁ జెలంగె హేమంత మంత నింత. " 28

మ. " లవలీపుష్పవిజృంభణంబున నవోల్లాసంబు రాదెట్లు ? లో
ధ్రవలద్వాయువుచేఁ బ్రహర్షమున నాత్మల్ పారవశ్యంబు నొం
దవె ? చిత్రంబు, కనం డొకంట వికృతిన్ దా నర్జునుం డేటికే?"
"మిపులన్ గె ల్పెదఁ గోరువారు నయభూమిన్ పీడ నుంకింతురే?"

ఉ. "మావు లొకింతపూచి సుషమన్ ఘటియించె; హిమాభిపాతముల్
పోవఁగలేక పోవు, నవపుష్పిత వావిలి ముగ్ధ హేమకా
లావధి పో వసంతకళ లం దరుదే నతనుప్రియాంకము
దావహమై చెలంగె శిశిరంబు కరం బభిరామమై ఖరిన్. " 30

చ. " వరకుసుమప్రధానవనపర్వతశోభఁ గనుంగొనన్ నవాం
కురితమగా రసాలశిఖ కోమలహస్తములన్ గ్రహించి బం
ధురనలినీవనాళి పదతోయజ మూంచి వసంతలక్ష్మి బా
భరరళనన్ రవంబు లెగువన్ దెగువన్ నగ మొక్కఁ జూడుమా!"

ఉ. విచ్చినపూవుమోవిపస విక్కఁగ నవ్వెడి యొత్తగోరఁటన్,
నచ్చినకాంతనట్లు విలు నారిఁదగిల్చి యశోకకందళ
ద్గుచ్ఛమునన్ నివిష్టుఁడయి కోర్కులఁగొల్పు ననంగమూర్తి న
య్యచ్చర లట్టిచూచి చకితాక్షులవిత్తరులై రొకింతలోన్. 32

చ. "లలన! చలించుముంగురుల లాగున పద్మిని తమ్మిమోమునన్
మలయసమీరణాహతుల మాటి కళుల్ కులు కాడుఁ జూచితే?"
"వలపుల భాస్కరుం డధరపానముఁ గోరుచుఁ దారసిల్లఁగాఁ
బాలయులుకన్ సరోజినియు మోమటునిట్టు మఱల్చు నచ్చెలీ!"

ఆ. "మద్దికొమ్మకొమ్మ మధురక్తపుష్పాస్య
పల్లవాధరంబు శ్వసన మెగుపఁ
గ్రొత్తకోపమూని త్రోపాడ షట్పద
పల్లవుండు ముద్దుఁ గొల్లఁగొనియె!". 34

ఆ. "ఆత్మరక్ష యింద్రియముల గెల్చుటె; యటి
వాని గెలువలేరు వైరు లెవరు
సకలభువనములను శాసించియు వసంతుఁ
డోడె నరునిజూడఁ జూడలేక." 35

మ. "చెడి యన్యర్తువిధంబునన్ నియమిచేఁ జీకాకుపాలై వసం
తుఁడ! కోల్పోయితి నీప్రసిద్ధి నెవరింతుర్ని" న్నటంచున్ నిదా
ఘుఁడు మేలంబున విచ్చుమల్లికలనిక్కుల్ దేరఁగా నవ్వుచున్
గడుసుంబోకలఁ బైపయిన్ గవిసెఁ గాఁకల్ ధాకలున్ మీఱఁగన్.

గీ. సంతతాంతర్విరోధవిభ్రాంతిఁ దనరు
మేటిబలమైన వైరుల మీఁటలేదు
ఋతుగణము లోకపరిభూతి నతులమైన
నరున కుత్కంఠ తృణమైన నెఱపలేద. 37

ఉ. పాపము!, ముక్కుమూసికొని పాడువనంబులలోన నొంటియా
తాపసు నేఁప నయ్యసురు తప్పక కొట్టదె? దేవకామినుల్
దాపున గుహ్యకుల్ శ్రుతులఁ దారిచి వీణెల మీట, మన్మథో
ద్దీపన మూన్పఁజేరి కలితిన్ బడి ప్రమ్గిరి తామె కాంక్షలన్. 38

ఉ. ఏ మొనరింతు? దేవసతులేనియు వారబలల్ గదా! యదే
మో! మునియంగసీమలను బొందినచూడ్కులఁ ద్రిప్పలేరు; పే
రామనికాని రత్ననిచయంబులు, సప్తపదచ్ఛదాళి, ఫు
ల్లామలకుందబృందములునైనను బట్టువారి కాతిరిన్. 39

గీ. రాకసులమంచు నరుపూన్కి రూపుమాపి
చిత్తజుని దాసుఁగాఁ ద్రుటిన్ జేయుదుమని
వానికడఁజేరి వలపులన్ బడిరి వార
కృతులపరిణతి యెందు దుర్జ్ఞేయ మార! 40

చ. అభినయమూని రాసరుద్ధృఢాస్థఁ జలింపఁగఁజేయ నచ్చరల్
శుభమని, సాఁగుటెట్లు? తమచూడ్కులు మానిన లగ్నముల్ కదా
విభులనిలేదు వాచకము వీఁగుటఁగన్గొన రాంగికంబుపై
రభసపుఁజూడ్కులన్ నినుమరం గొకయింతయుఁ గల్గదద్దిరా!.

మ. అవి చెందమ్ములటంచుఁ దుమ్మెదలు వెంటాడంగఁ బారాణిపూఁ
త విశేషారుణదీప్తులన్ మెఱయు పాదంబుల్ తమంతన్ గళా
నువిధిన్ జిందిడ నూపురధ్వనులసందుల్ తేఁటిగానాప్తి నిం
డువడన్ నృత్యము దండిఁగొల్పె నటఁ జూడ్కుల్లోప మంతేకదా!

ఉ. ఆటయలంత రాగమున నైన మహోష్మము రేఁపు స్వేదపున్
నీటఁ బదంబులన్ మెఱపునించిన లాక్ష వడిన్ స్రవింప లో
నాటినకూర్మి మూర్తిఁగొని నాట్యమునన్ వెలిఁబాఱునట్లుగాఁ
బాటిలఁగాఁ దలల్ ముడిచి కట్టుఁగదంబశిఖాకదంబముల్. 43

మ. మునికిన్ ముందట సిగ్గు నిగ్గగయుఁ గాముం దూఁతగా నోర్తు న
ర్తనమం దొప్పులొయ్యారముల్ సెలఁగ నోరన్ జూచు విన్నాణియై
జనముల్ మాటుగఁ దొంగితొంగి కనుకాంతుల్ క్రేళ్లువారన్; మనో
జనియుక్తంబులఁ జాటుపోడుములె సంజ్ఞల్ గావ తత్ప్రాప్తికిన్.

గీ. చిలిపి చెడుగాలి దుడుకునఁ జీరలాఁగ
జఘనతలమెల్ల బయలైన చాన సకియ
పుట్టమునఁ గప్పు సంభ్రమంబునకు చెలులె
వింతఁగొని, రేడు తమకఁ ద్రావిజయుఁ డింత. 45

ఆ. తపనవో ధరించు తమ్మితూఁడులచుట్ట
రేఖలెసఁగు చెక్కు క్రేవఁ బాణి
పల్లవములఁ బట్టి పటుమన్మథోన్మత్త
యలసదృష్టిఁ గ్రీడి నందుఁ జూచు. 46

చ. "నినుఁ గనుఁగొంటయే మొదలు నిష్ఠురమారవికారభూతయై
కనులు మనంబు సంగమును గార్యము నీయెడఁ జిక్క జాగరం
బునఁ గృశియించుచున్ బిడియమున్ విడి "నిన్ గొనితె"మ్మటంచున
న్ననిచె మునీ! విలంబమున నారట మెచ్చునొ! మూర్ఛపోఁదునో!!"

చ. "అది నయ మింకఁ గొంత, వినుమయ్య! మదీయసఖీవిపత్స్థితిన్
హృదయచిరేప్సితోక్తి వచియింపనె నోర్తెఱవంగలేద, మా
మొదలె కనుంగవల్ గలియ నెంతయు నార్ద్రతఁ బొక్కు, సుంతయున్
బొదలదొ జాలి? దానిపయిఁ బుట్టదొకో దయ? తేర్పరాఁగదే! 48

ఉ. మేలు, పరీమళాంచితము, మెత్తకుమెత్తన, పూవుసెజ్జ వే
తేలుల యట్టులై ముగుద తెప్పున లేచి యిలన్ జిగుళ్ళపై
సోలియు శాంతిలేక మనసున్ బడు చల్లన హాయిఁ దుష్టి నీఁ
జాలు త్వదంకపీఠమునఁ జాగి సుఖంబు సుషుప్తిఁ జెందఁగన్. 49

ఉ. నీ వరుదెంతు వంచు మదినిండి బలంబిడు గంపెఁ డాసచే
జీవములున్న వాసతికిఁ జెచ్చెరఁ బోవవయే న్గతించు న
య్యా! వెడపాపమేల? విడుమాతవ, మవ్వల సేయవచ్చు రాఁ
బోవునె యన్నిటం దగినపోటి యిటుల్ మునివై తపించినన్. 50

చ. పరువత వీడుమయ్య! మఱుపల్కుడుమయ్య! మునుల్ దయార్ద్రలా
దురెకద! భాగ్యహీనయగు తొయ్యలిసంగతి జాగునోర్వద
య్య! రహిని రాఁగదయ్య! యని యందొకచాన ధనంజయాంతికో
ర్వరఁ గడునేర్పునన్ శిల కరంగ వచించె విపంచికాధ్వనిన్. 51

మ. సవిలాసాకులమధ్యయై విడుకురుల్ సంధించు చేతుల్ వడం
క వధూత్తంసమొకర్తు చన్మొనలపైఁగా బాహుమూలాధరం
బవుత్రోవన్ విసరెన్ ధనంజయునిపై నాకంతుజైత్రాస్త్రమై
తవులన్ దీవ్రకటాక్షపాత, మొరుచిత్తంబైన ఘూర్ణిల్లదే? 52

శా. అందన్ దూఁగుచుఁ బూవులన్ దనరు చూతాగ్రింబుఁ జేపట్టి తా
నం దిందాఁక గజేంద్రకుంభకుచయై యాటాడుతన్వంగి ము
న్ముందై సాఁగిలమ్రొక్కెఁ జిత్తజుగుణమ్మున్ వీడి వేగంపుక్రి
విం దోతెంచిన యస్త్రమో యనఁగ నాబీభత్సుపాదద్వయిన్. 53

చ. ముడి విడ జారుచున్న పటమున్ గయిఁబట్టి యనంగుకోఁతలన్
విడివడి యేగఁబూను నొకపీనపయోధర యంతనింతటన్
దడఁబడుపోఁకనాగెఁ, ద్రిప తాఁకెనొ? భీతి జనించెనో? యహో!
తొడలకు జారి తద్రశన తొయ్యలికిన్ నిగళంబె యయ్యెఁగా! 54

మ. "శమమీ పూనితివో! భళా! మరల నీచాపాదులేలోయి! స్వ
ష్టము నీకోరిక, చెప్పనా? బిగువుమెచ్చన్ వచ్చు! ముక్తిన్ రవం
త మదిన్ గోరవు, రూఢిగా విషయచింతన్ జిక్కి యేకాంతలన్
దమినో చూడవు మ"మ్మటంచు జెవిచెంతన్ బాళి నొక్కర్తనున్.

శా. "ఔనే! యెంతటిటక్కులాఁడితఁడు, కాయంబంతయున్ జూడు మా
సూనాస్త్రాహతి నెట్లుకందెనొ! దయన్ జూపండు, శాసింప కి
ట్టీనారూపసిదక్కు" నంచొకతె యీసెక్కన్ బొమల్లుఁగ వా
క్సేన క్రోటిల దూఁగుచున్ దరిసి యేసెన్ బొమ్మపై వీనునన్.

చ. "మొఱసుతనంబునన్ మణివిభూషితమా చెవి నందగానిపే
రురమున రుద్ధ నేమొఱిగెనో? కడుఁగందె" నటంచు బ్రివ్వది
ట్టి రమణిరోర్తు నమ్రితఘటిల్లు నడన్, జిఱునవ్వు చెక్కులన్
సిరినిడ, నోరచూడ్కి చెవిచెన్నగయున్, నరుఁగాంచెఁ దుష్టిగన్.

ఉ. హావములందు భావముల హంగులు చూపిరి, సిగ్గువీడి వా
చావిధిఁ గోర్కెఁదెల్పి, రిఁకసల్పఁగ నెయ్యది శేమి నస్త్రిలున్
వావిరి వాల్చి; రింతులకుఁ బాటిలదేకద యింతకంటెమే
లై విలసిల్లు సాధనబలాప్తి ప్రియానునయక్రియాగతిన్. 58

ఉ. తెల్లమొగాలు వైచి రతిదీనకటాక్షతతుల్ కిరీటిపైఁ
జల్లిరి, "యుస్సు"రంచును విషాదమునొంది రభీప్సితార్థ మ
ట్లల్లరిపాలుగాఁగ నడకాడనియచ్చర; లట్టివేళనే
నల్లలనల్ సుభాషితలయట్టులఁ దోఁచి రనంగునేర్పునన్. 59

సీ. రాయంచనడకల రమణీయతల మించు
రమణుల మందయానములుగాని
కందినపిఱుఁదుల కడు వ్రేఁగుచే శ్రాంతి
నమరు కాంతల వీక్షణములుగాని
చిత్తజాశుగమోహాకీర్ణాభ లగువారి
వ్యర్థాకులితవాక్యపాళిగాని
బొమముడి దుడుకాడు పొలఁతిచూపులుగాని
విశ్వాన బెదిరించు వీక్షగాని
పరమనోజ్ఞంబులేమైన వరసమాధి
నింబుఁ గనుక్రీడి కర్థహీనంబు లయ్యె
మహిమగలవానియెడఁద సమర్థ మడర
సౌఖ్యవాంఛల కటఁదా పెసంగఁగలదె ? 60,61,62

చ. "స్వయముగ, సంచలింపనితపంబున నింద్రుపనుగ్రహంబు నొం
ది మొదిరిఁద్రుంచి లక్ష్మిఁగొనఁ దీవ్రమనస్కుఁడు పార్థుఁ డింక నె
మ్మోయి నుడికింపలే" మనుచు మింటినెలంతలు గుహ్యకాళితో
నెయిదిరి చిన్నవోయి వగలేర్చుమనంబుల స్వర్గమార్గమున్. 63

పదొకండవ సర్గము

:0:

—* ఇంద్రాగమనము *—

శా. "శ్రీభోగాతనురాగసంయుతవచశ్శ్రీల౯ సుగంధాదిశో
భాభూతి౯ నయమాడి పైఁబడి రుష౯ భంగించిన౯ సుంతయు౯
లోభత్వంబు వహింపఁ డీసుఁగొనఁ" డంచు౯ మింట సంతోషితై
యాభోగేశ్వరుఁ డింద్రుఁ డాశ్రమముచాయ౯ జేరె నాజిష్ణుని౯. 1

క. కడుదవ్వు నడిచి సుడివడు
బడుగు౯ ముదితబిసిరూపు వనువడఁగా న

ప్పుడు తడఁబడుచు నడరఁ గనఁ
బడె నర్జునుమ్రోల నాకపతి పడఁ కదరన్. 2

గీ. చంద్రకిరణప్రసారంబు చాలువాఱ
నసితసితశోభఁ దనరుసాయాహ్న మట్లు
నలుపుజడతుకుముల సమంతమును వెలసి
నిగుడు నెరసినకురుల క్రొన్నిగ్గుతోడ. 3

గీ. అలలవిలసిలు కొలనిలో నబ్జపత్త్రి
పాళి, కవిసినమంచున, వ్రాలులీల
ముదుతలను దాల్చు నేత్రాంతములను గప్పి
తెలుపుకనుబొమవెండ్రుక ల్దిగువ కొఱగ. 4

క. గడియింపలేక యితరుల
కుడుపాసఁ బ్రతుకు మగనిఁ గులసతిరీతిన్
బడుగుటవయవములైనను
గడుముడుగఁదీయ నిలుపుఁగ్రై దండముతోన్. 5

గీ. అలఁతిమబ్బులలో సూర్యుఁడట్లు మాఱు
వేషమునసైన దశదిశ ల్వెలుఁగఁజేయు
నిండు పటిమయు సౌమ్యత నించు దివ్య
మహిమఁ దనరారు కాంతిసంపదలతోడ. 6

ఆ. వయసుమీఱి తనువు వశముఁదప్పుచునున్న
నాశ్రమంబుసొంపు నాక్రమించు
దివ్యరూపమొప్ప దేవేంద్రుఁ డురుభీతిఁ
గొలుపుపోక నరుని కెలననిలిచె. 7

ఉ. "బాదుగు లొండొరు ల్గురుతుపట్టకపోయిన నేనిఁ జూచితో
డం దగు లుద్భవించు" ననుట ల్గదునిక్కముగాఁగ వృద్ధు నెం
దుం దరిసింపకుండియుఁ గనుంగొనినంతనె డెంద మార్ద్రితం
బెందుట స్నేహపూర్ణుఁడయి జిష్ణుఁడు స్వాగతమిచ్చె నమ్రుఁడై. 8

క. ఆదటరో! భక్తిరో! మ
ర్యాదామాత్రంబొ! యతిథివై వచ్చినప్పు

ద్దాదటవోవ నరుఁడు పా
ద్యాదుల నర్చింపఁ దనిసి యతఁ డిట్లనియెన్. 9

—♦ అర్జునప్రలోభమునకై శక్రునియుపదేశము ♦—

ఉ. మాదృశులైన వృద్ధులను మాన కనంగుఁ డనంతకామినీ
తూదళితాత్ములన్ సలుపుఁ గాలముతీఱినవైన నప్పుడున్ ;
గాదన కిట్టియౌవనముఁగల్గియు నీ విటువంటిసువ్రతా
సాదితసత్తపంబునఁ గృశత్వము నొందెదు మేలు! మెచ్చితిన్ ! 10
మ. సుకులంబందు జనింపవచ్చు, మఱి తేజంగాంచఁగావచ్చు, న
ర్పకతుల్యాకృతి నొందవచ్చు, బహురాష్ట్రంబు ల్గొనన్వచ్చుఁ, గా
ని కడుంగష్టము లోకులన్ సుగుణతన్ గీర్తిన్ సమార్జించు, టి
న్నికళల్ గల్గినవిన్గనన్ ముదముఁజెందెన్ డెంద మత్యంతమున్. 11
ఆ. ఆశరన్మేఘములనీడలట్లు తొలఁగి
దాఁటు యౌవనమన నిసీ! నీటిబుడగ ;
నిజమె యాపాతమధురముల్ నీచవిషయ
తతులు, తుదిఁ గూర్చు మేటిసంతాప మెదల. 12

చ. జననమె దుఃఖ మాపయిని సంసృతిలోన ననుక్షణంబుఁ జెం
తనె కనిపెట్టి పొంచు మృతి. తప్ప వొకప్పుడునేని నావదల్
మన కిటువంటి జీవనము మానుటె శ్రేయమటంచు జ్ఞాన మొం
దినవరు లందెయుందురె ? తితిక్షులఁ జేయరె మోక్షయత్నమున్.
శా. ఈకళ్యాణగుణైకభాజనత నెంతేనొప్పు నీబుద్ధికిన్
సాకల్యంబుగ సంతసంబాదవె, నైనన్, నీదు నేపథ్యపున్
బోక ల్పూనెడ విరుద్ధవృత్తులను దెల్పున్, దీన నాచిత్తమున్
దాఁకెన్ సంశయ, మేమి ! నశ్వరపువాంఛన్ నీవిటుల్చేరితే ?
ఆ. కదనపరులె తొడుగు కవచాదిసామగ్రి
నిట్లు పీడవైతి వేకతమునఁ
దపసులెందునేనిఁ దాల్చుట కాపీన
మొకటెకాదె శాంతు లుడుగుకతన ? 15

ఉ. నీ వొనరించు టేమి ? కడునిష్ఠురమా తప, మందు హింసకుం
గాయముఁగాచికోఁగఁ బనికల్గునె ? నిస్పృహనూని మోక్షధ
ద్రాయితవృత్తిదాల్చుట యథార్థమకాదొకొ ? యిట్లు గొప్పతా
పాయకజాల మేల ? పరసాధ్వసకారిధనుస్సు నేటికో ? 16

క. మరణాధిదేవతాపర
కరమన జీవులకు భీతిఁ గలిగించుచు నా
కరవాల మేటికయ్యా !
విరళించు నె నీతపఃప్రవృత్తి శమంబున్. 17

చ. అరుల జయించి ఘోరజయమందుటయే భవదీప్సితార్థ మం
చరయ సునిశ్చితంబుగ బయల్పడుచున్నది, కావయేని ? బం
ధురశమశీలమై వెలయు దొడ్డతపం బది యేడ ? తీవ్రకో
పరసముఁ బెంచు ఖడ్గముఖభవ్యతరాయుధపాళి యేడనో ? 18

ఆ. శ్రమముఁ దేర్చు తేటజలముపట్టునఁ జేరి
కలఁగఁ జేసికొనెడు కరణి, మోక్ష
భాగ్యమొసఁగు తపము వధ కుపయోగించు
జనుఁడు మూర్ఖుఁ డగుట సంశయంబె ? 19

శా. నీవో కాఁగలబాలకుండవు, కడున్నీచంబుసు మ్మర్థకా
మావేశంబు జిఘాంసకున్ గొలిపి స్త్రీయాధీనుఁ గావించు దో
షావిర్భూతికి మూలకంద మపవర్గాలోచనన్ జంపు నే
లా ! వత్సా ! విడు మిట్టిపూన్కిఁ గొనలేవా జ్ఞానసంపత్సుధన్ ?

ఆ. భూతహింసఁ జేసి పొందినసంపద
నిలువ దింతలోనె తొలఁగిచనును,
నదుల నుదధియట్లు కొదలేనియాపదల్
కలుగఁ జేయు మేటికారణంబు. 21

ఉ ఆపద లెట్లుకూర్చు నసమర్థనకుల్ వలవంతయుల్ భయం
బాపగిదిన్ సిరుల్ గొలుపు నంతము నొందని చింత భీతి, రా
రాపుల నార్జనంబునను రక్షణలో మఱి నాశనంబునన్ ;
గాపురుషుండు పోలెఁ జెడుకల్మికి వమ్మొనరింతువే జనిన్ ? 22

చ. ఎదఁ గరమూని హాయి సుఖయింపఁగనీయదు కల్మి, యెంతయ
మ్మఁదగినవారినేని నవమానమునన్ గనఁజేయు, శాంతి పో
వఁదఱుము, లేనియీవలకుఁ బాల్పఱచు, న్బొదపాము రీతి నా
పదలకు భాజనంబగు, నవశ్యము త్యాజ్యముసుమ్మి యేరికిన్. 23

మ. కలిమిన్మర్కువ చిన్నపెద్దతనముల్ గైకోదు, నీచోచ్చముల్
తలఁపంబోదు, ప్రియాళి కింత యనుమోదంబీదు, మౌఢ్యంబునన్
వలవంబోని విలాసినీజనములన్ వాంఛింపఁ బ్రేరేచుచున్
వెలయంజేయును జంతునైజమగు దుర్వీర్త్యంబు వామత్వమున్. 24

చ. సిరిగలదుష్టు దౌష్ట్యమును జెల్లుననన్, సుజనుండు కల్మిచే
నెఱపెడి దుష్కృతుల్ మిగులునిందల వానిని దిద్దునోటు ! న
శ్వర మతిచంచలంబుగద ! భాగ్యము, కేవలసజ్జనాళినే
న్దొఱఁగి చనుఁగదా ! యితరదుర్బలులన్ వచియింపనేటికిన్ ? 25

గీ. ప్రియ మమరకున్న మేటియప్రియముఁగన్న
నీమనం బెంతక్షోభించు నీక తెలియు
నన్యజనమనోవృత్తియు నట్టి దేల
కాదొ ? యిది సుంత యోజింపరాదొ నీవు ? 26/1

గీ. మునుపు నిష్ఠుడు నిఁకముందు మనసువికృతి
యొక్కటేకాదె విప్రియం బొనరఁ బ్రియము
కలుగకున్నను ?, నీ విది తలఁపవెట్లు ?
"లెంతచేసిన నంత"యం టెఱుఁగవొక్కొ ? 26/2

క. నిప్పచ్చరంబు నిండగు,
ముప్పుత్సవమగును, లాభముగ వంచనమున్
జొప్పడుఁ బ్రియసంగమమున
నప్పా ! యొప్పములె యొప్పులై నెగడుఁగదా ! 27

గీ. ఆప్తులుండియు నేకాకియైనవాని
కద్దియును రమ్యముగఁదోఁప, దింత యేల ?
తుదకుఁ దనప్రాణములనె చెందును విరక్తి;
నిస్సహాయత కొలుపదే నిస్పృహాతను ? 28

గీ. తనకయినవాఁడు చెంతనుండినను దండి
సంతసముగల్గు, లేనిచో జాలి కుంచు
నీకుఁ బీడఘటిల్లు టనిష్టమైన
నొరుల కది కూర్పఁబూనుట యోగ్యకృతియె ? 29

క. సిరివలెనే జని క్షణభం
గురమని గుర్తెఱుఁగు నీకుఁ గూడునె న్యాయా
వరణంబు మసి యొనర్పఁగ
వరసాధుత కూఁత న్యాయ్యావర్తనమొకదా ! 30

ఉ. కావున నోతపోధనుఁడ! కానితమిం గొని ప్రాఁకులాడి మే
లైవిలసిల్లు నీతపము లాఱడివోవఁ జెడంగనేల ? వే
పోవిడు మీరణోత్సుకతఁ బుట్టుట చచ్చుట లేని మోక్షసా
ఖ్యావహమైనశాంతిఁ గొనుమా! వినుమా! కనుమా ప్రమోదముల్

శా. అంగాంగంబులఁ బీటవెట్టుకొని దేహంబందు నీలోన వీ
రాంగంబూను నజేయులౌ రిపుల ధైర్యంబూని నిర్జింపు, మం
తం గావింపఁగరాని దుండునె ? జగత్కల్యాణమే నీనుడిన్
మాంగల్యంబును భంగముం గను నెదన్మన్నింపు మార్యోక్తులన్.

ఉ. ఇంద్రియదాసుఁడౌనరుఁ డభీష్టధనాప్తికి నెట్టిచోటనే
నిం ద్రిపపీడి, కేల్మోగిచి, నీచకృతు ల్లలమోఁచి, భృత్యుఁడై
సాంద్రభయంబుచేఁ దనదుస్వామిని గొల్చు వృషేంద్రరీతిఁ, దా
నుం దురితమీఁగు స్వేచ్ఛఁ దదనుత్తమవృత్తి భవాదృశార్హమే ?

గీ. నేఁటినీసౌఖ్యములు మఱునాఁటి కగునె ?
స్మృతిపథంబునఁగూడ నశించిపోవె ?
కామములు స్వప్నతుల్యము ల్గావు లెఱిఁగి
తత్పరాధీనవృత్తులు తగినవనులె ? 34

క. నమ్మించి మోసపుచ్చు, హి
తమ్మని యహితమ్మె కూర్చుఁ, ద్యజియించియుఁ ద్య
క్తమ్ములు కా, వహహా! కా
మమ్ములు కుచ్చితపుటరులు మన కెయ్యెడలన్. 35

చ. ఇది విజనస్థలం, బిచట నెవ్వఁడు మానకపాఱు నీవియ
న్నది సకలంబుఁబూతముగ, నాఁటనొ నేఁటనొ కల్గు పుణ్యసం
పద నిటఁ జేరినాఁడ, వపవర్గము బంటుగ నీదుమ్రోల ను
న్నది, యిదియేమివెఱ్ఱి ? నిధనప్రదశస్త్రకలాప మీఁగుమా!" 36

—♦ ఇంద్రున కర్జునుని ప్రత్యుత్తరము ♦—

క. ముదసలిమునిగా వచ్చిన
త్రిదిశేంద్రుఁడు చతురవాగ్విధిం దెలిపిన యా
చదురులకు నరుఁడు వినయము
గదురమధురవచనరచనగా నిట్లనియెఁ. 37

గీ. సంగ్రహంబు సాకాంక్షం బసంకులంబు
సుప్రసిద్ధాయతార్థసంశోభితంబు
భావపూర్ణ సమాససంపన్నమైన
మీరుచిరవాక్ప్రపంచం బమేయ మార ! 38

గీ. ఆగమాధారమును గోరనంతయుక్తి
నిశ్చితార్థంబునై యొందునేని నితర
ఖండనకుఁ జోటొసంగని దండివేద
వాక్యవతె దురాధర్షమై వఱలె నౌర ! 39

ఆ. దురవగాహమగుట దోధూయమానసా
గరగభీర మగుచుఁ గడుఁబ్రయోజ
నమునఁగలిమి మునిమనంబువైఖరి నెంతొ
శాంత్యుదారగుణవిశాలమయ్యె ! 40

క. ఈగుణముల విందొనరఁగ
నాగమసమయోచితప్రభాంచితముగ నెం
దేగురుఁడు పల్కఁగలఁడహ
హా ! గనిగద మీవివేక ! మబ్బురమయ్యెఁ. 41

క. క్షమియింపుఁడయ్య ! నాయు
ద్యమమునఁ బూర్వాపరంబు తమకుఁ దెలియ దె

ట్టిమతిఁ మునితుల్యము ధ
ర్మము వచియించెదరొ యెఱుఁగ మాన్యవివేకా! 42

గీ. ముందువెన్క లెఱుంగక పూనివినక
దేవగురుఁడేని నిడు నుపదేశ మెందు
నుచితనయ మీఁగుపురుషునుద్యోగమట్లు
ఫలవిరహితంబుగాదె తాపసవరేణ్య! 43

గీ. భానుకిరణవిశుద్ధమై పరఁగుచున్న
పగటినభము చుక్కల కెట్లు భాజనంబొ,
శ్రీయ మిడఁజాలు మీవాక్యసిద్ధి నొంద
స్వామి నే నట్లయోగ్యుండ నేమిఫలము?. 44

గీ. క్షత్రియుఁడఁ బాండవుఁడఁ బృథాసతిసుతుండ
నను ధనంజయుఁడంద్రు, దుర్నయత జ్ఞాతి
బలము లెడలింప రాజ్యంబుఁబాసి యడవి
నున్న పెద్దన్నముదల నిట్లుందునయ్య. 45

ఆ. వ్యాసునాజ్ఞ నిట్టివర్తనమున వ్రతం
బూనినాఁడ శ్రద్ధపూన్కి వెలయ
నమ్యగర్చనీయ స్వారాజ్య శేఖరు
నిందు నధికపూజ నెదవహించి. 46

చ. కదనము జూదమున్ సలుపఁగాఁ బిలువంబడి పోమి శాస్త్రసం
పదకు విరుద్ధమాగద, విపక్షులమాయ దురోదరంబునన్
గదుమగ రాజు రాజ్యమును గాఁదిలితమ్ములఁ దన్ను భార్య నం
దెదిరికి నొడ్డి యోడె ఘటియిల్లవె కాఁగల కారణార్థముల్! 47

ఉ. భ్రాతలతోడ నాధరణిపాలుఁడు ద్రోవది, నన్ను వీడి య
త్యాతతయామ యామినులయందుఁ గడుం దపియించుచుండు, దు
ర్జాతులు చీర లూడ్చుకొని శాతవచస్సుల ము న్నభర్తృ ధరా
నేతలమోల మాకిడిన నింద్యపరాభవమాత్మ నెన్నుచున్.48;49

చ. కులసతి సాధ్వి ద్రోవదిని గొల్వునకున్ నెఱివేణి నీడ్చితేఁ
గలరె? గురుండు భీష్ముఁడును గల్గినవారలుఁ జూడ నూడ్చఁగాఁ

గలరె పటంబు లుద్ధతినిఁ? గాలుఁడు నాఁడె యొసంగఁడే సప
త్నులకును సంచకార మెటు త్రోయు నతండు తదీయయత్నముల్.

శా. ఆదుశ్శాసనుఁ డీడ్చి తెచ్చునెడ సాయాహ్నార్కుఁ డావృత్తభా
యాదుర్గ్రాహకభూజముల్ గని ముఖం బావంకగాఁ గ్రుంకు మ
ర్యాదల్ సభ్యులు పెల్ జుగుప్సఁగొని యాస్యంబు ల్మలంగింపరే?
ఛీ! దర్పాంధ్యు లొనర్చుకార్య మగునే? శిష్టార్హమే కాదొకో?.51

చ. పతులను పాలనక్షమత వమ్ముగ శబ్దముఁగల్లఁజేసి దు
ర్గతికులరీతి దారువులకైవడి నేవుర మేముఁ జూడ దు
స్స్థితి గతిమాలి 'బావు'రని చెంపలఁ గాల్వలుఁగట్టనేడ్చె నా
సతి తుడువంగఁ జీరెయు నెసంగమి బాష్పము లుబ్బిపాఱఁగన్.

చ. తనువులుపొంగఁ గ్రోధములు దడ్డడలాడఁగఁ గన్ను లగ్నివ
ర్తనముల విస్ఫులొందఁ గటధట్టనముట్టఁగ రేఁగఁ జూచు మ
మ్మును గని యట్టినీచదశ బోధఁదొలంగక దిద్దె నన్న మే
గ్గొనమున; స్ఖుళ్వ శాత్రవులఁగొట్టుట, నింద యసహ్యమాఁగదా.

ఉ. మందిమనంబు తోయనిధిమాదిరి నెంతకలంగనేనియుం
గొంచెముఁగూడ స్వచ్ఛతను గోల్పడ; దాధృతరాష్ట్రపుత్రుల
న్నెంచినప్రేమ మాయెడల నిష్ఠురవైర మసూయఁ బెంచె సే
వించినదుష్టమైత్రి చెఱుపేకద! కూలుఁదటాశ్రయంబుగన్. 54,55

క. నిందకు జంకక, మంచిఁజె
డుం దుల్యతఁజూచుఁ గడుకఠోరాత్మునెదన్
జెందెడిపన్నుగడం దెలి
యం దరమా! విధివిధాన మట్టిదిగాదే? 56

ఉ. "పౌరుషవంతు నింకొకని భామ! వరింపు" మటంచొకండు "నా
యూరువులెక్కర" మ్మనుచు నొక్కఁడు నాఁటిసభాస్థలంబునన్
ఘోరపరాభవంబు నొనగూర్చెఁ, బొగల్సెగలెత్తు నాకనల్
మాఱొనరింపకున్న ననుమానమె నాహృదయంబు మాడ్చుటల్?.

క. భూతి యడఁగె, మేటిపరా
భూతి దొడరె, హరిణవృత్తి పొసఁగె నటికృతిన్

హా! తండ్రీ! మాలోమా
కే తమకుఁ సిగ్గు, చెప్పనేల హితులలోఁ ?. 58

గీ. శక్తి చనఁ జాలవంగి నిస్సార మెనయు
మిగులఁ దేలికయై సంభ్రమించుకతన
తృణము మానంబులేనివ్యక్తియును జూడఁ
జూడ నొకరీతికాదె ? విశుద్ధచరిత ! 59

ఉ. మిన్నులఁ జొచ్చు శృంగముల మించు నగంబును దాఁటఁజాల నం
చు న్నతపూర్ణిఁ జ్యాయుఁడుగఁ జొప్పడఁ గౌతుక మేఘునుండు మా
నె? న్నరుఁ డెంతదాఁక నతినిష్ఠురమానము వీడఁ డంతదాఁ
క న్నగదుఁ యశంబుసిరి, క్రాలు మగంటిమి వాని కంత కే. 60;61

గీ. ఎవ్వఁ డగ్రేసరుండని యెన్నువేళ
మొదటివ్రేలెక్కఁ దొలఁగని పొగడు నొందు
వాఁడె పురుషుండు జగతిలో వానిజన్మ
మేసుమీ! సార్థకత్వంబు నెనసి వెలుఁగు. 62

గీ. చూడ నందనియెత్తొంది చొరఁగరాని
వనులుగల మలనే న్దాఁటవచ్చు నొకట,
భవ్యమానోన్నతుఁ బ్రతాపభాగ్యశాలి
మించునున్నతదశ నాక్రమింపరాదు. 63

గీ. చంద్రు సిగ్గిలఁజేయు యశస్సువలన
నద్వితీయుండుగా నెవ్వఁ డమరు వాఁడె
వంశమెల్లను వెలయించువాఁడు, వాని
వలననే సార్థకతనొందు వసుధ మిగుల. 64

ఉ. ఎండినచెట్లపై నశనియేడ్తెఱ నెవ్వనితీవ్రకోప ము
ద్దండత శత్రులోకములఁ దారసిలు న్భువి నాతఁడొక్కఁడే
దండిమనస్వులఁ గను నుదాహరణప్రథ, మాని యన్న ని
ట్లుండఁగఁబోలు నంచు ఘనయోధులఁ దా నొకమేలుబంతియై. 65

మ. అలవారాశితరంగచంచలములౌ నర్థంబు కామంబులన్
దలఁపులాగవు వాకు, వీని క్షణనిత్యత్వంబులన్ భీతినం

ధిల నిర్వాణపదంబు నొందు కడఁకన్ నే నిందు రాలేదు, ము
క్కలపు న్వైరిపరాభవం బెగచు కిన్కన్ దోఁచునే యన్యముల్?

క. పగతురకపటంబున మా
కెగసిన దుష్కీర్తిపంక మేఁ గడగంగాఁ
దగుఁగాదె శత్రువిధవా
క్షిగళద్బాష్పాపగాభిషేకంబులచేన్. 67

క. అననిందు బుద్ధి చెడెనని
ననుఁ బండితులెల్ల నవ్వినన్ నవ్వఁగ నిం
డనఘా! తమయుపదేశము
వినఁ డీతఁ డయోగ్యుఁడంచు విసువందకుఁడీ! 68

గీ. వంశముప్రతిష్ఠ పరిపంథివధ మొనర్చి
కీర్తితో నుద్ధరింపనిదే వరించు
మోక్షలక్ష్మియు నాకీదు ముదము, గెలుపు
భూతి కది యంతరాయమ్మె పొసఁగుకతన. 69

మ. కినుకన్ బల్కుటకాదు వీరవిధిసంకీర్తింతు, వంశంబు పే
రును బెంపున్ బరసంహృతంబగుడు నేర్పున్ ధైర్యముం జూపి బా
ణనిపాతంబున వైరిఁ జంపి మరలన్ గైకోనివ్యర్థుండు పు
ట్టనె లేదన్నను జచ్చినట్లెయనఁ గాఁడా! గడ్డితోఁ పా టనన్. 70

ఉ. వైరుల గెల్వకే రుషను బాసి ప్రశాంతిని బొందువాని నే
తీరునఁ బిల్వఁజెల్లు జగతిన్ మగవాఁడని మౌనిచంద్ర! యా
కారముమాత్రకా మగలుకారె పసుల్? ధర వీరుఁడేఁడినాఁ
శూరవరుల్ సవిస్మయతఁ జూపి కడున్ వలదా! గణింపఁగన్. [71;72

గీ. సత్ప్రసంగవశంబున సంభవించు
నెవనినామస్మృతిన్ సభ నెసఁగుఁ బ్రతిభ
లెల్ల గ్రసియింపఁబడు వైరు లెవనిమెత్తు
రట్టిపురుషుండె పురుషుండు యతివరేణ్య! 73

చ. దగఁగొనువాఁడు దోయిలియుదంబుల నట్లు యుధిష్ఠిరుండు మున్
నిగదితమా ప్రతిజ్ఞ నరినిష్కృతిఁగోరి మనంబు నావడిన్

నిగుడఁగఁ గార్యసిద్ధిఁగొన నేన సమర్థుఁడనంచుఁ గాన ని
ట్లుగఁ దప మూనినాఁడ సురలోకపతిన్ దనియించుపూనికన్. 74

గీ. ఆపదలనున్న భూపతి యాజ్ఞ నలుపఁ
జాల రెవ్వఁడు స్వార్థతన్ జాల్కుఁ డగునొ
వానిచే మాయదే శుభ్రవంశకీర్తి
చెదుగుపెనుమచ్చ శశిసొంపు చెడినయట్లు. 75

గీ. వటువు, గృహి, వనవాసి, తపస్వి వరుస
నాశ్రమంబు ; లపక్రమం బది యెఱుంగ
నట్టిచో ధర్మవైరుధ్య మనక, మున్న
యమరునే నాకుఁ దత్తురీయాశ్రమంబు ? 76

ఉ. కాఁగలకార్యమో విడువఁగానిది గొప్పది, తల్లి దప్పునన్
వేగుచునుండు, నగ్రజుఁడు నేత సతీయుతుఁడున్ దపస్వి స్వే
చ్ఛాగమనం బొసంగఁ డిఁక శౌర్యయుతుల్ దమయాశ్రమంబు వ
మ్మ్యాగతి నొందకుండుఁగొన; రాజి పరాహతిఁ బాతిపోవరున్. [77;78

గీ. ఛిన్నజలదంబు విలయంబుఁజెందునట్టు
లీగిరీంద్రశృంగమున లయింతునొండె
శ్రీసహస్రాక్షుపదసేవచే నకీర్తి
కల్మ మెడలింతు నొండె భాస్వన్మునీంద్ర ! 79

— ఇంద్రసాక్షాత్కారము —

క. అనునరుకట్టెదుటం దన
ఘనరూపము దాల్చి బిగువుఁగౌఁగిలి సుతునిం
గొని శ్రేయస్కర మఘహర
మును నగుభవభవతపంబు బోధించెఁ దుదిన్. 80

మ. "శివుఁడే సంతతసమంద నామొదలు దిక్పమాపతుల్ గూర్తు రు
త్సవసంధాయకమై యవార్యమగు తేజం, బాత నీవేగి శా
త్రవలక్ష్ముల్ దునిటి నీమరుల్గొనఁగఁ జెందన్ వచ్చుసంతుష్టి" యం
చు వెనన్ శక్రుఁడు కన్మొఱంగిచన జిష్ణుం డుబ్బి యగ్గింపఁగన్.

పండ్రెండవ సర్గము.

వృ. పురందరోపదేశజనితమోద మాస్యమున నటింప
నరుం డపూర్వకౌతుకమున నాఁడె పూనుకొనె భజింపఁ
బరాత్పరుఁ గృపాళు వరదు భవ్యు సూర్యశశిరథాంగు
హరుఁ విధిప్రకారముగ నిరంతరాస్థ హృదిఁ జెలంగ. 1

చ. శమదమశౌచసంపద లెసంగ దినేంద్రున కున్ముఖంబుగా
విమలమనంబుతోడఁ బృథివీస్థలి నొక్కటె పాద మూని యు
త్తమజయవాంఛఁ దిండివయిధ్యానమె మౌని నరుండు సత్తపః
క్రమమున నిల్వఁ బోయె వడిగా దినముల్ నెల లెన్నియేనియున్.

మ. ఉపవాసాదుల నింద్రియోపతపనం బొక్కింతయున్ బార్థు డి
ల్లపడన్ జేయ దచంచలస్థిరత శైలప్రౌఢిమల్ మీఱ నా
తప మంతంతకు శుక్లపక్షశశిచందంబొంది వర్ధిల్లె నం
దపురూపంబుగ; నంతెఱుంగ వశమా నా ధీరసామర్థ్యమున్? 3

ఆ. కలన మదురఁబండి పలుచపులూరించు
పండ్ల కతనిమనసు భ్రమసిపోదు
తేటచలువనీటి తెన్నైనఁ జూడడు
సుకృతి సత్తపంబె సుధకదయ్య. 4

ఉ. "ఎంతతపంబుఁజేసి" తని యింతయుగర్వము నొందఁ "డయ్యో! యి
క్కొంతకు స్వామి రాఁడె" యని యేడ్వఁడు, పూనిక సళ్ళనీయఁ, డు
ద్భ్రాంతరజస్తమంబులు నిరస్తబలంబులఁ బార్థు సత్త్వవి
క్రాంతికి దిగ్భ్రమన్ గొని పొకాలు నొనర్ప నొకింతవిఘ్నముల్. 5

గీ. మేను తపమునఁ గృశియించె నైననేమి
గెలిచె భువనత్రయోదయోజ్జ్వలత నరుఁడు
లోకహితతత్త్వవిదులఁ గల్లోలపఱచె
ధీరులకుఁ జేతఁగాకుండుతీరుఁ గలదె? 6

చ. విజన మరణ్యమధ్య మతిభీకరశైలము నర్ధరాత్రి యు
వ్విజయుఁడు తానొకండె మది భీతిల కద్రిసి మించుచున్నతిన్

విజితసముద్రధైర్యుఁడయి వేది జనించుహుతాగ్నిదీప్తులన్
నిజరుచులుబ్బ నిల్వ రజని న్రిజనింగని మెచ్చు భూతముల్. 7

క. ఎడతెగని మంత్రజప మే
ర్పడ నేకాంతమున వేదిపజ్జ శిఖలకున్
నడుమఁ బరివేషభీషణ
మడరుదివాకరునిబింబమన నతఁ డొప్పెన్. 8

చ. కవచముపైన జందెముగఁ గ్రాలుచు నెక్కిడియున్నవింటివై
భవమున నాపురందరునిపట్టి మహేంద్రధనుర్విభాసితం
బవుగహనంబుచే సొగసునంది సిరుల్వెసచల్లుచుంకొం
డవరున సర్వమోహనవిడంబనమున్ వెలయించె నచ్చటన్. 9

ఆ. ఈనెవంటిమేనితో నియతస్నాన
మాడ నరుఁడు నడువ నాహిమాద్రి
గూడ భూమి నంటుకొనఁగ్రుంగు; స్థాల్యంబు
గాదు గుణమె యిచ్చు గౌరవంబు. 10

ఉ. చేతులు పైకిఁజాఁచి గుతేఁజిందఁగనీయుని సత్త్వకంబు న
ట్లాతఁ డొనర్ప నెత్తివయి నద్భుతతేజము పుట్టి ప్రాఁకి యు
త్యాతతమై దురాసదమునై ఘనరోదసి నిండి సుప్రభా
పాతమునన్ హరించె మునుపాటిలుదేవమునీంద్రమార్గముల్. 11

గీ. వలుదజాబిల్లి నిండువెన్నెలలసొంపు
బహుళములనైన విడదు నభఃపథంబు
నిశల ఫల్గునతేజముల్ నిలిచికాఁచి
చీఁకటులమూఁక నెగిచి చీకాకొనర్ప. 12

మ. జలదాచ్ఛాదన మింతలేదు దివి స్వచ్ఛం, బైన, నుద్దండదీ
ప్తుల బీభత్సు తపఃప్రకాశకిరణంబుల్ దుర్నిరీక్ష్యంబులై
వెలయన్ సిగ్గిలి చిన్నవోయినటులై వెల్వెల్లనా భాస్కరుం
డిలపైఁ దానొకయంశుమాలియఁట! యేవీఁకిమాసె నాయంశువుల్ .

గీ. త్రిపురముల ధ్వంసమొనరింప దీక్ష వెడలి
బేసికన్నింతఁ దెలివని విశ్వనాథుఁ

డనఁగ నుద్గతతామ్రజటాళిరుచుల
నెక్కుడుధనుష్మానునరుఁ గని యెంతు జనులు. 14

చ ఇతఁడు సహస్రనేత్రుఁ డగునింద్రుఁడొ? వేవెలుఁగుల్దగన్ దిన
ప్రతియొ? శిఖాసహస్రుఁడగువహ్నియొ? కానిమనుష్యమాత్రుఁడే?
యితరదురాసదం బయినయిట్టితపంబున తేజనుండు ద
క్షతఁగలఁడంచు దివ్యమునిసత్తము లెంతు రనేకరీతులన్. 15

మ. కలదే యబ్బుర మిట్లు? సిద్ధమునిసంఘం బోపఁగాలేని యు
జ్జ్వలతత్తాపమునన్ దివాకరుని యుష్ణత్వంబునంబోలె నీ
ళులు మేఘంబులకేగ, వగ్గిసెగ కాల్పున్ సోఁకునన్ బోలె వృ
క్షలతారణ్యము లింత కాలవు తపస్సామర్థ్య మిట్లొప్పునే? 16

సీ. గుణసంపదల నిరాకులతకుఁ దగుగతి
యర్వాశితావిధి యైనయట్లు
షాడ్గుణ్యనీతివిస్తరణంబునకు దిక్కు
సదసద్వివేకసంపదవిధంబు
సమయకళాపాలనము పెంపుఁగన నాఁపు
సత్ప్రమాణములవిజ్ఞానమువలె
మోక్షేచ్ఛ పూర్ణత్వమును బొందుటకుఁ బ్రాపు
నిష్కామశుభకళానియతిరీతి
గీ. యర్జునోగ్రతపస్తేజ మాఁగలేని
యచటిమునిబృందములు కడునార్తి నడలి
సకలలోకశరణ్యుండు శంకరుండె
శరణమని వేఁడికొండవై పరిగి రపుడు. 17

గీ. భానుతేజంబు తనమ్రోలఁ బగటిదివ్వె
గాఁ బ్రకాశించుశంభుని ఘనులు మునులె
యుదుటునన్ జూడలేక చూపోడఁ గనులఁ
గరములం గప్పి మెలమెల్లఁ గాంచి రందు. 18

క. జరిగినవి జరుగునవి యింక
జరుగఁగనున్నవియు నెవనిశక్తి వెలయు నా

దొర నరయ వేఁడు యోగుల
కరుదగు నాకృతిని దోఁచె హరుఁ డుసుకరుణన్. 19

గీ. ఏపు వలమునుగల యెద్దుమూఁపురమునఁ
గరతలంబాని చందనకర్దమార్ద్ర
శైలజాపీనవరకుచస్పర్శసుఖము
కలిగినట్టులు మైహాయిఁ బొలిచె హరుఁడు. 20

ఆ. ఎత్తుమంచుకొండనెత్తంబునన్ లోక
తతుల ముంచుప్రభల ధరణి చదలు
సాగరములు సకలశైలంబులున్ నిండు
వ్యాప్తిఁ బూనినటుల నలరె నతఁడు. 21

(నాగబంధము)

చ. గురుతరనాగముల్ రుచులఁగూలముల న్వలయించుభూషలై
పరఁగుచు జానుజోరురుచిఁ బంచికొన న్జగముల్ సలీలమైఁ
దిరుగుచు సేవఁ దోరపుగతిన్ గన; రవ్యనుకారతన్ నట
త్పరుఁ డనఁగెన్ లలిన్ రుజలువ్రీలు భిషగ్భవ మెంచుధీరతన్.

ఆ. మంచుపోగు తెల్పు సంచూని జందెంపుఁ
బోఁగు లన్ను వలయములుగ నంస
మొనయ శేషుమేన నెసఁగించెఁ దననల్పు
నసితకిరణతతుల హరుగళంబు. 23

ఉ. మౌళిఁ జెలంగుచంద్రసుషమల్ గతశేషసురాపగాజల
శ్రీల శిరోజపాళిఁ బ్రసరించుచు జాతుల యచ్చతెల్పునన్
దేలు కపాలపుంగుముదదీప్తులఁ గౌముదులై చలన్మరు
త్పాళుల దూఁకి సృష్టిగురుతన్ సుషిమంబును గూర్చు హాయిగన్.

చ. వలయములౌనహీనతతి భాసిలు దీర్ఘభుజాసహస్రముల్
విలసిలు శంకరుండు తలపించె నిజాంగములన్ భుజంగముల్

వెలయ, బలాయతస్థితుల వెల్గు సుగంధధరాజయుక్తమౌ
మలయమహీధరంబుగరిమన్ గదలు ల్వలిగాలి నింపఁగన్. 25

క. హరునభిముఖమునకున్ మును
లరిగి తదీయాక్షిచలన మాజ్ఞగ నతులై
తొలఁగించిరి లోకభయం
కర మగునర్జునతపఃప్రకారం బిటులన్. 26

క. "భువనైకపురుష! వృత్రుని
సవతగు భీమాంగుఁ డొకఁడు సవితృనిదీప్తుల్
గవిసి గ్రసియించు స్వతనూ
ద్భవమౌ ఘనతేజమునఁ దపం బొనరించున్. 27

మ. తొడిగెన్ మైమఱు, పూనె నంబుపొదులన్, దోరంపుశాటిన్ గొనెన్
నిడుపౌఖడ్గముఁ, దాల్చెఁ బెద్దవిలు, పూనెన్ జింకతోల్వల్కలం
బడలై పెన్జడ లయ్యె వేణి, కడువ్యస్తన్యస్తవేషంబు చొ
ప్పడు నైనన్ గళ యద్వితీయ మరరే! భావింప మీచిత్రముల్.

క. కదలిన వడఁకు ధరాసతి
చెదరని తన్నియతగతి నచేతనములుఁగా
మెదలనియుడువాయుగ్రహ
పదముల దశదిశలతో నభము స్తంభించున్. 29

క. ము న్నమరుల నసురులఁ జే
రెన్నికలఁ దపోవిభూతి నెసఁగినవారిన్
దన్నెఁ దల; కొలఁది నీక జగ
ము న్నీ రగు; దుష్కరంబు మునులకుఁ గలదే? 30

గీ. ఉద్ధతిని లోకముల గెల్చుటో! నశింపఁ
జేయుటో! లేక మోక్షసంసిద్ధియొక్కొ!
వానికోరిక! యెదియైనఁగాని యిపుడు
తత్తపస్తేజమున కేమి తాళలేము. 31

ఉ. ♦ ఓజగదేకనాథ! యిటు లోర్చి యుపేక్షనొనర్తురే! యిలన్
రాజిలుదాన నీకెఱుఁగరానిది యున్నె? వరప్రదా! మహా
త్మా! జయశీల! యావదను మాపఁగ నుంత తలంపు మిప్పు డ
వ్యాజకృపన్ బరాభవము వాపుము నీచరణైకదాసులన్". 32

క. అని మునులు మనవి సల్పిన
విని ఘూర్ణిలువార్ధిమ్రోఁత వ్రేఁగున గంభీ
రనినాదము రోదసి నిం
డ నీటు తోలుకాడ వెఱచనన్ శివుఁ డనియెన్. 33

చ. "ఎవఁ డనుకొంటి రాతని మునీశ్వరులార! సమస్తలోకసం
భవహరణైకదక్షుఁ డగుభవ్యుఁడు, మున్ బదరీనివాసియై,
భువి నవతారమెత్తిన విభుండగు విష్ణునియంశ, మన్యుఁడై
న వశమె యిట్టిప్రోథిమఁ గనన్? నరనాముకుఁ డా యెఱుంగరే?

క. కులిశాయుధు వీర్యబలం
బులు మిగిలి సమస్తలోకముల కెడరు దిగుల్
గలిగించుపగఱ గెలువఁగ
నలఘుతపం బూని యాతఁ డర్చించు ననున్. 35

మ. నరపాలుం డితఁ డచ్యుతుండును శతానందోక్తి మన్నించి యా
సురసంఘంబులఁ గూల్చి యాచెఱల గచ్చున్ విచ్చుగా దీనులా
నరులన్ గావ శుభావతారముల నున్నా రిప్డు మర్త్యాళి నా
నరనారాయణు లీఘను ల్నిఖలసంత్రాణైకపారాయణుల్. 36

శా. ఆకౌంతేయుఁ బ్రియత్నమంతయు సురవ్యాపారమా యెంచి యా
మూకాఖ్యుం డగుఘోరదానవుఁడు తెంపుంబూని పర్జన్యుపై
దూఁకం బోవుచునున్నవాఁడు, నియమిన్ దుర్వింపన్ మహాధాటితో
నాకందుం జనఁబోలు, రం డచటివింత న్మీరునుం జూడఁగన్. 37

పుష్పమాలికాబంధము.

♦ చ. అటమట గాటమై యపారపామ్ము హరా! దడ మూడఁ జూడవే?
కటకట! పూట నిల్వఁగలుగ న్వగ నేర్తమె? యీ మెయిన్ మెయుల్
పుటపుట బీటువాఱె? మునిముఖ్యముదం బిడకుండ కోఁడ! యి
చ్చట వట గాటలాడ సగసమ్మ? సదాశివదేవ! రావయా! 32

మ. నరుఁ డేకాకి, సుదూరగుల్ సహజు లైన స్స్వేఁదు ధారాళత౯
దరియ౯ గుండెలులేక పాపనిరతి౯ దా సూకరాకారియై
పరమోత్సాహముతోడ రూఢి జయమ౯ భావంబుతోఁ గైతవా
చరణాబద్ధమనంబుతోఁ జనెడి; దౌష్ట్యం బెంచునే యాచితి౯. 38

గీ. బోయనై పోయి కిటి యైనమూకరిపుని
నే వధింపంగ నపుడ తా నేయు శరము
దాన నరునకు నాకు నుద్ధతిని గలుగు
చటులమృగయావివాద మచ్చటఁ గనుండు. 39

ఆ. తపముచేత బడలి తద్దయుఁ జిక్కి యే
కాకి యైనక్రీడి కదనమందు
రేఁగి సహజ మతుల మాగతి భుజశక్తిఁ
జూపఁగలఁడొ తెంపుఁ జూడవలయు". 40

సీ. హరిచందనపు రేఖ లంగంబుల౯ ఘోర
వికృతాకృతు ల్ప్రభవింప దిద్ది
యేదుముండ్లన మేన నెనసినరోమాంచ
కంటకంబులు మేలుకంకటముగ
కలభముక్తాహారకల్లోలితాయత
పీనవక్షంబు భయానకముగ
కురులతో మెలివాఱు విరిసరుల్ ముంగలి
ముఖమునకుఁ గఠోరముద్రఁ గూర్ప

గీ. కనుల నెగలు పొగ ల్లేచుగతిఁ గపోల
ముల కలాపికలాపముల్ నిలిచి కులుక
నుఱుము బాణంబువింటితో మెఱయు మేఘ
మనశివుఁడు బోయదొరయయ్యె నాక్షణమున. 41, 42, 43

ఆ. భర్గుపూన్కి నెఱిఁగి ప్రమథులు నధిపతుల్
పరశుశూలచాపబాణతతుల
బీరములయు నార్చు ఘోరకిరాతసై
న్యముగఁ బయనమునకు ననువుపడిరి. 44

ఉ. "నీ విటు తూర్పు పొమ్ము మఱిఁ వటు దక్షిణమేగు"మన్ మహా
దేవునియాజ్ఞలన్ బయలుదేఱి చమూపతు లావనంబు న
ల్త్రోవల సైనికార్భటులతో మృగయారతి మీఱ నేగుచో
నావసుధాస్థలంబు గిరు లాశలు దద్దఱిలెన్ ద్రుతంబుగన్. 45

మ. కలగుండున్ గలిగించి యన్నిదిశలన్ గగ్గోలుగా రేఁగు సం
కులతద్రావము చేఁ గులాయములకున్ ఘోరాద్రిగహ్వరం
బులకున్ గాక చలించి ముందవిడి యంభోవీథిఁ బక్షుల్ మృగం
బులు భూమిన్, రొదలెత్త నయ్యచల "మంభో" యంచుఁ దా
[ఘూర్ణిలెన్. 46

మ. సకలోపద్రవమౌ చమూపతుల ప్రస్థానంబునన్ గ్రోల్పులుల్
మొకముల్ గూఁబలుఁ గాకిమూఁకలు, నిజామిత్రత్వమున్ జూపుటీ
రికలే కాతురతన్ స్వరక్షణకు నద్రిన్ బర్వ, డీకోలు చే
రిక లెక్కింపవు; జాతికక్ష లఱు నుర్విన్ సంఘదుఃఖంబులన్. 47

తర.ల. వెదురుగుమ్ములలోఁ దగుల్కొని పీడఁబోని స్వరోమముల్
మదికిఁ జాలప్రియంబులై సుషమంబులౌ నిజవాలముల్
ప్రిదిలి యూడునటంచు వే చమరీమృగంబులు జీవితా
పదయు లెక్కిడ వాగణార్భటిఁ బాఱ వెందు వడంకునన్. 48

చ. అదె మృగరాజు, సైనికగణాకులరావమహాత్ప్రబోధ ను
న్మదగజదానవాసనలు మూఁటికి రేఁగఁగ జూల్విదల్చి యా
పొదదరిఁ బీటవెట్టుకొని పొంకము జంకనిబింక మూని చు
ట్టు దరియుమూఁకలన్ గడుఁ గఠోరవితర్కనిరీక్షఁ జూచెడిన్. 49

మ. శతసింహంబులహోరుఁగొల్పు పృతనాసంజాతరావంబులన్
హతధైర్యంబులఁ బాఱు నాగఘటల్ యానత్వరన్ దారి గం
ధతరుల్ దంతహతిన్ బడన్ గొలకు లౌద్ధత్యంబునన్ దాఁట ను
ద్ధతపంకంబులు క్షుబ్ధమీనములు నాతామ్రంబు లయ్యెన్ దొనల్.

గీ. నలద లులిమిరు లగరులుఁ జిలుకవన్నె
కొండపువ్వులు, దున్నలు కోర, నెగపు

పరిమళములును, జలువ లేర్పఱచి తెచ్చి
తేర్చె సేనల మలయంపుదిమ్మరీఁడు. 51

చ. జడిసి యరణ్యజంతువులు సంభ్రమతన్ వడిఁబాఱఁ దాఁకుడున్
వడుపులఁ గూలి వాడుపరువంపుటనఁటులు, గోధుమవ్రజం
బడుసులువాఱునీరు, దెగి యందము డిందుసరోజినీతతుల్,
గడుసునిదాఘతీవ్రతలగాసి యటన్ సముకూర్చెఁ బెల్లుగన్. 52

ఉ. కొండలదండలన్ గుహలఁ గుల్యల గేళివనంబులందు ను
ద్దండవనాంతరంబుల యదాయదలై చెడి వన్యసత్త్వముల్
గండఱ వేఁటలాడి బలగంబులుఁ దానును జేరె సాంబుఁ డా
దండల నేణభుక్తతృణధారుణి నానరుసత్తపోవనిన్. 53

ఉ. అక్కడఁ గ్రీడి కట్టెదుట నంధతమాసితకాంతి శ్రావణిన్
నెక్కొనుసాంద్రవారిదమునిగ్గున మైజిగి యొప్పఁ గోఱ నీ
సెక్కు భువిన్ బెకల్చుదనుజేంద్రు వరాహఘనావతారు వా
ముక్కడిమూకరక్కసునిఁ, బోల్చి బలంబుల కాఁగఁ దెల్పుచున్

గీ. ఎఱుకుమన్నినిలత్త్రి వహించుశివుఁడు
బలములను గంగయొడ్డున నిలువఁబనిచి
మునులతోడను గతిపయజనులతోడఁ
జెట్లమాటుగ నాచెంతఁ జేరి డాఁగె. 55

పదుమూఁడవ సర్గము

అర్జునుఁడు పందిని జూచి వితర్కించుట

ఉ. కొండలనైన బెండులుగఁ గోఱలఁ జిమ్మఁగలంతమేనితో
దండి వలంబు వాడి గలదంష్ట్రలఘోరముఖంబుతో నిశా
టుం డటఁ జేరినంత నరుఁడుం గనుఁగొంట తటస్థమయ్యె సాం
బుండును జెట్లుమాటులుగఁ బొంది సమస్తముఁ జూచుచుండఁగన్.

గీ. నిక్కఁబొడిచినసటల సన్నిధికి నెల్ల
పనుల విడి పర్వుపర్వున వచ్చి మాని
తన్నుఁ జూచుటఁగని గెల్వ తరమెయనుచు
నెన్ను గతి నిల్చుకిటి సంశయించి క్రీడి. 2

మ. "ఇదుపేమాయెనొ! గుద్దలించినకళల్ గాన్పించు పెన్మట్టె, ఆ
తిదుమారంబు వహించుమూఁపు తెలుపున్ దీవ్రింపువప్రక్రియన్
గదనక్రీడకుఁ బిల్చురీతి నెదురై కాల్ద్రివ్వులాగయ్యె ను
న్మదపున్ గోలము! గానిచోఁ బులకరింతన్ దూఁకి రా నేలకో?. 3

చ. పరమతపఃప్రభావమున వన్యమృగంబులు వైరవృత్తులన్
మఱచి సుసాధుజంతువుల మన్ననఁజూచుశుభాశ్రమంబు ని
త్తెఱఁగునఁ జొచ్చి నన్గిటి వధించుపగన్ గమకించు నాతప
శ్చరణబలంబు డిందెనొ? నిజంబొకొ? క్రమ్మఱ మాయయానొకో?

మ. తొలిజన్మంబున నాకు దీనికిఁ బగల్ దోరంబులై తత్స్మృతిన్
బలితంపున్ గసి దీర్చుకోఁదలఁచి యిప్పట్లన్ సమీపించెఁగా
వలయున్ గానియెడన్ విరోధిమృగసంపాతంబు లెక్కింపకి
ట్టులు నాపైఁబడ నెత్తివచ్చుటలు విడ్డూరంబు కాకుండునే. 5

చ. అదియునుగాక, ఘోణివిషయం బెటులున్నను, నామనంబుగూ
డఁ దొలిప్రసన్నతన్ విడి హుటాహుటి హింసకు మొగ్గుచున్న ది
య్యదనున, నేమిచిత్రము, హితాహితులన్ గనినంత మేలుస
మ్మదమును క్షోభమున్ దగిసి మానస మింతన యేర్పరించెడిన్. 6

మ. మునినై యేరికి నింతకీడుఁ దలఁపంబో నేను నా కివ్వ రే
యనయం బెంతు రటంచు నేమఱు టనర్హం బేరికిన్, బార్గబా
గునకున్ మత్సరమొందు దుష్టమతి సంకోచించునే లాభముం
డిన లేకుండిన నొండ్లకున్ జెఱుపు సంధింపంగ నోదే నిలన్. 7

చ. దనుజుఁడో రాక్షసుండొ యగుఁ దప్పదు కేవలవన్యసత్త్వమై
న నలరునే యిటు ల్బలము? నామది కబ్బురమయ్యె! నార! యొం
తనలుపు! మించె మేఘము ననాదగు; నెంతటి సత్త్వ! మద్రిమె
ల్లనదురుఁ దత్పదాగ్రహతుల న్ననదీనదవృక్షసంక్రమై. 8

శా. సేనారావము లింతకున్మునుపు తోఁచెన్, గానఁ జీకాకుపా
లైనట్లయ్యె, మృగాళి చెల్లచెదరై యుండిందుఁ బర్వెత్తుచం
దానన్ జప్పుడు లుప్పతిల్లె, నిది సత్యంబా? "పురే! శాంతుఁడో
మానీంద్రుం?"డని నిజమాయఁగొనెనా మాద్యన్మృగవ్యారతిన్?

శా. ఓహో! కాఁదగు, ధార్తరాష్ట్రుఁడరి 'నేదోలాభమున్' జెంది యా
స్నేహాధిక్యపుబల్మిచేఁ బ్రతిక్రియన్ జేయంగ నజ్ఞంపుచు
త్సాహంబూని మహోగ్రసత్త్వవనమున్ దర్శించి ఘోరంపువా
లాహాకారముతోడ నన్యమృగసంత్రాసంబుగా వచ్చుటల్. 10

శా. ఏమీ! యీఖలుఁ డశ్వసేనుఁడగునా? యింద్రప్రతిస్పర్ధ ను
ద్దామప్రౌఢిని ఖాండవంబు హుతభుగ్దగ్ధంబుఁ గావించునాఁ
డామంటన్ దనవారుచావఁ గసిఁద్రోయన్ వచ్చెనా యిట్లు? కా
కామాభీమహతిం గృతాగ్రహుఁ డెవండైనన్ రుమన్ జేరెనా?

మ. ఎవఁడో యింతవితర్కమేల? యునికిన్ వీక్షింప నన్నట్టులే
ని వధింపన్ బనిఁబూని వచ్చినటు లున్నద్రిస్థితిన్ దెల్పు, న
త్తువయున్ మొండని చాటు నంగములు, తుత్రింతున్ శంకఁబోవిడి, శా
త్రవవిధ్వంసము సర్వలాభముల నగ్రస్థాయి నాబుద్ధికిన్. 12

శా. "ఓరీకుఱ్ఱఁడ! దారిదప్పక జయం బూహించి దీక్షన్ దపః
ప్రారంభం బొనరింపు మ"మ్మనుచు నావ్యాసుండు వాక్రుచ్చె నీ
క్రూరుం డిప్పుడు విఘ్నమయ్యె నలఁతిన్ ద్రోయంగరాదుగ్రదో
స్సారుం డీతఁడు, చంపనేవలయు నిశ్శంకప్రతాపంబునన్. 13

గీ. అనుచుఁ బౌరుషచిహ్నంబులందు మొదటి
దైన గాండివముం గొని యరివిభేద
నమున కుపలబ్ధగుణము శుద్ధమును సచివ
తుల్య మగుబాణమున్ దొనదూసి తీసి. 14

మ. గొనమున్ గాంచి గురుత్వభాసియయి నిగ్గున్ గోఁట నచ్ఛేద్యమై
ధను వానిశ్చితచిత్తుఁ బార్థు స్వబలత్యక్తున్ మహాపీడనే
ని నతిన్ గొల్చి సుమైత్రియ ట్లతఁడు పూన్కిన్ భూమి నవ్వింటిపెన్
మొన మోటించి కుదించి యవ్వలికొన న్మోపున్ దగుత్నేయఁగన్.

క. గాండివ మెక్కిడి పొదిఁగల
కాండముఁ గొని నారిఁబట్టి కదుపుచు నడువన్
గొండలు గుహలుఁ బ్రతిధ్వని
మెండుగ ఘూర్ణిల్లె నస్తమించునొ నాఁగన్. 16

మ. విలుమధ్యం బొకకై గ్రహించి శరసంవీతంబుగా నారి పి
న్నొలయన్ లాఁగి గుఱిన్ స్థిరత్వమెనయన్ యోధుండు సాలీఢుఁడై
వలయాంతర్గతిగాఁగ మున్ద్రిపురవిధ్వంసార్థమా నాత్మసా
జ్జ్వలరూపంబున వైరిభీకరతఁ దోఁపన్ బోయ దా విస్మృతిన్. 17

ఉ. వాసుకిమౌర్వి ఘోరవిషవహ్నులు గ్రక్క ధనుస్సు నింపుచున్
రోసము వేసమొందెనన రుద్రుఁడు నుద్దవిడిన్ స్వపాదవి
న్యాసమునన్ ధరాధరము నమ్రముగాఁగ శరంబుఁగూర్చి యు
గ్రాసురుఁడైనసూకరుమహాంగమునన్ గుఱిఁబెట్టి నిల్చెనన్. 18

చ. భవ ముడిగించి వైరకృతి వాపఁగ నాయతులైనశూలిపా
ర్థివు లిటునట్లు లొప్ప నడితెన్నన ఘోణి నశించు టబ్బురం
బవునొకొ? ప్రత్యయప్రకృతులందలి బంధమురీతి? నౌర! మృ
త్యువు మెడఁబట్టి గెంటెనని తోఁపదె మూకనిశాచరేంద్రునిన్. 19

చ. గమనరవంబు హస్తిభయకారణమై తన మండుమింటిపో
క మొయిలుపిడ్గుగా వెలయఁగా శితికంఠపినాకముక్తబా
ణము వినువీథి పెన్దురితమునన్ బఱతెంచి పడె న్నిశాటునం
గమున నవార్యమై నలువగంటమువ్రాలును గేలిసేయుచున్. 20

గీ. బాణవేగముచే గరుల్ వఱపుఱవము
కొండగుహలు ప్రతిధ్వను ల్గొలుపఁ బెరిఁగి
వైనతేయునియఱపులవలె భుజంగ
హృదయకర్ణభిదంబుగా నెసఁగె నపుడు. 21

చ. హరనయనాగ్ని సంజనితమై చనునుల్కవిధాన మానస
త్వర నధరీకరించి జలదంబులలోఁ దొలికారుమెర్పువై
ఖరిఁ దనపింగళప్రభలు గ్రాల భయంకరమున్, మనోజ్ఞమై
యుతికెఁ బినాకముక్తశర ముద్భరమున్ వెలిఁగించుదీప్తితోన్. 22

ఉ. ఎప్పుడు విల్లువీడి చనె నెప్పుడు మూకునిఁ జొచ్చె నింతయున్
జెప్పఁగరాదు శంకరునిచెంగటిదివ్యుల నంతరిక్షులం
దప్పను బాదిదాపుల విహాయసచారుల నొక్కమాటె క
న్గప్పవెలుంగునన్ నిగిడి గాఢ వరాహముమేనిలోపలన్. 23

ఆ. దివిజు లడలి కనఁగ దివ్యశరంబు పె
న్మ్రంచునట్లు కిటితమాలతనువు
నడ్డులేక దూఁటి యవనిఁ బ్రవేశించె
ఝషము నీట మునిఁగి చనువిధాన. 24

క. కోపించుయమునితర్జని
కోపునఁ బర్వములు వాడికొనఁ గలనరుపెం
దూపు శివశరముతోడనె
యేపునఁ బై కెగిరెఁ బ్రాణు లెంతయు బెదరన్. 25

గీ. అమ్ము పరమాస్త్రసంధాన మమరుకతన
నిడుపుటుల్కలు వనమున న్జిమ్ముకొనుచు
నూఱుశరములవహోరునఁ బాఱె వడిని
మంటపెన్గీటు నింగి నమర్చుకరణి. 26

గీ. మనసుతోడనె చనియెనో మనసుకంటె
ముందె చేరెనొ లక్ష్య మబ్బురము తెలుప
విడుపు తగు లొక్కపరి ననవడువుదొడరు
వడర శరము గుఱిన్ జొచ్చె గడుసుకడఁక. 27

ఆ. ఆవిరించివాఁత ననుసరించుప్రయత్న
మర్హాశీఘ్రఫలద మైనయట్లు
శివశరమున నైనచిల్లిలోఁ గిటి దూఱి
నరుశరంబు విజయభరిత మయ్యె. 28

గీ. వెకలియత్నంబులందలివిత్త మట్లు
లోభసంక్షయములశ్రితలోలత వలె
నలసదుర్ణయములవిజయాశ రీతి
నరహరాంబకములఁ బోత్రి నలిగి సురిఁగె. 29

చ. అటు నిటు బాణముల్ దగిలినందుననో తుదిముంపుచేతనో
కిటికి శరీరమో బయలొ గిబ్బునఁ బెన్వడి సంభ్రమించె నం
తటఁ బెనుమండలంబులుగ ధారుణివృక్షము లొప్ప సూర్యుఁ డా
చ్చటఁ గనరాకపోయె నవశంబయి తాఁ జలనంబు వాయఁగన్.

ఉ. వెచ్చనినల్ల కాఱఁ బృథివిన్ బెనుదంష్ట్రల దూఁటుచున్ గడున్
మచ్చరమైనచూడ్కి క్షణమాత్రము పార్థునిఁ జూచి క్రోధపుం
బెచ్చున ఘుర్ఘురస్వనము పిమ్మట గుబ్బుగ మాఱ నంతలోఁ
జచ్చెను దన్నకొం చధమసత్త్వఁడు మూఁకనిశాటుఁ డచ్చటన్.

చ. కలుగవె తూపు లక్షయముగాఁ దనతూణములందుఁ? బార్థుఁ డెం
దుల కటు లమ్ముఁగైకొనఁగఁ దొందర నేగెడు? లోభమా! యటుల్
గెలిచినగర్వమా! సరి, జిగీషువు గెల్పుడు బాణ మీఁగునే ?
యిలను గృతజ్ఞులన్ గృతమె హెచ్చిఁకఁ జేయఁగఁబోవుదానికిన్.

గీ. నీచుఁ బొందినయుపకృతినియతి మృగముఁ
జెంది యులు గదృశ్యత దోఁప దెందు, నిజమొ,
గౌరవాఢ్యం బగుట నాత్మపౌరుషంబుఁ
జాటుకొన సిగ్గుచేఁ దలమాఱె, నార! 33

మ. తనకాంతుల్ దనకీర్తు లట్లు దిశ లుద్ఘాటింపఁగా వెల్గుదా
నిని, యోజించి నరుండు గ్రాహ్య మిది యర్జిత్తంబునన్ “దిట్టవై”
తన నాశ్వాసము నొందునాశరము నత్యానందముల్ చిందుదృ
ష్టినిపాతంబులఁ గ్రీడి కౌఁగిలిఁ గొనెన్ స్మేరాస్యుఁడై యంతటన్.

—♦ శంకరదూతసందేశము ♦—

చ. ఉదుటునఁ దోఁచె నర్జునున కొక్కవనాటుఁడు బాణతూణసం
పద పాదలంగఁ బీనభుజవక్షము లాత్మశరీరదార్ఢ్యముం
జమవఁగ నెద్దియో పలుకునన్నలు మోమునఁ దాండవింప ను
న్మదహరిధీరయానమున, మాటలతాప్రతిసేర కీవలన్. 35

క. తనవేషంబున కనువుగ
వినతి సమర్పించి పోయి విశ్వేశ్వరునా
జ్ఞను దెల్పె సామపూర్వక
మును మృగయాధర్మయుక్తముగ నీవరునన్. 36

ఆ. శాంతు లనుచు, మనసు సాధు వటంచు మే
త్రేజాతపసు లనుచు దివ్యసాంప్ర
దాయబద్ధు లనుచు దైవసద్వంశసం
జాతు లనుచు విందుఁ బూతచరిత! 37

మ. మునులై యుండియు మీప్రభావపటిమల్ ముల్లోకముల్ ప్రాకఁ దే
జున నైశ్వర్యవిభూతి మేటినృపులన్ శోభింపఁగాఁ జేసి యుం
డినవార్తల్ వినిపించు మీకళలు, ధాత్రిన్ శత్రు మెప్పించి త
ద్ఘనసర్వాధిపతిత్వపీఠమున స్వాస్థ్యం బొందిన ట్లయ్యెడిన్. 38

చ. కొలిచి సమస్తసంపదలు కోటికళల్ మెఱపింప మానులై
విలసిలుమిమ్ము మాండలికవీరసుహృత్సచివాదిసంభృతా
ర్ఘ్యులుగఁ ద్వదంగజాలశుభయోగము చెప్పక చెప్పుచున్న దీ
విలసితమూర్తి సద్గుణవివేకపటిమ్మత కిక్క గాదొకో! 39

ఉ. ఈదృశులైనమీకు విజయిత్వము ప్రాతిమె? సర్వతోజయా
పాదకులౌట వింతయె? ప్రపంచదురాసదమోక్షలక్ష్మియున్
గాదె యొకింతలో వశము? కామముఖారిరజస్తమోగుణో
చ్ఛేదకు లాశ్రయుల్లదె విశేషశుభార్థిజనాళి కెప్పుడున్. 40

గీ. తపను సిగ్గిలఁజేయుప్రతాప మమర
సిద్ధపౌరుషు లయి కీర్తిఁ జెందుమీరు

పండిఁ జంపినమాదొరబాణ మేల
కొనఁ దలంచితిరయ్య ! సద్గుణధురీణ ! 41

ఆ. మనువు మొదలు సకలమానవశ్రేష్ఠులు
నడచునీతి కడు సనాతనంబు
మిమ్ముబోంట్లు చెఱుప మేదినిఁ దన్న్యాయ్య
మెవ్వఁ డనుసరించు నెఱుఁగఁజెపుఁడ ! 42

గీ. ఆకుమారుండు మొదలుగ నఖిలయోగ
శక్తిజితజన్మమృత్యువు లన్తత్త్వవరులు
నురువిపద్ధర మగుశీల మూని రద్ది
కాదె యస్మాదృశుల కనుకరణపథము. 43

ఉ. శీలమె పుణ్య మిచ్చి తపసిన్ దనియించు సుఖార్థ సౌఖ్యమున్
దేల నొనర్చు, యోగులకు దివ్యతరం బగుమోక్ష మిచ్చు, న
క్కాలమునందు శీలగతిఁ గాంచె నభీష్టఫలంబుఁ జెంద మే
ల్వి లగుబాట కల్గను, వివేకుల కట్టిది త్యాజ్య మానొకో ? 44

శా. ఈ నా బాణము రూపరేఖలను నీదే నాఁగ వర్తించు నా
రా ! నే నేమనఁగల్గువాఁడ ! నిది యాహా! నాది కాదా! యటం
చే నట్టాడ భవన్మనంబుఁ గొనె నట్లెస్వామి మెవ్వారటం
చూనంబోలు వితర్క మియ్యలుఁగు సాహో!తోఁచి వ తప్పేన్ గదా !

ఉ. అమ్మది నాది యన్న నది యార్చుటఁ జచ్చినపందికూడ నా
సొ మ్మనవచ్చునం చుపమఁజూచి యిటు ల్పొనరింతె? నిన్న ప్రహా
త్యమ్మునఁ దోఁచుసాధువిహితమ్మొ? మనస్స్వలఁ గెంచఁ బోలుకృ
త్యమ్మొ? పరుండు కొట్టుకిటి నాఁగక కొట్టియు నిట్లుచేరుటల్.

ఉ. మాదొర మేటిసేఁతలను మాపును తేపు వినంగఁ బండితుల్
మోదముమీఱ మూఁగుదురు పొందువినోదరసంబు పేర్మి నం
దేదియు గేలినైన నుతియింపఁబడన్ వలయున్, బరుల్ మహా
హ్లాదముతోడ నెన్న బిడియంబున మానియు వంచు నాదలన్. 47

మ. మెఱమెచ్చుల్ సహియింపమిన్ దనపనిన్ మేకొలునన్ జెప్పకోఁ,
దరిభంగంబుల వెల్లడింపఁ, డిటుఁ గార్యార్థంబుచేఁజూపె మా

దొర చెప్పఁగ వలెఁగాక స్వకీయగరిమన్ ; దుష్టు ల్న్యాయాతీతదు
శ్చరితుల్ పాత్రులు కారె కారుసుమి ప్రస్తావించి మాటాడఁగన్.

మ. సితబాణంబున మాచమూపతి కిటిన్ శీఘ్రంబుగాఁ జంపుటల్
బ్రతుకన్ గల్గితి రీరు, కానియెడ దుర్వారోగ్రఘోణీశ్వరో
ద్ధతి నీపాటికి నేమికానగునో ? తథ్యం బెన్నఁగా, నీజవా
యతవజ్రాంగుని నొక్కయమ్మునన త్రోయన్ శక్యమే యొండ్లకున్ ?

గీ. నిలిచి మీప్రాణగొడ్డంబు మలపుకతన 49;50
మాకిరాతేశ్వరుఁడు మీకు మంచిమిత్రుఁ ;
డతనిపైఁ బగ, సుజనసౌమ్యంబు నెనరుఁ
దమరు నీగతి మాయింపఁ దలఁపఁదగునె ? 51

గీ. కష్టమునఁగల్గు, నెప్డు రక్షణమె కోరు
నష్టమున కుంచు, సిరులు, హీనములుసుమ్ము
విజయశీలికి నొకమంచి వెలసి, రక్ష
కయి, శుభాంతము నిను సుమిత్రాప్తికంచె. 52

క. ధనమును రాజ్యము నధికులు
చెనకినఁ జలియించు, వెతకి చెందఁగఁదగుమి
త్రుని మేరుధీరుఁ దనయం
తనె వచ్చినయధిపుఁ దెగడఁదగునే యనఘా! 53

గీ. విజయమును గోరి తపముఁ గావింత్రు మీరు
కాక మోక్షేచ్ఛ కాయుధకాండ మేల ?
మేటిభూపులసన్మైత్రి మించనేని
రాదె సకలతపంబులఁ గ్రాలుఫలము ? 54

క. హరిభూమియుఁ గరిసీమయు
వరరత్నసువర్ణధరయు వఱలున్ బతి కీ
చిఱుబంగరుటలుఁగున కా
తురపడఁడు క్షమింపఁ డాజ్ఞఁ ద్రోసినవారిన్. 55

ఉ. మాయొకిమీఁడు దొడ్డదొర మన్ననకెక్కు సమాశ్రయించినన్
బాయఁడు, లోభి గాఁడు తనప్రాణమునందయినన్, నహేలగా

డాయు నెవండుగాని వికటంబుగ గర్వముఁజూపెనే న్త్రమర్
బాయుఁ దదీయరౌద్రిమును బావ భరింప నశక్య మేరికిన్. 56

ఉ కావున న మ్మునంగి ప్లవగప్రభుఁడున్ రఘురాముఁడట్లు కాఁ
గా వరమైత్రి దైవగతిగా సమకూరినదాని గాఢమై
భావుకమై పరస్పరత వర్ధిలఁ జూచుకొనుండు యోగ్యసం
భావన, లేనిపోనిపగఁ బాటిలుకష్టము చాటిచెప్పితిన్. 57

శా. మీకున్ దబ్బరఁ జెప్ప మాకుఁబని యేమీ? చూడ మీరాత్తపసు
ల్లాకయ్యంబులకైన బాణములఁ బ్రేమన్ గోరఁగాఁ బోరుగా,
మాకున్ వజ్రపరాక్రమంబు మిగులన్ మ్రిందించుశస్త్రంబు తె
న్నో కల్గున్, శరలోభమాత్రమునఁ గా దోయయ్య! యిట్లాడుటల్.

శా. ఈ బాణంబునఁగాని కాఁదగని దేమే నున్న మర్యాదగా
బాబున్ శైలపతిన్ బ్రసన్నునిగ సల్పన్ బూనుకో రేలకో!
మీబోంట్లన్ గడుమెచ్చు హేఁ డఖిలభూమిన్ గోరినన్ గెల్చి యీఁ
గా బీర్వోవదు వారితెంపు శర మొక్కం డెంత? యోజింపుఁడా!

ఉ. ఆతఁడు పండితుం డతనియార్జితమా ధన మస్థిరైహికా
ఖ్యాతము గాదు దివ్యము శ్రితావనదీక్షితమైత్రి, వేఁడికో
లేతటి వమ్ముసేఁత సహాయింపఁడు, దాన ఘటిల్లుదుఃఖ మ
త్యాతత మాట స్వానుభవ మట్టుల నొండ్లకొనర్చు మోదమున్.

చ. పఱచు స్వయంబుగా విషయవాసన కింద్రియజాల, మట్టులే
పఱచను బ్రేమ తా వలచుపట్టున కేయపరాధమెన్న, కా
తెఱఁగుననే బలాఢ్య సిరిఁ దేఱఁగొనన్ జపపెంపో ప్రేమయో
వఱల ఫలించు లేనియెడఁ బ్రార్థనయున్ సమకూర్చుఁ గష్టముల్.

ఆ. జామదగ్నిగాక జగముల మునులలో
నస్త్రవిదితభుజబలాఢ్యులందు
సార్థకత వహించె శస్త్రధారణ మేది
నుడువుమయ్య వ్రేలు మడిచి యొకని. 62

సీ. విప్రచాపల్యమున సంభవించెఁ దనదు
మృగముఁ గొను టంచెఱుంగ, క్షమించు ఱేఁడు,

కేవలాజ్ఞానకృతవిపులావమాన
మైన నైఁతురెకా విజ్ఞులైనజనులు. 63

చ. కులమును వేషముఁ దపముఁ గూలుచు దుష్క్రియ దీని నేటికో
వలచితి, రింకనైన నిటువంటివి మానుఁడు, "దుష్పథంబుకే
వలఁ జనుదుర్మతుల్ జయముఁ బాసి యిహంబుఁ బరంబు దూఱనా
కులమతులై నశింతు" రనుకోవిదవాక్యము సంస్మరింపుఁడీ! 64

ఉ. 'చంపితిఁ బంది నే'నని దిసంతుల దబ్బఱలాడఁగా దిటుల్
చంపఁగఁ దండ్రియాబ్దికము జన్నము పూనితి? లేది లేదె, ని
ద్దంపుధరాసురుండవుగదా పొల యొల్లవు, మాని కెందు హిం
సింపఁగరాదు గాదె, యిఁకఁ జెప్పుమ దేనికి బాణ మేసితో? 65

గీ. సజ్జనుండవు విడలేవె చపలబుద్ధి?
నెంతకాలము దాని సహింతు రొరులు?
వార్ధి ప్రళయానిలంబునఁ బగిది దాన
గురుమనంబైన నుండునే క్షోభఁ గొనక. 66

ఉ. బోయ, యిసీ! యటం చనఁగఁబోమొద వేమి యసడ్డఁ జేసి, ద్రో
ణాయతశాస్త్రవేత్తసుమి యాతఁ, డనుగ్రహనిగ్రహక్షముం
డీయఖిలాద్రిసంయుతమహీవలయంబు శచీంద్రవేఁడికోల్
ద్రోయఁగ నిచ్చలేక దయతోఁ బరిపాలనసేయుచుండెడున్. 67

మ. మునిచాపల్యము చాలు నోరిచితి నంబున్ బూజ్యుఁడౌ స్వామి క
ష్పనమున్ జేసి తదాదరంబునను సంపద్భాజి వౌటొప్పు, మే
ల్గొనమున్ గొల్పి విపత్తుఁ బాపఁగలసుశ్లోకున్ సఖున్ జేసికో
మనువా రుందురె? తథ్య మాతనిదె కాదా బాణ మీసేటికో?

క. ఘోరాయుధసహితపరీ [68 ; 69
వారాహితరంగుఁ డగుచు వార్ధిగఁ దగవున్
మీఱిక ధీరత నాతరు
తీరంబున నున్నరాజదేవుం గనుమా! 70

ఉ. అంబదె శ్రీవరేంద్రధనువా! యన లక్ష్ములఁ గుమ్మరించు, నా
రిం బరికింపు వాసుకిగరిష్ఠత బుస్సలఁగొట్టు, రెండు స

జ్యంబులుగా ధరించుశ్రుతనాధిపు సుస్థిరుఁ జూడు, వీడు శా
ఠ్యంబును, వారిసఖ్యమున నందుము సర్వమనోగతార్థముల్. 71

పదునాల్గవ సర్గము.

— కిరాతదూత కర్జునుప్రత్యుత్తరము —

ఉ. చీటికిమాటి కుద్ధతుల సింధుతరంగము లద్రినట్లు కై
రాటసగర్వవాక్యవిసరంబులు చిత్తముదాఁకఁ దాఁక లో
మీటురుమన్ ధృతిన్ విడఁ డమేయచరిత్రుఁడు పాండవుండు, మే
ల్బాటఁ జరించుసాధుజనభావము దుర్గ్రహ మౌట యబ్రమే? 1

ఉ. ఉన్నటు లుండి వచ్చి పుయిలోడక తెల్పినశాత్రవేంగితం
బు న్నిఖిలం బెఱింగి చలమున్ గలగుండున మున్గ కర్జునుం
డెన్ని వచించెఁ గ్లుప్తముగ నేర్పడఁగా సమయోచితార్థసం
పన్నము మాఱుమాట నురువాక్కుశలత్వమునిందు నొందుగన్. 2

చ. లలితసువర్ణభూషల నలంకృతమై శ్రుతిగమ్యమై గభీ
రలసితసుప్రసన్నపదరాజితమై పరచిత్తసాంత్వనో
జ్జ్వలమహిమాఢ్యయా పలుకుజవ్వని యెవ్వనికైన నిట్లు సం
ధిలునొకో! పూర్వపుణ్యకృతతేజముకల్మినిగాక మెచ్చితిన్. 3

చ. చదువరి యౌట కష్టము ప్రసంగము కష్టతరంబు రెండునున్
గుదురుట దుర్ఘటం బటులఁ గూడిననైన మనోగతార్థసం
పదలను బండితస్తుతికిఁ బట్టుగఁ బల్కెడు నేర్పు సంభవిం
పదు, తనఖండశక్తి గలవాఁ డఖిలస్తవనీయుఁడౌఁ గదా! 4

ఉ. కొందఱు శబ్దశుద్ధి యొనగూడ వినం జెవిఁగోసికొందు రిం
కం దమ కర్థగౌరవమె కావలెనంచుఁ దపింతుర్ కొందఱీ
యందఱ దక్షతన్ ముదమునందఁగఁ జేయుట మేటికష్టమై
నం దదమేయగౌరవమునన్ వచియించితి వాక్ప్రపంచమున్. 5

ఉ. ఎక్కడిబోయవోయి! వచియించినదెల్లఁ బ్రగల్భమై నయం
బెక్కఁగ నిట్లు కూర్చితివి! యింతటిదక్షుఁడ వౌటచేతనే
యిక్కడ సంధిఁ గూర్పనునయింపఁగ మీదొర పంపె నిన్ను, మే
ల్వాక్కు సమస్తపాండితికి వన్నెగదా యెటువంటి సూరులన్. 6

చ. చతురత సామమున్ నెఱపి, స్వాంతవిమోహకదాన మొంచి, భీ
తి తగుల భేదముం బలికి తీర్పరివై యనయంబె న్యాయ్యమా
గతిఁ గనిపింపఁ దూపునకుఁగా గడుసున్ నుడిఁ బల్కు తీవు, పాం
డితియును దర్కదక్షతయు నిండినవ్యాసము మెచ్చుఁగొల్పెడిన్. 7

ఉ. చింతితకార్యసిద్ధికిని జేటిటు నన్నుఁ దిరస్కరింప నం
చింతటినేర్పు కాఁడవయి యేటికి దిద్దవొ మీచమూపతిన్?
వంతల మేళ్ళఁ బాలుగొను వారు శుభంబులె కోరువారు నా
మంతురులున్ హితుల్ దొరకు మంచిఁజెపున్ వివరించి తెల్పరే?

ఉ. తూ పిట లేమి నిశ్చయము, తుప్పల గుట్టల నెందు దూఱెనో
యోపిక నంతటన్ నెమకు టొప్పగుమార్గము గాని, పెద్దలన్
దాపసులన్ వ్యతిక్రమతఁ దారసిలం దగునీతి యౌనె? పే
రాపద రాదె సాత్త్వికజనావమతిన్? సువివేకివేగదా! 9

గీ. ఖాండవముఁ గాల్చి పెనుతృప్తిఁ గాంచువహ్ని
వరమునన్ గల్గె నక్షయశరధు లిట్లు
నాకసాయకములె మెచ్చ నీకిరాటు
తూపుఁ గైకొన నాసఁ జెందుదునె? చూడు! 10

గీ. మంచివారలబాట ప్రమాణమైన
దోషమే లేని మాచర్య దూష్య మగునె!
పరులనింద సనాతనవర్తనంబె!
సజ్జనులవాణి గుణమునే చాటవలదె! 11

ఉ. ఉన్నగుణంబు లేదనుచు నుండనిదోషము నున్నదంచు నిం
ద న్నిగిడించి సజ్జను నధఃకృతిఁ గుంచి హసించు దుష్టుదా
ర్ష్ట్యోన్నతవాక్యమే పదనులొప్పగఁదా నిరుపాతికత్రమై
ఛిన్న మొనర్పదే యతనిచేతము రెండుగఁ దోఁచువెంబడిన్. 12

చ. వనముల సంచరించుమృగవారము లొక్కరి సొమ్మె? యుద్ధతిన్
హనన మొనర్చువారి వెకదా; మృగమండలి నెల్లఁ దాన పెం
చెనె? యభిమానమాత్రమున సిద్ధమె స్వత్వము? లేనిపోని హే
చ్చున కిటు లంగలార్చు గడుసుందనమున్ వదలంగఁ జెప్పుమా.

ఉ. "సం దిడకోయి యోరి" కని సాత్యవతేయులు నన్ను సద్వ్రతం
బాదుఁ జరింపఁజేసిరి, మదంతముఁ గూర్చుదృఢైకదీక్షతోఁ
బంది మహోగ్రతం బరువువాఱెను నాపయి నొక్కకోలతో
మ్రిందె; విధూమగాదె వ్రతరక్షణ సజ్జనకోటి కెప్పుడున్. 14

మ. "తనకై వేఁట మృగాళిఁ జంపుకొను వ్యాధస్వామి మాసీంద్రవ
ర్తనమున్ దార్కొనఁ, డద్ది వానిదయ కాదా?" యన్నఁ గానిమ్ము వ
చ్చినయీఘోణిని దత్క్షణంబునని చొచ్చెన్ బాణయుగ్మంబు నా
మునుపే తాఁ గిటిఁ జంపెనంచు నిటులం బోరాడఁగా న్యాయ్యమే.

ఉ. "చంపినఁ జంపని" మ్మనెడు సాత్వికు నాయుధహీను మౌని మ
న్నింప నకృత్రిమంబు క్రియ నిద్దపుఁగీర్తి ఘటించుఁగాని యు
గ్రింపు శరంబు వింటఁదొడి క్రాలెడు వానినిగూడఁ దాల్మిమ
న్నింపఁగలారె? మిథ్యల గణించిన నిల్చునె ప్రాజ్ఞసన్నిధిన్ ? 16

చ. విడిచె శరంబు నాకొఱకుఁ బిమ్మటఁ గ్రమ్మఱఁ గోరఁ బాడియే
పొడిచి విరోధిఁ జంపి నగమున్ ఫలమున్ వెలయించె దానినా
కిడినఁగదా సమగ్రఫల మిచ్చుట ? లమ్మన లోభమింతయున్
బడఁ దనుమాటకుం గ్రియకు బద్ధవిరోధము కానుపించెడిన్. 17

ఉ. మీ మొకమీఁదు నావలచు మేరకుఁ గోర్కు లొసంగునంచు నే
మో యనియుంటి, వెట్లు ప్రియమున్ ఘటియించును దైన్యపూర్ణ యా
చ్ఞాయతనార్జితంబగుధనాప్తి? సమస్తజగత్ప్రసిద్ధశౌ
ర్యాయతకీర్తిపౌరుషబలాగతలక్ష్ములఁ గోరువారికిన్ ? 18

ఉ. చెంద నశక్యమై తెగువఁజేయ ననర్థఫలం బొసంగువాం
ఛం దిగెఁ గల్లప్రాకనుచు తుస్మగతి; మూర్ఖజనుండు దుర్ణయం
బెందొనగూర్చు నాకద లహీనముతోట నెఱింగియున్ దమిన్
బొందు, "వినాశకాలమునఁ బుట్టెనురా విపరీతబుద్ధి" నాన్. 19

మ. శరమో? ఖడ్గమొ? కంకటంబొ? మఱి శ్రేష్ఠం బైన చాపంబొ? వీ
డోర దేనిన్ వరియించె దానిఁ గొనిపోఁ దోఁకొంచు ర మ్మాతనిం
గరముల్ నీచము యాచ్న, చాలు, జవగల్గం బొల్లు లేలా? మగల్
బిరుదు ల్బింకమునన్ స్వయంగ్రహణమే ప్రేమింతు రౌగాదే ధృతిన్.

శా. వీఁడా మైత్రికి? నెట్టు పల్కితి? విసీ! వేధించు మానీఁదుఱేఁడే
జాడం దోఁచిన హేతుహీనముగఁ, గక్షన్ నిత్యముం గూర్చు పె
న్నీడు న్సద్గుణగౌరవార్జునునకున్, సిద్ధంబు, నైజస్థితిం
జూడన్ సాధులకెల్ల శాత్రవుఁడటంచుం దోఁపదే యేరికిన్ ? 21

ఉ. వర్ణచతుష్టయంబు నిలుపంగలరాజుల మేము, చూడ నే
వర్ణము లేని ఘాతుకుఁడు వాఁడు, కుజాతి, కువృత్తి, నీచతా
దుర్ణయుఁ డెట్లు మాకతనితోఁ దగు మైత్రి? యెటు ల్గభీరతా
పూర్ణము దంతి నేస్తమును బొందఁ దలంచును గుంటనక్కతోన్.

ఉ. కుక్కలు కూసి చుక్కలకుఁ గూర్చునె విన్నఁదనంబు? తెల్వితే
కొక్కజడుం డవజ్ఞ కిటు లొగ్గిన శ్రేష్ఠమతు ల్కలంగునే?
ధిక్కృతి తుల్యవీర్యకులధీబలపౌరుషభాక్కులందె సొం
పెక్కఁగ రాజులు న్సహరిమృగేంద్రుల కేర్పడుకత్తపోలికన్. 23

ఉ. హీనునితోడి పోరున లయించు యశంబులు, వానిమైత్రిచే
న్యూనతనొంది యల్లనఁ జను న్గుణపుంజము, లానుపాన లెం
తో నియతి న్గణించి తులఁదూఁచి వివేకి నికృష్టుఁ గన్నడన్
బోనడఁచున్, మదేభములు మూఁగెడికుక్కలనట్లు ధీరతన్. 24

ఉ. కయ్యము సఖ్యముం దగదు కావున నీయెడయందు నీవు వ
న్యాయ్యముగాఁగ నేవరుస మాడినను న్మఱుపల్క నేను బొ
మ్మొయ్యనఁగాక తూపుఁ గొనునూఁపున డాసితిరేని మూఁడు మీ
కియ్యెడఁ గోడత్రాఁచుమణి కేగి నశించెడివాని దుర్గతుల్. 25

చ. అన విని దూత 'భద్రముసుమా!' యనుచున్ బెదిరించుపోల్కి గ్రా
మ్ము నెగిచి శీర్ష మూఁచి భుజముల్ ఝళిపించి కను ల్త్రిగిడ్చి తే
జొనయఁగ 'గిట్టు'న న్మఱలి యాధనమావృతుఁడై ప్రసన్నతన్
మునిఁ గనుచున్నవానిని జయాశ్వతిఁ ద్రొంబకుఁ జేరెఁ జివ్వనన్.

—* కిరాతసైన్య మాజికిం దొడరుట *—

చ. ప్రళయమహోగ్రవాతహతి భంగపరంపరఁబొంగి వార్ధి సం
కులతను హోరుఁ గూర్చు తెఱఁగుల్ వెలయన్ బృతనేశునాజ్ఞ నా
కులముగ నామహాబలము గొల్పె రొద ల్దమయాయుధాళి తాఁ
కుల నిత రేతరోక్తులను గుంభిని యార్చుగతిన్ ఘనార్భటిన్. 27

మ. విజయోగ్రానిలుఁ డాచమూవననిధి న్వేణుధ్వజాగ్రాంశుక
వ్యజనంబుల్ విపులోర్మివైఖరుల వీవ న్బెంపుఁ బ్రాపించి మే
ఘజలాపాదితశీకరంబులును దత్త్రాంతారసౌరభ్యవ
ద్రజము ల్సిమ్మ్రచుఁ బ్రోత్సహించుఁబృతనాగ్రస్థానయానార్భటిన్.

చ. జయజయవందిగీతములు జ్యానినదంబులు సింహనాదముల్
హయకృతహేషలు న్మదహస్తిఘటాగురుబృంహితంబులున్
రయభరితంబులై గుహలు ఱంపిలఁ జేయు ప్రతిస్వనాళి కిం
తయు నెడమీక దిక్కులను దార్కొనె ధారుణి దద్దఱిల్లఁగన్.

చ. పదనుభయంకరత్వమును వర్తిలుబోయలహేతులన్ స్వసం
పదలు విశేషదీప్తుల దివంబు దిశాంతరము ల్గ్రమింప నం
దు దినమణిప్రకాశములు తుందుడు కూని తళత్తళ ల్పొన
ర్చె దహనజాజ్వలచ్ఛిఖలు చిందులరేగినచంద మొప్పఁగన్. 30

ఉ. అంబొక చేత నారియొకహస్తమున న్గొని పీనపాణియు
గ్మ్రం బిటు నట్టుఁ జాపునొడికంబున మండలమైనధన్వము
ధ్యంబునఁ దోఁచు శంకరుఁడు దా నుపరిస్థితు పోల్కి నుబ్బువ
త్తుంబుకళ న్బరోదిశ నఖండరుచు ల్వెలయించె ఠివిగన్. 31

గీ. లాఘవమునకు మిట్టపల్లంబు నొకటె
వేగమున నేను నే నని వెడలుసేన
లెడము లేకుండ నిబిడతన్ వెడలుదాన
వనము లుక్కిరిబిక్కిరి వనట నొందె. 32

గీ. దండుముంపున గుంటలు నిండిపూడు
మిట్టలింకింత మెరకలై మిన్నుఁ జూచు

సమధరల్ దానియునికి నుచ్ఛ్రతను, దాఁట
నణఁగుటను జూపు మోదఖేదంబులట్లు. 33

గీ. బిరుసుఁదొడలను నారుతీవియలఁ గలఁచి
యూఁపువేగాన గంధావలేప మడఁచి
దురుసుపోకలఁ జనుగట్లగరుసు దులిపి
సేన వనలక్ష్మిదాఁటున సిగ్గుఁజెఱిచె. 34

గీ. తపముచేఁ జిక్కియుంట మదంబు చనిన
నేని దర్పంబు విడనిద్విపేంద్రలీల
సకలభూభృద్వినాశంబునకు దిశాళి
వెలుఁగ మండెడునిప్పనా వెలయువాని. 35

గీ. దొడ్డమిత్రునివలె దొనదూయుశరము
గెలుచు ననుకూలత నటంచుఁ దలఁచువానిఁ
బ్రతిసమాప్తంబు సేయనివ్యర్థబలజ
లార్ణవముధృతిఁ దృణముగా నరయువాని. 36

గీ. ప్రతికృతియె కారణంబుగా వచ్చుముప్పుఁ
బాపునీస్థిరధను వని భయము వదలి
పవన మూఁపమిఁ దొనఁకని వార్ధిరీతి
గా నలంఘ్యగభీరతఁ గ్రాలువాని. 37

గీ. దాపుదాపునఁ బడియున్నదంష్ట్రిజీవ
ములఁ గొనం జేరుయముదీప్తి నలరువాని
సవనమున బ్రాహ్మణు ల్విల్వ స్తబ్ధయూప
పశువు దరిఁ దోఁచురుద్రునిపగిదివాని. 38

గీ. పరులగాంభీర్యమెల్లఁ ద న్నరయ నణఁగు
నట్టిగురుధైర్యగుణవిశేషాతిభూతిఁ
బెనసికొనుపెద్దతీవెల వనము మొలువఁ
జెనకఁ జొరదానిమలవలెఁ దనరువాని. 39

గీ. బలుపు టాఁబోతుగ్రివంపుబటువు మెడయు
గొప్పగిరితట మన గట్టియొప్పునురము

వెలయు నాదివరాహంబు జలధినుండి
వలె ధరణిఁ దేర్ప నున్నట్లు వఱలువాని. 40

గీ. మరకతాచలమేనితోఁ గర ముదగ్ర
మూర్తితో, స్వప్రభాజాలమూర్ఛితాన్య
దీప్తి, రవి నీటవలెన బొంది ముకురమున
నాదిపురుషుండె తోఁచిన ట్లమరువాని. 41

గీ. మేటియుద్యమము ఫలింప మెఱయువాని
నఖిల తేజస్సులకు స్థాన మైనవాని
వేసఁగి చనంగ జలభారవిపులఘనము
నరయుముదమునఁ బ్రమథులు నరునిఁ గనిరి. 42

గీ. "గెలుతు ముని నేను నే" నని పలుకుప్రజ్ఞ
లెందుఁబోయెనో? తత్తేజ మెయ్య లేక
కలఁగి నిశ్చేష్ట మూఢులై నిలిచి రరులు
నిందు తేజున నసదులు బెండువడవె? 43

ఉ. ఒంటరిఁ జేర లేనివెఱ యూఁపఁ బరస్పరసానుభూతిచే
దంటతనంబు నొందు ప్రమథప్రచయంబులు సంఘతేజ మా
వెంటనె దీటుగాఁ బెరిఁగెఁ; బి ట్టసహాయత రానిసిద్ధికే
యంటి మహాత్ములేని కలియ న్వలెనేకడ పీతభీతులై. 44

ఆ. బోయదండు విండ్లు పోఁపిడి గతిమ్రోఁత
'రంయిరంయి' వడి శరంబు లుఱికె
వనముకొలఁకుటలలు వదలి పక్షధ్వని
నెగసిపోవుపక్షు లేమొ యనఁగ. 45

క. గిరిసానుగహ్వరంబులఁ
గరముఁ బ్రతిధ్వనుల హోరుగాఁ గార్ముకభీ
కరనాదం బతిరభస
త్వర నిగుడఁగ దిశలు పగులవా యనిపించెన్. 46

చ. తరులు వనంబు లొడ్డిగిలఁ దద్దయుఁ గంపమునొందఁ బ్రాంత మం
బరము దిగంతరంబులును మాటువడ న్పెనుగాలితోఁ బయో

ధరములు మూఁగి ఘోరజలధారల రువ్వెడినాఁగ, వ్యాధయో
ధరచితబాణవృష్టులరొద ల్సెవి చిల్లులువోవ రేఁగినన్. 47

గీ. ఆఱుమాసంబులుగ దీక్ష నవిసి చిక్కి
యపుడు కయ్యంపుటుబ్బున నలరుమేన
నరునిమైమెఱు వవసరం బెఱిఁగినట్లు
నల్లు దిగనాడి బిగువు హెచ్చంగ వెలసె. 48

ఉ. రోదసియెల్లఁ గ్రమ్మి తగరు ల్గిరినట్టులు తాఁకవచ్చుబా
ణాదుల, రోషపావకమహాద్యుతి కన్నుల నుల్కలట్లుగాఁ
గాఁ దదనీకినీనిధనకారినిరీక్షణఁ జూచి గాండివం
బాదట నూఁపె 'వచ్చెసమయం' బనిప్రేరణఁ గొల్పుకై వడిన్. 49

ఉ. దిక్కులు మూఁతఁబొందె రవిదీప్తులు బాహ్యమునందె డిందె లో
నక్కడిగాలిలో సుడు లనంతపరంపరఁ జెందెఁ గంపముల్
నెక్కొన శైలయుక్తధరణీ వణఁకు ల్దఱిచొందెఁ బౌరుషం
బెక్క యుగాంతరౌద్రిత మునీశ్వరుఁ డంపజడి న్గడంగినన్. 50

ఉ. చంపుదు నేను నే ననుచు శాత్రవు లొక్కతఱిన్ నిగిడ్చు నా
యంపఱ యోగ్యకాలమున కందనియత్నమురీతిఁ ద్రోవనే
తుంపులు తుంపులయ్యె ఘనదోర్బలముక్తకిరీటిబాణముల్
తెంపునఁ దాఁకఁ దచ్ఛకలదీపితధారుణి మిణ్గురింపఁగన్. 51

—* అర్జునవిజృంభణము *—

మ. పరదుర్జేయములై విపద్ధరములై ప్రౌఢంబులై దూరగ
త్వరలై భూరిఫలంబులై తగుశరోపాయంబుల న్స్వప్రితా
పరమ ల్పెంపొలయంగ శాత్రవచమూవారప్రయుక్తాంబకో
త్కరముల్ నుగ్గువడంగఁ బాండుసుతుఁ డౌద్ధత్యంబుఁ జూపించినన్.

ఉ. తుంపర జల్లు వానతెఱ తోరపుటుప్పెనముంపునా వడిన్
దెం పగుపింపరాక పఱతెంచుశరంబులజన్మభూమి యా
గుంపులు భూమియో! దివియొకో! నలుదిక్కులో సూర్యబింబమో
డింపనిచాపమో! నరునిదేహమొ! యంచుఁ దలంచుఁ బెన్వెఱన్.

ఉ. సేనలమర్మము ల్దగిలి చిల్లులఁజేసియు వానిఁ జంపఁగా
లేనికిరీటిబాణములు లేఁతఁదనంబున సిగ్గునొంది మో
మానతరీతి వ్రాలఁగ హిమాద్రిఁ జొరంబడె, 'స్వామియాన, యి
స్సీ! నెఱి మాలె' నన్మొగముచెల్లనిభృత్యుఁడు డాఁగుకైవడిన్.

క. తొలియమ్ములగణవర్మం
బులఁ గలిగినతూఁట్లు జొరవుపోములు ములుకుల్
కలఁపరుగదె సత్పురుషులు
కలిగించినపీడ పీడఁ గలిగించుటచేన్. 55

గీ. ప్రమథులం దెంద ఱొందాఁక బఱపుఁ గొనిరొ
యందఱిని నంతదాఁకఁ దా మరిగి చంద్ర
కిరణములు పద్మముల ముడిఁగించురీతి
నరుశరంబులు తాఁకి భంగంబుఁ గూర్చె. 56

క. గుఱిఁదప్పక వ్యర్థముగా
కురుతరవిక్రాంతి శ్రమము నొందక బాణా
లరిమారకపాతంబుల
మఱిఁగి పురిఁ గిరీటి కడ లమర్త్యుల కొసఁగెన్. 57

గీ. రవి యొకండైన నంశువిక్రాంతికలిమి
నందఱకు నన్నిరూపుల నలరుకరణి
ముని యొకండైన బహుశరములను బఱపి
ప్రమథులందఱ కన్నిరూపములఁ గ్రాలె. 58

మ. అతికోపంబున నేయువేగమున నిం దం దెల్లెడన్ దూఁకు నా
యతిబాణౌఘము గ్రీష్మసంజనితవాత్యాఘోరమై వ్యాధసం
తతి ధూళిక్రియ సంభ్రమింపఁగ నితాంతప్రౌఢిచే నందనా
హతవిక్రాంతిఁ బరాక్రమించె సకలవ్యాపారలుంటాకమై. 59

పంచచామరము. "తపోబలంబుచే నదృశ్యత న్శరాళి నీదృశో
గ్రపాతము న్ఘటించునో? దురంతమాయఁ బన్ని మా
యపారసాధనోత్కరప్రయాణ మాపి క్రమ్మఱిం
చి పంపునాతపస్వి?" యంచు సేన బిట్టు భీతిలెన్. 60

ఉ. కాక "తపస్వి సాధు"వని "గౌరవనీయుఁ" డటంచు భక్తిపై
బోకఁ "దదుగ్రకోపమున శూన్యత నొందమె?"యంచు భీతియుఁ
బ్రాకఁగ మాప్రయుక్తశరవర్గమె మాపయి నిట్లు దూఁకునో?
లేక మహాబ్ధిభంగములలీల నొకం డిటు లేయఁజాలునే?. 61

గీ. "జయ మెపుడుఁ గాంచు బాణవర్షంబు నెప్పు
డాఁపు భువనంబు లెల్ల సౌఖ్యంబు మరల
నెప్పు డొందునో" యని తదహీనసాయ
కాభిహతి నొచ్చి వగచు బోయలబలంబు. 62

సీ. క్రోధమున సామసాధ్యంబు కూలునట్లు
మదము రేఁగఁ బ్రియంబున్కి మాలునట్లు
దుర్విధిఁ బౌరుషంబులు తూలునట్లు
నరునిచే బోయబలమెల్ల నలిగిపోయె. 63

గీ. ఖరకరకరోష్ణతప్తోదకములు క్రాఁగు
వడిని గుండ్రింపుదిరుగుడువడువిధమున
నరునిఖరశరనికరసంతప్తశైవ
బలము లచ్చటఁ గలగుండువడియె మిగుల. 64

క. ఆమంద వదలి జయుల
శ్రీమహిళ నయంబు భయముఁ జిందఁగఁ జేరెఁ
భూమండలంబు బాణ
స్తోమంబునఁ గప్పు గుడు [illegible]ఁ. 65

పదునేనవ సర్గము

—* పాఱిపోవుకిరాతులకు సేనానియుపదేశము *—

గీ. పిదప నట నటదుగ్రేషుభీషణమున
మునిఁగి మునిగితి భూతము ల్గొనియె వణఁకు
నడలి నడలిన తడఁబడ బడుగుసేన
లాన లానక వకనక నరిగె సురిగి. 1

ఆ. భయము సంభ్రమంబుఁ బ్రాణభీతియు రేఁగఁ
బాఱ మూఁక లచటిపతిని గనక
గడ్డముష్పు లడ్డకత్తెరలై మూఁగఁ
దత్తఱింప కెట్లు తాళు మనము. 2

గీ. ఆశ లడుగంట మునికోల లంటి గెంట
గెంటసము లింక సేన లేగెం గడంక
డంకతన మీఁగువారిపైఁ గింక లేగ
లేగడును జాలి నరుఁడు పాలించె నోలి. 3

చ. అలఁతులు మూర్ఖులై యెదుర, నాదుడుకున్నరి దిగ్గమాత్రకే
నిలుతురు పోర శ్రేష్ఠు, లతినిష్ఠురకోపముఁ జూపఁబోరు, వా
రలకు వినోదమా నది భరం బగుకార్యము కాదు గాన, దీ
ను లయినశత్రులన్ గడు నను గ్రహమూనుటె దారి వారికిన్. 4

శా. ఆయాకారము భీకరం బొకట వి ల్లంబు ల్మహోంట న్నిశా
తాయగఖడ్గ మికొక్కచో మెఱయ యానాయానరూపాజిచా
రాయాసంబుల కౌక్యదైవబల మత్యంతంబుగాఁ గార్తికే
యాయోగచ్ఛిదదర్పుఁడై నరుఁడు జన్యంబందు శోభిల్లెడిన్. 5

గీ. జడుపుఁ దడఁబాటుచేఁ దోడిఁబడుచు నుఱుకు
బోయకుందలవెంబడి నొప్పుపార్థుఁ
డల్లనల్లన, నెందు మహాత్ము లవయు
వారి నవయించుమక్కువ న్నదరుగాదె. 6

ఆ. ఓడి పాఱుసేన కొక్కింత ఖిన్నుఁడై
మేను సగము మలపి మేలమిసఁగ
స్థిరయశోధనుండు సేనాని యాయగ్ర
భాగమందు నిలిచి పలికె నిట్లు. 7

గీ. "పోకుఁ డాఁగుఁడు డాఁగుడు పోలుపనియె?
యాటకద కదనంబు మీ కందఱకును
సోఁకుసోఁకులమూఁకఁ జీకాకుపఱచు
నసమ మస మఱి గణము లెట్లగుదు రింక. 8

చ. మగతన మింకిపో బయిసిమాలి వృథా పరువెత్తుమి మ్మిసీ!
నగియెదు మీరు తాల్చినకనద్ఘనఖడ్గము లుగ్రరశ్మిమం
తగతుల నిమ్మడిన్ దళుకునన్ మెఱుమిట్లిడు కాంతు లీనుచుం
దగవె యచేతనంబులకుఁ దక్కువమై చెడి పాఱిపోవఁగన్. 9

ఉ. మ్రోఁగుశరంబు నాటుకొనఁ బోటరి పోటరి గుల్మపాళులన్
దాఁగునరణ్యసత్త్వములదారుల దారులఁబట్టి పాఱ నే
లాగునఁ దీఱు నంగవికలం బనలం బనఁ జిత్త మేర్చుదు
ర్యోగము దుర్యశంబు? వినరో! కనరో! కన రొప్పు దేఱనో?. 10

చ. తొలఁగని యేమహాపద యెదుర్కొనె నీగతి సాహసించి మీ
రలు పరుగెత్తఁ? గీర్తిపస వ్రాలుట గొప్పతనంబు డిందుటల్,
పలుచనమాట, త్వాదృశులబాటయె? నిల్వుఁడు నిబ్బరించుకొం
డు, లులితగౌరవంబును గొనుం డరి నోర్చి కలంచి క్రమ్మఱన్. 11

చ. ◆ అసురుఁడు కాఁడు నాగపతియైనను గాఁ డాకకొండయంతరా
క్షసుఁడును గాఁడు నూత్నతరసాహసుఁడౌ ధరణీశుఁ డైనరా
జసుఁడును గాఁడె! రజ్జువు భుజంగముగా భ్రమఁ గాంచినట్లు సా
ధ్వసమున గచ్చువి చ్చగుచుఁ బాఱఁగ నేమి మునింగె మీకిటన్.

ఉ. మెల్లఁగ మెల్లతోఁ బసుల మీటుకృషీవలుపోల్కి వాని యం
బల్లన నూఁపుచున్ వెనుకయై యరుదేఁ ద్రిపవీడి పాఱు మీ

గోమూత్రికాబంధము

కం. ◆ ఉరగుఁడో! దైత్యుఁడొకో! చిర । తరదనుజుఁడొకో యజేయధరణీవరదో
స్వరుఁడొకొ నిత్యుఁడొకో!పర । హరమనుజుఁడో! పాయు కేయు నరయన్ వలదో!

రల్లరిపాలు కారె! పసులైరి గణాధిపులంచు లోకమం
దల్లుకొనంగ శక్యమగునా! తలయెత్తఁగ మీకు నవ్వలన్. 13
ఉ. హీనుల గెల్వఁ బ్రజ్ఞయగునే? గెలువంబడఁ బెంపె? పోరిటు
లాని లగెత్తుకంటె నధమస్థితి కల్గునె యట్టిచోట? సే
నానియు నేత యోడిరొకొ? నల్గి కృశించెను వైరి? మల్లుఁడో
సైనికులార! నల్దెసల జానటి పాఱుట వీరధర్మమే? 14
గీ. బ్రతికి చెడుకంటెఁ దగుఁ జెడి బ్రతుక నెందుఁ
గుణవిహీనుండె మేల్భ్రష్టగుణునికంటెఁ
బొదవుత్తా లూఁడిపోయినభూషకంటె
వట్టిబంగరునగ చెన్నుపట్టు కాదె. 15
చ. ♦ వడిగలతేర్లొ? ధారఁగొనువాజులొ? ఘీంకృతిసేయునేన్గులో?
తొడరుపదాతులో? వెఱచి త్రోవలు పట్టఁగ నేమిపోఁకె? నా
కఁడు బడుగున్నతపస్వి, పురిగట్టినకండలజోదు లయ్యుఁ బో
టుడుగుచు నిట్లు వెన్నిడునయోగ్యత మీ రొకరింత యెంచరే!
చ ఖరకరునెండవేడి నుదకం బివురన్ దిగదాఁటరాని పె
న్వరద హ్రదంబుచె న్నుడుగుపోలిక వైరిపరాక్రమంబుచే
సురిగినపౌరుషంబున మసుంగిడుదుర్యశ మబ్బ నెట్టిము
ష్కరజనులైన నేవపడఁగా విడఁగాఁ జెడుగూనదే మిమున్. 17
గీ. వేత్రిశాకకుజాగ్రంబు విమతదుర్గ
మంబు నగమని దశదిగ్గయంబుఁ గొనఁగ
నేగుచుంటిరె? దివి దితిజేంద్రకోటి
మీటుమీ కిది భరమె? వనాటులార! 18
ఉ. కావఁగ నేరు లేరని పొకాలుదు మందురె? యెందు సువ్రత
శ్రీ విడు పెండ్లమున్ మగఁడురీతిఁ జమూపతి కొండగట్టుగా

♦ గాయత్రీచ్ఛందోవృత్తము. తేరులఁ దేజుల। గొరులఁ గాలురు।
తేరుల ? తేజుల ? । గొరుల ? కాల్వుర ?
అనఁగా, తేరులఁ దేరుల ? = అదరురథములా ?, తేజులఁ దేజుల ?=ప్రతాపవంతము లగుగుఱ్ఱములా ?, గొరులగొరుల ?=కపటము గలయేనుఁగులా ? కాలురు కాల్వుర ?=కాళులు శ్రేష్ఠము లగు కాల్బలములా ?

మీవెఱ లెల్లఁ బాపి విధి మీఱుట లెంచక రక్షఁగూర్పఁ దా
నై విడిసెన్గదా ! యెఱుఁగరా ? తదమేయధురంధరత్వముల్. 19

శా. ఓహో ! యూధపులార ! మంథనగమ ట్లుగ్రారివారాసుల౯
బాహుప్రౌఢిఁ గలంపరో ! పగతుఱ న్భగింపరో నేర్పున౯ ?
భీషవెట్టఁగ ఘోరతం దవులరో? పృథ్వీశు సేవింపరో ?
వ్యాహారంబుల, రక్ష, నాదృతిని, ధార్ష్ట్యంబందుఁ బేర్గాంచరో?20

చ. దివిజుల మించుమీయెదుట దీటె నరుం డొకఁ? డేటి కెన్నఁడు౯
దవులనిజంబు పోఁకె మిము? దర్పముపెం పభిమాన మిట్లు చూ
ఱవిడుచు టేల? మీగుణపరంపర లెం దరిగె౯? జుగుప్సితం
బవుగతిగాఁ బలాయనము నందికొన౯ మది సిగ్గు గల్గదే ? 21

చ. అమరులె కారె; వైరిఁ గనరా? భయ మింతయులేక శాతఖ
డ్గము వరియించి తేజమునఁ గగ్గక దివ్యతరాజిరంగభా
రము వహియించి యెట్లు నికరంపుజయంబున నున్నవాఁడొ! మీ
యమరిక యట్టు లుండవలదా! వెస దానిని మించకుండిన౯. 22

ఆ. పోరుటంగి వెలుఁగ భూరితేజంబుచే
నురము పొంగు లెగసి యొప్పఁ జిలుక
కఱకువాఁడికత్తి కదను ద్రొక్కఁగఁ గాళు
లూఁది నిలిచెఁ గనుఁడి యుద్ధభూమి. 23

చ. తలఁపున లేదె మీరు మును దారుణయుద్ధముల౯ రథంబు దా
రులు చెడ గుఱ్ఱము ల్పడఁ గరు ల్గిరులట్టులు మ్రొగ్గి నెత్తురే
ఱుల వెలిగ్రక్కఁ జూపినయరుంతుదశస్త్రకళాకలాప మా
చలము బలంబు జ్ఞప్తిఁగొని శాత్రవు నొంచుఁడు కాంచుఁ డున్నతి౯.

ఉ. అమ్ములఁ గ్రమ్మి క్రుమ్మి యుపహాస్యము లాడుచు దొమ్మిఁ జిమ్మి పే౯
రొమ్ములఁ దాఁకి దూఁకి సురరోధకుల౯ జవపోఁకి యేకి ధై
ర్యమ్ములఁ జించి నొంచి భువనాళులఁ గీరితి మించునంచు నా
డెమ్మును మంతునింత ప్రకటింపరె పెంపరె మీప్రసిద్ధతల్. 25

చ. మఱచితిరెట్లు మీరు రణమధ్యముల౯ దొలి వైరికంఠముల్
దఱుగఁ జలించు మొండెముల దండడికి న్బెదరొంది తత్తడుల్

పఱచుచు రౌతుల న్దలివిఁ బాయఁగ నేలకు ద్రొబ్బి మారుతుం
డుఱుక ధ్వనించురి త్తదానవహారునఁ గ్రిమ్మతి డాసి చచ్చుటల్.

ఉ. విస్మృతిసోఁకనే కదనభీరువులేని విరోధిసేనలన్
విస్మయమొక్క నక్కుపాలివీకున దాఁకఁగఁబోరు బొబ్బలన్
సుస్మితి హేలగా మునుపు చూపినమీజగడంబుడంబు, శ
తుస్మయవృద్ధిగాదె చెడి త్రోవల డొంకలఁ బట్ట మీరిటన్. 27

ఉ. ఉగ్రితరాసురాహవపయోనిధుల న్బహుశాస్త్రశస్త్రవా
తగ్రథితాయతప్రశయదర్పితమేఘసమూహవర్షధా
రాగ్రముల న్బ్రతాపమహిమాంచితసుస్థిరయుద్ధబద్ధనా
కాగ్రిమదివ్యకీర్త్యతిశయం బిటు లారడిపుత్తురే యిటన్? 28

చ. అని కులగౌరవంబుపస, వ్యక్తులపూర్వవిశేషపౌరుషం
బును, జనతాపహాస్యముఁ, బ్రభుప్రియభంగము జూపి చెప్పస్కం
దునిపురికొల్పుమాటలకు నొవ్వక చివ్వకు మళ్ళ కార్తితెం
పునఁ బరువెత్తుమూఁకభయము ల్చిఱిన వ్వాగుపన్ హారుం డటన్.

చ. మునిశరదావవహ్నిపరిభూతిఁ దపించి త్రివర్గృశించి తో
టురిన వెను చూపిపాఱు ననిరుద్ధుల కుత్సవకృత్సుధాభిషే
చన మన శంకరుం డనియె "జంకెడఁ బాయుఁడు, పాఱిపోకుఁ"డన్
ఘనజలదస్వనాధికవికస్వరసుస్వరధీరవాక్యమున్. 30

గీ. సెలలబాధయు, నోడినసిగ్గు, సెలలఁ
దఱుముఁ దఱుచుగఁ జాళిచిత్తములఁ దఱుము
సమయమున భీతిగదిరి వాక్సమితిసమయ
శంకరోక్తి యడంచె నా జంకు శంక. 31

గీ. పరశరాంభోధి దుస్తరభంగిఁ గవియఁ
దేలి మునుఁగుచు మునుఁగుచుం దేలుగణము
లవలిగట్టనఁ బొల్చినహరునిఁ జేరి
ప్రాణభయ మేగ భక్తిం బ్రపత్తి మనిరి. 32

ఉ. ముంగలిప్రొద్దుచే వెనుకఁబొల్చెడినీడను వృత్తమట్లు దీ
ప్తాంగుఁడు శంకరుం డభయహస్త మొసంగి పిఱిందిసైనసే

నాంగము లొప్పమీఱ సమరావని దుర్ముఖుఁ, డయ్యె నాశ్రితుల్
మంగళకృత్కృతజ్ఞతల మాటికి గీతములన్ స్తుతింపఁగన్. 33

—♦ శంకరార్జునుల శరయుద్ధము ♦—

చ. రణితపినాకుఁడై ప్రళయరౌద్రిత నర్జునుపై ననేకమా
ర్గణముల నేయఁ జేయు నెడఁ గల్గిన ఘోరరవంబు లోకమా
రణపరతంత్రశక్రకుధరస్ఫుటనస్వనమట్లు రేఁగ ది
గ్గణమట ఘూర్ణిలెన్ బహుళఘుర్ఘురినాదము లుప్పతిల్లఁగన్. 34

గీ. విజయవిశ్వేశభీమసంవిత్క్రియంబుఁ
జిత్రసంస్థాచలాకృతిస్థిరత దరిసి
ప్రమథగణములు విడ్డూర మమరఁ గనిరి
చిత్రసంస్థాచలాకృతిస్థిరత దరిసి. 35

గీ. కడిఁదిజతనంబునల వాటు గలుగుకతన
వింటిమొనగాఁడు వెడబేసికంటివాఁడు
కత్త్రిములుకుల బారు కంగారుపఱిచె
గడుసుటంపజడిన్ బడిన్ బడి నడర్చి. 36

గీ. సాయకంబులఁ బ్రాణావసాయకములఁ
బాపఁదాల్పురణక్రియన్బాపఁదాల్చె
శిక్షచేతను ఘనరణశిక్షచేత
నర్జునుం డాజికిరిశోభార్జునుండు. 37

గీ. చూచి చొచ్చి చేరి రేచి చిచ్చై చార
చారురుచి రచించి చీరి చీరి
రాచచర్చ చెంచ! రారోరి రారంచు
రాచె రచ్చ చెచ్చెరన్ జరించి. 38

మ. నెఱి గోరోజనమార్వ్విధూనపటుగాండీవప్రచండత్వరన్
శరసంధానవిమోక్షణాంతరపథిన్ శంపానురూపాభ చే
కుఱ బీభత్సుఁడు విక్రమింపఁ బ్రళయార్కుం డుల్కతో నొప్పనా
ప్పు రహిన్దత్కళ వెల్గె నప్పగిదిచొప్పన్ వైరు లగ్గింపఁగన్. 39

చ. నిబిడవినీలనీరదఘృణిప్రచయంబులు సూర్యభానుజా
లబహుళకాంతిగౌరవముల న్మసుఁగొంది తిరోహితంబులౌ
సొబగు ఘటిల్లె న త్తఱిని శూలి నిగుడ్చు శిలీముఖాళిపై
గబగబఁ బార్థఘోరవిశిఖంబులు దూఁకి యడంచి కప్పినన్. 40

గీ. సాంద్రశరవృష్టి విజయుండు సవిత్రుపథము
మఱుఁగువడఁజేయ ముక్కంటి మహితబాణ
పటలములఁ దన్నిరోధంబుఁ బాపె; సూర్యుఁ
డాత్మకిరణాళి హిమముఁ బోనడఁచురీతి. 41

ఆ. కరము నభయదములఁ బరిపంథిభీప్రద
ప్రదరముల మయూరరమ్యపక్ష
పక్షకముల హరుఁడు పరుఁ జంపఁ, డనిఁ గడు
గడుసుటడరు విడఁడు కనికరమున. 42

చతుర్థపదగోపనము :-

ఆ. మెఱుఁగుపురులఁ గరము మేలిమి కోలల
బార్గ మేయరవము పాటిలంగఁ
జెవులు పగులఁ దఱచుఁ జెంద రోదసి నిండు
మెఱుపుగముల మేటివఱద నిండు. 43

కందద్వయగర్భితచంపకమాలిక.

చ. ♦ గడుసరిగాఁగ శంకరుఁ డఖండరవం బడరంగ నచ్చటన్
ముడినరుదార బాణముల ముంప రహిన్ దనశస్త్రచండిమల్
జెడ జుఱుకున్ ఘటిల్ల నవశత్వర నొందక డిల్లవోక తాఁ
గడుదురుసున్ వహించి సమకట్టె రణంబున కాయతార్భటిన్. 44

గర్భితకందద్వయము.

కం. సరిగాఁగ శంకరుఁ డఖం । డరవం బడరంగ నచ్చట న్ముడి నరుఁ దా
నరుదార బాణముల ముం । పరహిన్ దనశస్త్రచండిమల్ చెడజుఱుకున్.

కం. జుఱుకున్ ఘటిల్ల నవశ । త్వర నొందక డిల్లవోక తాఁ గడుదురుసున్
దురుసున్ వహించి సమక । ట్టె రణంబున కాయతార్భటిన్ గడుసరిగా. 44

అర్థత్రయవాచీ.

గీ. అతఁడు జగదీశరణయుక్తుఁడై సుధాసి
తుండునై హరికాంతుఁడై దండి మెఱయ
దానవర్షికృతాశంసుఁడై నకతన
నాగరాజసమప్రభ స్వనరె నచట. 45

చ. జతనము వమ్మగాఁగఁ దనశస్త్రచయం బొకబోయవానిచేఁ
బ్రతిహతి నొంద మున్మర మవార్యమునై మది రేఁగురోష ము
ద్ధతి సకలాంగకంబుల బయల్పడె నిస్తులదావపావకా
యతకళఁ బార్థునింద్రియములం దభినూత్నరుచుల్ ఘటించుచున్.

నిరోష్ఠ్యము.

గీ. అధికగోత్రకాంతుల నన్ని దెసల
నినుచుచున్ రాగిజడలతో నిలుచునరుఁడు
కాలునోమధికాగ్నిశిఖల్ చెలంగఁ
దనరునగరాజు చెన్నునఁ దారసిల్లె. 47

ఉ. కాండపరంపర ల్హతముగాఁగ సహస్రముగాఁగఁ గ్రీడి మా
ర్తాండకరంబులట్లు జవదర్పముల న్నిగిడింప సాంబుఁ డు
ద్దండత నన్నిటి న్ప్రతిహతంబులఁ జేసి యమూరకంబులై
యుండియు ఘోరమూర్తులయి యొప్పుఘనాంబరపాళి నించినన్.

చ. ప్రళయనిదాఘచండతరభానుసహస్రముఖాగ్నిదీప్తులన్
దళముగఁ బైఁబడన్ దొడరుదర్పకహారిఖరేషువృష్టికిన్
గళవళ మొంద కాఁపుకడఁక న్విజయుం డడరించె నం దన
ర్గళశితసాయకాంబుదపరంపర ధారుణి మూఁతఁ జెందఁగన్. 49

గీ. ఘనతరార్జునబాణపూగములఁ బిదప
శివకళాసారవాణముల్ చీలఁబాఱ
ఘనతరార్జునబాణపూగములఁ బిదప
శివకళాసారభాణముల్ చీలఁబాఱె. 50

ఉ. ఈగతిఁ దివ్రపాతము లనేకములు న్మహిమాంచితంబులై
మూఁగుకిరాతనాథునియమోఘశరౌఘముల న్జలాచల

శ్రీఁ గొని యేగఁగఁ జేయువశిచెన్నున నన్నరుఁ డందు నెందుఁ దా
నై గడితంబుగాఁ గొలిచె నర్బుదముల్ మునిరాట్స్వయూథముల్.

గీ. మన విశాసత జగతీశమార్గణములు
మనె విశాసత జగతీశమార్గణములు
మన విశాసత జగతీశమార్గణములు
మనె విశాసత జగతీశమార్గణములు. 52

మ. శివశౌర్యాతిశయంబుచేత జయలక్ష్మీవాంఛ రెట్టింపఁ బా
ర్థివసూనుండు ప్రకోపితోగ్రబలుఁడై దీపింప రుద్రాంశవాఁ
డవుమర్మంబు నెఱింగియున్న మునులే నాశ్చర్యరోమాంచవి
ప్లవసమ్మోహితులైరి యన్యులగతుల్ వ్యాఖ్యింగ నేలా యిఁకన్.

పదునాఱవ సర్గము.

— అర్జున విషాదము —

ఉ. " వాడిమగంటిమి న్నెఱపివాఁఱఁగనీయక సాధ్యసంగర
క్రీడ నజేయుఁడం దొడరుఁ గ్లిష్టచరిత్రుఁడు పైకిఁ జూడఁగా
వీఁడొకచెంచు చుంచు హరివీర్య మెదుర్చుట యబ్బె" నంచు నా
కీడి రుపాద్భుతాహతులఁ గ్రిందును మీఁ దవుచుండె నచ్చటన్. 1

ఉ. "ఘీం"కృతిఁ, బీనహస్తములు గిట్టనుచుండ నకాలమృత్యుదం
ష్ట్రాంకకరోరదంతసహితాయతకుంభము లూఁగ ఘోరగం
డాంకమదప్రవాహము లనర్గళతం బ్రవహింప యుద్ధవీ
రాంకుశచోదితాద్రిసమహస్తులు రా వసరైతి నేటికో ! 2

మ. ధ్వజరత్నంబు లినాభలన్ గుదుసుఁ జెందన్ మింట భిన్నప్రభా
వ్రజమున్ గా లిఖియింప ఘంటికలుఁ జిత్రధ్వానము ల్సేయ నే
మిజరావంబులు నీరదధ్వనులమేల్మిన్ మీఱఁగా ధారుణీ
రజముల్ రేఁగ మహారథౌఘములునున్ రా వేల యిల్లైతినో ! 3

శా. కుంతశ్రేణులె యూర్మిమాలికలుగా గొబ్బిళ్ళుగా నాడుచున్
గంతుల్వారెడి శుభ్రపుచ్ఛములె ఫేనశ్రీలుగా హేమతే
యంతం బొందనిహోర్లుగాఁ బటుతురంగానీకపాథోధి ది
క్సంతానంబులఁ బొర్లు దుద్ధతి నశక్తత్వంబు నా కేటికో! 4

ఉ. "చచ్చెదు చచ్చె" దంచుఁ బెలుచ న్బెడబొబ్బలు రేఁగ ఖడ్గముల్
గచ్చులఁ గచ్ఛలన్ బహుళకంపములో నరియూథపుల్ పరున్
మెచ్చక త్రిప్పుచుం గదుర మీటుల నొందిన భాను తేజముల్
విచ్చినకత్తులై చదల లేవవు నా కలు పేల పోఁకెనో. 5

చ. క్రమముగఁ గాఱుధూమములు గ్రమ్మఁగ నంతకఘోరసాంద్రసం
తమససమాననైల్యము లెసంగ రథాంగకరీఘటాతురం
గమఖురనున్నభూరజము గ్రాలదు దట్టముగాఁగఁ జుట్టు న
ర్యమపటుదీప్తి మాటువడ, హా! చనె సత్తువ యేల నా కిటుల్! 6

శా. వీర్యోద్దీపితుల న్వరించుతమి నుర్విం జేరుస్వర్గామినీ
కార్యంబు ల్పెడఁగాఁ బ్రదోషకళల న్గావింపుచు న్నిష్ఠురా
వార్యాక్రాంతిని నేత్రరోధకరజోవష్టంభసంరంభముల్
మార్యావేశత రాసభప్రభలతో మారోఁగు జం కేటికో ! 7

మ. కరిఘీంకారములా ? భటేంద్రపటుసంఘుష్టోత్థభేరీమహా
త్తరభాంకారములా ? రణాశ్వద్రుతసాంద్రప్రోథదీర్ఘీకృతో
ద్ధురహేంకారములా ? రథాంగవికటోద్భూతోగ్రమాద్యద్ఘుర
ట్టరటాత్కారములా ? వినంబడవు జాడ్యం బేల న న్సోఁకెనో !

ఉ. పౌరుషవంతులై యశము వాంఛల రేఁగి విరోధిబాణము
ల్సారెకుఁ బేరురంబు వికలంబుగ దూఁట నసడ్డఁజేసి శౌ
ర్యారభటి న్రణాంతరశయానత నొందినవీరులన్ ఘనా
కారఘటల్ హిమాంబుకణికాతతిఁ దేర్పఁగ రావు పైఁబయిన్. 9

శా. ఈషచ్ఛన్నములై యసృఙ్మయనదీహేవాకమై పెంపఁ బ్ర
త్యూషాఢన్ ధ్వజినీపకంబునడుమ న్దాఁగాడు మేఘాళి కు
న్మేషం బింతయు రాదు పంకమునకు న్గీలాలసంప్రాప్తిన
ట్లీషాద్గుణ్యవిహీనదైన్యగతి నా కేలా ఘటిల్లన్వలెన్ ! 10

ఉ. సాహసమ త్తరాద్రిగజశాతయమాయుధదంతపంక్తిపై
నోహట మూనకే చని తదుగ్రహతి న్దివి కేగువీరస
న్నాహము గౌరవించు, సురనారులకల్పకపుష్పమాలలు
త్సాహము రేఁగఁ బైఁబడవు సాధ్వస మేచెడి నన్ను నేటికో! 11

మ. కరితుండోజ్ఝితనీరశీకరఘనౌఘంబందు మాస్ట్రిలబం
ధురవర్మంబులఁ జిత్రరత్నవితతుల్ దోఁపింప వర్కత్విషా
ర్ఘురుల న్నక్రధనుఃపరంపరలు, నిస్సారత్వ మి ట్లేల నగ్
గరముల్ బైకొనుచుండు హేతు వొకఁడు న్గానంగరా దద్దిరా! 12

చ. మొలిచినఱెక్కల న్దనువు పొంగఁగ మేటిధరాధరేశ్వరుం
డలవుజలంబు రేఁగ విపులాంబుధి దూఁకి కలంచునట్టు లి
ట్టలపురయంబున న్బెనుకడంక విరోధిమదేభ మేచి సే
నలఁ గలగుండుసేయ నగునాదము లించుక లే వ వెచ్చటన్. 13

ఉ. పావనమానసత్వరలఁ బాఱురథంబులతో మహారథుల్
దీవరమూని సంగరపథిన్ గతివారణరీతి వారణ
గ్రీవకరాదిఖండనగరిష్ఠత మించుటగూడ లేదహా!
స్థావిర మెత్తినట్లు పలుచంబడెఁ బౌరుష మేల నా కిటన్! 14

ఉ. పాపటకల్వచేరు, విడఁబాఱినపెన్ దలకట్టుఁగా, మృతుం
డౌపతి వక్షమందుఁ బదునాలివిధంబునఁ బింఛపృష్ఠసం
దీపితతోమరం బురము నెక్కొన హాస్తిపకుండు భూమిపై
నేపఱఁ గూలఁ గల్గ దిది యెక్కడి చాలమి సోఁకె నా కిటన్. 15

శా. కల్పాంతప్రళయాహతిన్ బహుళసంఖ్య ల్గాఁగ వీర్యాధికుల్
పొల్పుం బాసి నశించుచో గ్రసనసంభూతత్వర న్ఘోరసం
కల్పం బూని ముఖంబు విచ్చుకొననాల్కల్సాఁచుమృత్యుక్రియా
శిల్పం బిచ్చట లేనె లే దురక తోఁచెన్ శ్రాంతి నా కేటికో! 16

ఉ. సంద్రము లేర్లు దాఁటి కలుచం దనముంగిటికాల్వఁ బద్దటుల్
రుంద్రబలప్రభన్ గురువిరోధిధరాధరశేఖరాళి ని
స్తంద్రత గెల్చి హీనరణధారుణి బోయకు లొంగనుంటి హా!
చంద్రునివెన్నెలల్ మలపెఁ జండరవిప్రభ నేమిచిత్రమో! 17

చ. ఇది పెనుమాయయేమొ! చలియించెనొ నామది! నాబలంబు సం
పద చెడెనొక్కొ! తొంటివలె పార్థుఁడఁగానొకొ నేను! శత్రుభీ
ప్రదవరగాండివాంబకపరంపర లెప్పటిశక్తి మాని యి
య్యదనున నీకిరాతుదెస హా! హతధైర్యము లయ్యె నేటికో! 18

ఉ. ఎక్కడిబోయరా జితఁ డహీనగుణారవపూర్తి నీసుగో
పొక్కట రేఁగ నేఁచి పురుషోత్తమమధ్యమ మైనరోదసిన్
ఫక్కున రెండు చేసెడిని బైకగు వేషము వేషమాత్రమా
నిక్కము చేష్ట లంబుకళనిగ్గులు గూఢము లెంచిచూడఁగన్. 19

క. దూయుట కూర్చుట యేయుట
లేమెడఁ దోఁపక ధ్వనించు నెపుడు ధనువుమౌ
పాయుతమముక్త మారా
రా! యీతఁడ బోయ కాఁడు నలవడఁ గలదే? 20

ఉ. నవ్యమయూరపింఛపరిణద్ధము కొండియ సంచలింప దా
జివ్యసనప్రయాసమునఁ జెమ్మట లెత్తువు సొక్కు నిక్క దా
స్వవ్యవహారము ల్మలయుహాసము వాయ వొకప్పుడేని సం
స్త్రవ్యముగాఁ బ్రసాదసమ జాల్గాముఁ జంద్రకిరీటునందటుల్. 21

మ. రణభేదానుగతిప్రచారగురుసంరంభంబులం దంగముల్
వణఁకుం జెందక పొంగుల న్మలయు సంపాతాదిసంశుద్ధి మా
ర్గణమోక్షంబు చలాచలంబు లగులక్ష్యప్రాప్తిఁ దుల్యం బస
ద్గుణుఁడో నీచకిరాటుఁడైనఁ గనునొక్కొ నేరు పీనైఖరిన్! 22

ఉ. సం దొకయింత వైరిసరసన్నిగుడ న్గుణితించి మించునే,
ర్పొందు స్వకీయరంధ్రముల నేడ్తెఱఁ గాచునసాధ్యశక్తి, యీ
పొందునఁ గల్గనే గురునిపొంతను భీష్మునిచెంత బోయలన్
జెందునె! వట్టిమాట, కడుఁజిత్రమమానుష మింత నిక్కమా. 23

శా. ఈయప్రాకృతు నాజిదుర్మదుని నిస్సీ! యంచుపేక్షింప కే
మాయింతు న్బరమాస్త్రయోగముల నిమ్మాయాస్వరూపం బలన్
దాయన్ రోగసమాను నల్పునయిన న్దండింపకున్నన్ న్మహా
పాయం బౌఁ దుదిఁ; జిన్నపామయినఁ జంపం బెద్దబాఁకే తగున్. 24

—♦ శంకరార్జునుల దివ్యాస్త్రయుద్ధము ♦—

మహాస్రగ్ధర.

అనుచుం దోఁపూని పార్థుం డచలబలుఁడు సాంద్రాభ్రసంఛన్నరాత్రి
ఘ్నసనీరంధ్రాంధకారోగ్రత నెఱపుక్రియన్ గాఢసంకృష్టమార్గన్
బనిచెం బ్రత్యర్థికోటుల్ భయమున బెదరం బాఱఁబ్రస్వాపనాస్త్రం
బనివార్యారంభవేగం బడర గిరులు నూటాడ దిగ్దంతు లోడన్. 25

మత్తకోకిల. కాఱుచీఁకటి కానసంబులఁ గప్పి రూపడఁగించునా
తీరుగ న్గణకోటితో శివతిగ్మరశ్ములు మాయఁగన్
ఘోరదావమహాగ్నిధూమ మొకో యనంగ మహీరస
స్ఫారనీలిమహాంగుతో నటఁ బర్వె నస్త్రమహోద్ధతల్. 26

ఉ. పండితుఁ డైనవాగ్మి తొలిపట్టునఁ బోధత వెల్లడింప నా
దండికి ముగ్ధమైనసభ దారి నటం బ్రథమోత్సుకోగ్రమై
చండతఁ జూపునస్త్ర మవశత్వముఁ గూర్ప విరోధిసైన్యముల్
కొండొకచింత మాని కనుగూర్కుల నిద్ర మునింగె బిట్టుగన్. 27

ఉ. ఉత్తమవంశసంభవత నొప్పుగురుస్థిరవృత్తి, సంగతా
పత్తిఁ బరీక్ష గాఁగి నయపారము సారము గన్నకొన్నివిం
డ్లత్తఱిమిత్రపోల్కి వెస నాడుకొనెం దగునూఁత నిచ్చి య
స్త్రోత్తవిమోహలై యొఱుఁగునట్టిలు నట్టిరు లుట్టితొట్టఁగన్. 28

గీ. కృషిముఖంబుల ఫలము లదృష్టహాతిని
జేతికిన్ రానిరీతి నాసితహయాస్త్ర
మెదురుకొనుకొన్నిధనువు లం దిలను బడియె
హాస్తముల వీడి యమునాన నందినటులు. 29

శా. ఆసేనన్ హతశేషధైర్యు లగువా రందిందుఁ దూఁగాడు చా
పాస న్దారుచు నడ్డమై తగులుభూజాళిప్రకాండంబులన్
బై సింకంగ నిజాంసభాగములు నొవ్వన్ గాఁగిలి న్బొంది యా
గాసిం జేతులు జార్చి రున్మదకరుల్గాఁ గన్ను లల్లార్చుచున్. 30

మ. నిజరూపంబున శంకరుం డమరుచో నీకేజవిద్వేషి యుం
డు జటాజూటపదాగ్రముం దపుడు కన్గోనయ్యె మానీంద్రు లె

ల్ల జయధ్వానముల న్నమస్కృతులఁ గోల్పంగాఁ బిశంగాభ మే
రుజచండార్కసమానదీప్తి దివి నారోహింపఁగా నుద్ధతిన్. 31
ఉ. తత్త్వ మవిద్యనుం బలెన తత్ప్రభ లంతకునంత కెక్కుడై
సత్త్వగుణప్రకర్షల దెస ల్వెలిఁగించుచు నర్జునాస్త్రసీ
లత్వ మడంచి మించె సకలప్రియంబులు వీడ వస్తుసం
విత్వము చేకుఱ న్సుఖ మమేయత నగ్గణకోటి రాజిలన్. 32
ఉ. వారిదపంక్తు లెల్లెడలఁ బాటలితంబులు గాఁగఁ బూర్వసం
ధ్యారమ సొంపుపెంపున వియత్తలమెల్ల నలంకరించుచున్
నీరజపాళి విప్పుగతి నిద్ధములైన తదీయకాంతు లం
దారభటి న్గణాక్షినివహంబుల విప్ప వికాస మొప్పఁగన్. 33
మ. గురుమేఘప్రతిసీరవాయు దశదిక్కుల్ జ్యోతుల న్నించువై
ఖరిఁ బ్రస్వాహన మంతరింప గణసంఘంబు ల్విజృంభించి స
త్వరత న్శస్త్రపరంపర ల్వదలి రాపత్త్యద్రిపై మింట మి
గ్గురులం జిమ్మెడి మేలుఁకట్టగుచు నెందు న్భ్రాంతి సంధిల్లఁగన్. 34
చ. భర మగు కాళరాత్రిచన బల్లున మిన్ను స్ఫురించె దిక్కులం
బరఁగెఁ బ్రసాద మర్కఖరభానుసహస్రములు న్స్ఫుటంబులై
వఱలె నవోత్సుకత్వమున వాసరలక్ష్మియు నైజదీప్తులం
దిరమయి యుద్ధరంగమున నించె ననేకమనోజ్ఞనృత్యముల్. 35
చ. తన యస్త్రాచలదుర్గరాజము పరస్థైర్యోరుదిగ్వారణో
గ్రనిపాతంబున భగ్నయత్నమయినం గంపింప కాసవ్యసా
చి నిజాభీలభుజాబలంబు వెలయ న్విఘ్నంబుగా వైరి బం
ధనముం గూర్పఁగఁ బంపె నర్బుదభుజంగక్రూరసారాస్త్రమున్. 36
చ. మెఱుపుతళుక్కులై కొనల మీటివిషాగ్నులు చింద జిహ్వలం
దరుదుగ నూర్ధ్వకోటులుగ నార్చు చట న్నఱిపోక దూఁకఁ ద
త్తఱమున బోయమూఁక పెడదారులఁ బట్టఁగ నడ్డగించుచున్
గిఱికొనె నస్త్రశక్తి యొసఁగించిన ఘోరభుజంగరాజముల్. 37
స్రగ్ధర. ఆశామత్తేభహస్తోగ్రాకృతులదనువ్యాపృతుల్ దూఁకు వారన్
బ్రాశస్త్యప్రౌఢనీలప్రకటమణివిభాభాసిభోగాళితో నా

కాశార్ణోరాశివేల్లద్ఘనభయదతరంగక్రమం బొప్ప సేనా
నాశోత్కర్షంబులొప్ప న్నలుదెసల మహానాగముల్ గ్రమ్మెవేరిన్.

చ. ఫణముల విప్పి క్రోధముల బల్మి బుసల్ చెలరేఁగ నాగరా
డ్గణములు, తీక్ష్ణహాలహాలగర్భితధూమ్రము లగ్నిపర్వతో
ల్బణజదవోరుధూమములభంగిగ, సాంద్రత మిన్నుముట్ట నా
క్షణమునఁ గ్రుంకునట్లు రవి సౌమ్యతఁ గ్రాఁకొని దర్శనీయుఁడై. 39

ఉ. దృష్టివిషంబు లుద్దవిడిఁ దీఱనియుల్కల నుల్కలట్లు లు
త్కృష్టవిషాగ్ను లక్షితతిఁ గ్రొళ్ళుగఁ గ్రక్కఁ బిశంగితంబులై
యష్టదిశ ల్సుఁత ప్రకనకాభల శోభలఁ గూర్చె సేన ప్రి
భ్రిష్టధృతి న్గలంగఁబడి ప్రాణభయంబున నుమ్మలింపఁగన్. 40

ఆ. రాకపోక లణఁగ రాణ నశింపఁ బె
న్చిచ్చుఁబొగలు నెందు నిగిడి మిగుల
ముట్టడింపఁబడినపట్టణం బన మిన్ను
భోగు లెగసి మూఁగపోలుపుఁ బాసె. 41

క. నాగాస్త్రమున విరోధి ప్ర
యోగించిన భేదమెల్ల నొకయింతటిలోఁ
బోఁగొట్టె వారుఁడు హేలయుఁ
గాఁగ గరుడమంత్రబలముకలిమి రణమునన్. 42

క. అనిమేషు లైన దివిజుల
కు నిమేషత్వంబు గదుముకొనఁగఁ దటిద్ధీ
పనములుగా గారుడప
త్త్రనములు దివినుండి సుందరత ఘటియించెన్. 43

లయగ్రాహి. ఎక్కుటయు డిగ్గుటయుఁ బ్రక్కకు గమించుట గ
బుక్కుమని వ్రాలుటయు నుక్కనను వేగం
బెక్కఁగ విచిత్రగతి నక్కడిఁదిపక్కిగము
లక్కడఁ జరింపఁ బురి నెక్కొనినగాలిన్
జిక్కొని కాఱడవిచక్కఁగలవృక్షములు
త్రుక్కుచెడుదూసరుల మక్కఁగొనినట్లై

రొక్కమొగి పెన్నడి గిరుక్కమనుచుం దిరిగి
పెక్కుసొగసు ల్గొలిపె నక్కజముగాఁగన్. 44

ఉ. భిన్నమనశ్శిలాప్రభలబిట్టుగ నొంచు వెలుంగు గుంపులన్
వెన్నదెస న్ముసుంగిడుచు విస్తృతవక్షముడీకు తాఁకున్
మున్నదలించుచుం జనెడిభూరిఖగంబులజాడ నింగియు
న్గ్రిన్నఁ బురోగతిం జనుటగా నటనొక్కవిచిత్ర మేర్పడెన్. 45

చ. కలుపొసఁగించు కెంపుసరికాఁదగుస్వర్ణసువర్ణపక్షదీ
ప్తులను దరీముఖప్రతతిఁ దోరముగాఁ జెడఁద్రావి సోఁకుకై
పులఁబలెఁ జాచలించె ఖగభూరిజవానిలఘూర్ణితోరుసా
నులసితమాహిమాచల మనోకహము ల్గగురుల్గఁ దోఁపఁగన్. 46

ఉ. మున్నను మిన్ను సాంధ్యసుమమానమదీప్తిఁ బిశంగశోభలం
జెన్నుఁగొన న్రవి న్మఱుఁగుఁజేసి వనంబులనెల్ల నీడలన్
బన్నఁ బులుంగుమూఁక రణపాంసులకు న్భుజగేంద్రసేనలన్
మన్నిగొనం బ్రడీనగరిమన్ డిగుచో నెఱఁదన్ని యేగుచోన్. 47

శా. ప్రాయశ్చిత్తవిధానము ల్సవనకర్మంబాదు దోషంబులన్
బాయం జేయుగతిన్ బ్రతాపబలసంపత్తేజులౌ నాఖగే
ద్దాయాదుల్ చలపట్టి ముట్టుకొన నిర్దాక్షిణ్యులై చెండఁబా
డై యాభోగిబలంబు చిత్రముగ మాయంబయ్యె నొక్కింతలోన్.

ఉ. సంచితపుణ్యకోట్లవరుసం దనఘోరభుజంగమాస్త్ర మా
చెంచుపరాక్రమంబు ఫలసిద్ధిఁగొన న్నశియించిపోవఁ గో
పించి కిరీటి మంత్రము జపించి నిరింధనవహ్నికంబు రౌ
ద్రాంచితతీవ్రమైనయనలాస్త్రముఁ జెచ్చెర నేసె నేసినన్. 49

శా. క్రిందం బ్రక్కలఁ బైన సాగుశిఖలే రెక్కొన్నజ్వాలై ఘనా
ళిం దట్టంగఁ గ్రమించు కేసరులపోల్కిన్ వహ్నిబృందంబు లం
దెందుం దామయి సర్వజీవహననోగ్రేచ్ఛన్ విజృంభించు రీ
తిం దన్మారణయుద్ధరోదసిని బర్వెన్ బిట్టఖర్వత్వరన్. 50

చ. ఎరగలిగా స్ఫులింగము లనేకము లుగ్రతఁ జంక్రమింప ను
ద్ధురగతి ధూమమేఘములు దొర్లుచు నింగికిఁ బొంగ భగ్గుభ

గ్గురవముల్ శిఖ లొప్పుడుగుకొత్తల భాస్కరుదీప్తి మించ నా
దురమున మేదురంపుఁ గళతో నకృశుండు కృశానుఁ డేఁచినన్.

లయగ్రాహి. నెట్టుసుడిగాలిరొద లుట్టికడ దట్టముగ
మట్టుకొని గట్టిపన నిట్టలపు వహ్నుల్
దొట్టుకొన బిట్టుగని నట్టనడిపట్టులను
దట్టులను మేల్మికళచుట్టుఁ బురికట్టన్
మెట్టు మినుముట్టుకొన గట్టులనఁగాగవను
పట్టులనఁగాఁ బ్రిహరితెట్టువ లనంగాఁ
బట్టణములో మణులగుట్టలో పలాశవన
పట్టములొ నా నచట మట్టుతెగి మీఱెన్. 52

గీ. ఎగసి కవిఋచిగురు తెగవన్నె సెగలచే
ఖజ్జలాభఁ దనరుకంధరములఁ
గ్రొఁగుజలము లుపరిగతి నేగఁ గ్రివ్వెపు
శారదాభ్రరుచుల సౌరుమీఱె. 53

ఉ. జ్వాలలు మిన్నుముట్ట రభసంబున నిట్టటు గుప్పఁ దాళజం
ఘాలత దూఁకి సర్వలయకాలభయంకరలీల నాలుకల్
గ్రోల ధరన్ గ్రసించుగతిగా ననలాస్త్రము ప్రజ్వలించుచోఁ
శూలి మహాంబుదప్రచయచోదకమా వరుణాస్త్ర మేసినన్. 54

ఉ. సప్తవలాహకంబు లట సప్తకులాద్రులమాద్రి రౌద్రి సం
శప్తకముద్రి నేచి బహుమానపురస్సరసావలత్తటి
త్ప్రాప్తి వినీలదేహముల నందము లెక్క నధోముఖంబులై
యప్తతిఁ గ్రమ్మరించె వియదాపగ నేలకు డించుపోలికన్. 55

ఉ. కాలుపెనంబుపైన నుదకంపుఁగణంబులు వ్రాలఁ జిట్పటల్
వ్రేలిచి ధుస్సుభుస్సనుచుఁ బిమ్మట నారెడిరీతి నుజ్జ్వల
జ్వాలలు తజ్జలాహతుల జ్యాస్ఫుటనధ్వనుల్ స్ఫురించి యా
పై లవణాబ్ధిరావములు పర్వఁ గ్రమంబుగ నంతరించుచోన్. 56

మ. తడిగట్టైలొప్పియిఁబెట్ట “ఝం”యనెడి నాదం బీచుచు న్నుర్వ్వచా
ళ్ళదర న్నెన్బగ శేపులీల నట దీప్తార్చిర్వితానంబులం
బడి ఫేనప్రభఁ “ఝంయ్యుచుం”యనురొద ల్వాఱన్ మహాధూమపు
న్దుడుముల్గా దివి కేగుభిన్నధవళాగ్ణోరాద్రిసంపాతముల్. 57

ఉ. పాండురపాటలప్రభల బంధురలీల స్వకేతుధూమము
ల్దండిగ శక్రచాపరుచుల న్వెలయింప విభావసుండు త
ద్ఖండనభూమి గంతు లిడుపట్టునఁ బైముసుఁగై దుకూలమొ
క్కండు తదుద్ధతి న్గదలికన్ గెరటాలుగఁ బొల్చునట్లుగన్. 58

చ. వఱదలహారొరుసన్ ధ్వనులు ప్రౌఢిమ నొందఁగ మాటిమాటికి
న్మెఱయుతటిద్వితానములు నిప్పువెలుంగుపస ల్ప్రవృద్ధులం
దొఱసెడి నట్లకాఁగఁ బెనుధూమము భ్రాంతిని గొల్పఁ బెచ్చుచి
చ్చుఱియు నజాండ మల్లుకొనునట్లట మీఱె మహేంద్రజాలముల్.

ఉ. పొంగుసముద్రభూరితరపుష్కలభంగములట్లు వారుణా
స్త్రాంగజలాభిపాతముల నైనప్రవాహము లుర్విఁ బాఱ నం
దింగలపుం గళత్కళలు హ్రీఁగొని ముచ్చముడుంగుచున్ గొనెన్
భంగురభిన్నవారిదలవంబులు సంధ్యలఁ గాంచుపోడుముల్. 60

మ. ఘనతేజస్వియు మూలశక్తులు చనంగాఁ గ్రమ్మఱ న్రేఁకు రె
క్కొనఁగా లేనివినాశమొందునటులే కూలంకషప్రౌఢిఁ దా
ట్టినచిచ్చుమ్ము లయాగ్నితుందుడుకుధాటి న్వాసి శుష్కించి మ
చ్చునకైనం బొడసూపన ట్లడఁగె నచ్చో వారుణాస్త్రార్భటిన్. 61

గీ. పిదప నసితాచలాభలఁ బొదలుమబ్బు
లెల్లఁ గృతకృత్యతన్ వేగ వెళ్ళినంత
పుటముఁ బెట్టినటు ల్మించి పొలిచె నింగి
ఫుల్లనీలోత్పలామలభూరిశోభ. 62

ఉ ఆతఱి సర్వసంగరనయజ్ఞుఁడు పార్థుఁ డరిజిఘాంసఁ బెం
ద్రై తగునస్త్రము ల్పఱప నన్నిటిఁ గాలగళుండు సుంతలోఁ
బాఁతఱఁజేసె హేలగ నభశ్చరు లచ్చెరువంది చూడఁగా
నీతివిధేయపౌరుషము నిష్ఠురదైవము నొంచురీతిగన్. 63

మ. రవిచే వేసఁగిఁ జెర్వుల న్నదుల నీరం బింకిపోఁ బృథ్వి మా
నవు లేబావులొ దార్వులో నెమకి దైన్యం బీఁగుచందంబుగా
శివమాహాత్మ్యముచేత నస్త్రకళ విచ్ఛిన్నత్వముం బొందఁ బాం
డవుఁ డుద్యద్భుజసారలక్ష్మిఁ దన కండం జేసె సన్నద్ధతన్. 64

పదునేడవ సర్గము

—* మరల శరయుద్ధము *—

ఉ. "ఆపద నుద్ధరింపఁగ సమర్థత యంతయుఁ బ్రాణమైత్రిఁ బ్రా
పౌ శరమాస్త్రసంతతి లయంబయిపోయెనె యయ్యొ! యెట్టు లేఁ
బాపుదు వీని" నంచు వెఱపాల్పడ 'కీధను విద్ధపౌరుషం
బేపున వెల్గఁ బోయఁ ద్రోకఁ డెంత" యటంచుఁ గిరీటి పొంగుచున్.

ఉ. లోనుడుకూనియు న్శిఖరి లోహితవర్ణము లేక ధూమముల్
పై నడయాడ గూఢ మగువహ్నిమహాచలమట్లు పోరుచే
నైన సముత్సుకత్వమున నాహవశౌండత యుమ్మడింప లో
నేనికలావు పొంగ మెయి నేయవశత్వము రానిధీరతన్. 2

మ. పరదుర్భేద్యనిజప్రతాపగతవిశ్వాసంబె మిత్రంబుగా
నరిశస్త్రాగతసంకటస్థితుల ధైర్యస్థైర్యశీలాదుల
న్బరమోత్కృష్టభుజాబలంబె తనకు న్బ్రాపంచు గంభీరసు
స్థిరుఁడై సంగరరంగశోభనకళ న్దీపింపఁ బార్థుం డటన్. 3

మ. "అభిమానాంచిత, సత్కులక్రమగతివ్యాపార, శుభ్రైందవ
ప్రభ, ప్రాగ్రాధిక, కీర్తికాంత, యొకచెంప న్నేనె వీక్షించుచుం
డ భటుం డేనియుఁగానిభిల్లున కరణ్యవ్యక్తికి న్వైరి కా
ర్తిభవిష్యం బఱ సంగృహీత యగు రెండేఁ గల్గఁగాఁబోలునే". 4

మ. అని చింతించుచుఁ దన్ను శాత్రవుని గృత్యంబు న్వితర్కించు న
ర్జునుఁ, డదీశ్వరు బద్ధమూలుని విశత్రు న్బ్రోథి నున్మాలితు

న్బొనరింప న్ద్రిపథాగతిం దొడరుచో మున్ హేలగా నీశుఁ డా
పిన నష్టోద్ధత గంగరీతి, సమరోర్వి న్నిల్చె భగ్నాస్త్రుఁడై. 5

మ. ఘనసంస్కారత సంప్రయోగగురుశిక్షాసద్గుణాలంకృతుల్
దనరన్ నిత్యయథార్థదీప్తిఁ గొనుశబ్దప్రౌఢబాణాళిప్రా
పున భావార్థజయంబుఁ గైకొనెడి తెంపున్ జేవచే శాబ్దికా
ర్జునుఁ డాయార్యసభాసమిద్ధర స్వయంజ్యోతిప్రభన్ రాజిలెన్. 6

మ. సమరోత్సుక్యము క్రమ్మఱ న్నిగుడ నుత్సాహంబున “సర్వాయు
ద్ధ మిసీ! నా కొకశక్తి సాదకరమా? దర్పింతుఁగా” కంచుఁ గో
పము కన్గొల్కులఁ గూసము న్విడిచసర్పంబట్లు లోచు న్విషం
బుమియన్ జృంభితగాత్రుఁడై నిలిచె నాయుర్ధ్వంసకృత్తీవ్రతన్. 7

గీ. పోరుదూఁకుల సిగ వీడి పొంగి యెగుర
నలుకవిహ్వల జ్యోతులై యక్షు లెగయ
రోసపుంగాఁకవడు నరుగాసి మాన్పఁ
జెమటచిత్తడి నీరార్చుక్రమముగాఁగ. 8

చ. జలదసమావృతుం డయినచండకరుండు ప్రచండవృష్టిచి
హ్నలు దివి నూర్ధ్వరేఖలుగ నాత్మకరంబులఁ జూపుపోల్కి నా
కలనునఁ బెన్జలంపుఁబోగఁ గప్పినబొమ్మముడి న్గిరీటితూ
పులజడి నించుసూచనలు పూనె దళత్త్రివళిన్ముఖంబునన్. 9

మ. గిరిశృంగంబును మత్తదిగ్గజముపోల్కి న్వారిదధ్వానముల్
వరఁగన్ మాటికి నారి హస్తమున విస్ఫారించుచు న్ఫల్గునుం
డరిసేనం గలఁగించెఁ గామునిచిత్తాందోళనంబుం బొరిం
బొరిఁ బూములుల పెన్దరల్బఱపి కాముం డేఁచుచందంబునన్.

గీ. కోపకలుషితుదరిని హితోపదేశ
మధికనిస్సంగుదెస విషయాభిలాష
మాపరాత్మునివార్త వాక్యప్రపంచ
మట్లు జవమాలె హరుమ్రోల నాశరాళి. 11

శా. హేమంతంబున మంచురాగవిసెనల్ హెచ్చం గడు న్బ్రౌఢిమన్
వ్యోమం బంటెడుకొండలోచటియల్ బూమత్విషామాలికా

స్తోమంబుల్ దరియంగ లేనిగతి నస్తోకాత్మవిద్యాబలో
ద్దామున్ శంకరుఁ జేరనైనఁ జన వుద్యత్పార్థబాణౌఘముల్. 12

ఉ. దిగ్గజ మైనదంతములు దీర్ఘబలాఢ్యము లైనఁ గ్రీడచే
నగ్గిరిరాజవప్రముల కాపదఁగూర్చునె పోయిగా కటుల్
మొగ్గుగఁ బార్థఘోరశరముల్ గిలిగింతలమాద్రి సోఁకఁగా
నగ్గణభర్త కాద్రిబదులయ్యె సుఖానుభవంబె మేలుగన్. 13

ఉ. కారణకారణంబు కఱకంఠుఁడు వత్సలతన్ సహించె భూ
భారము సైఁపఁగాఁ దగినప్రౌఢపరాక్రమయుక్తశూరబా
హూరుకళావితీర్ణ భయదోగ్రరుషాకఠినార్జునాంబకా
సారపరంపరార్భటి నొసంగుపరాభవ మానసమిద్ధరన్. 14

మ. అరిచే మున్దనశక్తిఁ గోల్పడియు ధైర్యంబూని యుత్సాహియై
పరు మించ న్దనలావుమీఱుపసఁ గోల్ప న్నేఁగి సాధించు తెం
పరికి న్వీర్యసముజ్జ్వలోరుయశము ల్ప్రాప్తించు టేవింత ? భా
స్కరుభానుప్రభలట్లు తత్ప్రభలు లోకశ్రీల వెల్గింపవే? 15

గీ. గడుసుటుద్ధతిఁ గని భీతిపడువిరోధి
బెదరుచేఁ దత్ప్రతాపంబు బింక మీఁగు
తేజ మఱిన నుత్సాహంబు తీఱి విడచు
నాఱుదీపంబును బ్రకాశమట్లుగాఁగ. 16

ఉ. తేజు నశింపఁగా మదము తెంపుననే గెలువంగ సిద్ధమై
యాజికి దూఁకుమత్తగజ మన్యవిభీతమతంగపాళిన
ట్లాజయశీలి పార్థుఁడు గతాస్త్రసహాయుఁడైయైన శస్త్రవి
భ్రాజితశక్తి భీతపరభంజన కొద్ది జయించు టబ్రమే! 17

ఉ. బాలసుధాకరప్రభలవైఖరి సేనలలోన మానికిన్
లీలగ శంకరుండు విరళించె జయాపజయంబు, లాజి న
స్త్రాళి హరించి, శస్త్రవిపులాహవకేళి నుపేక్షసైఁచి, త
న్మాలమునం గిరీటియశము న్దెసల న్విరివిం గళల్గొనన్. 18

ఉ. పుట్టుకతో లభించుగుణము ల్ధర జీవగణంబు మాన్పనో
నెట్టు లశక్తమో యటులె యెడ్తెఱఁ జిత్రితరాంబకాళి ప

ప్పట్టున సవ్యసాచి పనుపన్ దళమై వడి ముంప నాజడి
న్నెట్టుకొనంగ సేనలను నేతల శక్తుఁడు గాఁ డొకండునున్. 19

చ. మొయిళులు ఫెళ్ఫెళార్భటుల మ్రోఁగి నిశన్ జలధార లీన గో
చయములు విహ్వలించువరుసన్ గణకోటు లదాఁటు దాటులన్
స్మయమును జీఁకటిం గొలిపి సందడి నెం దెడమీని బాణవృ
ష్టి యడర నీరునీరయి వటించిరి వీనిడి యస్వతంత్రులై. 20

మ. కనుదోసంబున నొక్కఁడౌ శశి యనేకత్వంబునం దోఁచురీ
తి నట న్నేరుపుపెంపుమై నరుఁడు సాందీభూతనారాచవృ
ష్టిని గల్పించి కడు న్వడంకుఁగొనునా సేనాసమూహంబు దృ
ష్టి ననేకార్జును లయ్యె సంధిఁ గలలల్లే చిత్రచిత్రంబుగన్. 21

చ. వికలమనస్కులై బెదరుబెంగలదూలుగణాధిపాళు లు
గ్రకదనభూమి నగ్రమును గాంచఁగ నోడి శుభాశ్రయాసవా
న్కుఁ గన శూలి పెక్కులలఁ గంపితమైనతటాకమందు భా
నుకళలరీతి నూఁగుచుఁ గనుంగొనన య్యె రుషావికారతన్. 22

ఉ. తాను బరాత్పరుండు నరుఁ దద్దయుఁ బ్రేముడిఁ జూచుఁ గోప మొ
ట్లూనుఁ బినాకి ? యైన నదె యుజ్జ్వలరక్తిమ నిప్పుపొల్కఁగ
న్గోనల రేఁగె నోష్ఠములఁ గూరె వడంకు, గగు ర్ఘటిల్లె ; సు
జ్ఞానులవృత్తి పై విలసనంబులచే నెఱుఁగంగ శక్యమే ? 23

మ. చలము న్గగ్గురు మేనఁబొంగఁ ద్వర హెచ్చంగాఁ బినాకాంతకో
జ్జ్వలనారిస్ఫురణంబున న్గుణము ద్వంద్వంబై మహాక్రోధవి
హ్వలనాగాధిపజిహ్వల ట్లడర నాహాలాహలగ్రీవుఁ డి
ట్టలపుంబూన్కి నుపక్రమించెఁ బరుఁ జెండ న్వాండి శస్త్రీర్భటిన్.

ఉ. ఝూంకృతిఁ దొండమున్ జెవులచాయల కూచుమదేభదుష్టతన్
డాంకృతి మ్రోఁగువిల్లెనుకడంకల నిట్టటు వాఱఁ ద్రిప్ప చే
ణాంకుఁడు నేర్పుపెంపున మహాహవచండిమ రేఁగఁ బార్థుఁ డి
ట్ఠింకుల నాల్క యొండ నిది యేటిబెడంద యటంచుఁ దొట్రిలెన్.

ఉ. పొర్లుగఁ దోసికొంచుఁ బయిపొంగుల వార్ధిఁ బ్రతిక్రియోద్ధతిన్
దొర్లుచుఁ బైకొనం గలఁగి తొట్రిన డిల్పడి లొంగిమళ్ళవే

యే ల్లెటువంటివైన నటు లేపుల నాపురవైరిబాణపుఁ
బా ర్లడరం గిరీటిశరవాహిని దుర్గతిడించె నింతలోఁ. 26

ఆ. కదుపుచించుటయును గతిమాపివేయుట
గాసిఁ గూల్చుటయును గాఁగఁ బోర
శంభునాయకుండు శాత్రవనరశా
ఘముబలంబుఁ గూల్చె నమితశక్తి. 27

ఉ. సోముని గొప్పముల్కులకు సూటిపడ స్థిరమై చలించెఁగా
కాముని తూపులే ననదులా! భరము ల్పరమోత్తమంబు లు
ద్దామము లస్త్రకోపభరత న్గతిదప్పియుఁ దున్గియు న్వడిఁ
భూమికి వ్రాలుచోఁ బొడిచెఁబో కృతకృత్యత వైరిసేనలఁ. 28

సీ. ఋజుగుణాలంకృతములు వరిష్ఠసద్గు
రూపదిష్టలసద్గతిప్రాపితములు
నైనసన్మార్గణము లపర్యాప్తిభంగ
మొందఁగాఁ బెల్లగిలె జిష్ణునుల్ల మెల్ల. 29

ఉ. గండునఁ బాండవాంబకవిఖండనము న్విఫలీకృతిఁ జవో
ద్దండతఁ గూర్చి శైవశరతండ మఖండఫలంబుఁ గాంచె నా
భండనభూమి; మిక్కుటపుఁ బాటపుడప్పుడె చేయువాని కీ
కుండునె యెందుఁ దత్కృతిగణోచితభవ్యఫలప్రదానముల్. 30

మ. పరమాశ్చర్యకరోరువేగగతు లొప్ప న్దూరపాతంబులై
పరసైన్యాకుల కారణంబు లగు పెన్భల్లంబుల న్బార్థుఁడు
ద్ధురశత్రుప్రదరోగ్రతఁ నిలిపి శత్రుద్రూలఁగా నేసెఁ జే
రురముల్గాడిచనంగ వెఁ జఱచి కుయ్యో! యంచు వా రార్వఁగన్.

శా. అన్యోన్యాతిశయప్రకర్షల హరుం డయ్యర్జునుండు న్మహా
మన్యూద్దీపితవృత్తి గ్రీష్మజలదాంభఃపూరము ల్గాఁగ నా
జన్యంబం దురుకాండసంకులమహాసారంబు సాగింప నా
ధ్వన్యుత్కర్షకుఁ దీవ్రఘాతముల కంతం బంత మయ్యెం గదుఁ.

క. హితురుచిరాలాపంబుల
గతిఁ బ్రియకరుఁ డైనశివుఁడు కతిపయశరముల్

ప్రతికక్షిమర్మముల కు
ద్ధతి నేయఁగ వాని కవి ముదంబున కూర్చెన్. 33

గీ. సరిదసరి యొక్కచో మించఁజాలువిజయు
నస్త్రశస్త్రకళ ల్గని యపగతాభ
నడలునిజసైన్యముం గాంచి యాత్మమహిమఁ
దోడుఁగొన నెంచె శివుఁడు మృత్యుంజయుండు. 34

గీ. వరతపోవీర్యమునను సాగరమహాబ్ధి
దాఁటఁ బోరాఁడుజిష్ణుశస్త్రముల నొకటి
యైన లేకుండ శంకరుం డపహరించె
రవి జలంబుల నింకించురాణ నచట. 35

గీ. మునుపె వట్టినకొండకల్గునను దృష్ణఁ
దీర్చుకొనఁ దొండ మిడుదంతితీరుగాఁగ
సరభసంబున నర్జునుకరము తూణ
మునఁ బ్రవేశించె నప్పటిపోల్కి నంత. 36

ఉ. అప్పుడ నిష్ఫలప్రణయుఁడై మునుపొందినమేళ్ళజ్ఞప్తి నా
యొప్పమి సమ్మలేక మఱియుం దనకోరికఁ దెల్పి వ్యర్థుఁడౌ
చొప్పునఁ దూణము న్బిలుచఁ జొచ్చి శరంబులు లేమిఁ దొల్గకం
దెప్పటియట్ల దూఱి చలియించెఁ గిరీటికరంబు రిక్తతన్. 37

క. జయమున కగుపరమనయ
ప్రయోగములమేటి నరయు క్రమశీలివలెన్
రయమున నరునగ్రాంగుళి
నియతి గతాగతిని దొనల నెమకెఁ బలుమఱున్. 38

గీ. ప్రళయకాలంబున న్సమ్కజలములైన
పూర్వపశ్చిమవార్ధులఁ బోలునట్ల
సాయకము లగుశరధులచాయఁ జూడ
నిలువునీఱయి నరుఁ డట్టె నిలిచిపోయె. 39

చ. కవదొనలార! యక్షయముగా శరసంఘము నిండియుండు ను
త్సవ మిటుఁ దీఱిపోయెనె? వృథాగద మీ కిఁక నాదుప్రాపటం

చు వనరేఁగాని దుశ్శకునశోకము నొందఁడు క్రీడి ; తోడుపో
నవిసెడువానికట్లు తమయాపద కేడ్వరుగాదె సజ్జనుల్. 40

చ. నెనరు గలట్టిసాత్త్వికమనీషి సహాయు మొనర్పరాని మి
త్త్రుని విడలేక పీడుగతి దొడ్డశరంబులు చన్న బావురం
చును గనుపించుతూణములఁ జూచి ప్రతిక్రియ చేయఁగామి న
ర్జునుకరమం దవాఙ్ముఖత సొక్కుచు వానిని బాసె మెల్లఁగన్. 41

ఉ. పాయుచు నాఁగి యంబుపోదిపజ్జన యుండుటె శ్రేయమంచు న
ట్లామెడ నిల్చిపోయె నరుహస్తము, నైజమకాదె? యెందుఁ దాఁ
జేయఁగ నిర్ణయం బయినసేఁత యసత్ఫలకంబుగాఁ జెడన్
నాయకుమ్రోల కేగుట ఘనంబని యేభటుఁడైన నెంచునే? 42

ఉ. తర్కమున న్నిరుత్తరతఁ దాల్చినవాదిని వక్త్రదోషసం
పర్కము లెత్తి దెప్పగరిమ న్నిగృహీతశరు న్నరు న్వడిన్
కర్కశలోహసాయకముఖంబుల మర్మములందు నించి సో
మార్కకృశానునేత్రుఁడు మహావ్యథఁ గూరిచెఁ దద్రణస్థలిన్. 43

చ. సవితను గప్పి శంపల నెసంగెడివారిదఖండ ముగ్రవా
యువిలసనంబునం దొలఁగ నొప్పగ భాసిలు సూర్యుపోలికన్
బ్రవిమలరత్నదీధితుల రాజిలు మేలిమిగిల్టుకంకటం
బు వెస మహేశుమాయ విడిపోయె నరుం దనుకాంతు లుబ్బఁగన్.

చ. ఒఱవిడువాఁడి కత్తి పొరయూడినత్రాఁచు ప్రతిద్విపంబుపైఁ
గొఱకొఱఁ దాఁక మోముటవగుంఠన మీఁగినహస్తి వారిదం
బుఱుమ గుహన్ద్యజించి బయ లొందినసింగము ధూమసంతతుల్
కొఱవడు రేయిఁజిచ్చుతళుకు ల్నరుఁ డొందెఁ దనుత్ర మేగినన్.

ఉ. మైమఱు వ్రాడిపోఁ బనికిమాలినవోట నవాఙ్ముఖంబులై [45;46
భూమిఁ బడెన్దోన ల్వ్యసనమూర్ఛితుఁడై తమస్వామిఁ దేర్పఁ దా
మేమియుఁ జేయలేమి మొగమెత్తఁగఁ జెల్లని చేతనంబుల
ట్లామఱఁ దా మచేతనములయ్యును దత్సమయోచితంబుగన్. 47

చ. విమలతపోబలాగతము విస్తృతతేజము దీప్తినింప, స
త్త్వమయుత నిర్మలాంబరపథంబున నష్టతనుత్రుఁడయ్యు యా

ద్ధమహిని నిల్చు క్రీడిమెయిఁ ద్వష్ట దినేంద్రునియందురీతి శ
స్త్రములు లిఖించె సందుచెడి జారఁగనీక శివుండు చిత్రముల్. 48

గీ. అస్త్రశస్త్రంబు లుడిపి వజ్రాంగి దులుపఁ
బెరుఁగురుమ లంగ వేదన న్మఱవఁ జేయ
దగులుహారుతూపు లోకవర్మముగ ఘటిల్లెఁ
గ్రోధకంచుకులకు బాణబాధ కలదె. 49

శా. గోపుచ్ఛాకృతి దీర్ఘవర్తులత బాగు ల్దేఱుకై జంట ముం
దై పొల్పునఁగ నల్ల కాల్పలయి దేహంబందుఁ గాఱంగ మెం
డౌ పాదాహతి భూమి దద్దఱిల, సింహధ్వానవిస్ఫూర్తి మి
న్నే పెట్లన్, రణశూరలక్ష్మి వెలయ న్వేగోద్ధతిన్ దాఁటుచున్. 50

ఉ. గండరగండఁ డర్జునుఁ డఖండరయంబున వైరిఁ జేరి యా
ఖండలవజ్రతుల్య మరిఖండనచండిమ మబ్జఖండస
త్పాండురవక్రిమా బహుళభండనమండితగాండివంబునన్
దండిగ మోఁదె స్తంభము నుదగ్రవిషాణమున న్గజం బటుల్. 51

చ. విడఁబడి పెక్కుపాయలయి వేపదునాత్రిపథాస్రవంతి తుం
దుడుకులు దివ్యతేజుఁడయి తోఁచిన జహ్నునియందు డిందిన
ట్లడరులవింటిబద్ద బహుళారభటు ల్వెలయంగఁ బైఁబయిం
బడ నగువేట్ల భగ్నమెయిఁ బాటి నశించె నొకేముఖంబుగన్. 52

శా. విల్లుం బోయిన శౌర్యసాధకరణోర్వి న్నుమ్కసత్కారమ
ట్లొల్లంబోయెడి శోచనీయు నరు దా నుగ్రుండు దూరోత్పత
ద్భల్లంబు ల్పరఁగించి దవ్వుచన నుద్ఘాటించె హేలాగతిం
'జెల్లంబో! యితఁడేటిభిల్లుఁడని కౌంతేయుండు డిల్లంబడన్. 53

ఉ. ఆరణభూమి దివ్యతమమైతగునాశ్రమ, మందు వెన్ను నీఁ
గోరమి వీరసద్వ్రత, మకుంఠితశైవశిలీముఖవ్యథల్
ఘోరజపోపవాసములు, కోర్కులపంట లభించువేళ చే
కూరఁగ నున్నయట్ల యతికుంజరుఁ డంపుఁ దపించె బిట్టుగన్. 54

చ. 'ములుకులుఁబోయెఁ బైకవచముం జెడె, విల్లు నశించెఁ బోరఁగాఁ
గలఫలసిద్ధి వేఱుపదకంబులఁ గానిదిసుమ్ము, సత్ప్రితా

పలసితము న్నభాస్పదము భవ్యము నుత్తమ మీఁఖరాసి' యం
చులకన దూసెఁ గ్రీడి తనువొందిన రౌద్రముఁ దీవ్రఖడ్గమున్.
ఉ. భానుయుతోర్మిమాలికల వార్ధి తెఱంగునఁ గాండకృంతనా
ధీనకృపాణపాణి యయి ధీరుఁడు పార్థుఁడు ఖడ్గసంగర
జ్ఞానవిశేషము న్వెలయుచుఁ జంక్రమణంబులఁ దళ్కులెక్కఁగాఁ
బూని లిఖించె రోదసి నపూర్వవిచిత్రరుచిప్రపంచముల్. 56

శా. భానుం డొక్కఁడె మింటనుండుటయిన న్వ్యాపీతటాకాంబుసం
తానంబందు విశేషసంఖ్యలఁ గనంగాఁ దోఁచుచందంబునన్
మానీంద్రుం డొకఁడయ్యు బాణములఁ ద్రుంపన్ వేగ మిందందు నెం
దే నుగ్రోద్ధతిఁ దోఁచి పెక్కురను భ్రాంతిం గొల్పె భూతాళికిన్.
ఆ. హరునిగొప్పశరము భరముగఁ దగులంగఁ
జేతిపట్టువ్రీలి చెదరిపడియె
నరుని మెఱుఁగుకత్తి పరమాద్భుతంబుగఁ
బిడుగు మొయిలునుండి పడువిధమున. 58
గీ. విల్లుతోడు పంబులును మాయ కొల్లఁబడినఁ
గత్తి చెడఁ గేవలశరీరగౌరవమున
నిలిచె నరుఁ డాజిఁ దరులతానివహమెల్లఁ
బోవఁ దెఱపగునుద్యానభూమిరీతి. 59
ఉ. ఇట్టు లతాతిచేత సహాయింపఁగఁజాలనిభంగ మొంది య
ప్పట్టున బాహుమాత్రబలవంతుఁడె యయ్యుఁ గిరీటి గెల్పునం
దిట్టలమైనకోర్కి వెలయించెను బెన్వడకండ్లవానలై
తొట్టఁగ గట్టిరాజడుల దొడ్డతరు ల్వడి భగ్నమొందఁగన్. 60
ఉ. ఘోరపృషత్కకోటులను గొల్పి ధనంజయసాంద్రశైలవా
రారభటిన్ ద్రుటిన్ శశికళాంకుఁ డడంచిన నింద్రసూనుఁ డ
చ్చో రచియించె నింగియును సూరెలు మూఁతపడంగ నిందుభూ
మీరుహజాలవర్షము తమిస్రము లెల్లెడ నాక్రమింపఁగన్. 61
ఉ. పఱపినతూపుటల్గుగమి పల్లవపత్త్రసుమాళి నుగ్గుగాఁ
జెఱిమి నగంబులం జెఱుపఁ జిందినతచ్ఛకలంబు లెల్లెడన్

దఱు చగుజల్లుగాఁ గుఱియుఁ దద్రణరంగసురాదుల న్మోదం
బుఱవుగ శంకరుండు బలు లుంచుసటుల్ గనిపించె నచ్చటన్. 62

గీ. గంగలోన మొసలికైవడిఁ బర్జన్యుఁ
డాశుగప్రవాహమందు వేగ
విషమనయునుఁ జేరి పృథుహేమశిలఁ బోలు
ముష్టిఁ బొడిచె నురము మొక్కలమున. 63

మ. ఒకఁడే పుత్త్రికుఁ డీడుమించుతమిచే నుద్రిక్తమైన న్మతిం
పక పేర్మన్ గరుణించుతండ్రివలె దుర్వార్యారిదుస్సాధ్యకీ
ర్తికరంబౌ పెనులక్ష్మిఁ గోరి దరి కార్తిన్ జేరియున్ ధార్త్య మీఁ
గక కౌంతేయుఁ డనీతిఁ జూప సయిచెం గామారి పేర్మార్భటిన్.

పదునెనిమిదవ సర్గము

— ముష్టియుద్ధము —

చ. మహితమదోద్ధతద్విరదమానసమానగతి న్నరుండు దు
స్సహభుజయుగ్మకాయుధలసద్బలుఁడై యట ముష్టియుద్ధస
న్నహనముతోడ డాయ హారిణధ్వజుఁడు న్గినలు న్వ్రాలుం ద్యజిం
చి హాలిని నొంచె ముద్గరవిశేషపటుత్వకఠోరముష్టిచేన్. 1

చ. మృదుఁడు నరుండు నేడ్త్రెఱ సమిద్ధరముష్టిసమీకరోషుడై
పిడికిటిపోటుల న్నిగుడ భీకరసాంద్రరవంబు లద్రినే
ర్పడుస్ఫుటదశ్మసంతతులపట్పుటరావముల ట్లనల్పతం
దాడరి గిరీద్దరీరచితదోహదవృద్ధి జగంబు నిండెడిన్. 2

మ. అహహా! శస్త్రకృతవ్రణంబులు మహేశాభీలబాహుప్రచం
డహతిన్ రేఁగ సుఖానుభూతివలె మండ్రాటంబులే కాహవ
స్పృహ నేఁచు న్నరుఁ డెం దసాధ్యముగదా! వీరాధివీరు ల్మహా
మహులౌ వారల నెవ్వరే ననుకరింపం బోల నుంకింపఁగన్. 3

ఉ. అద్రిసమానవక్షమున నైనవ్రణంబులనల్లయర్జునుఁ డుర్వి
రౌద్రముచేతఁ జిందుచు నుర మ్మఖిలమ్మునఁ గ్రమ్మ నూత్నసం
ధ్యాద్రవసిక్త మైనజలదంబుకళన్ రణభూమి నొప్పినా
రుద్రుఁడుకూడ; నాహవనిరూఢి నరుండు నసాధ్యుఁడేసుమీ ! 4

ఉ. సహ్యగిరీంద్రటంబుఁ బెలుచ న్జలధిశ్వసనావళు ల్మహా
ర్మహ్యముగాఁగ సోఁకుగతి మొక్కలపు న్విడికింటిపోట్లదు
స్సహ్యముగా మహేశ్వరవిశాలశిలాసమవక్షమెల్ల దం
దహ్యముగాఁగఁ గ్రుమ్మఁ బెనుదండడిసందడిఁ గ్రిడి తెంపునన్. 5

ఆ. ఉక్కుగుదియఁబోనియుగ్రంపుఁబెనుముష్టి
హరుఁడు కంఠమందు నరునిఁ గొట్టఁ
గనులు దిరిగినటులు వెనుకకు మూఁడునా
ల్గంగ లిడుచుఁ దూలె నర్జునుండు. 6

చ. కలిగినయీపరాభవము క్రాఁచురుప న్వెలయింప దేహము
జ్జ్వలబలయుక్తమై నిగుడ ఫల్గునుఁ డాజి సరాలుచ న్హలా
హలగళుఁ జేరఁగా దుమికి హస్తయుగంబునఁ దద్భుజద్వయం
బలుక గ్రహించి ఘోరతరమైనప్రతిక్రియఁ జేయఁజూచినన్. 7

ఉ. చేతులుకూడ వ్రేళ్ళు మెలిచిక్కఁగ నెట్టుచు గుంజుచు న్శిరో
ఘాతముమీఱ డీకొనుచుఁ గాఘులయిర్విరివ్రాలి క్రిందుమీఁ
దై తగరుల్ ఫణుల్ గిరులు నద్భులుగా నరభిల్లనాథులం
దాతతరీతి వర్తిలె హిమాచలచాలనమల్లనైపుణుల్. 8

చ. నిలువునఁ బోరువేళ గణనేత యితం డితఁ డర్జునుండునాఁ
గలుగదు భూమి వ్రాలి కడఁక న్బనఁగ న్బదుచుండ మీఁదుక్రిం
దుల నితఁ డీతఁడం చనఁగఁదోఁపదు సంగరసంగరింగణా
దులగమనత్వరల్ బహుగతుల్గొనఁ బ్రేక్షకులా గణాళికిన్. 9

ఉ. ఓరువ 'కే నశించెదనొకో' యనుభీతి హిమాద్రి పోరున
న్వారు శమింప నాఁగుఁ దెగువం జలియింపఁ జలించు నున్నతి
న్మీఱిన మీఁఱు నమ్రత గమించిన నమ్రత లొంగు బిట్టహం
కారవికారడోలితమనంబున రాగరసంబుపోలికన్. 10

చ. కరచరణాళి లంకె విడఁగాఁ బిడుగుల్వడుగాసిగా భయం
కరభుజరావము ల్నెఱపి కమ్రితరోత్ప్లవమాననిష్ఠుర
త్వరితగతి న్నరేశులు మదంబులఁ బోర వడంకున న్గిరీ
ద్ధర సుధ నాఁగఁదోఁచెఁ బరితఃప్రసరత్సరిదంబువర్షముల్. 11

మ. ఇతఁడే భర్గుఁ డటంచు నర్జునున కింతే న్వార్త లేకున్న ను
ద్ధతిఁబోరన్ ద్రిపురాంతకుండు వపుపుం దర్పంబున న్నాఁట నా
యతభక్తాత్మున కట్లుగా దొరికెఁ బాదాబ్జాతము ల్వీడు న
న్వేత నట్లాతఁడు వాసిపట్టువిడ కెంతే గట్టిగాఁ బట్టెన్. 12

మ. అపురా! భక్తుఁడటన్న నింకొకఁడె వీఁడొంగాక యన్ ప్రేమ న
ట్లు వనాటాకృతి నున్నశంకరుఁడు గండుంగౌఁగిటం దాపసిన్
మివులన్నొక్కుచు నక్కుఁజేర్చికొని విస్మేరన్ముఖాబ్జాతుఁడై
యువిరేన్ బో నరుసర్వకర్మము తదీయేష్టంబులు న్బండెఁబో.

ఉ. కన్నులు మూసి మైమఱచి గద్గదిక న్భగవంతుఁ డాదరా
భ్యున్నతి నిద్రయో యనెడి నుండుఁ 'దపఃఫల! తప ముంతకన్నమే
ల్వన్నెపరితాప' మంచు వినవచ్చెడి నిశ్చయమేకదా తమిన్
సన్నిధిసేయుసేవలకు సత్వము సాయ మొసంగు టబ్రమే. 14

ఉ. పిమ్మట బిమ్మిటిన్ గొనినవీరుఁడు క్రీడి యొకింత తేఱి కం
దమ్ముల విప్పి చోఁత నుయిలావున భూతిసమేత మైనయం
దమ్మగు మేను గేకిపురితట్టు కళాకృతజటాభరమ్ముఁ జి
త్రమ్ముగఁదోఁప సంభ్రమముదంబుల భక్తి నమస్కరించుచున్. 15

మ. కలయో! మాయయొ! బోయ యేఁడి? రుధిరగ్రస్తాంగమున్వర్మమె
ట్టులబ్రాపించె? దొనల్! ధనుస్సు! సెల! లుండన్నేనన్మ్యోయెడన్
బలుకు ల్దాఁకెడియుబ్బరంబు కిటి సంవాదంబు, యుద్ధంబు మి
థ్యలొకో? యీగణకోటు లెవ్వరనుచు న్దర్కించుఁ బార్థుం డెదన్.

క. మెల్లనఁ జల్లనితుంపర
జల్లిడె జలదములు విరులఁ జల్లిరి సుర లే
పుల్లలు మీటకె భేరులు
కొల్లగ దివి నెల్లయెడల గొలగొల మ్రోఁగెన్. 17

—* సాంబమూర్తి ప్రత్యక్షమగుట *—

క. హరసాక్షాత్కారము సం
బర మిడ దిక్పాలసురసమాజము గొలువ
న్సురపతిమణిరథముల దివిఁ
బరఁగ నుడుగణములవలె నభమునం దోఁచెన్. 18

ఉ. దేవవిమానధారణవిధిం బఱతెంచు మహామరాళముల్
గ్రీవనదత్కళాకలితకింకిణుల న్విపులప్రయత్నసా
రావితపక్షవిస్తృతుల నంబరముం దమిఁ గౌఁగిలించు న
ట్లై విలసిల్లె నవ్యవలయభ్రమణంబుల లక్ష్మిఁ గొల్చుచున్. 19

మ. ముదితేందిందిరబృందము ల్పదల సొంపు న్మేల్వితానంబులై
పొదలం గల్పకనూత్నఫుల్లకుసుమంబు ల్మాలలై మెర్పుసం
పదలీన న్దివిజాపగాజలకణవ్రాతంబు వర్షాంబువై
ప్రిదులన్ మబ్బనగాలి సౌఖ్య మిడి సేవించె న్వృషాధిష్ఠితున్.

మ. ప్రమథేశు ల్గురొందుమేనులఁ "బురే! బా" గంచు శ్లాఘింపను
ద్యమ మమైర్మసఫలత్వమొందఁగఁ, నరుం డానందసందోహ సం
భ్రమ మంగంబునకుం గళల్ దొడుగ, శంసాగీతికావాక్సుధా
గ్రిమహస్తాంజలి శైవదక్షిణపదశ్రీనొంద నానమ్రుఁడై. 21

ఉ. ఓయపరాజితా! భవ! కృపోదధి! కేవలభక్తిగమ్య! లో
కాయతనా! సమస్తవిపదంతక! రక్షక! నీదు ప్రాపు మా
కేయెడ మృత్యువు న్గెడపి యొట్టిమహాపద నైన మాకు మే
మే యెడప న్సమర్థతఁ గ్రమింప నొనర్చుట లోకవింతయే. 22

శా. తండ్రీ! నిన్ను స్మరింపకే కొలువకే ధ్యానింపకే మ్రొక్కకే
మండ్రాటంబులు నాపదల్ వ్యథలు సంసారంబులు న్మాయునే?
కండ్రే కోర్కులు సంపద ల్శుభములున్ గైవల్యముం బెర్కులా
గండ్రిల్ గచ్చులకేమి మానవులనే కా దాదితేయాదులన్. 23

ఉ. ఈవుల నిన్దలంచుకొని యిత్తురు దాతలు జన్మదుఃఖవి
ప్లావితులౌట ముక్తికి సపర్యలొనర్తురు నీకుఁ జిత్రము
న్నే? వరదాతవై ప్రణతి నీదరిఁ జేరినవారిపైఁ గృపా
శ్రీ విరళింతు పూరకయ చిత్రతరం బిదిగాని శంకరా!. 24

శా. దవ్వేగన్ బనిలేక, మాభవసముద్రం బెల్ల దాఁటించి మా
నావ్వ ల్దీరిచి మోక్షనిత్యపథమందు న్నమ్ము నిల్పంగ నెం
దెవ్వేళ న్సకలార్థదక్షమత నున్నే తీర్థ మోస్వామి! నీ
నవ్వ ల్చిల్కు కృపారసార్ద్రనయనానందాపగ ల్దక్కఁగన్. 25

శా. నీయందే మరులొందుభక్తతతికి న్నిశ్శ్రేయసం బబ్బు, నిన్
దాయంగాఁ గనుదుర్వినీతులకు సంతాపంబులే కల్గుఁగా
దే! యాద్వంద్వము వారివారికృతిసందీప్తంబుగాఁ జెల్ల నీ
వాయాజోలియు లేక సాక్షివయి నిత్యానందము ల్గూర్పవే. 26

ఉ. నీకరుణాస్వరూపమును నిర్వచనం బొనరింప దేవవా
క్శ్రీకి నసాధ్యమన్న విపరీతముగాదొకొ మాప్రియత్న, మ
య్యా! కడుదుర్గమార్గమున కష్టులు సాఁప, మనన్యభక్తిచే
మాకపవర్గమే పెరటిముం దగుచుండఁగ నన్య మేటికిన్. 27

చ. ఎఱుకలముఖ్యముం దెలిసి యేకృతి మంచిదొ దానిఁ జేసి యే
కొఱఁతయు లేనిబాట నెసఁగు న్నిరపాయతమై వివేకి, మా
కెఱుకలలోన ని న్నెఱుఁగుటే పరమం బఖిలక్రియాళులం
దఱచగుభక్తి నీకొలువె దండికి దండి గదయ్య! శంకరా!. 28

శా. వ్యాసాదుల్ దమయోగశక్తిఁ బ్రజ కత్యంతోపయుక్తంబులా
వ్యాసంబు ల్పరమోపదేశములు గ్రంథాళి న్బ్రసాదించి రా
వ్యాసంగంబె సమస్తబాధముల నిర్వాపింపఁగా శక్తమే
నీసేవాగతియట్లు లాస్తునకుఁ? దండ్రీ! దివ్యధామా! శివా!. 29

మ. పెనుమాయా న్బడి చచ్చి పుట్టుప్రజ ప్రాపించు న్స్వరూపాళిఁ బ్రా
క్తనకర్మానుగుణంబు గాఁగఁ బరమాత్మా! యన్యదుర్వార్యత
ద్ఘనపాపార్జిత రౌరవాదిభయ ముద్ఘాటింపనేకాదె కై
కొని దీయద్భుతరూప మోగురుకృపాకూపార! మాయాహరా! 30

ఉ. రాగము లేనియోగివఁట, అంతేఁట దారువనంబునందు, ను
ద్యోగము శైత్యమంట, విడనోపవఁ టర్ధశరీర నాలి న
ధ్యాగతు మారు మాడ్చితఁట, పద్మజవాద్యుఁడవయ్యు సంధ్యలం
దాగురుఁగొల్తువంట సహజాఖిలదుర్గములౌర! నీకథల్. 31

చ. పునుకలపేర్లె? కాటినుసి పూఁతలె? యేనుఁగుతోలు చీరయే?
ననుచు మెఱుంగురాఁదలలనాగుఁడె పెన్సొమ్ములనూలె? యకార! యీ
యనుచితముల్ త్వదంగనిచయాదృతిఁ బావనశోభఁ జెందె దీ
ప్తిని నిరసించి మించుటయె? దివ్యతరంబులు నీమహత్త్వముల్. 32

మ. మొదలే రూపములేక లీలకయి సంభూతంబును న్వింత కా
న్పద మైనట్టిది యాఁడురూపుసగము న్వామమందుఁ బుంస్త్వంబు నై
పొదువున్ లోకవిరుద్ధ మంగములసొమ్ము ల్వైపరీత్యంబుల
య్యుఁదమిన్ గొల్పెడిసారునీమహిమ మాకూహింపఁగా దాఁటెడిన్.

చ. వసుధ జనించుభూతతతివైఖరి జన్మజరామృత్యుల్ నినున్
ముసరవు సర్వలోకపరమూర్తివి, నీవలెనాఁగ, దీనిమే
ల్పస నని చెప్ప మా తెలివి పార దనిర్వచనీయరూపివౌ
ట సగుణనిర్గుణైక్యములతావు భవత్కళగాదె శంకరా! 34

చ. అనఘ! చరాచరంబులకు నంతకమూర్తివి నీవ, నీ కృపా
ఘనతనె సర్వలోకములుఁ గ్రాలు నిరంతరమంగళంబులన్
మునులకునైన హేతుఫలము న్నమయింపఁగ నీవ నేర్తు భూ
తనికరహూత్మకారణపదా! సకలార్థవిదా! చిదాత్మకా! 35

మ. మును దైత్యు ల్దనుజు ల్సుర ల్నరులు నాపూర్తిం ద్రిలోకాధిప
త్యనిరూఢి న్బహుకాలముండుటలు భవ్యం బాశ్రితౌఘార్తిని
ర్హాసనప్రౌఢము పావనంబును శరణ్యం బైననీపాదప
ద్మనమస్కారము గాదె కారణము? సంభావ్యానుభావప్రదా. 36

మత్తకోకిల. ప్రాణవాయుబలంబుచేత నెవండు సృష్టిభరించునో
రాణ వర్ణభవంబు లెవ్వనిప్రౌఢత న్విలసిల్లెనో
త్రాణశీలతఁ బాప బావనతత్పరుం డగు నెవ్వఁ డా
జాణ పావనమూర్తి విశ్వవిశాల! నీ కిదె మ్రొక్కెదన్. 37

చ. గెలు పిడి బ్రహ్మఁ జేర్చుపసఁ గీర్తిఁ దనర్చిన యోగికాసనం
బుల సతతంబు నిన్ దలఁచుబుద్ధిమదగ్రణు లైననీదుభ
క్తులభవహేతుకర్మవనకోటుల నిష్ఠురదావకీలికీ
లల దహియించుభాస్వదనలా! బహుళంబు లివే నమస్కృతుల్.

ఉ. చాపు భయంబె మంటగ విశంకటవృత్తి జగత్ప్రసిద్ధమౌ
చేవ భవానలం బఖిలసృష్టి దహించుచునుండఁ బ్రాణిజీ
వావనశీలివై ఘనదయారసవర్షముఁ గూర్చి తేర్చుబీ
జావహజీవనప్రదజలాత్మక ! యంజలులన్ గ్రహింపవే. 39

శా. నేలల్ నీళులు నిప్పులు న్బవనము ల్నిద్దంపుగోళాప్తిచే
నే లెక్కింపునరానిపుట్టుకకుఁ దానే హేతువై శ్రేష్ఠమౌ
లీల న్సర్వము నావరించి పుటుక ల్లేకుంటలే కక్షిపా
ళీలక్ష్యంబుల దాఁటువ్యోమమయకేళీరూప ! నీకే నతుల్. 40

చ. అణువులసూక్ష్మమై జగము లన్ని భరించెడిదేవ! వందనం,
బణఁగి సమస్తమందుఁ గన నందనిదూరతరా! నమస్సు, త
ద్గణపతివయ్యు గూహనుడిదాఁటునగమ్యుఁడ! తేఁడ! మ్రొక్కు, మా
రణగుణివయ్యు సంశ్రితపరా! వరదానరతా! నమస్కృతుల్. 41

మ. తెలియంజాలక తప్పుఁజేసితిని నాదే ప్రేల నాకన్న పా
ద్బులలిన్ జ్ఞానవతీ! క్షమింపఁగదె; నిందున్ మోహ మూన న్విశృం
ఖలత న్వైరముఁ బూని ప్రోధిమలు చిక్కంగాళ్ల బేరంబుసం
ధిల నిన్ జేరెడివారిఁ బ్రోచుటలు తండ్రీ! నీకుఁ గ్రొంగ్రొత్తలే!

ఉ. ఆస్తికసిద్ధధర్మమునకై మనసుం గొనిప్రోచుధర్మజున్
గస్తివడ న్నిరుల్ దులిపి కానలఁ ద్రోసిరి వైరు, లార్యధ
ర్మస్తబకాళిరూప! సమరస్థలి వారిని దేన గెల్తు మా
నిస్తులవైభవంబుఁ గరుణింపవె మ్రొక్కెద సారసారకున్. 43

మ. ప్రణతి న్నింపుటెలుంగున న్మనవి నింద్రస్తూతి సల్పంగ ర
క్షణదాక్షిణ్యరసంబు నేత్రములు చిల్కన్ శంభుఁ డోదార్చి భీ
షణతేజోమయరౌద్రపాశుపతశస్త్రంబుం బ్రయోగాదివా
రణమంత్రాఢ్యముగా నొసంగె సుధతోరం బైనవాచాఝరిన్. 44

శా. పింగాక్షుండు త్రిలోకపూజ్యమహుఁడున్ భీమాంగుఁడున్ శోభనుం
డుం దైవల్యదుఁడుం ద్రియాద్యుతి నఖండుండౌ ధనుర్వేదుఁ డం
తం గారీశుఁ బ్రదక్షిణించి నరులోన న్సంక్రమించె న్నభో
రంగంబుందు దివాకరుండు మొయిలుం బ్రోపించుచందంబునన్.

చ. పదపడి శంకరుం డనుచు వాసవముఖ్యసుర ల్సమిజ్జయా
స్పదము లమోఘపూర్ణ ఫలవంతము లౌవిమలాశిషంబులుం
బాదల ననుగ్రహించిరి ప్రభూతదయ న్వివిధాస్త్రముల్ కిరీ
టి దరిసి మ్రొక్కి వారలకడిందివరంబుల స్వీకరింపఁగన్. 46

చ. మిగులుతరస్సున న్గెలుచు మేలిమి నభ్యుదయాప్తి విఘ్నముల్
దెగిచన సర్వలోకముల తేటకు ఘోరధురాభరంబుసైఁ
పఁగలుగు పారలౌకికవిభాసహితోచ్ఛ్రపదంబునం దపో
ధిగతవికాసుఁడౌ విజయతిగ్మకరు న్సుర లెన్ని రెంతయున్. 47

చ. 'బుడుతఁడ! వైరుల న్గెలుము పో' మ్మని శూలి యనుజ్ఞనీయ సం
దడిఁ గొనుభక్తిఁ దచ్ఛరణదాస్యమొనర్చి సురల్ నుతింపఁ గే
ల్మొడి సెలవొంది భూరిజయపోషకలక్ష్ములు చేరికొల్వఁ బా
ర్థుఁడు గృహమేగి యాదరముతో నతిఁజేసెను ధర్మసూతికిన్. 48

మంగళమహాశ్రీ

వాసి వెలయన్ విజయవాటికను శ్రీవిజయపర్వతముపైఁ గళలు వెల్గన్
భాసిలుశివా! విజయభవ్యకథ యుంకువగ భక్తిఁగృతినిత్తుమదిపొంగన్
దోసములు వెన్నెలలతో దిశాజగంగరుచితోడ నతిపూతములుగాఁగన్
జేసి దయ నీవిజయుఁ జేయుము కృతార్థునిగ శ్రీవరదమంగళమహాశ్రీ.

శ్రీసాంబసదాశివార్పణ మస్తు.

గుంటూరు, చంద్రికాముద్రాశాలయందు, ముద్రింపఁబడినది.

—♦ సవరణలు ♦—

పుట	పద్యము	పంక్తి	తప్పు	ఒప్పు
8	40	8	వణకుచు	వణఁకుచు
15	88	4	న్యాయవృత్తి	న్యాయ్యవృత్తి
17	54	2	త్వర	ద్వర
20	16	2	ప్రజలు	ప్రజల
27	54/2	10	గాక	గాఁక
29	5	8	ననటువ	ననటున
	11	2	దెసలఁ	దెసలుఁ
46	80	4	నుడుల	నుడులు
49	1	1	అదిగో!	అదిగో!
55	8	4	నుత్కంఠర్	నుత్కంఠల్
56	12	2	గొల్పఁబతుల	గొమ్మనఁబతి.
58	22	3	సురకైపు	సురఁగైపు
61	41	2	కాక	కాఁక
62	49	4	నయమె	నయము
68	84	4	తమిన్	దమిన్
69	41	2	స్వేదకణమున్	స్వేదకణముల్
70	47	4	నితంబమున్	నితంబముల్
71	54	4	సేఁతనో	సేఁతయో !
72	61	3	మధ్య	మద్య
80	85	1	యటి	యట్టి
89	80	2	న్యాయా	న్యాయ్యా .
95	77-78	2	స్చ	స్వ
102	41,42,48.	9	సెగలుపొగ	పొగలుసెగ
106	10	4	లాహాకార	రాహాకార
120	89	4	జొరదాని	జొరరాని
128	20	2	న్భగింపరో	న్భంగింపరో